
మెయిన్ సాహిత్యంపై సరికొత్త వెలుగులు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM
తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
విజయవాడ
: fb.com/vaartha Digital
Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
7-5-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 95 పేజీలు: 12 వెల: 6.50

మాజీ ఎంపీ పాలకొండ రాయుడు మృతి 2లో

అమెరికానుంచి వెళ్తే వెయ్యి డాలర్లు ఇస్తాం: ట్రంప్ 9లో



## ఓబుళాపురం మైనింగ్ కేసు 'గాలి' సోదరులకు ఏడేళ్ల జైలు

### మరో ఇద్దరు, ఓ కంపెనీకి కూడా శిక్ష విధించిన సిబిఐ కోర్టు

### నాటి గనుల మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఐఎఎస్ అధికారి కృపానందం నిర్దోషులుగా తీర్పు

### ఉమ్మడి ఏపిలో తీవ్ర సంచలనం కలిగించిన ఓబుళాపురం మైనింగ్ కేసు

**హైదరాబాద్, మే 6, ప్రభాతవార్త:** ఉమ్మడి ఎపిలో సంచలనం సృష్టించిన ఓబుళాపురం గనుల అక్రమ మైనింగ్ కేసులో 15 ఏళ్ల సుధీర్ఘ విచారణ తరువాత నాంపల్లి సిబిఐ కోర్టు మంగళవారం నాడు సంచలన తీర్పును వెలువరించింది. ఈ కేసులో ఎ1గా వున్న గాలి శ్రీనివాస్ రెడ్డి, ఎ2గా వున్న అతని సోదరుడు కర్నాటక ఎంఎల్ఎ గాలి జనార్ధన్ రెడ్డి, ఎ3గా వున్న నాటి ఎపి గనుల శాఖ డైరక్టర్ రాజగోపాల్, ఎ4గా వున్న ఓబుళాపురం మైనింగ్ కంపెనీకి, ఎ7గా వున్న మెఫజ్ అలీ ఖాన్‌కు సిబిఐ కోర్టు ఏడేళ్ల శిక్షను ఖరారు చేసింది. ఇదే కేసులో ఆరోపణలు ఎదుర్కొన్న నాటి గనుల శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఐఎఎస్ అధికారి కృపానందంలను సిబిఐ కోర్టు నిర్దోషులుగా ప్రకటించింది. ఈ కేసులో ఎ5గా వున్న లింగారెడ్డి మరణించగా ఎ6గా వున్న ఐఎఎస్ అధికారిణి శ్రీలక్ష్మిని కేసు నుంచి తెలంగాణ >>2



## మూడు కేటగిరీల్లో నేడు మాక్ డ్రిల్

### మొత్తం 244 జిల్లాల్లో చేయాలని కేంద్రం ఆదేశం

**న్యూఢిల్లీ, మే 6:** యుద్ధ సన్నద్ధతపై కేంద్ర హోంశాఖ కీలక సమీక్ష నిర్వహించింది. హోంశాఖ కార్యదర్శి గోవింద్‌మోహన్ నేతృత్వంలో ఈ సమీక్ష చేసింది. సుమారు 244 జిల్లాల్లో మాక్‌డ్రిల్స్‌కు సంబంధించిన ఏర్పాట్లపై అధికారులు సమీక్షిస్తున్నారు. ఈ మేరకు సమీక్షకు సివిల్ డిఫెన్స్ డీజీ, ఎన్డీఆర్ఎఫ్ డీజీ సహా పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు. బుధవారం అన్ని రాష్ట్రాల్లో సివిల్ మాక్‌డ్రిల్స్ చేయాలని నిన్న కేంద్రం ఆదేశించింది. కాగా, తాము సన్నద్ధతను సమీక్షించామని సమావేశం అనంతరం >>2

## లిక్కర్ స్కామ్‌లో ఎ-31గా ధనుంజయ్

### కృష్ణమోహన్ రెడ్డి-32

### గోవిందప్ప - 33

**విజయవాడ,మే6,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ మద్యం కుంభకోణం కేసులో సిట్ అధికారులు మెమో వేశారు. లిక్కర్ స్కాం కేసులో ఎ 31గా ధనుంజయ రెడ్డి, ఎ 32 కృష్ణ మోహన్ రెడ్డి, ఎ 33 గోవిందప్ప బాలాజీలను చేర్చారు సిట్ అధికారులు. ఇటీవల అరెస్ట్ అయిన కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, చాణక్య రిమాండ్ రిపోర్ట్‌లో కూడా ఈ ముగ్గురు పేర్లను సిట్ అధికారులు ప్రస్తావించారు. ఈ ముగ్గురి ఆదేశాల మేరకు అప్పట్లో డబ్బులు వసూలు చేశామని, ఈ డబ్బులు వాళ్ల వద్దకు చేరాయని విచారణలో పేర్కొన్నారు నిందితులు. ఈ రిమాండ్ రిపోర్టు ఆధారంగానే వీళ్ల పేర్లు చేర్చినట్లు మెమోలో పేర్కొన్నారు. ఈ క్రమంలో అరెస్ట్ నుంచి రక్షణ కల్పించాలని నిన్న సుప్రీం కోర్టుకు ఈ ముగ్గురు వెళ్లారు. అయితే వీరికి అరెస్ట్ >>2


## తొమ్మిది మంది డిప్యూటీ కలెక్టర్లు బదలీ

### దుర్గగుడి ఇఒగా వికె శీనా నాయక్

**విజయవాడ,మే6,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో 9 మంది డిప్యూటీ కలెక్టర్లను బదలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వారిలో విజయవాడ లోని శ్రీదుర్గామల్లేశ్వర స్వామి ఆలయ ఇఒగా వికె శీనా నాయక్‌ను నియమించింది. పులివెందుల ఆర్డీఓగా జి.చిన్నయ్యను నియమించింది. కాకినాడ సెజ్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కెవి రామలక్ష్మిని ప్రభుత్వం బదలీ చేసింది. మిగిలిన వారికి ఆయా జిల్లాల్లో మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్లుగా, సమగ్ర శిక్షా అభియాన్ ప్రాజెక్ట్ డైరెక్టర్లుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

## దేవాదాయ శాఖలో 137 ఉద్యోగాల భర్తీ

### ● మరో 16 ఆలయాల్లో నిత్యాన్నదానం ● ఆగమశాస్త్రం మేరకే ఆలయాల అభివృద్ధి ● మరో 200 మంది వైదిక సిబ్బంది నియామకం ● దేవాదాయ శాఖపై సమీక్షలో సిఎం చంద్రబాబు



**విజయవాడ,మే 6,ప్రభాతవార్తప్రతినిధి:** దేవాలయాల పవిత్రతను కాపాడే దిశలో ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు.ఆలయాల్లో భక్తుల మనోభావాలకు ఎటువంటి ఇబ్బంది కలిగినా సహించేది లేదన్నారు. మంగళవారం సచివాలయంలో దేవాదాయ శాఖపై అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష జరిపారు. ఈ సమావేశంలో దేవాదాయ శాఖలో ఎప్పటి నుంచో ఖాళీగా ఉన్న డిప్యూటీ కమిషనర్, గ్రేడ్ 1,3 ఇఒతో సహా భారీగా పోస్టుల భర్తీకి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆమోదం తెలిపారు. మొత్తం 5 విభాగాల్లో 137 పోస్టులను డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ విధానంలో భర్తీ చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. డిప్యూటీ కమిషనర్ 6, అసిస్టెంట్ కమిషనర్ 5, గ్రేడ్1 ఈవో 6, గ్రేడ్3 ఈవో 104, 16 జూనియర్ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయాలని సూచించారు. ఈ నియామక ప్రక్రియ త్వరగా పూర్తిచేసి ఆలయాలు సమర్థవంతంగా నిర్వహించేలా చూడాలన్నారు. అలాగే 200 వరకు ఉన్న వైదిక సిబ్బంది ఖాళీలను కూడా అర్హులైన వారితో భర్తీ చేయాలని ముఖ్యమంత్రి చెప్పారు.

**ప్రతి భక్తుడికు అన్నప్రసాదం**

రాష్ట్రంలోని 23 ప్రధాన ఆలయాలు ఉండగా... వీటిలో శ్రీశైలం, శ్రీకాళహస్తి, కాణిపాకం, బెజవాడ దుర్గమ్మ, అన్నవరం, ద్వారకా తిరుమల, సింహాచలం ఇలా 7 ఆలయాల్లో మాత్రమే నిత్యాన్నదానం జరుగుతోంది. అయితే ముఖ్యమంత్రి... మిగిలిన 16 ఆలయాల్లో కూడా భక్తులకు అన్నదాన పథకం అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. అన్నప్రసాదం రుచి, నాణ్యత, పరిశుభ్రత ఉండేలా భక్తులకు పవిత్ర భావన కలిగేలా అందించాలి. ఇందుకోసం వాలంటరీగా వచ్చేవారి సేవలను వినియోగించుకోవాలి. అన్నప్రసాద కార్యక్రమానికి ఆదాయం సరిపోని దేవాలయాలకు 7 ప్రధాన ఆలయాల నుంచి నిధులు సమకూర్చేలా చూడాలి. తిరుమల వెంగమాంబ అన్నప్రసాదం తరహాలో ప్రమాణాలు పాటించాలి. దేశంలో ఎక్కడా లేనట్టుగా రాష్ట్రంలో అన్నప్రసాద వితరణ జరగాలి. అలాగే ప్రసాదాల నాణ్యతపైనా దృష్టి పెట్టాలి. ఆయా ఆలయాల ప్రసాదాల విశిష్టత కొనసాగేలా చూడాలి. నాణ్యతా పరీక్షలను ఎప్పటికప్పుడు నిర్వహించాల్సి అని సీఎం అన్నారు. బాలాజీ ఆలయ నిర్మాణనిధి ఏర్పాటు చేసి రాష్ట్రంలో ప్రతీ నియోజకవర్గంలో ఒకటి చొప్పున కొత్త ఆలయం నిర్మాణం చేపట్టాలి. ఆలయాలు నిర్మించి, నిర్వహణ విస్మరించొద్దు. దేవాలయాలపై దాడులు చేసిన వారిని కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకోవాలి. ప్రస్తుతం 50 వేలకు పైగా ఆదాయం ఉన్న ఆలయాల్లో మాత్రమే సిసి కెమేరాలు ఉండగా... 6సీ కేటగిరీ కింద నోటిఫైడ్ అయిన 24,538 ఆలయాల్లోనూ సిసి కెమేరాలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

**శ్రీశైల క్షేత్రం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి**

రాష్ట్రంలో ద్వాదశ జ్యోతిర్లింగం, అష్టాదశ శక్తిపీఠం రెండూ కొలువైన ఒకే ఒక్క క్షేత్రం శ్రీశైలమని చంద్రబాబు అన్నారు. తిరుమల తిరుపతి స్థాయిలో శ్రీశైల క్షేత్రాన్ని అభివృద్ధి చేసేందుకు ఆస్కారం ఉందని ముఖ్యమంత్రి అన్నారు. శ్రీశైలంలో దేవాదాయ శాఖ భూములు పరిమితంగా ఉన్నందున ప్రణాళికాబద్ధంగా వినియోగించుకోవాలని సూచించారు. ఇకపై ప్రైవేట్ సంస్థలు, >>2

## కేంద్ర కేబినెట్ నేడు అత్యవసర భేటీ

**న్యూఢిల్లీ, మే 6:** పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్ పాకిస్తాన్‌మధ్య తీవ్ర ఉద్రిక్తత ఏర్పడింది. ఈ క్రమంలోనే భారత్ భద్రతా పరమైన చర్యలకోసం బుధవారం ఉదయం 11 గంటలకు కీలక కేబినెట్ సమావేశం జరుగుతుంది. ప్రధాని నరేంద్రమోడీ అధ్యక్షతన ఈ సమావేశం జరుగుతుంది. పాకిస్థాన్‌పై సైనిక చర్య తీసుకుంటారన్న ప్రచారాలమధ్య ఈ భేటీకి ప్రాధాన్యం ఏర్పడింది. ఇప్పటికే త్రివిధ దళాల అధిపతులు, ఎన్ఎస్ఎ అజిత్‌దోవాల్‌తో ప్రధానిమోడీ కీలక సమావేశాలు నిర్వహించారు. ఇప్పటికే త్రివిధ దళాల అధిపతులు, హోంశాఖ, రక్షణ మంత్రిత్వ శాఖలతో వేరువేరుగా సమావేశాలు నిర్వహించిన తర్వాత దేశవ్యాప్తంగా మాక్‌డ్రిల్స్ నిర్వహించాలని నిర్ణయించారు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత వరుససమావేశాలతో కేంద్రం బిజీగాఉంది. అన్ని కీలకశాఖలతో సమావేశాలు సమీక్షలు ముగించిన ప్రధానిమోడీ ఇప్పటికే ఉగ్రదాడిపై అత్యంత తీవ్రస్థాయిలో హెచ్చరికలు జారీచేసిన సంగతి తెలిసిందే. ఉగ్రవాదులను ఏరిపారేస్తామని, పహల్గాం ఉగ్రవాదులను వెంటాడి మరీ కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అంతేకాకుండా వారికి మద్దతిస్తున్నవారిని ప్రోత్సహిస్తున్న సంస్థలను కూడా ఎట్టిపరిస్థితుల్లో ఉపేక్షించబోనని తెగేసి చెప్పారు.

## మళ్లీ బేబీకిట్ల పథకం

### రూ. 1410తో 11 వస్తువుల పంపిణీ

**విజయవాడ,మే6,ప్రభాతవార్తప్రతినిధి:** గతంలో అత్యంత ప్రజాదరణ పొందిన బేబీ కిట్‌ల సరఫరా పథకాన్ని పునరుద్ధరించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ విషయంలో ఆరోగ్య మంత్రిత్వ శాఖ చేసిన ప్రతిపాదనను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆమోదించారు. 2014-19 కాలంలో అమలైన ఈ పథకాన్ని గత ప్రభుత్వం రద్దు చేసింది. ఈ క్రమంలో బేబీ కిట్‌లను తిరిగి అందుబాటులోకి తీసుకుని వస్తున్న ప్రభుత్వం రాష్ట్ర బడ్జెట్ నుంచే నిధుల ఏర్పాటు చేసింది. గతంలో ఈ పథకానికి జాతీయ ఆరోగ్య మిషన్‌కింద కొంత మేరకు కేంద్ర సాయం అందేది. ఈ సాయాన్ని ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం నిలిపివేసింది. మాతృత్వ వందన యోజన, 15వ ఆర్థిక కమిషన్ నిధుల కింద కూడా ఈ కిట్‌ల సరఫరాకు కేంద్ర ప్రభుత్వ సాయం లభించే అవకాశం లేదు. ఈ నేపథ్యంలో ఎంతో ప్రజాదరణ పొందిన ఈ పథకానికి అవసరమైన నిధుల్ని రాష్ట్ర ప్రభుత్వ నిధులనుంచే అందజేయాలని వైద్య,ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ చేసిన ప్రతిపాదనను ముఖ్యమంత్రి ఆమోదించారు. నవజాత శిశువుల ఆరోగ్యాన్ని కాపాడటానికి ఉద్దేశించిన 11 వస్తువులతో కూడిన ప్రతి బేబీ కిట్‌కు రూ.1,410లు ఖర్చవుతుంది. ఈ పథకం కింద పంపిణీ చేసే వస్తువులు.. దోమ తెరతో కూడిన బేబీ బెడ్, వాటర్ ప్రూఫ్ కాట్ షీట్, బేబీ డ్రెస్, వాషబుల్ నేప్కిన్స్, టవల్, బేబీ పౌడర్, బేబీ షాంపూ, బేబీ ఆయిల్, బేబీ సబ్బు, సోప్ బాక్స్ , బేబీ రాటిల్ టాయ్. రాష్ట్రంలో జరిగి ప్రసవాల్లో సగానికి పైగా ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే జరుగుతున్నాయి.

రాష్ట్ర పండుగగా సత్యసాయి శతజయంతి 2లో

## పెండింగ్ డిజైన్లకు అనుమతివ్వండి

### పోలవరం సందర్శించిన విదేశీ ప్రతినిధుల బృందాన్ని కోరిన మంత్రి నిమ్మల



సోమవారం విదేశీ నిపుణుల సమావేశంలో మంత్రి నిమ్మలరామానాయుడు

**విజయవాడ.మే 6,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర అభివృద్ధికి, పోలవరం ప్రాజెక్ట్ పూర్తికి అవినాభావ సంబంధం ఉందని జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు.జాతీయస్థాయిలో నదుల అనుసంధానానికి పోలవరం ప్రాజెక్టు పూర్తికి విడదీయలేని పరస్పర ఆధార ప్రాజెక్టులుగా మంత్రి అభివర్ణించారు. పోలవరం ప్రాజెక్ట్ పూర్తికి సాంకేతిక సలహాలు ఇవ్వడానికి వచ్చిన విదేశీ నిపుణుల బృందాన్ని మంత్రి నిమ్మల రామానాయుడు మంగళవారం కలిశారు. వారితో ఆయన మాట్లాడుతూ పోలవరం రాష్ట్రానికి జీవనాడన్నారు.అందుకే ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా పోలవరం పై ప్రత్యేక దృష్టి నిలిపారని మంత్రి వివరించారు.పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాల్సిన ఆవశ్యకతను, అవసరాన్ని నిపుణుల బృందానికి తెలియజెప్పారు. ముందు నిర్దేశించుకున్న లక్ష్యం ప్రకారం 2027 కల్లా పోలవరం ప్రాజెక్ట్ పూర్తి చేయాల్సి ఉంది. అందువల్ల మీరంతా సహకరించి లక్ష్యాన్ని ముందుగా పూర్తయ్యేటట్లు ప్రయత్నించాలని కోరారు. ఎగువ కాఫర్ డ్యామ్ బలోపేతం చేసేలా నిర్మిస్తున్న బట్రస్ డ్యామ్, గ్యాప్2 డి వాల్ పనులను మంత్రి నిమ్మల పరిశీలించారు.

ప్యానల్ ఆఫ్ ఎక్స్పర్ట్స్ టీం తో మాట్లాడి సాంకేతిక వివరాలు తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పోలవరం ప్రాజెక్ట్‌కు మొదటి ప్రాధాన్యత ఇస్తున్న అంశాన్ని మంత్రి వారి దృష్టికి తీసుకువచ్చారు. ప్రమాణస్వీకారం చేసిన వెంటనే పోలవరం ప్రాజెక్ట్‌ను సందర్శించిన విషయాన్ని వారికి గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన ఈ పది నెలల కాలంలో మూడుసార్లు పోలవరం >>2

## నేడు, రేపు భారీ వర్షాలు

**విజయవాడ,మే6,ప్రభాతవార్తప్రతినిధి:** ద్రోణి,వాతావరణ అనిశ్చితి ప్రభావంతో బుధ, గురువారాల్లో రాష్ట్రం లోని పలు ప్రాంతాల్లో ఓ మోస్తరు నుండి భారీ వర్షాలకు అవకాశముందని వాతావరణ శాఖ తెలిపింది. మంగళవారం రాష్ట్రంలో వాతావరణం కొంత మేరకు సాధారణ స్థితిలో ఉంది.కొన్ని ప్రాంతాల్లో గరిష్టంగా ఉష్ణోగ్రతలు 38 డిగ్రీలు సగటు నమోదైనట్లు సమాచారం.

శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం,అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, పల్నాడు,ప్రకాశం జిల్లాల్లో ఓ మోస్తరు నుండి భారీ వానలు కురుస్తాయని అంచనా వేసింది. పిడుగులు పడటంతో పాటు గంటకు 50 నుండి 60 కి.మీల వేగంతో ఈదురు గాలులూ వీయొచ్చని పేర్కొంది. విశాఖపట్నం, కాకినాడ, డా.బిఆర్ అంబేద్కర్ కోనసీమ,తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, >>2

## వడివడిగా అమరావతి నిర్మాణాలు

### నిర్దిష్ట కాలవ్యవధిలో రాజధానికి సమగ్ర రూపం: సిఎం చంద్రబాబు

### 'లా' వర్సిటీకి 55 క్వాంటం వ్యాలీకి 50, బసవతారకం ఆసుపత్రికి అదనంగా 6 ఎకరాలు కేటాయింపు

**విజయవాడ,మే6,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని నిర్మాణంలో ప్రతి విషయంలో గుణాత్మకంగా ఉండాలని సిఎం చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. సంపదను సృష్టించుకుంటూ ప్రతిష్టాత్మకంగా నిర్మించుకుంటున్న ఈ నగరం భవిష్యత్తు చరిత్ర పుటల్లో శాశ్వతంగా ఉండాలన్నారు.నిర్మాణం కోసం మనం తీసుకుంటున్న నిర్ణయాలు కచ్చితంగా అమలులో ఉండాలన్నారు.నిర్దేశిత వ్యవధిలో నిర్మాణపనులు శరవేగంగా సాగాలన్నారు. సిఆర్‌డిఎ ఈ విషయంలో ప్రతి అంశంలో దృష్టి పెట్టాలన్నారు.పురపాలక శాఖా మంత్రి పి,నారాయణ అధ్యక్షతన జరిగిన సిఆర్‌డిఎ 47వ అథారిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అనేకంశాలను పురపాలక శాఖా మంత్రి పి,నారాయణ, సిఆర్‌డిఎ అధికారులు ఆయన దృష్టికి తీసుకుని వచ్చారు.అంతకు ముందుగా జీవోఎం కూడా సమావేశమై రాజధానిలో భూ కేటాయింపులపై నిర్ణయం తీసుకుంది. రూ.514 కోట్లతో గెజిటెడ్ అధికారుల నివాస భవనాల నిర్మాణం చేపట్టనుంది. అలాగే అక్కడ అదనపు మౌలిక సదుపాయాలు కల్పన కోసం 194 కోట్లకు సిఆర్‌డిఎ అథారిటీ అనుమతి ఇచ్చింది. 9 టవర్‌ల నాన్ గెజిటెడ్ అధికారుల నివాసాలు, మౌలిక సదుపాయాలకు 517 కోట్లతో టెండర్‌లకు అనుమతి ఇచ్చింది. మొత్తంగా 1732.31 కోట్లకు అనుమతి ఇచ్చారు.

15 ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణం కోసం అనుమతి ఇచ్చారు. 494 కోట్లతో పనులు చేపట్టేందుకు సిఆర్‌డిఎ అనుమతి ఇచ్చింది. 3.5 కిలోమీటర్ల ని3 ఎలివేటెడ్ రోడ్డుకు, 15 రహదారులను జాతీయ రహదారికి అనుసంధానం కోసం 70 కోట్ల రూపాయలు కేటాయించారు. 13 రహదారులను జాతీయ రహదారికి అనుసంధానం కోసం 387 కోట్ల రూపాయలతో పనులు చేపట్టేం దుకు అనుమతి ఇచ్చింది. జీవోఎంలోనూ వివిధ సంస్థలకు భూ కేటాయింపులు చేస్తూ నిర్ణయించింది. లా యూనివర్సిటీకి 55 ఎకరాలు, క్వాంటం వ్యాలీకి 50 ఎకరాలు, బసవతారకం ఆస్పత్రికి అదనంగా 6 ఎకరాలు కేటాయించింది. గతంలో ఈ సంస్థకు 15 ఎకరాలు కేటాయింపు చేసింది. ఆదాయపు పన్ను శాఖకు 0.78 ఎకరాలు, రెడ్ క్రాస్ సొసైటీకి 0.78, కోస్టల్ బ్యాంకుకు 0.40 ఎకరాల కేటాయించారు. ఐఆర్‌సిటిసికి ఎకరా భూమి కేటాయిస్తూ నిర్ణయించారు. ఇవాళ 7 సంస్థలకు భూ కేటాయింపులు చేస్తూ మంత్రుల కమిటీ నిర్ణయం తీసుకుంది. గతంలో 64 సంస్థలకు భూ కేటాయింపులు జరిగాయి. ఇప్పటి వరకూ 1050 ఎకరాల మేర భూ కేటాయింపులు రాజధాని ప్రాంతంలో జరిగా >>2

## వల్లభనేని రిమాండ్ పొడిగింపు

**విజయవాడ,మే6,ప్రభాతవార్తప్రతినిధి:** గన్నవరం టిడిపి కార్యాలయంపై దాడి కేసులో ఫిర్యాదు దారుడు సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్సీ నేత వల్లభనేని వంశీ రిమాండ్‌ను పొడిగిస్తూ విజయవాడ ఎస్సీ ఎస్టీ ప్రత్యేక కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కేసుకు సంబంధించి వంశీ రిమాండ్ ముగియడంతో ఈరోజు (మంగళవారం) ఉదయం జిల్లా జైలు నుంచి వంశీని ఎసిబి కోర్టుకు తీసుకొచ్చారు పోలీసులు. వంశీని కోర్టులో హాజరుపర్చారు. ఈ సందర్భంగా వంశీకి ఈనెల 13వ వరకు రిమాండ్‌ను న్యాయస్థానం పొడిగించింది. మరోవైపు వంశీకి కుటుంబసభ్యులతో మాట్లాడేందుకు ఎస్సీ, ఎస్టీ కేసుల ప్రత్యేక న్యాయస్థానం గంటపాటు అనుమతి ఇచ్చింది. తనకు శ్వాస సమస్య >>2

07-05pg2exHMNWJQE.qxd:07-05pg2exHMNWJQE.qxd 01/01/01 9:30 AM Page 1



# 'గాలి' సోదరులకు ఏడేళ్ల జైలు

>> హైకోర్టు ఇదివరకే డిశ్చార్జి చేసింది. అయితే నాటి గనుల శాఖ డైరక్టర్ ఎ3 నిందితుడు రాజగోపాల్‌కు అవినీతి నిరోధక చట్టం కింద మరో నాలుగేళ్ల శిక్ష అదనంగా పడింది.

ఉమ్మడి ఎపిలో ఓబుళాపురం మైనింగ్ వ్యవహారం తీవ్ర సంచలనం రేపడం తెలిసిందే. ఎపిలోని అనంతపురంలో గనులను లీజుకు తీసుకుని మరోచోట అ క్రమంగా మైనింగ్ చేసినట్లు అభియోగాలు వచ్చాయి. 2007 జూన్ 18వ తేదీన ఓఎంసికి లీజులు కేటాయిస్తూ అప్పటి వైఎస్ సర్కారు ఆదేశాలు జారీ చేసింది. ఇందులో క్యాప్టివ్ అనే పదాన్ని తొలగించారంటూ వచ్చిన ఆరోపణలపై 2009 డిసెంబర్ ఏడవ తేదీన సిబిఐ కేసు నమోదు చేసింది. ఓబుళాపురం మైనింగ్ వ్య వహారంలో సిబిఐ అధికారులు ఐపిసి 120 (బి), రెడ్‌విత్ 420, 409, 468, 471లతో పాటు సెక్షన్ 13 (2), రెడ్‌విత్ 13 (1) డి కింద కేసులు నమోదు చేశారు. ఈ కేసును నాటి సిబిఐ జాయింట్ డైరక్టర్ వివి లక్ష్మీనారాయణ విచారించారు. ఆయన నేతృత్వంలోని సిబిఐ బృందం హైదరాబాద్ నుంచి బళ్లారికి వెళ్లి రెండు రోజుల పాటు కాపుకాసి గాలి జనార్ధన్ రెడ్డి సహా ఇతర నిందితులను అరెస్టు చేయడం, వీరందరిని భారీ బందోబస్తు మధ్య రోడ్డు మార్గాన హైదరాబాద్‌కు తీసుకురావడం అప్పట్లో సంచలనం రేపింది. అనంతరం వీరిని చంచల్‌గూడ జైల్లో నిర్బంధించారు. చంచల్‌గూడ జైల్లో గాలి జనార్ధన్ రెడ్డి సహా ఇతర నింది తులు ఏడాదిన్నరకు పైగా వున్నారు. కాగా ఇదే కేసులో గాలి జనార్ధన్ రెడ్డికి నాటి సిబిఐ కోర్టు న్యాయమూర్తి పట్టాభి రామారావు అక్రమంగా బెయిల్ ఇచ్చినందుకు అరెస్టయి జైలు పాలవడం మరో సంచలనం రేపింది.. ఈ కేసులో పట్టాభి రామారావుకు గాలి జనార్ధన్ రెడ్డి వంద కోట్ల రూపాయల లంచం ఇచ్చినట్లు అభియోగాలు వచ్చాయి. ఇలా ఓబుళాపురం కేసులో మొదటి నుంచి అన్ని అంశాలు సంచలనం రేపాయి. ఈ కేసులో తెలంగాణ హైకోర్టులో స్టే రావడం, డివిజన్ బెంచ్ దీనిని ఎత్తేయడం, పలురకాల పిటిషన్ల కారణంగా దాదాపు 15 ఏళ్ల పాట విచారణ సాగింది. ఈ క్రమంలోనే కేసు విచారణ కు ఐదేళ్ల సమయం పట్టింది. 2009 నుంచి 2014 వరకు ఓబుళాపురం మైనింగ్ కేసులో సిబిఐ నాలుగు ఛార్జిషీట్లను దాఖలు చేసింది. ఇందులో 2011లో మొదటి చార్జిషీట్ దాఖలు చేయగా 2014లో చివరి ఛార్జిషీట్ దాఖలు చేశారు. ఈ కేసులో 219 మంది సాక్షులను విచారించగా ప్రత్యక్షంగా పరోక్షంగా పలు సాక్ష్యాలు, ఆధారాలను సిబిఐ సేకరించి కోర్టుకు సమర్పించింది. ఓబుళాపురం గనుల కేటాయింపు, తవ్వకాలకు సంబంధించి అత్యాధునిక పరికరాలతో సిబిఐ ఆధారాలను సేకరించింది. అక్రమ ంగా తవ్వకాలు చేయడం, రవాణా, ఎగుమతులు, విక్రయాలలో భారీగా అవకతవకలు జరిగినట్లు సిబిఐ గుర్తించింది. ఎపి, కర్నాటకలో పెద్ద ఎత్తున అక్రమంగా ఇనుప ఖనిజం తవ్వకాలు చేసినట్లు సిబిఐ గుర్తించింది. ఓబుళాపురం గనుల నుంచి విదేశాలకు అక్రమంగా 60 మెట్రిక్ టన్నుల ఇనుప ఖనిజం ఎగుమతి అయి నట్లు సిబిఐ గుర్తించింది, ఇదంతా అక్రమ, బినామీ లావాదేవీల వల్ల జరిగాయని సిబిఐ విచారణలో తేలింది. ఈ కేసు విచారణలో భాగంగా 3337 డాక్యుమెం ట్లను సిబిఐ అధికారులు పరిశీలించారు. ఓబుళాపురం గనుల తవ్వకాలలో సర్కారు కేటాయించిన 68 హెక్టార్లలో కాకుండా ఇతరచోట్ల భారీగా అక్రమంగా మైని ంగ్ చేసినట్లు సిబిఐ గుర్తించింది. దీని ద్వారా ప్రభుత్వ ఖజానాకు 844 కోట్ల రూపాయల నష్టం వాటిల్లిందని పేర్కొన్న సిబిఐ ఇదే అంశాన్ని ఛార్జిషీట్‌లో పొందుపరిచింది. ఈ కేసు విచారణలో భాగంగా 219 సాక్షులను న్యాయస్థానం ఎదుట సిబిఐ హాజరు పరిచి వారి వాంగ్మూలాన్ని కోర్టులో పొందు పరిచింది. దీని ఆధారంగా చాలా విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈ కేసులో నాటి గనుల శాఖ మంత్రిగా వున్న సబిత ఇంద్రారెడ్డి మినహా మిగతా నిందితులంతా అరెస్ట యి జైలుకు వెళ్లారు. ఈ కేసులో తన పాత్ర లేదని సబిత ఇంద్రారెడ్డి డిశ్చార్జి పిటిషన్ వేసినా కోర్టు దానిని పరిగణలోకి తీసుకోలేదు. ఈ కేసు విచారణ సుదీర్ఘ ంగా సాగింది. దీనిపై మంగళవారం తుది తీర్పు రానుందని ముందుగానే తెలియడంతో నాంపల్లి కోర్టుల ప్రాంగణం వద్ద భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. తీర్పు నేపథ్యంలో గాలి జనార్ధన్ రెడ్డి, సబిత రెడ్డి సహా పలువురు కోర్టుకు హాజరయ్యారు. చివరకు దీనిపై సిబిఐ కోర్టు తుది తీర్పులో ఎ1 గా వున్న గా లి శ్రీనివాస్ రెడ్డి, ఎ2గా వున్న గాలి జనార్ధన్ రెడ్డి, ఎ3గా వున్న విడి రాజగోపాల్, ఎ4గా వున్న ఓబుళాపురం మైనింగ్ కంపెనీకి, ఎ7గా వున్న అలీ ఖాన్‌తో పాటు ఓఎంసి కంపెనీకి సిబిఐ కోర్టు ఏడేళ్ల శిక్షను. పది వేల రూపాయల జరిమానాను విధించింది. కోర్టు తీర్పు వెలు వరించే సమయంలో కోర్టు హాల్‌లోనే వు న్న గాలి జనార్ధన్ రెడ్డి తనకు శిక్షను తగ్గించాలని వేడు కున్నారు. తాను ఇప్పటికే నాలుగేళ్ల పాటు జైల్లో వున్నానని, ప్రస్తుతం ఎంఎల్‌ఎగా వున్నానని, ప్రజా జీవితంలో వుండాల్సి వుండడంతో శిక్షను తగ్గించాలని కోరగా దీనికి న్యాయమూర్తి మండిపడ్డారు. మీరు యావజ్జీవ శిక్షకు అర్హులని తెలిపారు. మీకు పదేళ శిక్ష ఎందుకు విధించ కూడదని ప్రశ్నించారు. ఇదే కేసులో ఆరోపణలు ఎదుర్కొన్న నాటి గనుల శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఐఎఎస్ అధికారి కృపానందంల ను సిబిఐ కోర్టు నిర్ధోషులుగా ప్రకటించింది. వీరిద్దరిపై ఆరోపణలకు ఎలాంటి ఆధారాలు లేవని కోర్టు పేర్కొంది. కాగా ఈ కేసులో నాటి గనుల శాఖ డైరక్టర్ విడి రాజగోపాల్‌కు అదనంగా మరో నాలుగేళ్ల జైలు శిక్షను సిబిఐ కోర్టు విధించింది. అప్పట్లో ఆయన భూగర్భ గనుల శాఖ డైరక్టర్‌గా వున్న ందున అవినీతి నిరోధక చట్టం కింద ఆయనకు అదనపు శిక్షను కోర్టు విధించింది. ప్రభుత్వ అధికారిగా వుంటే అక్రమాలకు పాల్పడినందుకు రాజగోపాల్‌కు మొ త్తం మీద 11 ఏళ్ల జైలు శిక్ష పడింది.

# భారీ వర్షాలు

>> శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్య సాయి, వైఎస్సార్, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో తేలికపాటి వర్షాలకు అవకాశముందని చెప్పింది.

మరోవైపు సోమవారం నంద్యాల జిల్లా పసుపులలో 42.5,వైఎస్సార్ జిల్లా జమ్మల మడుగులో 42.4, పల్నాడు జిల్లా రావి పాడులో 42.1 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని వెల్లడించింది.

# ధనుంజయ్

>> నుంచి రక్షణ కల్పించేందుకు సుప్రీం కోర్టు నిరాకరించింది. ఎపి హైకోర్టులోనే ఈ కేసును చేర్చుకోవాలని స్పష్టం చేసింది. ఎపి హైకోర్టులో ఈ కేసుకు సంబంధించి తమకు ముందస్తు బెయిల్ ఇవ్వాలని ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డితో పాటు గోవిందప్ప పిటిషన్ దాఖలు చేశారు. ఈ ముందస్తు బెయిల్ పిటిషన్‌పై కౌంటర్ వేసేందుకు సమయం కావాలని ప్రభుత్వం తరపు న్యాయవాది రెండు రోజుల క్రితం కోరారు.

అప్పటి వరకు కూడా అరెస్ట్ నుంచి రక్షణ కల్పించాలని ఈ ముగ్గురు హైకోర్టును అభ్యర్థించారు. కానీ హైకోర్టు అందుకు నిరాకరించింది. దీంతో ముగ్గురు సుప్రీం కోర్టును ఆశ్రయించగా.. అక్కడ కూడా వీరికి నిరాశే ఎదురైంది. అరెస్ట్ నుంచి రక్షణ కల్పించేందుకు నిరాకరించడంతో పాటు ఈ కేసులో జోక్యం చేసుకుందు కూడా నిరాకరించింది సుప్రీం ధర్మాసనం. దీంతో ఈ ముగ్గురు పేర్లను ఈ కేసులో చేర్చుతూ సిట్ మెమో దాఖలు చేసింది. ఈ మెమోను కోర్టు పరిగణలోకి తీసుకోవాల్సి ఉంది. కోర్టు ఈ మెమోను పరిగణలోకి తీసుకుంటే ఈ ముగ్గురిని ఏపీ లిక్కర్ స్కాంలో నిందితులుగా చేర్చినట్టు అవుతుంది.

# రాష్ట్ర పండుగగా సత్యసాయి శతజయంతి



**శ్రీసత్యసాయి జిల్లా, మే 6, ప్రభాతవార్త ప్రతినిధి:** భగాన్ సత్యసాయి శతజయంతి ఉత్సవాలను రాష్ట్ర పండుగగా జరువుకుందామని ప్రిన్సిపల్ సెక్రెటరీ ముఖేష్‌కుమార్ మీనా మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ యేడాది నవంబర్ 23న సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాలను రాష్ట్ర పండుగగా జరుపుకోవడానికి అధికారులందరూ తగిన ఏర్పాట్లు పూర్తీచేయాలనిఆదేశించారు. శ్రీసత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ ఈ జయంతి ఉత్సవాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టాలని ఇప్పటి నుండే సన్నాహాలు చేస్తోందన్నారు. ఈ జయంతిఉత్సవాలకు దాదాపు 11 లక్షల మంది భక్తులు, పర్యాటకులు విచ్చేయను న్నట్లు సమాచారం.

# 'గాలి'ని వెంటాడిన ఓబుళాపురం మైనింగ్ కేసు

## ఎమ్మెల్యేగా గెలిచినా ఫలించని ఎత్తులు

## కెఆర్‌సిపిని బిజెపిలో విలీనం చేసిన జనార్ధన్ రెడ్డి

**అనంతపురం, మే 6 ప్రభాతవార్త బ్యూరో :** అనంతపురం జిల్లా డి హీరేహాల్ మండలంలో ఓబుళాపురం మైనింగ్ గనులను దోచుకున్నాడన్న కారణంతో ఓబుళాపురం మైనింగ్ అధినేత, గంగావతి శాసనసభ్యుడు గాలి జనార్ధన్‌రెడ్డికి ఏడేళ్లపాటు నాంపల్లి సిబిఐ స్పెషల్ కోర్టు శిక్ష విధించడం చర్చనీయాంశంగా మారింది. ఓబుళాపురం మైనింగ్ కేసులో డివి.శ్రీనివాసరెడ్డి, గాలి జనార్ధన్‌రెడ్డి, మైనింగ్ శాఖ రిటైర్డ్ అధికారి రాజగోపాల్, పిఎ ఆలీ, లింగారెడ్డి (చనిపోయాడు)లపై సిబిఐ కోర్టు ఏడేళ్లపాటు శిక్ష విధిస్తూ తెలంగాణ మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఐఎఎస్ అధికారి కృపానందన్‌లను నిర్ధోషులుగా ప్రకటిస్తూ కోర్టు తీర్పునిచ్చింది. 2011 సెప్టెంబర్ 5వ తేదిన ఓబుళాపురం మైనింగ్ కేసులో సిబిఐ అధికారులు గాలి జనార్ధన్‌రెడ్డిని బళ్లారిలో అరెస్టు చేశారు. ఈ కేసులో మూడున్నరేళ్ల పాటు హైదరాబాద్‌లోని చెర్లపల్లి జైలులో గాలి జనార్ధన్‌రెడ్డి శిక్ష అనుభవించారు. 2015 జనవరిలో సుప్రీం కోర్టు గాలి జనార్ధన్‌రెడ్డికి బెయిల్ ఇచ్చింది. ఆ బెయిల్‌లో షరతులు విధించింది. బళ్లారి, అనంతపురం, వైఎస్ఆర్ కడప జిల్లాలకు వెళ్లరాదని అప్పట్లో గాలి జనార్ధన్‌రెడ్డికి సుప్రీం కోర్టు ఆంక్షలు విధించింది. ఒక ఏడాది క్రితం ఆ మూడు జిల్లాలకు కూడా గాలి జనార్ధన్‌రెడ్డి వెళ్లేందుకు అనుమతిచ్చింది. దాదాపు 15 ఏళ్లుగా నాంపల్లిలోని సిబిఐ స్పెషల్ కోర్టు ఈ కేసును విచారించింది. ఎట్టకేలకు మంగళవారం సిబిఐ స్పెషల్ కోర్టు మాజీ మంత్రి ఓబుళాపురం గనుల అధినేత గాలి జనార్ధన్‌రెడ్డి తదితరులపై శిక్ష విధిస్తూ నిర్ణయం తీసుకోవడం హాట్ టాపిక్‌గా మారింది.

**ఫలించని గాలి రాజకీయ ఎత్తులు :**

కర్ణాటక రాష్ట్రం బళ్లారి జిల్లా చుట్టు పక్కల జిల్లాల్లో ఒక హవా కొనసాగించిన గాలి జనార్ధన్‌రెడ్డిని రాజకీయంగా ప్రయత్నాలు ముందుకు సాగలేదు. సుష్మస్వరాజ్ కేంద్ర మంత్రిగాఉన్నప్పుడు బళ్లారి చుట్టుపక్కల జిల్లాల్లో గాలి జనార్ధన్‌రెడ్డి హవా కొనసాగింది. ఓబుళాపురం గనులను అడ్డం పెట్టుకుని ఆర్థికంగా లబ్ది పొందడంతోపాటు రాజకీయంగా కూడా ముందుకు అడుగులు వేశారు. అప్పట్లో ఒకవైపు కర్ణాటకలో బిజెపి అండదండలు కొనసాగాయి. అదే సమయంలో రాష్ట్రంలో దివంగత నేత వైఎస్.రాజశేఖర్‌రెడ్డి సిఎంగా ఉన్నపుపడు ఆయన అండదండలు కూడా పుష్కలంగా గాలి జనార్ధన్‌రెడ్డికి లభించాయని బలంగా ఆరోపణలు వినిపించాయి. ఈ నేపథ్యంలో ఓబుళాపురం గనుల కేసు నడుస్తూ వచ్చింది. ఓబుళాపురం గనుల విషయంలో టిడిపి రాష్ట్ర నాయకులు కూడా గట్టి పోరాటాలే చేశారు. టిడిపి తరపున ఎమ్మెల్యేల బృందమే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు ఓబుళాపురం గనులను పరిశీలించేందుకు వచ్చారంటే అప్పట్లో పరిస్థితి ఎలా ఉండేదో అర్థం చేసుకోవచ్చు. బళ్లారి జిల్లా రాజకీయాల్లో తనదైన శైలిలో గాలి జనార్ధన్‌రెడ్డి చక్రం తిప్పిన చరిత్ర ఉంది. బళ్లారి బిజెపి కీలక నేత శ్రీరాములు ఒకప్పుడు గాలి జనార్ధన్‌రెడ్డికి కొండంత అండగా నిలబడుతూ వచ్చారు. అయితే బళ్లారి జిల్లా రాజకీయాలు మారుతూ వచ్చాయి, మిత్రులు శత్రువులు అయ్యారు. గాలి జనార్ధన్‌రెడ్డి శ్రీరాములు మధ్య విభేదాలు రేగాయి, మూడేళ్ల క్రిందట ఓబుళాపురం గనుల కేసులో బెయిల్ మీద ఉన్న గాలి జనార్ధన్‌రెడ్డి కళ్యాణ రాజ్య ప్రగతి ప్రకాశ (కెఆర్‌పిపి) అనే కొత్త పార్టీని ఏర్పాటు చేశారు. ఆ పార్టీ తరపున 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బళ్లారి, కొప్పలు తదితర జిల్లాల్లో అభ్యర్థులను బరిలో దింపారు. బళ్లారి సిటీ నియోజకవర్గం నుంచి గాలి జనార్ధన్ నుంచి లక్ష్మి అరుణను బరిలో దింపగా, కొప్పల జిల్లా గంగావతి నుంచి గాలి జనార్ధన్‌రెడ్డి బరిలో దిగారు. ఆ ఎన్నికల్లో గాలి జనార్ధన్‌రెడ్డి సోదరులు బిజెపి తరుపున పోటీ చేశారు. కొప్పల్ జిల్లా గంగావతి నుంచి కెఆర్‌పిపి తరుపున గాలి జనార్ధన్‌రెడ్డి ఒక్కరే గెలిచి అసెంబ్లీలో అడుగు పెట్టారు. ఆ ఎన్నికల్లో గాలి తప్ప కెఆర్‌పిపి అభ్యర్థులు ఎవరూ గెలవలేదు. ఆ ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం, ఎన్నికలు జరిగిన ఆరు నెలలకే కెఆర్‌పిపిని బిజెపిలోకి విలీనం చేయడం జరిగిపోయింది. ఈ నేపథ్యంలో రాజకీయంగా ఏదో ప్రయత్నం చేయాలని ఎమ్మెల్యే గాలి జనార్ధన్‌రెడ్డి చేసిన ప్రయత్నాలు కూడా ఫలించ లేదనిచెప్పవచ్చు.

# మాజీ ఎంపీ పాలకొండ రాయుడు మృతి



**కడప బ్యూరో మే 6 ప్రభాతవార్త:** రాజంపేట మాజీ శాసనసభ్యులు సుగవాసి పాలకొండ రాయుడు (80) మంగళవారం తెల్లవారుజామున మృతి చెందారు. అనారోగ్యం కారణంగా బెంగళూరులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఉదయం ఐదు గంటలకు తుది శ్వాస విడిచారు. 1978లో రాయచోటి అసెంబ్లీ స్థానం నుంచి జనతా పార్టీ టిక్కెట్‌పై ఎమ్మెల్యేగా గెలుపొందారు 1983లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో రాయచోటి నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసి విజయం సాధించి రికార్డు సృష్టించారు.1984లో రాయచోటి లోకసభ స్థానం నుంచి పోటీ చేసి ఎంపీగా విజయం సాధించారు 1999, 2004 ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచారు మొదటి నుంచి టిడిపిలోనే కొనసాగుతూ వచ్చారు రాయచోటి రాజకీయాల్లో పాలకొండ రాయుడుకు ప్రత్యేక స్థానం. ఈయన 1946లో రాయచోటిలోని మాసాపేటలో జన్మించారు. ఈయనకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. పెద్ద కుమారుడు సుగవాసి బాలసుబ్రమణ్యం కడప ఇన్చార్జ్ జడ్పీ చైర్మన్‌గా పని చేశారు, చిన్న కుమారుడు ప్రసాద్ బాబు టిటిడి బోర్డు సభ్యుడిగా పని చేశారు. ఈయన మృతి చెందడంతో రాయచోటి టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈయన మృతికి సంతాపం వ్యక్తం చేశారు. గురువారం పాలకొండ రాయుడు అంత్యక్రియలు రాయచోటిలో నిర్వహిస్తారని కుటుంబ సభ్యులు తెలిపారు.

# ఉద్యోగాల భర్తీ

>> వ్యక్తులకు భూకేటాయింపుల విషయంలో ఆచితూచి వ్యవహరించాలని స్పష్టం చేశారు. శ్రీశైలంలో వసతి గృహాలు ప్రభుత్వమే నిర్మించేలా చూడాలని చెప్పారు.

**ఏడాదికి రూ.1,300 కోట్లకు పైగా ఆదాయం**

రాష్ట్రంలో మొత్తం నోటిఫైడ్ ఆలయాలకు ఏడాదికి రూ.1,300 కోట్లకుపైగా ఆదాయం వస్తోంది. అందులో రూ.850 కోట్లు టాప్ 7 ఆలయాల నుంచి సమకూరుతోంది. రూ.5 లక్షలు కన్నా ఎక్కువ ఆదాయం వచ్చే ఆలయాల నుంచి 9 శాతం మొత్తాన్ని కామన్ గుడ్ ఫండ్ (సీజీఎఫ్) కింద జమచేస్తున్నారు. 2024-25లో సిజిఎఫ్‌కు రూ.149 కోట్లు రాగా... రాష్ట్రంలో వివిధ ఆలయాల్లో రూ.111 కోట్లతో 48 పనులు జరుగుతున్నాయి. మొత్తం నోటిఫైడ్ ఆలయాలు 25,028 కాగా, వీటిలో ప్రస్తుతం రూ.50 లక్షల పైన ఆదాయం వచ్చే 6ఏ కేటగిరి ఆలయాలు 169, రూ.15 లక్షల నుంచి రూ.50 లక్షలు వరకు ఆదాయం ఆర్జిస్తున్న 6బీ కేటగిరీ ఆలయాలు321, రూ.15 లక్షలు కన్నా తక్కువ ఆదాయం వచ్చే 6సీ కేటగిరీ ఆలయాలు24,538 ఉన్నాయి. దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఈ సమీక్షలో పాల్గొన్నారు.



మంగళవారం శ్రీనగర్‌లోని డాల్ లేక్‌లో మాక్ డ్రిల్ నిర్వహించిన ఎస్‌డిఆర్‌ఎఫ్ సిబ్బంది

# నేడు మాక్ డ్రిల్

>> జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ సభ్యులు ఒకరు చెప్పారు. ఈ నేపథ్యంలో సరిదిద్దాల్సిన అంశాలను గుర్తించామని తెలిపారు. బుధవారం మాక్‌డ్రిల్స్ నిర్వహించే ప్రాంతాలను 3 కేటగిరీలుగా విభజించారు. మొదటి కేటగిరీలో ఢిల్లీ, ముంబయి, సూరత్, వడోదర, కక్రాపూర్, తారాపూర్, తాల్చేర్, కోట, రావత్, చెన్నై, కల్పక్కం, నరోరా జిల్లాలు ఉన్నాయి. రెండో జాబితాలో హైదరాబాద్, విశాఖపట్నం సహా 201 జిల్లాలు ఉన్నాయి. మూడో జాబితాలో 45 జిల్లాలు ఉన్నాయి. ఇక పాకిస్థాన్‌తో సరిహద్దు ఉన్న రాష్ట్రాలు గుజరాత్, పంజాబ్, హరియాణా, జమ్ముకశ్మీర్‌కు ప్రత్యేక సూచనలు జారీ చేసింది కేంద్ర ప్రభుత్వం. పాకిస్థాన్‌పై భారత్ ప్రతీకార దాడులు చేయవచ్చనే అంచనాలు నెలకొన్న తరుణంలో కేంద్ర హోంశాఖ రాష్ట్రాలకు కీలక ఆదేశాలు జారీ చేసింది. పాక్ కూడా ప్రతిదాడికి దిగితే అందుకు ముందుగానే రాష్ట్రాలను సిద్ధం చేస్తోంది. సమాచార మంత్రిత్వ శాఖ వివరాల ప్రకారం, ఎయిర్‌రెయిడ్ హెచ్చరిక సైరెన్ల గురించి, ప్రతికూల పరిస్థితుల్లో పౌరులకు వారిని వారు ఎలా కాపాడుకోవాలో ట్రైనింగ్ ఇవ్వడం, బంకర్లు ట్రెంచ్‌లను శుభ్రం చేసుకునే సన్నద్ధతపై మాక్ డ్రిల్స్ ఉంటాయి. అంతేకాకుండా క్రాష్ బ్లాకౌట్స్, కీలకమైన ప్లాట్లు, ఇన్‌స్టాలేషన్ల వద్ద ముందస్తుగా శత్రువులకు దొరకకుండా జాగ్రత్త పడటం, అత్యవసర సమయంలో మనుషులను తరలించే ప్రణాళికలు గురించి ఈ డ్రిల్స్ ఉంటాయి. ఇప్పటికే పంజాబ్, హర్యానా, గుజరాత్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలు మాక్‌డ్రిల్స్‌కు కీలక ప్రదేశాలను ఎంపికచేసాయి. మహారాష్ట్ర ప్రభుత్వం అయితే 19 చోట్ల ఈడ్రిల్స్ ఏకకాలంలో నిర్వహించేందుకు నిర్ణయించింది. అలాగే సముద్రజలాలున్న ప్రాంతాల్లోకూడా ఈ మాక్‌డ్రిల్స్‌కు ఏర్పాట్లుజరిగాయి.

# పొడిగింపు

>> తీవ్రంగా ఉందని ఈ సందర్భంగా వంశీకి కోర్టుకు తెలియజేశారు ఈ కేసులో వంశీతో పాటు మరో ఐదుగురు నిందితులకు నేటితో రిమాండ్ గడువు ముగియనుంది. దీంతో వారందరినీ విజయవాడ ప్రత్యేక కోర్టులో హాజరుపర్చారు. విచారణ జరిపిన న్యాయస్థానం రిమాండ్ పొడిగిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. ప్రస్తుతం నిందితులంతా విజయవాడ జిల్లా జైలులో రిమాండ్ ఖైదీలుగా ఉన్నారు. సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో కీలక నిందితులు వంశీతో పాటు వెలినేని శివరామకృష్ణ ప్రసాద్, గంటా వీర్రాజు, నిమ్మ చలపతి, వేల్పూరు వంశీబాబు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

కిడ్నాప్‌కు సంబంధించి ఇప్పటికే వంశీని కస్టడీలోకి తీసుకున్న పోలీసులు కీలక సమాచారాన్ని రాబట్టినట్లు తెలుస్తోంది. అయితే ఈకేసులో మరికొంత మంది నిందితులు పరారీలో ఉన్నారు. వారి పట్టుకునేందుకు ప్రత్యేక బృందాల గాలింపుచర్యలు కొనసాగుతున్నాయి. సత్యవర్ధన్‌ను ఎందుకు కిడ్నాప్ చేశారు, ఎవరి ఆదేశాల మేరకు చేశారనే విషయాన్ని రాబట్టాల్సి ఉంది. మధ్యవర్తులుగా కొంతమంది కీలకంగా వ్యవహరించినట్లు పోలీసులు గుర్తించారు. దీంతో వారిని కూడా పట్టుకోవాల్సి ఉంది. వారిని పట్టుకు నేందుకు పోలీసుల ప్రయత్నాలు చేస్తున్నారు.

# అనుమతివ్వండి

>> ప్రాజెక్టుని ఆయన సందర్శించారన్నారు. అంతేకాకుండా పనుల షెడ్యూల్‌ని నిర్ణయించి ప్రతి 15 రోజులకు ఓసారి సచివాలయంలో సమీక్షిస్తున్నారన్నారు. అందువల్లనే పోలవరం ప్రాజెక్టు పనులు పరుగులు పెడుతున్నాయని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధి, పోలవరం ప్రాజెక్ట్ పైనే ఆధారపడి ఉందన్న అంశాన్ని మంత్రి వారికి విశదీకరించారు. ఇప్పటికే గ్యాప్2 లో డి వాల్ నిర్మాణం పనులు, ఎగువకాఫర్ డ్యామ్‌బలోపేతం చేయడానికి వీలుగా నిర్మిస్తున్న బట్రస్ డ్యామ్ పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు.

గ్యాప్ 1,గ్యాప్ 2,తో పాటు మిగిలిన పనులకు సంబందించిన డిజైన్స్‌కు, త్వరితగతిన అనుమతులుఇస్తే,అనుకున్న సమయా నికి ప్రాజెక్ట్ పనులు పూర్తి చేయగలుగుతాం అని నిపుణులను మంత్రి నిమ్మల కోరారు. ప్యానల్ అఫ్ ఎక్స్పర్ట్స్ కమిటీ, సిడబ్ల్యూసి, పిపిఏ, ఆఫ్రి, మరియు ఏజెన్సీ లు సమన్వయం తో పని చేస్తూ లక్ష్యానికి ముందే పోలవరం ప్రాజెక్ట్ పూర్తి చేయాలని మంత్రి రామానాయుడు అన్నారు.

# అమరావతి నిర్మాణాలు

>> యని పురపాలకశాఖా మంత్రి పి,నారాయణ సిఎం చంద్రబాబు దృష్టికి తీసుకుని వచ్చారు. అమరావతి కోర్ క్యాపిటల్ ఏరియాలో గజిటెడ్ నాన్ గజిటెడ్ ఉద్యోగుల నివాసానికై నాలుగు ప్యాకేజీల్లో టవర్ల నిర్మాణానానికై రూ.1,732.31 కోట్ల విలువైన పనుల టెండర్లకు సిఆర్‌డిఎ ఆమోదం తెల్పింది. తెలిపారు. ఈ సమావేశంలో రాజధాని అమరావతి అభివృద్ధి పనులకు సంబంధించిన పలు టెండర్లను ఆమోదించారు. 2014-19 మధ్య కాలంలో చేపట్టిన గజిటెడ్ అధికారుల టవర్ల నిర్మాణ పనులను పూర్తి చేసేందుకు రూ.514.41 కోట్ల విలువైన టెండర్లకు, బాహ్య మౌలిక సదుపాయాల కల్పనకు రూ.194.73 కోట్ల విలువైన టెండర్లకు సిఆర్‌డిఎ సమావేశంలో ఆమోదం తెల్పడం జరిగిందన్నారు. నాన్ గజిటెడ్ ఉద్యోగుల నివాసానికై తొమ్మిది టవర్ల నిర్మాణానికై రూ.506.67 కోట్ల విలువైన టెండర్లకు మరియు మరో 12 టవర్ల నిర్మాణానికి, మౌలిక వసతుల కల్పనకు రూ.517.10 కోట్ల విలువైన టెండర్లకు ఈ సమావేశంలో ఆమోదం తెలిపింది.. 190లీటర్లుసామర్థంగల వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ నిర్మాణానికి, ఐదేళ్ల పాటు ఆపరేషన్. నిర్వహణకై రూ.560.57 కోట్ల విలువైన టెండర్లకు మరియు ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణానికి రూ.494.86 కోట్ల విలువైన టెండర్లకు ఆమోదం తెలింది. జాతీయ రహదారికి అనుసంధానం అయ్యే ఇ3, ఇ13 మరియు ఇ15 రోడ్ల నిర్మాణానికై అవసరమైన టెండర్లను పిలిచేందుకు కూడా ఈ సమావేశంలో ఆమోదం తెలిపింది. ఇ3 సీడ్‌యాక్సిస్ రోడ్డులో 1.5 కి.మి. మేర ఎలివేటెడ్ రోడ్ల నిర్మాణానికి మరియు 4.10 కి.మి. ఇ13 రోడ్డును రూ.384.78 కోట్లుతో పొడిగించేందుకు 3.98 కి.మి. ఇ15 రోడ్డును రూ.70 కోట్లతో పొడిగించేందుకు ఆమోదం తెలిపింది.ఈ సమావేశంలో అనేక కీలకంశాలపై చంద్రబాబు విశ్లేషణాత్మకంగా ఆయా ప్రాజెక్టులపై మాట్లాడారు.ప్రతి అంశంలోను కార్యచరణతో ఉండాలని సూచించారు.

# 4 రాష్ట్రాల జలవనరుల మంత్రుల భేటీ నేడు!

## -వాయిదా కోరిన ఎపి

**విజయవాడ,మే 6,ప్రభాతవార్త ప్రతినిధి:** బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ అవార్డు నోటిఫై చేయడంతో పాటు అమలు చేయాలంటూ కర్ణాటక ప్రభుత్వ అభ్యర్థనపై భాగస్వామ్య రాష్ట్రాల జలవనరుల మంత్రులతో కేంద్రం సమావేశాన్ని ఏర్పాటు చేసింది. కేంద్ర జల్‌శక్తి మంత్రి పాటిల్ మే 7న సమావేశం ఏర్పాటు చేసి నాలుగు రాష్ట్రాల మంత్రులకు ఈ మేరకు ఆహ్వానం పంపారు. నాలుగు రాష్ట్రాల మధ్య కృష్ణా జలాలు పంచుతూ బ్రిజేష్ ట్రిబ్యునల్ తన తుది నిర్ణయాన్ని 2013 నవంబరులో వెలువరించింది. ఈ నిర్ణయంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటీషన్‌ను దాఖలు చేసి అమలుపై స్టే పొందింది. రాష్ట్ర విభజన తర్వాత రెండు తెలుగు రాష్ట్రాల మధ్య నీటి పంపకాలకు సంబంధించి బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్‌కే అందను అంశాలుఅప్పగించి పరిష్కరించాలని కేంద్రం నోటిఫికేషన్ ఇచ్చింది. తెలుగు రాష్ట్రాలమధ్య పంపకాల అంశం ఎలాగూ ట్రిబ్యునల్ పరిధిలో ఉన్నందున బ్రిజేష్ ట్రిబ్యునల్ అవార్డుపై నోటిఫికేషన్ ఇవ్వాలని కేంద్రానికి కర్ణాటక విన్నవించింది. ఈ విన్నపంపై తాజా సమావేశం ఏర్పాటయ్యింది. భేటీని రెండు వారాల పాటు వాయిదా వేయాలని ఆంధ్రప్రదేశ్ కోరింది.

# వారం - వర్జ్యం

తేది : 07-05-2025, బుధవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
వైశాఖ మాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, శుక్ల పక్షం
దశమి ఉ.10.21
పూర్వఫల్గుణి సా.6.19
వర్జ్యం రా.2.22-తె.4.09
దు.ఉ.11.40-మ.12.31
శుభసమయం:ఉ.9.15-9.50
రాహుకాలం - మ.12.00-1.30

# వార్తాఫలం

**మేషం :** విలువైన విషయాలు తెలుసుకుంటారు. మీలోని ప్రతిభాపాటవాలు వెలుగులోకి వస్తుంది. వాహనసౌఖ్యం.

**వృషభం :** వ్యవహారాలలో విజయం సాధిస్తారు. దూరప్రాంతాల నుండి విలువైన సమాచారం అందుకుంటారు.

**మిథునం:** బంధువుల నుండి శుభవార్తలు అందుకుంటారు. వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. వస్తు సేకరణ.

**కర్కాటకం:** ఉద్యోగాలలో మరింత ఉత్సాహంగా సాగుతారు. సన్నిహితులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించు కుంటారు.

**సింహం:** ఆర్థిక లావాదేవీలు నిరుత్సాహ పరుస్తాయి. పనులలో జాప్యం జరిగినా విదానంగా పూర్తి చేస్తారు.

**కన్య :** ఆకస్మిక ప్రయాణాలలో తొందరపాటు వద్దు. వృత్తి, వ్యాపారాలలో చికాకులు ఎదురైన అధిగమిస్తారు.

**తుల :** ఉద్యోగాలలో కొద్దిపాటి చికాకులు ఎదురైన అధిగమించి ముందుకు సాగుతారు. ఆలయ దర్శనాలు.

**వృశ్చికం:** ప్రయాణాలలో మార్పులు వుంటాయి. ముఖ్యమైన పనులలో జాప్యం జరిగినా నిదానంగా పూర్తి చేస్తారు.

**ధనుస్సు:** సోదరులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. ఆరోగ్యంపట్ల మెలుకువ అవసరం.

**మకరం:** గృహ నిర్మాణ ఆలోచనలు నిదానంగా కార్యరూపం దాలుస్తాయి. వృత్తివ్యాపారాలలో స్వల్ప లాభాలు.

**కుంభం:** ఉద్యోగాలలో ఒత్తిడులు పెరిగినా అధిగమిస్తారు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది.

**మీనం :** కొత్త పనులకు శ్రీకారం చుట్టి సకాలంలో పూర్తి చేస్తారు. విందు, వినోదాలలో పాల్గొంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



మంగళవారం ముర్షిదాబాద్ ప్రాంతంలో బాధితులను పరామర్శిస్తున్న బెంగాల్ సిఎం మమతా బెనర్జీ

# అమరావతిలో ఇప్పటి వరకూ 71 సంస్థలకు 1,050 ఎకరాలు కేటాయింపు

## - పురపాలకశాఖా మంత్రి పి.నారాయణ

**విజయవాడ,మే6,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర రాజధాని అమరావతి కోర్ క్యాపిటల్ ఏరియాలో పలు సంస్థలకు భూముల కేటాయింపుకు సంబంధించి మంత్రుల బృందం సమావేశం నేడు జరిగిందని, ఈ సమావేశంలో ఏడు సంస్థలకు భూములను కేటాయించడం జరిగిందని మంత్రి తెలిపారు. ఆయన మంగళవారం సాయంత్రం మీడియాతో మాట్లాడుతూ మంత్రి వర్గ ఉపసంఘంలో తీసుకున్న నిర్ణయాలపై సీఆర్డీఏ సమావేశంలోను చర్చించామన్నారు. న్యాయ విశ్వ విద్యాలయాలనికి 55 ఎకరాలు, క్వాంటమ్ వేలీకి 50 ఎకరాలు, ఆదాయ పన్ను శాఖకు 0.78 ఎకరాలు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీకి 0.78 ఎకరాలు, కోస్టల్ బ్యాంక్ హెడ్ ఆఫీసుకి 0.40 ఎకరాలు మరియు ఐఆర్సిటిసి హోటల్స్ కి ఒక ఎకరం కేటాయించడం జరిగిందని మంత్రి తెలిపారు.

రూ.506.67 కోట్ల విలువైన టెండర్లకు మరియు మరో 12 టవర్ల నిర్మాణానికి, మౌలిక వసతుల కల్పనకు రూ.517.10 కోట్ల విలువైన టెండర్లకు ఈ సమావేశంలో ఆమోదం తెల్పడం జరిగిందని మంత్రి తెలిపారు. 190 ఎంఎల్‌డి సామర్థంగల వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ నిర్మాణానికి, ఐదేళ్ల పాటు ఆపరేషన్ మరియు నిర్వహణకై రూ.560.57 కోట్ల విలువైన టెండర్లకు మరియు ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణానికి రూ.494.86 కోట్ల విలువైన టెండర్లకు ఆమోదం తెల్పడం జరిగిందన్నారు. జాతీయ రహదారికి అనుసంధానం అయ్యే ఇ3, ఇ13 మరియు ఇ15 రోడ్ల నిర్మాణానికై అవసరమైన టెండర్లను పిలిచేందుకు కూడా ఈ సమావేశంలో ఆమోదం తెల్పడం జరిగిందన్నారు. ఇ3 సీడ్ యాక్సిస్ రోడ్డులో 1.5 కి.మి. మేర ఎలివేటెడ్ రోడ్ల నిర్మాణానికి మరియు 4.10 కి.మి. ఇ13 రోడ్డును రూ.384.78 కోట్లుతో పొడిగించేందుకు మరియు 3.98 కి.మి. ఇ15 రోడ్డును రూ.70 కోట్లతో పొడిగించేందుకు ఆమోదం తెల్పడం జరిగిందన్నారు. బసవతారకం క్యాన్సర్ ఇన్స్టిట్యూటు గతంలో 15 ఎకరాలు ఇవ్వడం జరిగిందనీ, వైద్య కళాశాల నిర్మాణానికి ఇప్పుడు మరో 6 ఎకరాలను కేటాయించడం జరిగిందన్నారు. గతంలో 64 సంస్థలకు భూములను కేటాయించడం జరిగిందన్నారు. ఈ విధంగా ఇప్పటి వరకూ మొత్తం 71 సంస్థలకు 1,050 ఎకరాలను కేటాయించడం జరిగిందని మంత్రి తెలిపారు.

VJA 3rd 07-05Pg3exHMNWJQETKPVR.qxd:07-05Pg3exHMNWJQETKPVR.qxd 01/01/01 10:14 AM Page 1



# ముంతాజ్ హోటల్‌కు మళ్లీ 20 ఎకరాల స్థలం కేటాయింపు !



- తిరుపతి నుండి శ్రీవారిమెట్టుకు ఉచిత రవాణా సౌకర్యం
- అలిపిరి వద్ద ఎపిఎస్‌పి చెక్‌పోస్టు ఏర్పాటు
- నేడు టిటిడి బోర్డు అత్యవసర సమావేశం

**తిరుమల,మే 6ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి అలిపిరి సమీపంలో గతంలో ముంతాజ్‌హోటల్‌కు పూర్వ టిటిడి ధర్మకర్తలమండలి కేటాయించిన స్థలాన్ని రద్దుచేసిన ప్రభుత్వం అందుకు ప్రత్యామ్నాయంగా మళ్లీ ఆ హోటల్‌కు మరోచోట స్థలం కేటాయించేందుకు సిద్దమైంది. అలిపిరి-చెర్లోపల్లి మార్గం లో ప్రధాన రహదారికి అటువైపు ఉన్న 20 ఎకరాల స్థలాన్ని కేటాయించి చేయడు రాష్ట్రప్రభుత్వం సుముఖత చూపుతోంది. ఈ నేపధ్యంలో చెర్లోపల్లి సమీపంలో ముంతాజ్‌హోటల్‌కు. పర్యాటకశాఖకు స్థలం కేటాయింపుపై ప్రధాన అజెండాగా టిటిడి ధర్మకర్తలమండలి నిర్ణయించింది. పవిత్రమైన ఏడుకొండలు ఆనుకుని శ్రీవేంకటేశ్వరస్వామి పాదాలచెంత తిరుపతి అలిపిరిలో ఎలాంటి వ్యాపారభవనాలుగానీ, నిర్మాణాలు గానీచేపట్టరాదని స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గతంలో ప్రకటించారు. అయితే ఆ సంస్థ ,పర్యాటకశాఖ ఆధ్వర్యంలో హోటల్ నిర్మాణాలు వల్ల ఉపాధి అవకాశాలేగాక ఆదాయవనరులు లభిస్తాయి. దీంతో మళ్లీ స్థలం కేటాయించేలా బుధవారం ఉదయం తిరుమలలో అత్యవసరంగా [illegible] ధర్మకర్తలమండలి సమావేశంలో టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడి ఇఒ శ్యామలరావు అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి,సభ్యులు ఆమోదం తెలపనున్నారు. వేసవిసెలవుల్లో భక్తుల రద్దీ ,కాలినడకమార్గాల్లో అలిపిరి, శ్రీవారిమెట్టుమార్గంలో భక్తులు పెద్దసంఖ్యలో తిరుమలకు చేరుకుంటున్నందున ప్రైవేట్ ట్యాక్సీలు,ఆటోలు అధికధరల దోపిడీచేస్తున్నారు. దీనికి ప్రత్యామ్నాయంగా భక్తులను తిరుపతి ఆర్టీసి బస్టాండ్, రైల్వేస్టేషన్, విష్ణు నివాసం, శ్రీనివాసం వసతి సముదాయాల వద్ద నుండి ఉచితంగా చేర్చేందుకు ఉచిత ఎలక్ట్రికల్ బస్సులు 20 ఏర్పాటుచేయాలని ,ఇది పూర్తిగా దాతల సహకారం తీసుకోవాలని భావిస్తున్నారు. ఈ విషయంపై కూడా బోర్డులో చర్చించి ఆమోదించనున్నారు.ఇప్పటికే ఉచిత ధర్మరథాలు బస్సులు నడుస్తున్నా భక్తుల రద్దీకి సరిపోవడం లేదు. ఇక ప్రపంచ ప్రసిద్దిగాంచిన హిందూ పుణ్యక్షేత్రం తిరుమల ఆలయం భద్రత, భక్తుల రక్షణ దృష్టిలో ఉంచుకుని కేంద్ర నిఘావర్గాల హెచ్చరికలు, ఆదేశాలతో తిరుమలపై నిఘా మరింత బలోపేతం చేయాలని నిర్ణయించారు. ఇందుకు అలిపిరి సప్తగిరి తనిఖీ కేంద్రంలో అత్యాధునిక పరికరాలు తీసుకురావడంతోబాటు అలిపిరి వద్ద ఎపిఎస్‌పి బెటాలియన్ ఆధ్వర్యంలో ప్రత్యేక చెక్‌పోస్టు ఏర్పాటుకు సుముఖత చూపుతున్నారు. టిటిడి విజిలెన్స్ విభాగంలో తీవ్రంగా కొరతగా ఉన్న సెక్యూరిటీ గార్డుల నియామకంపై, రానున్న ఆరునెలల కాలానికి మార్కెటింగ్ కొనుగోళ్లు,లడ్డూలకు పర్యావరణ హిత ప్లాస్టిక్‌సంచులు తీసుకురావడం, తిరుమల ఘాట్‌రోడ్ల అభివృద్ధిలో భాగంగా మొదటిఘాట్‌రోడ్డులో మరమ్మతు పనులకు 10.75కోట్లరూపాయలపైగా పనులు చేపట్టేందుకు టెండర్లు పిలిచే విషయంపై చర్చించనున్నారు. ఇంకా తిరుమల,తిరుమల ఘాట్‌రోడ్లపై సిసికెమెరాలు అమర్చేందుకు అవసరమైన వాటిని కొనుగోలు చేసే విషయంలో కూడా చర్చించనున్నారు. ఈనెల 8వతేదీ రాష్ట్రమంత్రివర్గ సమావేశం జరగనున్నందున టిటిడిలో కొన్ని నిర్ణయాలు తీసుకుని చర్చించి ఆమోదించి ఆ తరువాత ప్రభుత్వం ఆమోదానికి పంపాలని ప్రధాన ఉద్దేశ్యం. ఇప్పటికే మంగళవారం మధ్యాహ్నానికి అందుబాటులో ఉన్న ధర్మకర్తలమండలి సభ్యులకు ఆహ్వానాలు వెళ్ళాయి. సమావేశానికి ప్రత్యక్షంగా హాజరుకాలేని సభ్యులు వర్చువల్‌గా అందుబాటులో ఉండాలని కూడా పేర్కొన్నారు. నేటి ఉదయం 11గంటలకు తిరుమల అన్నమయ్యభవనంలో జరిగే టిటిడి బోర్డుసమావేశంలో అంశాలపై అందరూ నిర్ణయం తీసుకోనున్నారు.

# విద్యుత్‌షాక్‌తో ఇద్దరు యువకులు మృతి

## - కళ్యాణ మండపంలో వివాహ వేడుకకు షామియానా వేస్తుండగా ఘటన..

**కౌతాళం, మే06, ప్రభాతవార్త:** కర్నూలు జిల్లా మండలంలోని ఉరుకుంద గ్రామంలో మంగళవారం ఇద్దరు యువకులు విద్యుత్‌షాక్‌కు గురై మృతిచెందిన విషాదకరమైన ఘటన చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. మంగళవారం గ్రామంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో జరుగుతున్న పెళ్లి వేడుకకు సామియానా వేస్తుండగా విద్యుత్ తీగలు తగిలి ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతిచెందారు. మృతులను ఉరుకుంద గ్రామానికి చెందిన ఈరన్న, విజయ్ దంపతుల కుమారుడు సునీల్(30), నాగమ్మ కుమారుడు మహేంద్ర(22)లుగా గుర్తించారు. సునీల్‌కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ ప్రమాదం వల్ల మృతుల కుటుంబ సభ్యులు బోరున విలపించారు. కళ్యాణ మండపం వద్ద ఉన్న విద్యుత్ వైర్ల కారణంగానే ఈ దుర్ఘటన జరిగిందని బంధువులు ఆరోపిస్తున్నారు. భార్య, ఇద్దరు పిల్లలు ఉన్న సునీల్ కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. విద్యుత్‌షాక్‌కు గురై ఇద్దరు యువకులు మృతిచెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతుని తండ్రి విజయ్‌కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నరసయ్యశెట్టి, విశ్వనాథశెట్టి, ఏఈ నరసన్న, లైన్‌మెన్ బద్రిలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ అశోక్‌కుమార్ విలేకరులకు తెలిపారు. ఈ విషయంపై ఆర్యసంఘం మేనేజ్‌మెంట్‌ను వివరణ కోరగా, ఉరుకుంద గ్రామానికి చెందిన వీరేష్ అనే వ్యక్తికి రెండు సంవత్సరాల లీజుకు ఇవ్వడం జరిగిందని, మేనేజ్‌మెంట్‌కు ఎటువంటి సంబంధం లేదని తెలిపారు. మేనేజ్‌మెంట్‌కు సంబంధించిన వ్యక్తి కూడా అనారోగ్య కారణాల వల్ల చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లో ఉన్నాడని, త్వరలోనే గ్రామానికి వస్తారని, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తారని చెప్పారు. బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నట్లు చెప్పారు.

# ఉక్కు ప్రైవేటీకరణను ఆపాలి

## - సొంతంగా ఉక్కు గనులు కేటాయించాలి

## - దీక్ష చేపట్టిన పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల




**గాజువాక,మే 6,ప్రభాతవార్త** త్యాగాల ఫలంగా ఏర్పడ్డ విశాఖ ఉక్కును ప్రైవేటీకరణనుంచి తప్పించాలని, సొంతంగా ఉక్కు గనులు కేటాయించి ఉక్కుకు పూర్వవైభవం తేవాలని కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలను ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేసారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చేస్తున్న దీక్షలు 1545 వ రోజుకి చేరుకుంది. మంగళవారం దీక్ష శిబిరాన్ని సందర్శించిన ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల నాలుగు గంటల పాటు దీక్షలో పాల్గొని సంఘీభావం తెలిపారు. అనంతరం మధ్యాహ్నం 3 గంటలకు దీక్షను విరమించారు. ఈ సందర్భంగా షర్మిల మీడియాతో మాట్లాడుతూ ఎన్నో పోరాటాల ఫలితంగా ఏర్పడిన స్టీల్ ప్లాంట్ ను కార్పోరేట్ సంస్థలకు కట్టబెట్టాలనే ఉద్దేశ్యంతో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రయివేటీకరణ అంశాన్ని తెరపైకి తెచ్చిందని ఆరోపించారు. ద్వంద్వ అర్థాలతో ప్రస్తుత పాలకులు ప్రకటనలు చేస్తూ కార్మికులను మోసం చేస్తున్నారని విమర్శిం చారు. ప్లాంట్ కు ప్యాకేజీ ప్రకటించామని చెబుతూనే మరోవైపు చేయాల్సి ందంతా చేస్తున్నారని మండిపడ్డారు. గత ఆరు నెలల కాలంలో పెద్ద సంఖ్యలో కాంట్రాక్టు కార్మికులను తొలగించారని, విఆర్ఎస్ పేరుతో చాలామందిని ఇంటికి పంపుతున్నారని ఆరోపించారు. ప్లాంట్ ను కాపాడి తీరుతానని ఎన్నికల ముందు హామీ ఇచ్చిన చంద్రబాబు ఇప్పుడెందుకు మాట తప్పారని ప్రశ్నించారు. ప్రైవేటు స్టీల్ ప్లాంట్ లకు అనుమతిలిస్తున్న చంద్రబాబు విశాఖ ఉక్కును ఎందుకు కాపాడలేకపోతున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. నాడు స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి పూనుకున్న కాంగ్రెస్ పార్టీయే మళ్లీ ప్లాంట్ ను కాపాడుతుందన్నారు. ఈనెల 20 వ తేదీ లోపు తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని లేకుంటే 21 వ తేదీ నుండి ఇదే శిబిరంలో ఆమరణ దీక్ష చేస్తానని స్పష్టం చేసారు. కార్యక్రమంలో ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నేతలు ఆదినారాయణ, అయోధ్యరామ్, నీరుకొండ రామచంద్రరావు, ఉక్కు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తుల సౌకర్యార్థం శ్రీవారిమెట్టు మరింత అభివృద్ధి

## అదనపు కౌంటర్లతో దర్శన టోకెన్ల జారీ :టిటిడి ఇఒ జె.శ్యామలరావు



**చంద్రగిరి, మే 6 ప్రభాతవార్త:** భక్తుల సౌకర్యార్థం శ్రీవారిమెట్టు మార్గంలో మరింత అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు టిటిడి ఈఓ జె.శ్యామలరావు తెలిపారు. చంద్రగిరి మండలం, శ్రీనివాస మంగాపురం సమీపంలోని శ్రీవారిమెట్టు మార్గం తిరుమల శ్రీవారి దర్శనానికి అత్యంత చేరువైనది కావడంతో భక్తులు వేలాదిగా ఇక్కడికి చేరుకుంటున్నారు. అయితే ఇదే అదనుగా భావించిన ఆటో డ్రైవర్లు తిరుపతి రైల్వే స్టేషన్, బస్టాండ్ నుండి భక్తులను శ్రీవారిమెట్టు వద్దకు తరలించడంలో పెద్ద ఎత్తున మోసాలకు పాల్పడుతున్నట్లు సమాచారం అందుకున్న ఈఓ మంగళవారం అదనపు ఈఓ చిదంబరం వెంకయ్య చౌదరి, జెఈఓ వి.వీరబ్రహ్మంతో కలసి ఈ మార్గంలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ముఖ్యంగా ఉచిత బస్సుల సేవల విషయంలో అధికార దుర్వినియోగంపై అవగాహన చేసుకున్నారు. అదేవిధంగా టోకెన్ల జారీ విషయంలో భక్తులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై గమనించి టోకెన్ల జారీ కొరకు కౌంటర్ల సంఖ్యను పెంచనున్నట్లు తెలిపారు. అదేవిధంగా భక్తుల రవాణాకు ఆటో డ్రైవర్ల మోసాలకు ఆయన శాశ్వతంగా చెక్ పెట్టేందుకు నిర్ణయించారు. ఇందు కోసం తిరుపతి నుండి ఉచిత బస్సుల సంఖ్యను పెంచనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఈ మార్గంలో అందుబాటులో గల సౌకర్యాలపై అధ్యయనం చేసి మరిన్ని మెరుగైన చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. శ్రీవారి భక్తులను అభిప్రాయ సేకరటన గావించి ఈ కార్యక్రమంలో సిఈ సత్యనారాయణ, ఎస్ఈలు వెంకటేశ్వర్లు, మనోహరం, డిప్యూటీ ఈఓ లోకనాథం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అగ్రగామి జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యం

## - అభివృద్ధి సమీక్షా సమావేశంలో ఇంఛార్జి మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

**చిత్తూరు రూరల్, మే 6 ప్రభాతవార్త:** ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో చిత్తూరు జిల్లాను అగ్రగామి జిల్లాగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరు కంకణం కట్టుకుని విధులు నిర్వర్తించాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పిలుపునిచ్చారు. కలెక్టరేట్‌లోని సమావేశభవనంలో మంగళవారం జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కలెక్టర్ సుమిత్‌కుమార్, ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యేలు గురజాల జగన్మోహన్‌నాయుడు, డాక్టర్ కలికిరి మురళీమోహన్‌లు, జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి, జిల్లా అటవీశాఖ అధికారి ధరణి తదితరులు హాజరయ్యారు. ఈ సమావేశంలో ఇన్‌ఛార్జ్ మంత్రి మాట్లాడుతూ జిల్లాలో భూగర్భ జలాల పెంపుకు ఉద్యమ స్థాయిలో చర్యలు చేపట్టాలని, జిల్లాను హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దడానికి సిఎం నారా చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని, మామిడి రైతుల సమస్యలను పరిష్కరించడానికి చర్యలు చేపడుతున్నారని, మామిడి పంటకు గిట్టుబాటు ధర కల్పింరేలా జిల్లా అధికార యంత్రాంగంతో కలిసి కృషి చేస్తున్నామన్నారు. ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు మాట్లాడుతూ నిరుపేద పిల్లలకు మానసిక వికాసం, పౌష్టికాహారం అందించడంలో అంగన్‌వాడీ కేంద్రాలు ప్రధాన పాత్ర పోషిస్తాయని, ఉపాధి, ఎంపి ల్యాడ్స్ నిధులతో అంగన్‌వాడీ కేంద్రాల్లో మౌళిక వసతుల కల్పనపై దృష్టి కేంద్రీకరించాలన్నారు. భూగర్భ జల మట్టం పెంపుకు రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని, వర్షాకాలం ప్రారంభానికి ముందే చెరువులు, సప్లయ్ ఛానళ్ళలో మరమ్మత్తులు, పూడిక తీసే పనులు చేపట్టి పూర్తి చేయాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖలో నేషనల్ హెల్త్ మిషన్ కింద విడుదలైన నిధులతో సకాలంలో ఖర్చు చేసి పనులు పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సిఇఓ రవికుమార్‌నాయుడు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుధారాణి, డిసిహెచ్ఎస్ డాక్టర్ పద్మాంజలి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ విజయకుమార్, డ్వామా పిడి రవికుమార్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ అకౌంటెంట్ పోస్టు నియామకానికి అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు

**విజయవాడ, మే6,ప్రభాతవార్తప్రతినిధి:** గుంటూరు లో గల ఆంధ్రప్రదేశ్ గొర్రెల, మేకల అభివృద్ధి సహకార సమాఖ్య లిమిటెడ్‌లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన ఒక సీనియర్ అకౌంటెంట్ పోస్టు నియామకానికి అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుచున్నామని మేనేజింగ్ డైరెక్టర్ డా. పి. సత్య కుమారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కాంట్రాక్ట్ పద్ధతిలో సీనియర్ అకౌంటెంట్ పోస్టుకు అర్హత గల అభ్యర్థులు ఈ నెల 03052025 నుండి ఆన్ లైన్ ద్వారా ధరఖాస్తు చేసుకోవడానికి అనుమతించడమైనదన్నారు. ఈ నెల 13 వ తేదీ లోగా అభ్యర్థులు ఆన్ లైన్ ద్వారా ధరఖాస్తు చేసుకోవచ్చునని లేదా స్వయంగా ధరఖాస్తులను అందించే అభ్యర్థులు మే 13 వ తేదీ సాయంత్రం 4 గంటల లోగా తమ ధరఖాస్తులను మేనేజింగ్ డైరెక్టర్, ఆంధ్రప్రదేశ్ గొర్రెల మరియు మేకల అభివృద్ధి సహకార సమాఖ్య లిమిటెడ్, వెటరనరీ క్లినిక్ క్యాంపస్, కొత్త పేట, గుంటూరుకు అందజేయవచ్చు నన్నారు. ఈ పోస్టుకు బీ కామ్ డిగ్రీ లేదా ఎం కామ్ పీజీ విద్యార్హత కలిగి ఉండాలని, వయస్సు 25 సంవత్సరాల నుండి 42 సంవత్సరాల లోపు కలిగి ఉండాలని, వయోపరిమితిలో ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు 5 సంవత్సరాలు, బీసీ అభ్యర్థులకు 3 సంవత్సరాలు సడలింపు కలదన్నారు. ఈ పోస్టుకు రూ. 21,000 గా నెలకు జీతంగా అందించనున్నా రన్నారు. ఏదైనా సంస్థలో 2 లేదా 3 సంవత్సరాల పాటు పనిచేసిన అనుభవం ఉండాలని, ధరఖాస్తు రుసుం గా రూ. 50 చెల్లించాలన్నారు. పూర్తి వివరాలకు ఈ వెబ్ సైట్ ద్వారా గాని, మేనేజింగ్ డైరెక్టర్, ఆంధ్రప్రదేశ్ గొర్రెల మరియు మేకల అభివృద్ధి సహకార సమాఖ్య లిమిటెడ్, వెటరనరీ క్లినిక్ క్యాంపస్, కొత్త పేట, గుంటూరుకు 522001, గాని వారి కార్యాలయ పనివేళల్లో సంప్రదించవచ్చునన్నారు. ఈ ఫోన్ నెంబర్లకు 0863 2223356, 7288828773 కు ఫోన్ చేసి పూర్తి వివరాలు తెలుసుకొవచ్చును.

# మట్టిమిద్దె కూలి ఇద్దరు కూలీల మృతి

**ఉయ్యాలవాడ, మే 6, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా ఉయ్యాలవాడ మండల పరిధిలోని ఆర్ పాంపల్లె గ్రామంలో మంగళవారం ఉదయం 9 గంటల సమయంలో ఇద్దరు కూలీలు యోనా (45) నారాయణ (44) ఇద్దరు మృతిచెందినట్లు ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్ పాంపల్లె గ్రామానికి గంప తిరుపాల్ అనేవ్యక్తికి సంబబధించి మట్టిమిద్దెలో ఉన్న దంతెలు కుళ్లిపోవడంతో మార్చడానికి ఆళ్లగడ్డకు సంబందించినటువంటి ఎస్ లింగందిన్నెలో ఉన్న 7 మంది బేల్‌దారులు ఆర్ పాంపల్లెకు రావడం జరిగింది. అక్కడ ప్రమాదవశాత్తు దంతెలు మారుస్తుండగా మిద్దె మొత్తం కూలి ఇద్దరు కూలీలపై మట్టిమొత్తం పడి అక్కడికక్కడే చనిపోయారు. మిగతా ఐదుమంది సురక్షితంగా బయటికి చేరినట్లు ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

# రాయలసీమజిల్లాలకే విశిష్టం తిరుపతి గంగమ్మ జాతర

**తిరుపతి,మే 6ప్రభాతవార్తప్రతినిధి:** రాయలసీమ జిల్లాల్లోనే ఎంతో ప్రతిష్టాత్మకమైన తిరుపతి తాతయ్యగుంటగంగమ్మ జాతర వారంరోజుల వేడుకలు మంగళవారం అర్ధరాత్రి చాటింపుతో ఆరంభయయ్యాయి. దక్షిణభారతదేశంలోనే అమ్మవారి జాతరలు మూడురోజులు మాత్రమే జరుపుకోగా తిరుపతి తాతయ్యగుంటగంగమ్మ జాతర వేడుకలు వారంరోజులు నిర్వహిస్తారు. ఇప్పటికే రాష్ట్రపండుగగా గత వైసిపి ప్రభుత్వం ప్రకటించింది. జాతరవేడుకల్లో భాగంగా చాటింపుకు ముందు మంగళవారం ఉదయం ఆలయంప్రాంగణంలోని అమ్మవారి విశ్వరూప స్థూపానికి ఆలయ అర్చకులు మంత్రోచ్చరణలతో విశేష అభిషేకాలు జరిపించారు.ఒడిబాలు కట్టారు. అర్ధరాత్రి తిరుపతి రూరల్ శివార్లలోని అవిలాల గంగమ్మపుట్టింటి నుండి సారెను తీసుకువచ్చి చాటింపుతో జాతర సందడి మొదలైంది. వారంరోజులపాటు తిరుపతి వాసులు గ్రామపొలిమేరలు కూడా దాటరు. ఉదయం గంగమ్మకు ప్రారంభ అభిషేకం చేశారు. రాయలసీమజిల్లాలనుండేగాక తమిళ నాడు, కర్నాటక, నెల్లూరు జిల్లాల ప్రజలు కూడా భారీగా వస్తారు.

# లిక్కర్ స్కాం కేసు కస్టడీలో సిట్ అధికారులకు సహకరించని నిందితుడు రాజ్ కసిరెడ్డి

## -విచారణలో పొంతనలేని సమాధానాలు

**విజయవాడ,మే6,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో సంచలనంగా మారిన లిక్కర్ స్కాం కేసులో సిట్ విచారణలో నిందితులు సిట్ అధికారులకు ఏ మాత్రం సహకరించడం లేదంటున్నారు..కస్టడీలో సిట్ అధికారులకు లిక్కర్ స్కాం కేసు నిందితులు రాజ్ కసిరెడ్డి,చాణక్య పొంతనలేని సమాధానాలు చెబుతున్నట్లుగా తెలుస్తోంది.గత నాలుగు రోజులుగా నిందితులను సిట్ అధికారులు విచారిస్తున్నారు.నెలకి ఒక సిమ్ కార్డు నిందితులు వినియోగించినట్లు సిట్ గుర్తించింది.సిమ్ కార్డులు ఎవరిచ్చారని అడగటంతో తాము కొత్త సిమ్‌లు వాడలేదని నిందితులు చెప్పారంటున్నారు..తాను ఐటీ అడ్వైజర్‌ను అని తనకు లిక్కర్ పాలసీతో సంబంధం లేదని రాజ్ కసిరెడ్డి సమాధానం ఇచ్చారంటున్నారు. ఇక ఎంపీ మిథున్‌రెడ్డి ఇతరులతో విజయసాయిరెడ్డి ఇంట్లో మీటింగ్ ఎందుకు ఎట్టారని సిట్ ప్రశ్నించగా...తామంతా పార్టీ నేతలం కాబట్టి పార్టీ ఎదుగుదల గురించి పార్టీ నేతలతో చర్చకు సమావేశమైనట్లు రాజ్ కసిరెడ్డి సమాధానం ఇచ్చారంటున్నారు..తనకు హైదరాబాద్‌లో టీ గ్రిల్స్ రెస్టారెంట్ ఉందని అక్కడికి రాజ్ కసిరెడ్డి వచ్చేవారని...అక్కడ తమకు పరిచయమని మరో నిందితుడు చాణక్య వివరించారంటున్నారు.రాజ్ కసిరెడ్డితో కేవలం పరిచయం మాత్రమే ఉందని,.ఎటువంటి లావాదేవీలు చేయలేదని చాణక్య చెప్పాడంటున్నారు..డిస్టలరీస్ నుండి వసూలు చేసిన ముడుపులు ఎవరికి ఇచ్చారని అడగ్గా,అసలు కేసుతో సంబంధం లేనప్పుడు...?డబ్బులు ఎక్కడికి,ఎవరికి ఇస్తారు అని సిట్ అధికారులకు రాజ్ కసిరెడ్డి చెప్పినట్లు సమాచారం. వైకాంగ్రెస్ ప్రభుత్వం మంచి లిక్కర్ పాలసీ తీసుకురావాలని భావిస్తున్నట్లు మాత్రమే తనకు తెలుసని...మిగతా విషయాలు తనకు తెలియదని సిట్ అధికారులకు రాజ్ కసిరెడ్డి.చెప్పారంటున్నారు.ఈ.కేసులో లోతుగా విషయాలపై ఆరా తీద్దామనుకున్న సిట్ అధికారులకు పూర్తి స్థాయి సమాచారం ఇవ్వకుండా నిందితులు ఇబ్బందులు పెడుతున్నారంటున్నారు.

# రాష్ట్రంలో 13 ఉమ్మడి జిల్లాల్లో అబ్దుల్ కలాం విగ్రహాలు

**విజయవాడ మే 6,ప్రభాతవార్తప్రతినిధి:** వైబ్రంట్స్ ఆఫ్ కలాం అనే సంస్థ రాష్ట్రంలోని 13 ఉమ్మడి జిల్లాల్లో మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం విగ్రహాలు ఏర్పాటు చేస్తోంది. తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మంకు చెందిన వైబ్రంట్స్ ఆఫ్ కలాం సంస్థ వ్యవస్థాపకులు విజయ్ కలాం నేతృత్వంలో ఈ విగ్రహాలు ఏర్పాటు అవుతున్నాయి. రాష్ట్రంలో ఏర్పాటు చేసే ఈ విగ్రహాలను ముఖ్యమంత్రి చంద్రబాబుకు చూపించేందుకు సచివాలయానికి తీసుకుచ్చారు. ఈ సందర్భంగా అబ్దుల్ కలాం విగ్రహ ఆకృతిని సీఎం చంద్రబాబు నాయుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విజయ్ కలాం మాట్లాడు తూ...పదేళ్లుగా దేశ వ్యాప్తంగా అబ్దుల్ కలాం పేరు మీద వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తు న్నామన్నా రు. అబ్దుల్ కలాం స్ఫూర్తితో తాను సేవా కార్యక్రమాలు చేస్తు న్నట్లు తెలిపారు.

GOODS AND SERVICES TAX NETWORK

Corporate Office: 4th Floor, East Wing, World Mark-1, Aerocity, Delhi – 110 037, Tel: 011-49111200, www.gstn.org.in

TENDER NOTICE

Goods and Services Tax Network (GSTN), a Government Enterprise, invites bids from eligible companies for the following goods/services:

| Particular(s) | Pre - Bid Meeting Date & Time | Last Date & Time for submission of bid |
|---|---|---|
| RFP for Empanelment of Insurance Brokers/Advisors | Date: 9th May 2025 Time: 11:30 AM | Date: 23rd May 2025 Time: 3:00 PM |

Tender/RFP document & related necessary information may be downloaded from GSTN website: www.gstn.org.in.
Any amendment/corrigendum shall be uploaded on GSTN website.

Sanjay Sharma
VP (P&C)

CBC 15319/12/0001/2526

pnb Housing Finance Limited

నమోదిత కార్యాలయం: 9వ అంతస్తు, అంతరిక్ష భవన్, 22, కె.జి. మార్గ్, న్యూఢిల్లీ-110001. ఫోన్లు: 011-23357171, 23357172, 23705414, వెబ్ www.pnbhousing.com
శాఖా కార్యాలయం : ప్లాట్ నం.: 39-3, 2వ అంతస్తు, M.G రోడ్, కళాంజలి షోరూం దగ్గర, విజయవాడ-520010, ఆంధ్రప్రదేశ్
తేదీ నాటికి సవరించిన విధంగా సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క రూల్ 3(1)తో చదువబడే, సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క చాప్టర్ III యొక్క సెక్షన్ 13(2) క్రింద ప్రకటన

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ("చట్టంగా"గా ఇటుపై రిఫర్ చేయబడును) మా విజయవాడ కార్యాలయం ఉన్న ప్లాట్ నం.: 39-3, 2వ అంతస్తు, ఎం.జి.రోడ్, కళాంజలి షోరూం దగ్గర, విజయవాడ-500010వే చాప్టర్ III యొక్క సెక్షన్ 13(2) క్రింద, PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ ("PNBHFL" గా ఇటు పై రిఫరు చేయబడును) డిమాండు నోటీసును జారీ చేసినారు. ఇన్‌స్టాల్‌మెంట్లు/వడ్డీ తిరిగి చెల్లించని కారణంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా/నేషనల్ హౌసింగ్ బ్యాంక్ మార్గదర్శకాలు ప్రకారం మీ అకౌంట్లను నిరర్థక ఆస్తులుగా వర్గీకరించబడిన కారణంగా దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు/సహరుణగ్రహీతలు/హామీదారులందరికీ మా అధీకృత అధికారి ద్వారా సదరు డిమాండు నోటీసు జారీ చేయబడినది. ప్రిన్సిపల్, వడ్డీ వగైరాల యొక్క ఇన్‌స్టాల్‌మెంట్ల చెల్లింపులో మీ ద్వారా విషయాల్లో విఫలమైనారు. రావలసిన బకాయి మొత్తం దిగువ పేర్కొనబడినది. తదుపరి కారణాల వలన మేము భావించునది ఏమనగా, డిమాండు నోటీసు సర్వీసును అతిక్రమించినారు మరియు సదరు చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద అవసరమైన విధంగా ఈ డిమాండు నోటీసు ప్రచురించబడినది. అప్ టు డేట్ వడ్డీ మరియు ఛార్జీలతోపాటు పైన తెలిపిన మొత్తం ఈ డిమాండు నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా PNBHFL కు చెల్లించవలెనని మీకు ఇందుమూలముగా పిలుపు ఇవ్వడమైనది, లేనిచో రుణగ్రహీతలు మరియు హామీదారుల యొక్క సెక్యూర్డ్ ఆస్తులు స్వాధీనం చేసుకొనుటతోపాటు సెక్యూర్డ్ ఆస్తులు అన్ని లేదా ఏదైనా ఒకటి లేదా అంతకు మించి దానిపై సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) యొక్క ఏర్పాట్లు అన్ని లేదా ఏదైనా దాని క్రింద PNBHFL ద్వారా అవసరమైన చర్య తీసుకొనబడును. పబ్లిక్ లేదా ప్రైవేటు ట్రీటీ నుండి టెండర్లు, కొటేషన్లు కోరుట ద్వారా బహిరంగ వేలం ద్వారా సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకం కొరకు నోటీసు ప్రచురణ తేదీ వరకు మాత్రమే PNBHFL ద్వారా సంభవించు అన్ని ధరలు, ఛార్జీలు మరియు ఖర్చులతోపాటు రావలసిన మొత్తం బకాయి చెల్లింపు/టెండరు క్రింద సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 యొక్క సెక్షన్ 13 సబ్-సెక్షన్ (8) యొక్క ఏర్పాట్లను మీరు గమనించగలరు. పబ్లిక్ లేదా ప్రైవేటు ట్రీటీ నుండి టెండరు, కొటేషన్లను పిలుచుట ద్వారా బహిరంగ వేలం ద్వారా సెక్యూర్డ్ అసెట్ల అమ్మకం కొరకు నోటీసు ప్రచురణ తేదీలోగా PNBHFL ద్వారా సంభవించు ఖర్చులు మరియు చార్జీలు, ధరలతోపాటు రావలసిన మొత్తం బకాయిలను టెండరు చేయనిచో ఆటుపై సెక్యూర్డ్ ఆస్తులను తిరిగి రాబట్టుటకు మీకు అవకాశం లేదు. పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులు ఏదైనా ఇతర విధంగా లేదా అమ్మకం, లీజు ద్వారా గానీ బదిలీ చేయుట నుండి సదరు చట్టం యొక్క సెక్షన్ 13(13) క్రింద తదుపరి మీరు నిషేధించబడినారు.

| రుణ అకౌంట్ నంబరు(లు) బ్రాంచి | రుణగ్రహీత మరియు సహరుణగ్రహీత పేరు/చిరునామా | హామీదారు(లు) పేరు/చిరునామా | తనఖా పెట్టిన ఆస్తి(లు) | డిమాండు నోటీసు తేదీ | డిమాండ్ నోటీసు తేదీ నాటికి బకాయి మొత్తం |
|---|---|---|---|---|---|
| HOU/ VJWD/ 1019/ 751784 B.O.: విజయ వాడ | శ్రీ సాదిఖర్ రహమాన్ F/o. లేట్, షేక్ కరీముల్లా. ఇం.నం.15 11 117/బి, రాఘవనగర్, 2వ సందు, Rtc కాలనీ, గుంటూరు, ఆంధ్రప్రదేశ్- 522001, వద్ద కూడా అందుబాటులో : ఇం.నం. 8 24 61, ఇన్నర్ రింగ్ రోడ్, వార్డ్1, రిలయన్స్ పెట్రోల్ బంక్ వెనుక వైపు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522001. ఇం.నం. 72 1, అమృతసరోవర్, 3వ అంతస్తు, అగతవరప్పాడు గ్రామ పంచాయత్, పెదకాకాని, ఉప జిల్లా, గుంటూరు జిల్లా, గుంటూరు ఆంధ్రప్రదేశ్-522509 M/s A1 కార్స్ ప్రైవేట్ లిమిటెడ్. దాని శ్రీ షేక్ కరీముల్లా (లేట్) ప్రాతినిధ్యంచే, ఇం.నం.8 24 61, ఇన్నర్‌రింగ్ రోడ్, రిలయన్స్ పెట్రోల్ బంక్ వెనుక వైపు, వార్డ్1, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522001. (ఋణగ్రహీత షేక్ కరీముల్లా (లేట్) మరియు షేక్ ఫతీమా బాతుల్ (లేట్) యొక్క చట్ట బద్ధ వారసులు మరియు సహ-అభ్యర్థిగా). | NA | షెడ్యూల్ ఎ: గుంటూరు జిల్లా, పెద్ద కాకాని సబ్-డివిజన్, అగతవారిపాడు గ్రామం, పంచాయత్ ఏరియా, 72/1నం. డివిజన్‌తో, 1355.2 చ.గజాలతో. సరిహద్దులచే: తూర్పు : కొవ్వూరి వెంకటస్వామి యొక్క స్థలం. దక్షిణం: కాటూరి చలమారెడ్డి యొక్క స్థలం. పడమర : పంట కాలువ. ఉత్తరం : సర్కారువారి డొంక. షెడ్యూల్ బీ: ఏ షెడ్యూల్‌లో "అమృతా సరోవర్" అపార్ట్‌మెంట్ పేరిట ఒక అపార్ట్‌మెంట్ నిర్మింపబడిన దానిలో 404నం. ట్రిపుల్ బెడ్ రూమ్ ఫ్లాట్, 50.18చ.గజాలు లేదా 41.95 చ.మీటర్లుతో కలిగిన మూడవ అంతస్తు వద్ద ఉన్నది. సరిహద్దులచే: తూర్పు : బహిరంగ స్థలం. దక్షిణం: కామన్ కారిడార్, మెట్లు మరియు లిఫ్ట్, పడమర : బహిరంగం. ఉత్తరం : బహిరంగం పై సరిహద్దులలో 1175చ.గజాలు యొక్క విస్తీర్ణం యొక్క ప్లింత్ ఏరియా యొక్క సదరు ఫ్లాట్ నం.404 అమృత సరోవర్ అపార్ట్‌మెంట్ యొక్క 3వ అంతస్తు వద్ద వున్న దానిలోని అన్ని ఫిక్చర్‌లు మరియు ఫిట్టింగ్‌లు మరియు దాని అన్ని జాయింట్ మరియు కామన్ హక్కులు మరియు సౌకర్యాలు అన్ని ఈజ్‌మెంటరీ హక్కులతో సహా అందులోని మరియు కార్ పార్కింగ్ ఏరియా. | 22-ఏప్రిల్-2025 | ఋణం యొక్క మొత్తం సొమ్ము రూ.లలో: 61,18,416.72 (రూపాయలు అరవై-ఒక్క లక్షల, పద్దెనిమిది వేల, నాలుగు వందల మరియు పదహారు మరియు డెబ్బై-రెండు మాత్రమే) 22-04-2025 నాటికి బకాయి |
| HOU/ VJWD/ 0218/ 496578 B.O.: విజయ వాడ | శ్రీ కపలవాయి శ్రీనివాస్‌రావు S/o. కపలవాయి వెంకటసుబ్బారావు. ఇం.నం.1 323, తిరుపతమ్మ గుడి దగ్గర, నవతా ట్రాన్స్‌పోర్ట్‌రోడ్, ఓల్డ్ ఆటోనగర్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520007. శ్రీమతి కపలవాయి శుభ భారతి, W/o. కపలవాయి శ్రీనివాస్‌రావు ఇం.నం.1 323, తిరుపతమ్మ గుడి దగ్గర, నవతా ట్రాన్స్‌పోర్ట్ రోడ్, ఓల్డ్ ఆటోనగర్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520007. ఇద్దరూ అందుబాటులో వద్ద : శ్రీ భ్రమరా ఐకాన్ సిటీ, ఫేజ్ III, 29, శ్రీ భ్రమరా ఐకాన్ సిటీ ఫేజ్ III, ఇం.నం.లు 319/2ఎ పి. 319/2బి, 2సిపి 322/ఎ బి సిపి. 322/2 3 తాడికొండ గ్రామం, మండలం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522236. M/s శ్రీ శ్రీనివాసా ఎంటర్ ప్రైజెస్ దాని యజమానిచే ప్రాతినిధ్యం, కపలవాయి శ్రీనివాసరావు, ఇం.నం.1 323 తిరుపతమ్మ గుడి దగ్గర నవతా ట్రాన్స్‌పోర్ట్ రోడ్, ఓల్డ్ ఆటోనగర్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520007. | NA | గుంటూరు జిల్లా, తాడికొండ ఉప జిల్లా, తాడికొండ మండల ప్రాంతంలో తాడికొండ గ్రామ పంచాయత్, తాడికొండ గ్రామం, 0-47 సెంట్లు యొక్క విస్తీర్ణం, ఇం.నం. 319/2ఎలో, ఇం.నం.లు 322-ఎ, 322-బి, 322-సి, 322-డి, 323-2, 323-3, 319-2బి, 2సిలలో అడంగల్ ప్రకారం 1బి, విస్తీర్ణం యొక్క ఎక.0-84 సెంట్లు ఇం.నం. 322-ఎ1, ఎక 0-85 సెంట్లు విస్తీర్ణం ఇం.నం. 322-ఎ2లో ఎక 0-84 సెంట్లు విస్తీర్ణం ఇం.నం. 322-బి1, ఎక. 0-83 సెంట్లు విస్తీర్ణం ఇం.నం. 322-బి2 ఎక 1-00 సెంట్లు విస్తీర్ణం 322-సి2 విస్తీర్ణం ఎక 0-42 సెంట్లు, ఇం.నం. 322-డి2 విస్తీర్ణం ఎక 0-35 సెంట్లు, ఇం.నం. 323-2ఎ, విస్తీర్ణం ఎ. 0-35 సెంట్లు, ఇం.నం. 322-2బి, ఎక 0-28½ విస్తీర్ణం సెంట్లు విస్తీర్ణం, ఇం.నం. 323-3ఎలో ఎక 0-28½సెంట్లు విస్తీర్ణం, ఇ.నం.323-3బి, విస్తీర్ణం ఎక. 0-43 సెంట్లు ఇం.నం. 319-2బి1 విస్తీర్ణం 0-42 సెంట్లు ఇం.నం. 319-2సి1, ఈ విధంగా ఎక 7-37 సెంట్లు మొత్తం విస్తీర్ణం భూమి అనుమతింపబడిన APCRDA చే అనుమతింపబడిన ప్లాన్ LP నం. 31/2017 GNT గా, శ్రీ భ్రమర ఐకాన్ సిటీ ఫేజ్-3 పేరిట శ్రీ భ్రమర టౌన్‌షిప్స్ గుంటూరు ఫ్లాట్స్‌గా విభజింపబడి మీకు అమ్మివేయబడింది. ప్లాట్ నం. 29 కలిగిన స్థలం యొక్క 167 చ.గజాల విస్తీర్ణం మీకు అమ్మివేయబడిన దాని సరిహద్దులు : తూర్పు : 40 అ॥ వెడల్పు రోడ్, దక్షిణం: ప్లాట్ నం. 30కు చెందిన స్థలం. పడమర : ప్లాట్ నం. 34కు చెందిన స్థలం. ఉత్తరం : ప్లాట్ నం. 28కు చెందిన స్థలం. ఈ సరిహద్దులలో 167 చ.గజాలు లేదా 139.62 మీటర్ల విస్తీర్ణం యొక్క ఖాళీ స్థలం. | 22-ఏప్రిల్-2025 | ఋణం యొక్క మొత్తం సొమ్ము రూ.లలో: 21,19,038.86/- (రూపాయలు ఇరవై ఒక లక్షల పంతొమ్మిది వేల ముప్పై ఎనిమిది మరియు ఎనభై ఆరు పైసలు మాత్రమే) 22-04-2025 నాటికి బకాయి |

ప్రదేశము : విజయవాడ, తేది: 06-05-2025
సం/- అధీకృత అధికారి, PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్.

# పర్యాటక రంగంలో 20శాతం వృద్ధి :మంత్రి కందుల దుర్గేష్

**విజయవాడ,మే6,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దిశానిర్దేశం మేరకు రాష్ట్ర పర్యాటక రంగంలో 20 వృద్ధి సాధించేందుకు అహర్నిశలు శ్రమిస్తామని మంత్రి కందుల దుర్గేష్ మంగళవారం ఒక ప్రకటనలో వెల్లడించారు.సీఎం అధ్యక్షతన సచివాలయంలో జరిగిన పర్యాటక రంగ సమీక్షా సమావేశంలో పర్యాటక రంగం మరింత అభివృద్ధి చెందేలా, అందరినీ ఆకర్షించేలా ఏడాది పొడవునా కార్యక్రమాలు నిర్వహించాలన్న సీఎం సలహాలు సూచనల మేరకు వార్షిక, త్రైమాసిక కార్యాచరణ ప్రణాళికలు రూపొందించి సమర్థవంతంగా అమలు చేస్తామన్నారు. ప్రత్యేకించి టూరిజం ఫెస్టివల్ క్యాలెండర్, నైట్ సఫారీ, డాల్ఫిన్ షోలు, 150 అరకు కాఫీ స్టాల్స్, ఎక్స్ పీరియన్స్ సెంటర్స్ ఏర్పాటు వంటి పలు ప్రణాళికలు రూపొందించేందుకు చర్యలు ప్రారంభిం చామన్నారు. రాష్ట్రంలోని అన్ని పర్యాటక ప్రదేశాల్లోనూ ఆయా ప్రాంతాల ప్రాముఖ్యతను బట్టి కార్యక్రమాలు చేపడతామన్నారు. ప్రతి నెలా పర్యాటక ప్రగతికి సంబంధించిన నివేదికను ముఖ్యమంత్రికి అందిస్తామని పేర్కొన్నారు. ఎంపీలు, ఎమ్మెల్యేల ప్రతిపాదనల మేరకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో పర్యాటక కేంద్రాలను సమగ్రంగా అభివృద్ధి చేస్తామన్నారు. ఈ విషయమై ఆయా జిల్లాల కలెక్టర్ల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.

వార్త

మానవుడి కష్టాలన్నింటికి కారణం
అతని అజ్ఞానం, క్రమశిక్షణారాహిత్యం.

-కౌటిల్యుడు

# ప్రకృతి కన్నెర్ర!


ఏటా వర్షాకాలంలోనూ అడపా దడపా విన వచ్చే పిడుగులు, మెరుపుల శబ్దాలు, ఇప్పుడు తరచూ వినవస్తున్నాయి. వడగళ్ల వాన పరిస్థితీ అంతే. గతంలో కొన్ని ప్రాంతాల్లో కొన్నిసార్లే వడ గళ్లు పడతాయని ప్రతీతి. ఇప్పుడలా కాదు. రోజూ ఎక్కడో అక్కడ వడగళ్ళు పడ్డాయని, భారీ వడగళ్లవానలు కురుస్తున్నాయనీ, వింటున్నాం.ముందు వడగళ్ల వానలు, వెను వెంబడి తీక్షణ ఉష్ణోగ్రతలు. మళ్ళీ వానలు ...ఇలా వరుసబెట్టి ఎడా పెడా ప్రకృతి కన్నెర్ర చేస్తూ రైతును ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఏ విధంగాను ఉపశమనం దక్కే పరిస్థితి లేక ఆవేదనతో రైతాంగం కుమిలిపోతున్నారు. అకాల వర్ష బీభత్సాలు రైతన్నకు అపార నష్టాలు తెచ్చి పెడుతున్నాయి. వాన రాకడ, పోకడ ఎవరికీ తెలియదు. కానీ వాతావరణ శాఖ తనకున్న సాంకేతిక నైపుణ్యంతో వానలు, ఎండలు వంటి అంశాలపై ఎన్నో ముందస్తు జాగ్రత్తలు అందిస్తోంది. ఆ మేరకు రైతన్న ఎంతో కొంత మేలు పొందుతూనే ఉన్నా పరిస్థితులు కలిసిరావడం లేదు. వర్షాలు అధికమని తెలిసినా పనల మీద ఉన్న పంటను ఇంటికి తెచ్చుకోవడానికి సాధ్యంకావడం లేదు. మొన్నటి వరకు ఎండకు ఎండిన ధాన్యం ఇప్పుడు వర్షానికి తడుస్తోంది. అలా తడిసిన ధాన్యం కొనుగోలుకు వెళ్తే ఐదు కిలోల తరుగు రాస్తున్నారనీ రైతాంగ ఆవేదన.చేతికి అంది వచ్చిన కూడు నోటికి అందని పరిస్థితులున్నాయి. ఇలా రైతాంగాన్ని ప్రకృతి పరీక్షిస్తోంది. గాలి వాన బీభత్సానికి చేతికందిన పంట నీటిపాల వుతున్నది. ఉభయ తెలుగు రాష్ట్రాలలో కలిపి లక్షఎకరాల కన్నా పైనే పంటలు నష్టపోయాయి. ఈదురు గాలులు, వడగండ్లతో కురుస్తున్న వర్షాల వల్ల పొలాల్లో పంటలే కాకుండావాణిజ్య పంటలు మామిడి, బొప్పాయి, అరటి తోటలకు ఎక్కువగా నష్టం జరిగింది. తెలంగాణాలో పిడుగులు కారణంగా గొర్రెలు చనిపోయాయి.పిడుగుపాటుకు దాదాపు 15 మంది చనిపోయారు. ఎండలు, అకాల వర్షాల దాగుడు మూతలు నిరంతరంగా కొనసాగుతూనే ఉన్నాయి. మొదటి విడత వానలకు పొలాల్లో ఉన్న పంట నష్టమైతే ఇప్పుడు ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల కల్లాలు, మార్కెట్ యార్డుల్లో ధాన్యం నీటగలిసి పోతున్నది. కొనుగోలు ప్రక్రియ నత్తనడకన సాగుతుండటమే అందుకు కారణం. రక రకాల కొర్రీలతో కొనుగోళ్లు జాప్యం అవుతుండటంతో ధాన్యం వర్షార్పణం అవుతోంది. తీరా మార్కెట్ యార్డులు, కొనుగోలు కేంద్రాల వద్ద ఆకస్మికంగా వర్షం వస్తె ఆరుబయట ధాన్యం బస్తాల మీద కప్పుకునేందుకు టార్పాలిన్‌లు కానీ ధాన్యం ఎత్తుకునే గొనె సంచులు కానీ అందుబాటులో లేవని రైతులు గగ్గోలు పెట్టినా తెలంగాణ ప్రభుత్వం ఇంతవరకు వాటిని సమకూర్చ లేదు. దీంతో రైతులు నిస్సహాయంగా చూస్తుండాల్సిన పరిస్థితి. ప్రకృతి ప్రకోపానికి రైతు బలికాకుండా వారి అవసరాలను తీర్చాల్సిన బాధ్యతను ప్రభుత్వాలు తీసుకోవాలి. తాజాగా దేశంలోని 26 రాష్ట్రాల్లో భారీ వర్షాలు, పిడుగులు, వడగళ్లుపడే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండి) వెల్లడించింది. మే 8 వరకు ఈ భారీ వర్షాల మోతే. ఇప్పటికే పశ్చిమ రాజస్థాన్లోని కొన్ని ప్రాంతాలకు ఆరెంజ్ అలర్ట్, తూర్పు రాజస్థాన్‌కు యెల్లో అలర్ట్ జారీ చేసింది. ఇలా దేశంలో దాదాపు అన్ని ప్రాంతాలకూ వర్ష సూచనలున్నాయి. ఒకప్పటిలాగా కాక వాతావరణ శాఖ పసికట్టిన సమయానికి వర్షాలు కురుస్తుండటం విశేషం. ఏయే రాష్ట్రాల్లో ఎలాంటి వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయో ముందస్తు హెచ్చరికలు కూడా చేసింది. రాజస్థాన్, గుజరాత్, ఛత్తీస్ ఘడ్, కర్ణాటక, కేరళ మహారాష్ట్రలలో భారీ వర్షం, ఈదురు గాలులు, వడగళ్ల వానలకు అవకాశం ఉంది. మహారాష్ట్ర,గుజరాత్, ఈశాన్య రాష్ట్రాల్లో అధిక ఉష్ణోగ్రతలు, మరోవైపు ఒడిశాలో భారీ వర్షాలు, వడగళ్లు పడే అవకాశం. ఉరుములు, మెరుపులతో పాటు గాలులు వీచే అవకాశం. బెంగాల్, బిహార్ నుంచి అసోం, ఈశాన్య రాష్ట్రాల్లో పిడుగులతో కూడిన వర్షం. ఇలా ప్రకృతి ఎన్ని విధాలుగా కన్నెర్ర చేయగలదో అన్ని విధాలుగా మనతో ఆడుకుంటోందని, కొన్ని ప్రాంతాల్లో హిమపాతం కూడా సంభవించే ప్రమాదం ఉందని తెలిపింది. ఈ క్రమంలోనే అలాంటి ప్రాంతాల పర్యాటకాన్ని వాయిదా వేసుకోవాలి. కొన్ని కొండ ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడడం, వరదలు, పిడుగులు పడే అవకాశం ఉన్నందున బహిరంగప్రదేశాల్లో తిరగకూడదు. గాలులు, వడగళ్ల నుంచి తప్పించుకోవడానికి ఇంట్లోనే ఉండాలి. రైతులు సైతం పంట రక్షణ కోసం ముందస్తు చర్యలు తీసుకోవాలని సలహా ఇచ్చింది. ఎన్డీఆర్ఎఫ్‌ఎ పాటు విపత్తు నిర్వహణ బృందాలు అప్రమత్తంగా ఉండాలని ఐఎండి ఆదేశించింది. దక్షిణాది రాష్ట్రాలైన తమిళనాడు, కేరళ, తెలంగాణ, కోస్తాంధ్రకు కూడా మళ్లీమళ్లీ వర్ష ప్రభావ హెచ్చరిక. ఇంత స్పష్టంగా వాతావరణ విశ్లేషణలున్నా రైతాంగానికి మేలు చేకూరలేని, చేకూర్చలేని పరిస్థితులు కనపడుతున్నాయి. మరో ప్రకృతి బీభత్సం ప్రకంపనలు కూడా ఈప్రాంతాన్ని వదిలిపెట్ట లేదు. ఉత్తర తెలంగాణలో సోమవారం సాయంత్రం స్వల్పంగా భూమి కంపించింది. రిక్టర్ స్కేల్‌పై భూకంప తీవ్రత 3.8గా నమోదైంది. ఎక్కడా ప్రాణ,ఆస్తులు నష్టం కలిగించకపోవడం విశేషం.ప్రకృతిని ఎదురించలేం. ఏమీ చేయలేం.కాగా ఈదశలో రైతు పంట నష్టాలను నిజాయతీగా, స్పష్టమైన విధానాలతో గణించి అంచనా వేసి పరిహారాన్ని అందివ్వడమొక్కటే ప్రభుత్వాల మీదున్న బాధ్యత. విపత్తుల నిర్వహణలో రాష్ట్రాలన్నీ ముందస్తు ప్రణాళికతో అప్రమత్తమవ్వాల్సిన అవసరముంది.

చెడ్డవారి దురాగతాల కంటే మంచివారి మౌనమే అత్యంత విషాదకరం.



మార్టిన్ లూథర్ కింగ్

నీ తప్పును, నీ తెలివితక్కువ పనులను నీ ముందు నివేదించువాడే నిజమైన నీ స్నేహితుడు.



షేక్స్పియర్

# విలువల పెంపులో విఫలమవుతున్న విద్య

**సాధ్యమైనంతవరకు మొబైల్‌కు దూరంగా ఉంచి మంచి పుస్తకాలకు వారిని దగ్గర చేయాలి. పాఠ్యాంశాలు నిజ జీవితాన్ని ప్రతిబింబించాలి. వాస్తవికతకు దగ్గరలో ఉండాలి. నీతి నిజాయితీలకు, మానవ విలువలకు అద్దం పట్టాలి. భాషపట్ల గౌరవం సాహిత్యాభిలాషి పట్లఆసక్తి పెంపొందే పాఠ్యాంశాలు ఎంపిక చేయాలి. వీటన్నింటినీ పరీక్షలలో భాగం చేయాలి అంటే విద్యార్థి ఆడే ఆటలు పాల్గొనే సాంస్కృతికపరమైన కార్యక్రమాలు చదివే పుస్తకాలు (సిలబసితర) అతని వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుతాయి కాబట్టి ఇవన్నీ అతడి ఉత్తీర్ణతలో లేదా ఫలితాల్లో కీలకపాత్ర పోషించాలి. లేదంటే విద్యార్థి ఉత్తీర్ణుడవుతాడు. విద్య అతడిని మనిషిగా తీర్చిదిద్దటంలో విఫలమవుతుంది. పుస్తక రచయితలు ఈ దిశగా ఆలోచించి మరింత ప్రభావవంతమైన పాఠ్యాంశాలు ఎంపికచేసి విద్యార్థుల వ్యక్తిత్వాన్నివిలువలను పెంపొందించే దిశలో ఆ పుస్తకాలు తయారు చేయాలి.**

**శ్రీ శ్రీ కుమార్**

పుట్టిన ప్రతి మానవజీవికి అవసరమైనది విద్య. మానవుడు జన్మించినది మొదలు ఏదో ఒకటి ప్రయత్న పూర్వకంగా లేదా అప్రయత్నంగా కానీ నేర్చుకుంటూనే ఉంటాడు. కొన్నింటిని పొరపాట్ల ద్వారా కూడా నేర్చుకుంటాడు అంటే అనుభవం ద్వారా నేర్చుకోవడం జరుగుతుంది. అనుకరణ ద్వారానే ఇతరులను చూడటం ద్వారానే కొన్ని కొత్త విషయాలు నేర్చుకుంటాడు. తల్లిదండ్రులు ప్రథమ గురువులు, వారి నుండి పిల్లవాడు నేర్చుకునేది జీవితంలో చాలాకాలం నిలిచి ఉంటుంది. ఉపయోగపడుతుంది, సమకాలీకుల నుండి నేర్చుకోవడం కూడా ప్రభావవంతమైనది. సమాజం నుండి అనుక్షణం కొన్ని విషయాలు తెలుసుకుంటూ జీవనం సాగిస్తాడు. పరిపూర్ణ మానవుడిగాపరిణమించే క్రమంలో పాఠశాల విద్య అతన్ని బాగా తీర్చిదిద్దుతుంది. అది సంస్కారాన్ని నేర్పుతుంది. పాఠశాల స్థాయిలో బోధించిన గురువులే విద్యార్థులకు క్రమశిక్షణ, నీతి నియమాలు, నడవడిక, ప్రవర్తన, కర్తవ్యబోధన, ఇంకా దేశభక్తి నేర్పుతారు. భాషా బోధకులకు ఈ బాధ్యత ఒకింత ఎక్కువ ఉంటుంది. ఈ లక్షణాలు పసి మనసులపై ముద్ర వేస్తాయి. ఆ స్థాయిలో బోధించే గురువులు కూడా ఉత్తమ గుణగణాలు, సమయపాలన, మంచి అలవాట్లతో విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలి. వారే విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాట వేయడంలో కీలకమైన పాత్ర పోషిస్తారు. పాఠశాల స్థాయికి మించి అంటే కళాశాల స్థాయిలో చెప్పే గురువులు కేవలం కొద్ది మంది మాత్రమే విద్యార్థుల మనసులపై తమ దైనశైలితో విషయపరిజ్ఞానంతో ఆకట్టుకుని వారి జీవితాలకు ఒక గమ్యం చూపెట్టే వారుంటారు. విద్యార్థులు పెరుగుతున్న దశలో వారిలో చాలా గుణాత్మకమైన మార్పులు మనం చూడవచ్చు. పాఠశాల స్థాయిలో వారిలో ఉన్న మానసిక వికాసానికి కేవలం వారి గురువులను చూసి నేర్చుకున్నదే కాక వారికి నిర్దేశించిన పాఠ్యాంశాలు కూడా కారణమవుతాయి. భారతరత్న డాక్టర్ అబ్దుల్ కలాం తన చిన్న నాటి గురువులను గురించి తన పుస్తకం 'ఇగ్నైటెడ్ మైండ్స్'లో ఎంతో గొప్పగా వర్ణిస్తారు. కళలు సాహిత్యం వంటివి వారి అభిరుచిని బట్టి వారి వ్యక్తిత్వ వికాసానికి దోహదపడతాయి. అదే కళాశాలస్థాయిలో విద్యార్థి స్వతహాగా పెంపొందించుకోవాల్సిందే కానీ పాఠ్యాంశాల్లోనూ తరగతి గదుల్లోనూ వారు నేర్చుకునే విలువలు చాలాతక్కువ. గురు శిష్యబంధంకూడా అంత బాగా దృఢంగా ఉండదని చెప్పవచ్చు. అది క్రమంగా బలహీనపడుతుంది.తద్వారా విద్యార్థి అనైతికతకు క్రమశిక్షణ రాహిత్యానికి పాల్పడే అవకాశాలు మెండు. మనఅధికారులు కూడా నైతిక విలువల పెంపుపై ఏవిధమైన కృషి చేయక పోగా అలాంటి విద్యఅమలులో దాన్ని మరింత అపహాస్యం చేశారు. ఇంటర్మీ డియట్ విద్యలో ఎథిక్స్ హ్యూమన్ వాల్యూస్ అనే ఒక పేపర్ ప్రథమ సంవత్సరంలో తప్పని పరిస్థితుల్లో ప్రవేశ పెట్టింది మన బోర్డు. ఆ పేపర్‌కు కేటాయించిన మార్కులు విద్యార్థి ఉత్తీర్ణతను నిర్ణయించలేవు. అంటే కేవలం పరీక్షకు హాజరైతే సరిపోతుంది. ఆ పరీక్షను ఎంత మొక్కుబడిగా నిర్వహిస్తున్నారు అనేది దీన్ని బట్టి తెలుస్తుంది. అంటే విలువలు పెంచాలనే ప్రయత్నంలో ఏమాత్రం చిత్తశుద్ధిలేదు అనడంలో సందేహం లేదు. మానవీయ విలువల పట్ల అధికారులు ఎంత అమానవీయంగా ప్రవర్తిస్తున్నారనేది ఇక్కడ స్పష్టంగా తెలుస్తుంది. అలాంటి విద్యార్థి రేపుభవిష్యత్తులో సమాజంలో ఇతరుల పట్ల,పెద్దల పట్ల మానవీయంగా ప్రవర్తించాలనుకోవడం అత్యాశ అవుతుంది. విద్యవిజ్ఞాన సంపాదన మాత్రమేకాదు. అది వినయం వివేకం విజ్ఞానం విలువల సమ్మేళనం.సంస్కారం తో మాత్రమే విద్యగుబాళిస్తుంది రాణిస్తుంది. అది నేటి విద్యార్థి లోకంలో మృగ్యమైంది. సమాజంలోనే కాదు. తల్లిదండ్రుల



పట్ల సోదరుల పట్ల కూడా నేటితరం ప్రవర్తన బాధ్యతారాహితంగానే కాదు అభ్యంతరకరంగానూ ఉంది. విద్య ప్రైవేటీకరణ కార్పొరేటీకరణకు మనప్రభుత్వాలు ద్వారాలు తెరిచినప్పటి నుండి అది వెర్రితలలు వేయడం ప్రారంభించింది. కేవలం మార్కుల సంపాదన విద్యను విద్యార్థిస్థాయిని నిర్ణయించడం మొదలైంది. గుణముల (మార్కులు) సంపాదనతో విద్యార్థి గుణగణాలు నిర్ణయించడం సముచితం కాదు. మార్కుల వేటలో ముందు నిలిచినవాడే ఉత్తమ విద్యార్థిగా నిర్ణయించడం సరికాదు. కర్తవ్యపాలన సమయపాలన క్రమశిక్షణ విధి నిర్వహణ సామాజిక బాధ్యతలు కూడా విద్యలో భాగమై అవి కూడా అతడి శ్రేణిని ఉత్తీర్ణతను నిర్ణయించాలి. మంచి మార్కులతో పాసై ఉన్నత చదువులు చదువుతూ గంజాయి స్మగ్లింగ్ మాదక ద్రవ్యాలకు అలవాటు పడుతున్న వ్యక్తులను మనం పేపర్లలో చదువుతున్నాం. అమెరికాలో లాగా మనదేశంలోనూ 'తుపాకీ సంస్కృతి' నెమ్మదిగా మొదలై అది విషసంస్కృతిగా పరిణమించే ప్రమాదముంది. ఇక ఇంజనీరింగ్ కళాశాలలో దమ్ముకొట్టని విద్యార్థులను భూతద్దంలో వెతకాలి. అలాంటివారు విద్యలో రాణిస్తున్నారు. మార్కుల ప్రకారం ఉద్యోగాలు సంపాదిస్తున్నారు. కానీ జీవితంలో ఫెయిల్ అవుతున్నారు. స్త్రీలపట్ల గౌరవం మర్యాద లేకుండా ప్రవర్తించడం వయసు, వావివరసలు లేకుండా ఇష్టం వచ్చినరీతిలో సభ్యసమాజం సిగ్గుతో తలవంచుకునేలాగా ప్రవర్తించడం మామూలు అయిపోయింది. గ్రామీణ ప్రాంతాల్లోని నిరక్షరాస్యులు కూడా ఇంతనీచంగా ప్రవర్తించడం లేదు. అంటే విద్య అవివేకులను కుసంస్కారులను తయారు చేస్తుందా అనేది నిజంగా చర్చనీయాంశమే. 'విద్య లేనివాడు వింత పశువు' అన్న నానుడిని అబద్ధం చేస్తున్న రోజులివి. విద్య ఉన్నవాడు కూడా వింత పశువులాగా ప్రవర్తించడం శోచనీయం. ఈ మధ్య విజయనగరం జిల్లాలో జరిగిన ఒక సంఘటన మన సమాజం తీరుతెన్నులను ప్రశ్నిస్తోంది. అధ్యాపకురాలు వారించినప్పటికీ విద్యార్థిని మొబైల్ వాడుతుండగా సదరు అధ్యాపకురాలు ఆ విద్యార్థిని చేతినుండి మొబైల్ లాక్కున్నది. అందుకు అవమానంగా భావించిన ఆ విద్యార్థిని కోపోద్రిక్తురాలై అధ్యాపకురాలిని చెప్పుతో కొట్టడం నిజంగా సభ్య సమాజానికి తలవంపులు తెచ్చే సంఘటన. మొబైల్ వాడవద్దు అనడం లేదా గుంజుకోవడమే ఆధ్యాపకురాలు నేరమా? అందుకు విద్యార్థినికి అధ్యాపకురాలిని శిక్షించే అర్హత ఉన్నదా? విచక్షణ మరిచి అవివేకంతో గురువును చెప్పుతో కొట్టడం ఏ రకమైన సంస్కారం అవుతుంది? ఇదే ధోరణి అందరి లోనూ ప్రబలితే ఇక చదువులకు పరీక్షలకు స్వస్తిచెప్పడమే పరిష్కారం.ఇంటిలోనూ,విద్యాసంస్థలోనూ బయట సమాజంలోనూ విద్యార్థుల నడవడికపై కన్నేయాలి. కనిపెట్టిఉండాలి. వారి కదలికలపై దృష్టిసారించాలి.వారి పెడధోరణిని మార్చకపోతే భవిష్యత్తులో సంఘవ్యతిరేకశక్తులు గానూలేదా దౌర్జన్యకారులుగాను మారే ప్రమాదంఉంది. విద్య మాత్రమే మనిషిని సరియైన దారిలో నడిపిస్తుంది. వివేకవంతుడిని చేస్తుంది. అందుకు మన పాఠ్యాంశాలు మాత్రమే సరిపోవు,ఉపాధ్యాయుల తల్లిదండ్రుల నడవడిక విద్యార్థులను ఒక క్రమపద్ధతిలో తీర్చిదిద్దుతుంది. కౌమార దశవరకు ఉపాధ్యాయులు తల్లిదండ్రులే విద్యార్థికి ఆదర్శం. మహానేతల జీవిత చరిత్రలు సిలబస్లో భాగం కావాలి. వారికంటూ ఒక ఆదర్శ పురుషుడు ఆదర్శ నేతను ఎంచుకొని ఆ మార్గంలో నడిచే విధంగా పాఠశాల ఇల్లు లాంటి వాతావరణం కల్పించాలి. సాధ్యమైనంతవరకు మొబైల్‌కు దూరంగా ఉంచి మంచి పుస్తకాలకు వారిని దగ్గర చేయాలి. పాఠ్యాంశాలు నిజ జీవితాన్ని ప్రతిబింబించాలి. వాస్తవికతకు దగ్గరలో ఉండాలి. నీతినిజాయితీలకు, మానవ విలువలకు అద్దం పట్టాలి. భాషపట్ల గౌరవం సాహిత్యాభిలాషి పట్లఆసక్తి పెంపొందే పాఠ్యాంశాలు ఎంపిక చేయాలి. వీటన్నింటినీ పరీక్షలలో భాగం చేయాలి అంటే విద్యార్థి ఆడే ఆటలు పాల్గొనే సాంస్కృతికపరమైన కార్యక్రమాలు చదివే పుస్తకాలు (సిలబసితర) అతని వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుతాయి కాబట్టి ఇవన్నీ అతడిఉత్తీర్ణతలో లేదా ఫలితాల్లో కీలకపాత్ర పోషించాలి. లేదంటే విద్యార్థి ఉత్తీర్ణుడవుతాడు. విద్య అతడిని మనిషిగా తీర్చిదిద్దటంలో విఫలమవుతుంది. పుస్తక రచయితలు ఈ దిశగా ఆలోచించి మరింతప్రభావవంతమైన పాఠ్యాంశాలు ఎంపికచేసి విద్యార్థుల వ్యక్తిత్వాన్నివిలువలను పెంపొందించే దిశలో ఆ పుస్తకాలు తయారు చేయాలి. ●

# అథ్లెటిక్స్‌తో అనంత ప్రయోజనాలు!

**డా: బుర్ర మధుసూదన్ రెడ్డి**

మెదడు చురుకుగా పని చేయడానికి శారీరక ఆరోగ్యమే పునాది. శారీరక ఆరోగ్య సిద్ధికి ఏకైక మార్గం మైదాన క్రీడలు లేదా అథ్లెటిక్స్ క్రీడలు మాత్రమే అని తెలుసుకోవాలి.అందువల్లనే 'సౌండ్ మైండ్ ఇన్ సౌండ్ బాడీ' అనే నినాదం వింటున్నాం. పాఠశాల స్థాయి నుండి విశ్వవిద్యాలయ స్థాయి వరకు విద్యార్థినీ విద్యార్థులు,యువత దృష్టిని క్రీడల వైపు ఆకర్షించడంతో పాటు అత్యున్నత ప్రతిభ కనబర్చిన అథ్లెట్లను సన్మానించడం, అథ్లెటిక్ పోటీలు నిర్వహించడం, అవగాహన పర్చడం లాంటి కార్యక్రమాల నిర్వహణకు ప్రతి ఏటా 07మే రోజున ప్రపంచ అథ్లెటిక్స్ దినోత్సవం" నిర్వహించడం ఆనవాయితీగా మారింది. 1996లో ఇంటర్నేషనల్ అమాచూర్ అథ్లెటిక్ ఫెడరేషన్ ప్రారంభించిన ప్రపంచ అథ్లెటిక్స్ దినం వేదికగా పిల్లలు, యువతను క్రీడామైదానాల వైపు ఆకర్షించడమే ప్రధాన ధ్యేయంగా నేటికీ కొనసాగుతున్నది. చురుకైన మెదడుతో విద్యలో ఉన్నతి, మైదాన క్రీడలతో శారీరక ఆరోగ్యం కలుగుతుందని తెలుసుకొని నేటి పిల్లలు, యువత విద్య,అథ్లెటిక్స్‌ను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగితే పరిపూర్ణ వ్యక్తిత్వం కలిగిన రేపటి పౌరులుగా నిలబడతారు. అథ్లెటిక్స్ క్రీడల్లో పరుగు, నడక, ఎగరడం, దూకడం, విసరడం, ఈదడం ఆధారిత పలు క్రీడలు వస్తాయి. అథ్లెటిక్స్‌లో పాల్గొనే పిల్లలు, యువ క్రీడాకారులకు దేహదారుఢ్యం, శారీరక చురుకుదనం, శరీర అవయవాల సమన్వయం, జట్టు స్ఫూర్తి, టీమ్ స్పిరిట్, గెలుపోటములను సమానంగా తీసుకునే తత్వం, సోదరభావం, వ్యక్తిత్వ వికాసం, సామాజిక గుర్తింపు,సోషల్ స్కిల్స్, ఉద్యోగ ఉపాధుల కల్పన, ఆత్మవిశ్వాసంపెరగడం, ధైర్యంగా జీవితాన్ని విజయం వైపు నడవడం లాంటి అనేక ప్రయోజనాలు కలుగుతాయి. క్రీడలకు దేశ సరిహద్దులు, భాషాబేధాలు, జాతి, మత, లింగ వివక్షలు లాంటివి



ఉండవు. అథ్లెటిక్స్ ఓ విశ్వభాష. ఇవి సరిహద్దులను చెరిపేస్తాయి. అందరినీ ఏకంచేస్తాయి. ప్రపంచ శాంతికి ఊతం ఇస్తాయి. పోటీతత్వాన్ని పెంచుతాయి. నిజాయితీగా ప్రవర్తించడం, ఓటమిని నవ్వుతూ ఒప్పుకోవడం, రేపటి గెలుపుకు పట్టుదల పెంచుకోవడం క్రీడాకారులకే సొంతం. క్రీడల ద్వారా క్రమశిక్షణ, పట్టుదల, విపరీత పరిస్థితులను తట్టుకునే సామర్థ్యం లాంటి అతి ముఖ్యమైన వ్యక్తిగత ఎదుగుదలకు సంబంధించిన ప్రయోజనాలు కలుగుతాయని తల్లితండ్రులు గమనించాలి. 2025 ప్రపంచ అథ్లెటిక్స్ దినోత్సవ శుభవేళ తల్లితండ్రులు, విద్యాలయ యాజమాన్యాలు కొన్ని కఠిన నిర్ణయాలను తీసుకొని అమలుకు నడుం బిగించాలి. నేటి అత్యాధునిక డిజిటల్ ఏఐ యుగపు పిల్లలు, యువత అంతా కలిసి ఐక్యతతో మార్కులు, ర్యాంకులు, వీడియో గేమ్స్,స్మార్ట్‌ఫోన్ మాధ్యమాల వెంట పరుగెత్తుతూనే ఉన్నారు. అమ్మానాన్నలతోనే మాట్లాడే కాసింత సమయం దొరకనంత బిజీగా ఉన్న పిల్లలకు మైదానక్రీడలగూర్చి ఆలోచించే క్షణం తీరిక దొరకడం లేదు. ప్రేమగా అయ్యవ్వ వడ్డించిన భోజనాన్ని కడుపు నిండా తినడం, ఫ్యాన్ల కింద కాలం గడపడం, శారీరక కదలికలకు ఆస్కారం ఇవ్వకపోవడం, స్థూలకాయులుగా కుటుంబాలకు, దేశానికి భారం కావడం జరుగుతోంది. మన పిల్లలు మైదాన క్రీడల్లో పాల్గొనే విధంగా వారిని ప్రోత్సహించాలి. విద్యాలయాల్లో క్రీడా మైదానాలు పిల్లలతో కలకలలాడాలి. సరైన మైదానాలు లేని పాఠశాలలకు అనుమతులు ఇవ్వకూడదు. పాఠ్యప్రణాళికలో క్రీడలకు ప్రాధాన్యం పెంచాలి. తూతూ మంత్రంగా కొన్ని యాజమాన్యాలు పిఈటిలను నియమించి చేతులు దులుపుకుంటూ, వారిని ఇతర విధులకు వాడుకోవడంఆక్షేపణీయం. ప్రపంచ అథ్లెటిక్స్ దినం వేదికగా క్రీడా పోటీలు, అథ్లెట్లను సన్మానించడం, మారథాన్స్, ర్యాలీలు, ట్రాక్ అండ్ ఫీల్డ్ పోటీలు, అవగాహన కార్యక్రమాలు, సామాజిక మాధ్యమ ప్రచారాలు లాంటి పలు కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతోంది. శరీర కదలికలే రేపటి ఆరోగ్య గుళికలు. క్రీడలకు దూరమైంతే బరువెక్కి దేశానికే భారం అవుతాం. ●

# పాక్‌పై భారత్ వ్యూహాత్మక ముందడుగులు

**యేచన్ చంద్ర శేఖర్**

కాశ్మీర్ అందాలను తిలకించడానికి, పర్వతాలను సందర్శించడానికి దేశంలోని వివిధ రాష్ట్రాల పర్యాటకులు వస్తుంటారు. దురదృష్టవశాత్తూ 22 ఏప్రిల్ 2025న అమాయకుల ప్రాణాలే లక్ష్యంగా రెచ్చిపోయిన ముష్కరులు అత్యంత హేయమైన రీతిలో 28 మంది పర్యాటకులను, ప్రత్యేకించి పురుషులను వెతికి,మతంపేరు అడిగి, ముస్లిమేతరులని నిర్ధారణ చేసుకుని కాల్పులు జరిపి పొట్టనబెట్టుకున్నారు. ఈ అమానవీయ ఘటనలో పలువురు తీవ్రగాయాలతో చికిత్స పొందుతున్నారు. ఈ హింసోన్మాద చర్య మన దేశంతో పాటు ప్రపంచ దేశాలను నివ్వెరపోయేలా చేశాయి. ఈ ఘటనానంతరం, ఇటీవలి ఒకఇంటర్వ్యూలో,స్వయంగా పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖ్వాజా ఆసిఫ్ తన దేశం దశాబ్దాలుగా ఉగ్రవాదానికి మద్దతు ఇస్తోందని అంగీకరించిన విషయాన్ని ఉటంకిస్తూ ఐక్యరాజ్యసమితికి భారతదేశ డిప్యూటీ శాశ్వత ప్రతినిధి ఒక కఠినమైన ప్రకటనలో పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తోందని పాకిస్థాన్‌ను ఒక మోసపూరిత దేశంగా అభివర్ణించారు. ఈ కిరాతక చర్య పట్ల స్పందిస్తూ భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ, 28మంది అమాయక పర్యాటకుల ప్రాణాలను బలిగొన్న పహల్గామ్ ఉగ్రవాద దాడికి బాధ్యులను ప్రపంచంలోని ఏ మూలాన దాక్కున్నా, గుర్తించి, వారు కనీసం ఊహించలేని రీతిలో కఠినాతికఠినంగా శిక్షిస్తామని ఆగ్రహాన్ని వ్యక్తంచేసారు.అందుకు కొనసాగింపుగానే చర్యలకు ఉపక్రమించారు. ఉగ్రవాదుల ఏరివేతే లక్ష్యంగా, భారతదేశం ఇప్పటికే సింధూ నదీ జలాల ఒప్పందాన్ని తాత్కాలికంగా నిలిపివేయడం, దేశంలో ఉన్న పాకిస్థాన్ రాయబార సిబ్బందిని, అక్రమ వలసదారులను, వైద్యావసరాలను మినహాయించి స్వల్పకాలిక వీసాదారులను తక్షణమే దేశం వదిలి వెళ్లాలని పలు కీలక ఆదేశాలు జారీచేయడంతోపాటు వివిధరాష్ట్రాలలో ఉన్న పాకిస్థానీలను గుర్తించి వారు దేశం వదిలి వెళ్ళేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాల్సిందిగా కోరింది. పాకిస్థాన్ తన గగనతలాన్ని భారతీయ విమానయాన సంస్థలకు మూసివేయాలని తీసుకున్న నిర్ణయం నేపథ్యంలో భారతదేశం కూడా పాకిస్థాన్‌లో నమోదు చేసుకున్నా లేదా పాకిస్థాన్ సంస్థలు నిర్వహించే పౌర, సైనిక విమానాలకు తన గగనతలాన్ని ఏప్రిల్ 30, 2025 నుండి మే23, 2025వరకు మూసివేసింది. పాకిస్థాన్ ఈ నిర్ణయంతో ఇంధన ఖర్చులు ప్రయాణ సమయం పెరగడంతోపాటు భారతీయ విమానయాన సంస్థలకు ప్రతి



నెలా రూ.307కోట్లు నష్టం వాటిల్లుతుందని భావిస్తున్నారు. ఈ చర్య భారతదేశాన్ని ఇబ్బందిపెట్టడానికి ఉద్దేశించినప్పటికీ, దీనివల్ల వాస్తవానికి పాకిస్థాన్ గణనీయంగా ఆదాయాన్ని కోల్పోయే ప్రమాదం ఉంది. భారతదేశం నుండి పశ్చిమ దిశగా ప్రయాణించే ఎయిర్ ఇండియా, ఇండిగో వంటి భారతీయ విమానయాన సంస్థలు పాకిస్థాన్‌కు భారీ రుసుమును చెల్లిస్తాయి. ఈ చర్యతో పాకిస్థాన్ తన ఓవర్‌ఫ్లైట్ ఆదాయాన్ని భారీగా కోల్పోనుంది. గతంలో పుల్వామా ఉగ్రవాదదాడి తర్వాత తన గగనతలాన్ని మూసివేసిన సందర్భంలో దాదాపు 100 మిలియన్ డాలర్లు నష్టపోయిందని హిందూస్తాన్ టైమ్స్ నివేదించింది. పాకిస్థాన్ గగనతలం గుండా ప్రయాణించేబోయింగ్ 737 విమానాలు దాదాపు 580 డాలర్లు, పెద్ద విమానాలు ఇంకా ఎక్కువ ఓవర్‌ఫ్లైట్ రుసుము చెల్లించాల్సి ఉంటుంది. కాగా, గగనతలం మూసివేత నిర్ణయంతో పాకిస్థాన్ ప్రతిరోజూ దాదాపు 232,000 డాలర్లతో పాటు ల్యాండింగ్, పార్కింగ్ వంటి ఇతర ఛార్జీలను కలిపి రోజువారీ నష్టందాదాపు 300,000డాలర్లుఉంటుందనిఅంచనా. 1960 నాటి సింధూ జలాల ఒప్పందాన్ని తాత్కాలికంగా నిలిపివేయాలని భారత్ తీసుకున్న నిర్ణయం ముఖ్యంగా పాకిస్థాన్ దేశ ఆర్థిక వ్యవస్థలో ప్రధాన భాగమైనవ్యవసాయ రంగంపై గణనీయమైన ఆర్థిక పరిణామాలతో పాటు ఇది పంట దిగుబడి ఆహార భద్రతను ప్రభావితం చేసే అవకాశం ఉంది. ఈనిర్ణయం కారణంగా ఆనకట్టలు బ్యారేజీల నుండి నీటి విడుదలకు సంబంధించిన కీలకమైన సమాచారాన్ని భారతదేశం ఆపివేస్తే అది పాకిస్థాన్ వ్యవసాయ ప్రణాళిక నీటి నిర్వహణకు అనిశ్చితిని సృష్టించవచ్చు. మౌలిక సదుపాయాల పరిమితుల కారణంగా పాకిస్థాన్‌కు నీటి ప్రవాహాన్ని గణనీయంగా నియంత్రించే అవకాశం భారతదేశానికి తక్షణమే లేనప్పటికీ, ఈ నిలిపివేత అనిశ్చితికి భవిష్యత్తులో సంభావ్య ప్రభావాలకు దారితీయవచ్చు. భారత్ ఈనిర్ణయం కారణంగా ఏర్పడే ఆర్థిక ప్రభావం వ్యవసాయం విద్యుత్ రంగాలకు మాత్రమేకాకుండా ఇతర రంగాలతో పాటు పాకిస్థాన్ ఆర్థికవ్యవస్థ మొత్తం స్థిరత్వాన్ని ప్రభావితం చేసే అవకాశం ఉంది. పహల్గామ్ ఉగ్రవాద ఘటనానంతరం భారత్ పాక్ సరిహద్దు రేఖవెంట పాకిస్థాన్ కొనసాగిస్తున్న కవ్వింపు చర్యల నేపథ్యంలో కేంద్రప్రభుత్వం జాతీయ భద్రత సలహా బోర్డును ఏర్పాటు చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడినేపథ్యంలో ఎలాంటి వాతావరణ పరిస్థితులనైనా తట్టుకుని భారతదేశ సరిహద్దులను రక్షణ నిఘాకోసం ప్రత్యేక గూఢచార ఉపగ్రహ ప్రయోగాన్ని భారత అంతరిక్ష సంస్థ వేగవంతం చేస్తోంది.ఉగ్రవాదుల ఏరివేతకు భారత్ మున్నెన్నడూ లేనివిధంగా ప్రతిస్పందిస్తూ వారు కనీవినీ ఎరుగని రీతిలో చర్యలు చేపట్టనున్నట్లు ప్రతినబూనడంతో ప్రపంచదేశాలన్నీ ఊపిరి బిగపట్టి ఇరు దేశాల చర్యలను నిశితంగా గమనిస్తున్నాయి. ●

# ప్రజావాక్కు



## ఎండిపోతున్న పల్లె ప్రకృతి వనాలు

రాష్ట్ర వ్యాప్తంగా గత ప్రభుత్వం ప్రతీ గ్రామంలో పల్లె ప్రకృతి వనాలు ఏర్పాటు చేసి వివిధ రకాల మొక్కలను నాటడం జరిగింది.అన్ని రకాలమొక్కలు, పండ్ల మొక్కలు నాటి వాని రక్షణ గ్రామ పంచాయతీలకు అప్పగించారు. ప్రస్తుతం అనేక గ్రామాలలో పల్లె ప్రకృతి వనాలు నీరు పోసేవారు లేకఎండిపోయి మందు బాబులకు,అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారాయి. గతంలో గ్రామంలో వున్న యువత,వృద్ధులు స్వచ్ఛమయిన గాలి కోసం పల్లె ప్రకృతి వనాలుకు వెళ్ళేవారు.అంతటఎండి కళా విహీనంగా మారాయి. అధికారులు స్పందించి పల్లె ప్రకృతి వనాలకు పూర్వ వైభవం తేవాలని, ప్రతీ రోజూ వానికి నీరు పోసి ఏపుగా మొక్కలు ఎదిగేలా చర్యలు తీసుకోవాలి.

- ఎస్. సతీష్ , వరంగల్ జిల్లా

## ప్యాసింజర్ రైళ్లను పునరుద్ధరించాలి

ఇరవైమూడు మార్చి 2000సంవత్సరం రోజున ప్రారంభమైన కరోనావైరస్ కన్నముందు నడిచిన ప్యాసింజర్ రైళ్లను తిరిగి పునఃప్రారంభించాలి. రైలు కొన్ని రోజులు నిలుపుదల చేసి తిరిగిప్రారంభించడం జరిగింది. కానీఎక్కువగా ప్యాసింజర్ రైళ్లు అప్పటిలాగా తిరిగి ప్రారంభించలేదు. కొన్ని ఎక్స్‌ప్రెస్‌రైలు కూడా ప్రతి రైల్వే స్టేషన్లలో వచ్చేటప్పుడు పోయేటప్పుడు తప్పనిసరిగా ఆగాలి. గతంలో ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేవు. కొన్ని రైళ్లు నడవకపోవడంతో పేద ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. కరోనా వైరస్ కన్నా ముందు గతంలో ప్రతి రైల్వే స్టేషన్లలో ఆగిన ప్రతి రైలు ఇప్పుడు కూడా నడిచే విధంగా రైల్వే ఉన్నత అధికారులు ప్రజాప్రతినిధులు కృషి చేయాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ, వరంగల్ జిల్లా

## ఎర్రకోట సరిపోతుందా!

ఎర్రకోటను తనకు అప్పగించాలని మొఘల్ చక్రవర్తుల వారసురాలు సుల్తానా బేగం ఢిల్లీ హైకోర్టులోను, సుప్రీం కోర్టులోను పిటిషన్ వేసినట్టు, కోర్టులు కొట్టివేసినట్టు, ఎర్రకోట ఒక్కటే ఎందుకు? ఫతేపూర్ సిక్రీ, తాజ్‌మహల్‌ను ఎందుకు కోరటం లేదని ప్రశ్నించినట్టు వార్తా పత్రికల ద్వారా తెలుస్తున్నది. మొఘల్ చక్రవర్తులు చేసిన దురాగతాల బాధ్యతను కూడా ఆమె వహిస్తుందేమో కనుక్కొని ఆమెకు ముందు తగిన శిక్షణు విధించాలి.

-రాచమడుగు శ్రీనివాసులు, అనంతపురం

## లిఫ్ట్ ఎస్కలేటర్ ఏర్పాటు చేయాలి

కాలానుగుణ పరిస్థితులకు తోడ్పాటుగా రోడ్డు రవాణా రద్దీని నివారించుటకు అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతోమెట్రో రైలు అందుబాటులోనికి తీసుకొని రాబడినది. దీనివలన కాలుష్య రహిత వేగవంతమైన మెరుగైన రవాణా సౌకర్యాలు కలుగుచున్నవి. హైదరాబాద్ మెట్రో రైల్వే జేబీఎస్ పరేడ్ గ్రౌండ్ స్టేషన్ నుండి జేబిఎస్ వెళ్లుటకు మహాత్మా గాంధీ బస్‌స్టేషన్‌లో ఉన్న విధంగా సరాసరి వెళ్లుటకు లిఫ్టు ఎస్కలేటర్ సౌకర్యాలు కల్పించబడలేదు. ఫలితంగా ఉత్తర తెలంగాణ జిల్లాల నుండి జేబిఎస్‌ద్వారా మెట్రోరైలులో ప్రయాణించుటకు ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఈ బస్‌స్టేషన్ నుండి మహారాష్ట్ర ప్రజలు కూడా రాకపోకలు సాగిస్తుంటారు. ఇంతేకాక పరేడ్ గ్రౌండ్ స్టేషన్‌లో ఎస్కలేటర్ లిఫ్ట్ సౌకర్యాలు కల్పించబడలేదు. కావున ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఈ స్టేషన్ లో కూడా లిఫ్టు ఎస్కలేటర్ ఏర్పాటు చేయాలి.

- దండంరాజు రాంచందర్ రావు, పాత బోయినపల్లి

## అకాల వర్షాలతో అన్నదాత ఆగ మాగం

రాష్ట్రంలో కురుస్తున్న అకాల వర్షాలతో అన్న దాతలు ఆగం అవుతూ వున్నారు బహుళ సమస్యలతో సతమతం అవుతున్న రైతన్నలను చెడ గొట్టు వానలు నిండా ముంచుతూ వున్నాయి వారం రోజులనుండి వివిధజిల్లాలలో గాలివాన అలజడి చేస్తుంది ఈదురు గాలులు వడ గండ్ల తో కురుస్తున్న వర్షాల వల్ల పొలాల్లో పంటలేకాక తోటలకు నష్టం కలుగుతూవుంది. విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. మామిడి, మునగ బొప్పాయి తోటలు నష్టం కలుగుతూ వుంది. పిడుగు పాటుకు జీవాలు మరణిస్తూ వున్నాయి. అకాల వర్షాలవల్ల నష్ట పోయిన వారిని ఆదుకోవాలి. సర్వేచేసి వారికి పంట నష్టం అందచేయాలి.

-కామిడి సతీష్ రెడ్డి, భూపాల్ పల్లి జిల్లా

## పెన్షన్ ఫండ్ చెల్లించాలి

కోల్ ఇండియా, సింగరేణి బొగ్గు గని అధికారులకు కార్మికులకు కోల్‌మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ద్వారా దాదాపు ఐదులక్షల మందికి పింఛన్ చెల్లిస్తున్నారు. అధికారులు, కార్మికుల వద్ద బేసిక్ నుంచి ఏడు శాతం వసూలు చేసి యాజమాన్యాలు ఏడుశాతం కలిపి పెన్షన్‌ఫండ్‌కు జమచేస్తున్నారు. పదవి విరమణ తర్వాత వారి బేసిక్, మారేడు కరువు భత్యంపై ఇరవై శాతం పెన్షన్ చెల్లిస్తున్నారు.పెన్షన్ ఫండ్‌కు వచ్చిన మొత్తం కంటే తక్కువ జమ కావడంతో చెల్లింపుల మధ్య ఆంతర్యం పెరుగుతుంది.

-ఎన్.నాగరాజు, నల్గొండజిల్లా

మన వి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)


# విజయవాడ వార్త

## నేడు తాగునీటి సరఫరాకు అంతరాయం

**విజయవాడ కార్పొరేషన్,మే 6,ప్రభాతవార్త :** కుమ్మరిపాలెం లోని డాక్టర్ కెఎల్‌రావు హెడ్ వాటర్ వర్క్స్ ముందు 16 ఎంజిడి,పాత 5 ఎంజిడి ప్లాంట్ పంపింగ్ లైన్ మరమ్మత్తులు నేటి రాత్రి చేయనున్న దృష్ట్యా నదరు ప్లాంటులు నిలిపివేయబడతాయని ఈ ప్లాంటుల నిలిపివేత వల్ల త్రాగునీటి సరఫరా కొన్ని ప్రాంతాలకు నిల్చిపోతుందని వియంసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మల్లికార్జునపేట,ఉప్పరవాగు,మధురానగర్,కేదారేశ్వరపేట,గాంధీనగర్,మార్కెట్ ఫ్యాక్టరీ,శ్రీనగర్ కాలని,లబ్బీపేట,గవర్నర్‌పేట,రెహమాన్ పార్క్,గులామొహియద్దీన్ నగర్,గుప్త కళ్యాణ మండపం,కుమ్మరిపాలెం ఏరియా,నిమ్మతోట,శ్రీనివాసమహల్,ఫిష్ మార్కెట్,గాంధీ బావి,అంబేద్కర్ కాలని,గాంధీజీ హైస్కూలు,రథం సెంటర్,పూలబావి,కొట్టేటి కోటయ్య స్ట్రీట్,నిజాంగేట్ లలో ఈ నెల 8వ తేదీ వరకు మంచి నీటి కుళాయిల నుండి నీరు సరఫరా చేయబడదని ఆయన తెలిపారు. మరమ్మత్తులు పూర్తవగానే ప్లాంట్లను పునరుద్దరించి నీటి సరఫరా యథాతథంగా జరిగే విధంగా ఏర్పాట్లు చేస్తామని ఆయన తెలిపారు.

## కూటమి ప్రభుత్వం పెంచిన విద్యుత్తు చార్జీలను వెంటనే తగ్గించాలి

**తిరువూరు, మే 6, ప్రభాతవార్త :** వైసిపి ప్రభుత్వంలో పెంచిన విద్యుత్ చార్జీలను కూటమి ప్రభుత్వంలో పెంచామని ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం విద్యుత్ చార్జీలు తగ్గించాలని



కోరుతూ తిరువూరు (లక్ష్మీపురం) సబ్‌స్టేషన్ వద్ద ఆందోళన నిర్వహించారు. ఆక్రమంలో ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు వైసిపి ఇన్‌ఛార్జ్ మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామిదాస్ మాట్లాడుతూ 15వేల 400 కోట్లను కూటమి ప్రభుత్వం ప్రజలపై భారం మోపిందని, విద్యుత్ బిల్లులు చెల్లించలేక సామాన్యులు నానా ఇక్కట్లకు గురవుతున్నారని, ఈ విషయమై టిడిపి బిజెపి జనసేన కలిసి ఇచ్చిన మేనిఫెస్టో నేడు అమలు కావడంలేదన్నారు. ఇచ్చిన హామీలకు కనీసం గ్యారంటీ అన్న డిసిఎం పవన్ కళ్యాణ్ కూడా మాట్లాడకపోవడం ఎంతవరకు సమంజసమని, ఇచ్చిన హామీ ప్రకారం విద్యుత్ చార్జీలు తగ్గించాలని రకరకాల పను ్లలు తీసిను సామాన్య పేద ప్రజానీకానికి ఊరటనివ్వాలని డిమాండ్ చేశారు. ఆ మేరకు వైసిపి శ్రేణులు విద్యుత్ శాఖ ఏఈకి వినతిపత్రం అందచేశారు. కార్యక్రమంలో మాజీ జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ ఎన్ సుధారాణి జిల్లా నియోజకవర్గ స్థాయిలోని ముఖ్య నాయకులు జడ్పీటిసిలు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజల భద్రతకు ప్రమాదకరంగా ఉండే వైర్లను తొలగించండి : సిటీ ప్లానర్

**విజయవాడ కార్పొరేషన్,మే 6,ప్రభాతవార్త:** నగర పరిధిలో ఎక్కడైనా ప్రజల భద్రతకు ప్రమాదకరంగా ఉండి, వేలాడుతూ ఉన్న కేబుల్,ఇంటర్నెట్,ఇతర వైర్లను కనిపిస్తే వాటిని



వెంటనే తొలగించి అందంగా ఉండేలా పునర్నిర్మించుకోవాలని మున్సిపల్ కార్పొరేషన్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్ పేర్కొన్నారు. పౌరుల భద్రతను ప్రాధాన్యంగా తీసుకుంటూ నగర సుందరీకరణలో భాగంగా కేబుల్ ఆపరేటర్లతో మంగళవారం ఆయన ప్రధాన కార్యాలయంలోని తన ఛాంబర్‌లో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవసరం లేని,వాడని వైర్లను క్రమబద్ధీకరించి ఒక వారం రోజుల్లోగా తొలగించాలని,ఈ నిబంధనకు అమలు చేయకపోతే,వారం తర్వాత నగరపాలక సంస్థ అధికారులు స్వయంగా రంగం లోకి దిగి,తగిన చర్యలు తీసుకుంటారన్నారు. పౌరుఏలు,కేబుల్ ఆపరేటర్లు అందరూ ఈ విషయాన్ని గమనించి, సమర్ధవంతంగా సహకరించాలని,నగర సుందరీ కరణలో భాగస్వాములు కావాలని విజ ్ఞప్తి చేశారు. సమావేశంలో డిప్యూటీ ప్లానర్ సుభాస్ చంద్రబోస్,అసిస్టెంట్ సిటీ ప్లానర్లు రాంబాబు, మోహన్‌బాబు,కేబుల్ ఆపరేటర్లు,సర్వీస్ ప్రొవైడర్లు పాల్గొన్నారు.

## నగరంలో విస్తృతంగా యాంటీ లార్వా ఆపరేషన్స్

**విజయవాడ కార్పొరేషన్,మే 6,ప్రభాతవార్త :** ఇన్‌ఛార్జి మున్సిపల్ కమీషనర్ డి.చంద్రశేఖర్ ఆదేశాల మేరకు విజయవాడ నగరంలో బయాలజీ సూర్యకుమార్ అధ్వర్యంలో యాంటీ



లార్వా ఆపరేషన్స్‌ను విస్తృతంగా చేపడుతు న్నారు. ఇందులో భాగంగా మంగళవారం ఉదయం 30వ వార్డు దేవినగర్,బుడమేరు కెనాల్,57వ వార్డు కొత్త ఆర్ఆర్ పేట,బుడమేరు కాలువల్లో యంఎల్ ఆయిల్ స్ప్రే చేశారు. 60 వార్డు వాంబేకాలనీ కల్వర్ట్ వపర్‌స్ప్రే,ఎఎల్ఓ కార్యకలాపాలు,61వ వార్డు పాయకాపురం చెరువులో తూతూకాడ శుభ్రపర్చే పని,గుర్రపుడెక్కలను బోట్ల సహాయంతో మలేరియా సిబ్బంది శుభ్రపర్చారు. నీటి నిల్వలు ఎక్కడ ఉండకుండా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. నీరు నిల్వ ఉంటో దోమ పుట్టుకకు కారణమవుతుందని ఎప్పటికప్పుడు యాంటీ లార్వా ఆపరేషన్‌ను నిర్వహిస్తూ ప్రజలకు దోమ కాటు వలన ఎటువంటి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా అధికారులు పర్యవేక్షిస్తున్నారు.

## సిసి కెమెరాల ఏర్పాటుకు చిట్టేల సర్పంచ్ విరాళం

**తిరువూరు, మే 6, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చిట్టేల గ్రామ సర్పంచ్ ప్రజా ప్రయోజనాల కోసం గ్రామంలో ఏర్పాటు చేయనున్న సిసి కెమెరాల కోసం తనవంతు సాయంగా 25వేల రూపాయలు స్థానిక తిరువూరు ఎస్సై కెవిజివి సత్యనారయణకు అందచేశారు.



## పాఠశాలు, ఉపాధ్యాయులకు లీడ్స్ గ్రూప్ శిక్షా అవార్డ్స్

**విజయవాడ, మే 6, ప్రభాతవార్త :** తాము పాఠశాలు మరియు ఉపాధ్యాయులకు శిక్షా అవార్డ్స్ 2024-25 ప్రధానం చేసినట్లు లీడ్స్ గ్రూప్ హెడ్ సుమీత్ మెహతా తెలిపారు. దేశంలో విద్యా శ్రేష్ఠత కోసం అవిశ్రాంతంగా కృషి చేస్తూ విద్యార్థుల అభ్యాస ఫలితాలను మెరుగుపరుస్తున్న విద్యా నిపుణులు, బహుముఖ బోధన అభ్యాసాలను ఖచ్చితమైన ప్రణాళిక, శిక్షణ ద్వారా విజయవంతంగా అమలు చేశాయన్నారు. దేశంలోనే అతిపెద్ద పాఠశాల అవార్డు కార్యక్రమాల్లో ఇది మొదటిదన్నారు.



# వారం రోజులుగా నిలిచిన నీటి సరఫరా

**ఎ కొండూరు, మే 6, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలంలో గతవారం రోజులుగా కృష్ణాజలాల సరఫరా నిలిచిపోవడంతో మండలంలోని కిడ్నీ ప్రభావిత తండా గ్రామాలు కిడ్నీ ప్రభావిత తండా గ్రామాలు అలాగే ఎస్సీ, బిసి మైనార్టీ వర్గాల ఏరియా ప్రజలు కిడ్నీ బాధితులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పానెం ఆనందరావుఆరోపించారు. మండలంలోని చైతన్యనగర్ తండా గ్రామంలో సింటెక్ ట్యాంకుల వద్ద మంగళవారం పార్టీ ఆద్వర్యంలో కిడ్నీ బాధితులు నిరసన ఆందోళన నిర్వహించారు. ప్రస్తుతం ఎండాకాలంలో తాగునీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, ఈ కృష్ణావాటర్ తాగడం వల్ల కొంత మేర మోకాళ్ల నొప్పులు ఒళ్ళు నొప్పులు మెరుగుపడ్డాయని




ఈ కృష్ణ వాటర్ సరఫరా లేక గత వారం నుండి వేరే నీళ్ల సేవించడం వల్ల భరించలేని నొప్పులు మొదలయ్యాయని గిరిజనులు ఆవేదన చెందున్నారని ఆనందరావు విమర్శించారు. ఆగిపోయిన కృష్ణవాటర్‌ను వెంటనే ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయాలని, అలాగే కృష్ణ జలాల పైప్‌లైన్ నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని ఎ కొండూరులో కిడ్నీ ఆసుపత్రి ఏర్పాటు చేసి కిడ్నీ డాక్టర్లను ఏర్పాటు చేసి కిడ్నీ ప్రభావిత గిరిజన తండాల బాధితులు ఇంకా ఇతర వర్గాల బాధితులను ఆదుకోవాలని ఆనందరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు బి.జమలమ్మ, ఎస్ఎఫ్ పార్టీ నాయకుడు కుమార్ నాయక్, హరిబాబు, పండు, లక్ష్మీ, సోనికి, భూక్యా అమల, బి.ఆదిలక్ష్మి, ధారావతు రంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌హెచ్-30పై భారీగా ట్రాఫిక్ జామ్

**ఎ కొండూరు, మే 6, ప్రభాతవార్త :** ఇబ్రహీంపట్నం మైలవరం తిరువూరు జగదల్‌పూర్ ఎన్‌హెచ్-30పై ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం గోపాలపురం గ్రామంలో భారీ ఈదురు గాలులు వల్ల చెట్లు విరిగి జాతీయ రహదారిపై పడటంతో సుమారు గంటకు పైగా ట్రాఫిక్ స్థభించింది. సమాచారం తెలుసుకున్న హైవే పెట్రోలింగ్, ఎన్‌హెచ్ అధికారులు, ఎ కొండూరు పోలీస్‌స్టేషన్ సిబ్బంది హుటాహుటిన వెళ్లి రంపపు మెషీన్లతో రోడ్డు అడ్డంగా పడిన చెట్ల కొమ్మలను కత్తిరించి, దుంగలను తొలగించి ట్రాఫిక్ క్రమబద్ధీకరించారు. ఈ నేపథ్యంలో విద్యుత్ సరఫరా నిలిచిపోవుడం భారీగా ఉరుములు మెరుపులు వర్షపు చినుకులు రావడంతో రోడ్లపై జనాలు భయభ్రాంతులకు గురయ్యారు. సకాలంలో పోలీసులు స్పందించిన తీరును గోపాలపురం గ్రామ ప్రజలతో పాటు పలువురు ప్రయాణీకులు ప్రశంసించారు.



## మహీంద్రా డీలర్షిప్షన్ను ఆవిష్కరించిన ఏఎంపిఎల్

**విజయవాడ, మే 6, ప్రభాతవార్త :** ఆటోమొబైల్ సంస్థ ఆటోమోటివ్ మాన్యుఫ్యాక్చరర్స్ ప్రైవేట్ లిమిటెడ్ విజయవాడలో మంగళవారం దక్షిణ భారతావనిలో పెద్ద మహీంద్ర డీలర్షిప్‌ను ప్రారంభించింది. మహీంద్ర విపి సేల్స్, కస్టమర్ కేర్ సిఎక్స్ పవన్ కుమార్, ప్రెసిడెంట్ అండ్ నేషనల్ సేల్స్ హెడ్ ఐనేశ్వర్ చటర్జీ, ఇరు సంస్థల సీనియర్ ఆఫీసరు ్ల హాజరై మాట్లాడుతూ ఈ అధునిక 3ఎస్ సౌకర్యం 1.03లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో వుందని, ఇందులో 14 వాహనాలను ఒకేసారి ప్రదర్శించగల విశాల షోరూం వుందన్నారు. ఏటా 25వేల మంది కస్టమర్లకు సేవలందించేలా మహీంద్రకు చెందిన విస్తృత శ్రేణి వాహనాలు, ప్యాసింజర్ వెహిల్, స్మాల్ వెహికల్ అన్నీ ఒకేచోట సేల్స్, సర్వీస్, స్పేర్స్ లభిస్తాయన్నారు.

## తీవ్రమైన ప్రతి పదింటిలో 7కేసుల్లో ఉబ్బసం తక్కువ నిర్ధారణ

**విజయవాడ, మే 6, ప్రభాతవార్త :** అందరికి పీల్చే చికిత్సను అందుబాటులోకి తీసుకురావడం అనే థీం గుర్తించబడ్డ ఈ సంవత్సరం ప్రపంచ ఆస్తమా దినోత్సవం భారతదేశ ప్రజారోగ్య ప్రయాణంలో కీలకమైన సమయంలో వస్తుందని పల్మోనాలజిస్ట్ డా ఎంఎస్ గోపాలకృష్ణ పేర్కొన్నారు. ఆస్తమా నిర్వహణ, ప్రాథమిక లక్ష్యాలు లక్షణాలను నియంత్రిండచం, రెస్క్యూ మందులపై ఆధారపడ్డాన్ని తగ్గించడం, ఆసుపత్రిలో చేరకుండా నియంత్రణ, జీవన నాణ్యత మెరుగుదల, సకాలంలో రోగ నిర్ధారణ, సరైన ఇన్హెలర్ వాడకం స్థిరమైన కట్టుబడి వుండడం అవసరమన్నారు.

## పారిశుద్ధ్య పనులు పక్కాగా నిర్వహించాలి : మేయర్,కమిషనరు

**గుంటూరు కార్పొరేషన్, మే 6,ప్రభాతవార్త:** గుంటూరు నగరంలో పారిశుధ్య పనులు పక్కాగా నిర్వహించాలని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర తెలిపారు. మంగళవారం నగర కమీషనర్ పులి శ్రీనివాసులుతో కలిసి కౌన్సిల్ సమావేశ మందిరం నందు నగరంలో



పారిశుధ్య పనుల నిర్వహణ పై సచివాలయ ఎన్విరా న్మెంట్, ఎమినిటి కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.సమావేశంలో మేయర్ మాట్లాడుతూ, గుంటూరు నగరం అమరావతి రాజధాని ప్రాంతంలో భాగంగా ఉన్నందున, రాజధాని ప్రాంతానికి ఎంతో మంది వివిధ పనుల పై వస్తుంటారని, వారు గుంటూరు నగరం మీదుగా వచ్చే అవకాశం ఉంటుందని,వారు గుంటూరు నగరానికి వచ్చే సందర్భంలో పారిశుధ్యం బాగా లేకపోతే గుంటూరు కార్పోరేషన్ కు చెడ్డ పేరు వస్తుందని, కావున కార్యదర్శులు, శానిటరీ ఇన్స్పెక్టర్లు తమ డివిజన్ల పరిధిలో తిరుగుతూ పారిశుధ్య పనులను పర్యవేక్షిస్తూ పారిశుధ్య పనులు నిర్వహించాల న్నారు. అంతేకాక రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడా గుంటూరు నగరం పై ప్రత్యేక ద్రుష్టి సారించి, నగరాభివృద్ధికి సహకారాలు అందిస్తున్నారన్నారు. కార్యదర్శులకు మరియు శానిటరీ ఇన్స్పెక్టర్లకు పారిశుధ్య పనుల నిర్వహణలో సమస్యలేమైనా ఉంటె తమ ద్రుష్టికి తీసుకురావాలని, వాటిని వెంటనే పరిష్కరిస్తామన్నారు.కమిషనర్ మాట్లాడుతూ, ప్రస్తుతం వేసవి కాలం దృష్ట్యా పారిశుధ్య కార్మికులను దృష్టిలో పెట్టుకొని ఉదయం 5 గంటల నుండి 11 గంటల వరకు మధ్యాన్నం 3.30 గంటల నుండి 6 గంటల వరకు సమయాన్ని నిర్దేశించుట జరిగిందన్నారు.నగరంలో పారిశుధ్యం మెరుగుపడాల్సి న అవసరం ఎంతైనా ఉందని, చాలా ప్రాంతాలలో పారిశుధ్య పనుల నిర్వహణలో పిర్యాదులు అందుతు న్నాయని, విధులో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి రోజు ఉదయం డోర్ టు డోర్ చెత్త సేకరణ, రోడ్ల స్వీపింగ్ చేయాలనీ, మధ్యాన్నం పూట కాలువలు క్లీనింగ్, గ్యాంగ్ వర్క్ పెట్టి పారిశుధ్య పనులు నిర్వహించాలన్నారు.అంతేకాక నైట్ శానిటేషన్ పక్కాగా నిర్వహించాలని, కల్వర్టులు ఉన్న ప్రాంతాలలో తప్పనిసరిగా మెష్ లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.సమావేశంలో సి.యమ్.ఓ.హెచ్ డాక్టర్ అమృతం, యస్.ఈ నాగమల్లెస్వర రావు, ఈ.ఈ లు సుదరరామి రెడ్డి, కోటేశ్వర రావు, యస్.యస్ లు, ఎ.ఈ లు శానిటరీ ఇన్స్పెక్టర్లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఏఎన్యూ యూజీ ఆరో సెమిస్టర్ ఇంటర్న్‌షిప్ ఫలితాల్లో వందశాతం ఉత్తీర్ణత

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,మే 6,ప్రభాతవార్త :** ఏఎన్‌యు పరిధిలో డిగ్రీ కోర్సు ఆరో సెమిస్టర్ ఇంటర్న్‌షిప్ ఫలితాల్లో 100శాతం ఉత్తీర్ణత సాధించినట్లు అదనపు పరీక్షల నియంత్రణ అధికారి ఏ.వేంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం ఈ ఫలితాలను ఇన్‌చార్జ్ విసి ఆచార్య కె.గంగాధరరావు,ఇన్‌చార్జ్ రెక్టార్ ఆచార్య రత్న షీలా మణి,రిజిస్ట్రార్ ఆచార్య సింహాచలం,డిగ్రీ కళాశాల ఇన్‌చార్జ్ కో-ఆర్డినేటర్ ఆచార్య కృష్ణారావు,ఇన్‌చార్జ్ ఓఎసీ ఆచార్య రవికుమార్,పరీక్షల నియంత్రణ అధికారి శివప్రసాదరావు, నోడల్ ఆఫీసర్ రెడ్డి ప్రకాష్‌రావు, వై.రాధాకృష్ణ తదితరులు ఈ ఫలితాలను విడుదల చేశారు.ఈ పరీక్షలకు 14,009మంది విద్యార్థులు హాజరు కాగా అందరూ ఉత్తీర్ణత సాధించారు.



## క్రిటికల్ కేర్ యూనిట్ కొరకు స్థల పరిశీలన

**నరసరావుపేట, మే 6 ప్రభాతవార్త :** పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో క్రిటికల్ కేర్ యూనిట్‌ను ఏర్పాటు చేసేందుకు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబులు మంగళవారం స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో అవసరమైనటువంటి అన్ని రకాల సౌకర్యాలను ప్రభుత్వం కల్పించేందుకు చర్యలు తీసుకుంటుందన్నారు. క్రిటికల్ కేర్ యూనిట్ ఏర్పాటుతో జిల్లా ప్రజలకు వైద్యసేవలలో నాణ్యతతో కూడిన మెరుగైన సేవలు అందించేందుకు అవకాశం ఏర్పడుతుందన్నారు. ప్రాణాలను కాపాడే క్రిటికల్ కేర్ యూనిట్‌ను 75 పడకలతో ఏర్పాటు చేసేందుకు స్థల పరిశీలన చేయడం జరిగిందని వారు తెలియజేశారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు జరిగిన సందర్భంలో విలువైన ప్రాణాలను కాపాడేందుకు క్రిటికల్ కేర్ యూనిట్ ఎంతో



ఉపయోగమన్నారు. ప్రభుత్వం దీని కొరకు రూ.38 కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. వైద్య రంగంలో ప్రజలకు మెరుగైన నాణ్యతతో కూడిన వైద్యసేవలకు కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధులత, తహశీల్దార్ వేణుగోపాల్ పాల్గొన్నారు.

## గ్రంథాలయాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

### -రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ గోనుగుంట్ల

గుంటూరు కల్చరల్,మే 6,ప్రభాతవార్త : రాష్ట్రంలో నిరాధరణకు గురవుతున్న గ్రంథాలయాల అభివృద్ధికి, మాతృభాషా వికాసానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని రా ష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు వెల్లడించారు.రాష్ట్ర గ్రంథాలయ పునర్వికాస ఉద్యమ వేదిక ప్రతినిధులు మంగళవారం సాయంత్రం స్థానిక బృందావన్ గార్డెన్స్ లో ఉన్న సంస్థ కార్యాలయంలో ఆయన్ను కలిశారు.నగరంలో ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన కార్యక్రమాల్ని,రాష్ట్ర సదస్సు చేసిన తీర్మానాలనుఎ వేదిక కన్వీనర్ వల్లూరు శివప్రసాద్ ఆయన దృష్టికి తీసుకెళ్ళారు.ఈ సందర్భంగా గోనుగుంట్ల మాట్లాడుతూ గ్రంథాలయాల్లో నూతన పుస్తకాలు కొనుగోలు,ఉద్యోగాల భర్తీ,విద్యాసంస ్థల్లో గ్రంథాలయాల అభివృద్ధి వంటి వాటిపై కసరత్తు చేస్తున్నామని సంబంధిత అధికారులతో చర్చించి త ్వరలోనే సమస్యల్ని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.గత తెదేపా పాలనలో చంద్రబాబు నిధులు కేటాయించి అభివృద్ధి చేయగా గత పాలకులు ప్రజలు చెల్లించిన 8శాతం సెస్సు సొమ్మును పక్కదోవ పటి ్టంచారని రాబోయే రాష్ట్ర బడ్జెట్‌లో పెట్టి అమలు చేస్తామని హామీ ఇచ్చారు.సాహిత్య సభలు,పుస్తక ఆవిష్కరణకు జిల్లా గ్రంథాలయాలు ఉచితంగా లేదా సాధారణ చార్జీలతో ఇచ్చేందుకు అదేశిస్తామని హామీ ఇచ్చారు.గోనుగుంట్ల ను కలసి వినతిపత్రం ఇచ్చినవారిలో గ్రంథాలయ పునర్వికాస ఉద్యమ ప్రతినిధులు చలపాక ప్రకాష్,పరుచూరి అజయ్‌కుమార్,సిహెచ్ సుశీల,మోతుకూరి అరుణకుమార్,నానా,శ్రీవశిష్ట,ఎస్ఎం సుభాని ఉన్నారు.ఈ సందర్భంగా ఆయనను సత్కరించి గ్రంథాలయ ఉద్యమ పుస్తకాలు అందజేశారు.

## క్వారీ గుంటలో దూకి ఆత్మహత్యకు పాల్పడిన ప్రేమికులు

### ప్రియుడు మృతి -ప్రియురాలు క్షేమం

**యడ్లపాడు, మే 6, ప్రభాతవార్త :** మెటల్ క్వారీ గుంటలో ప్రేమికుల జంట దూకి అత్మహత్యకు పూను కున్న సంఘటన మంగళవారం తెల్లవారుజామున చోటుచేసు కుంది. సంఘటనకు సంబంధించి స్థానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం



గుంటూరు రూరల్ గ్రామం దాసరిపాలెం గ్రామానికి చెందిన కొర్నెపాటి మహేష్, కవిత కుమారుడు కొర్నెపాటి తేజ కళ్ళం కళాశాలలో బిటెక్ మొదటి సంవత్సరం చదువుతున్నాడని, అదే గ్రామ సమీపంలో ఉన్న నూలు మిల్లులో పార్వతీ పురం మన్యం జిల్లాకు చెందిన కుటుంబం గత 20సంవత్సరాలుగా ఇక్కడే ఉండి జీవనం సాగిస్తుందని, అయితే ఇరు కుటుంబాలకు చెందిన పిల్లలు ప్రేమలో పడి ప్రేమాయణం సాగిస్తున్న తరుణంలో ఇరు కుటుంబాలకు చెందిన పెద్దలు ఒప్పుకోక పోవటంతో చౌడవరం గ్రామ సమీపంలోని కొండవీడు రెవిన్యూ పరిధిలో ఉన్న మెటల్ క్వారీ గుంటలో దూకి అత్మహత్యకు పూనుకోవటం జరిగిందన్నారు. అయితే ప్రేమికుడు తేజ నీటిలో మునిగిపోగా ప్రియురాలు కీర్తన అలియాస్ సమీరాను సంఘటన ప్రాంతానికి విచ్చే సిన అమ్మాయి కుటుంబ సభ్యులు, ఇరువురి స్నేహి తులు రక్షించటం జరిగిద న్నారు. కీర్తనను గుంటూరు జీజీహెచ్‌లో చికిత్స అందజేస్తున్నారని తెలిపారు. తేజకు చెందిన స్నేహితులు కోటిరెడ్డి, చందూ ఇరువురూ సంఘట నకు ముందు నుంచే వీరితో కలసి తిరిగి చివరికి వీరిని నిర్మానుష ప్రాంతమైన కార్వీ గుంట వద్ద దింపటం జరిగిందని, కొంత సేపటికి మరలా వారి వద్ద నుండి ఫోన్ రావటంతో అక్కడికి వెళ్ళటం జరిగిందని తెలుపుతున్నారు. అయితే మృతుడు తండ్రి మహేష్ మాత్రం మా కుమారుడు అంత పిరికి వాడు కాదని, ధైర్యంగానే ఉంటాడని, అయితే ఇక్కడ ఏదో జరిగిందని, ఇది అంతా చూస్తుంటే హత్యకు కుట్రపన్ని పకడ్బందీగా చేశారని తెలుపుతున్నాడు.



మృతుడు కొర్నెపాటి తేజ(ఫైల్‌ఫోటో)

దీనిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని అంటున్నారు. మృతుడి తండ్రి ఇచ్చిన సమాచారం మేర స్థానిక ఎస్సై టి శివరామకృష్ణ, రూరల్ సిఐ సుబ్బనాయుడు సంఘటన ప్రాంతములో ఉండి పర్యవేక్షించు తున్నారు. నీటి కుంట సుమారు 25అడుగుల లోతు ఉంటుందని, అందులోని నీటిని పూర్తిగా తీసివేయాలన్న ఉద్ధేశంతో నీటిని తొలగించే పనిలో నిమగ్నమైనారు. సుమారు నాలుగు గంటల కష్టపడి నీటిని తొలగించి మృతిడిని బయటకు తీయ్యటం జరిగింది. దీనిపై కేసు నమోదుచేసి పూర్తిస్థాయిలో దర్యాప్తు నిర్వహించటం జరగుతుందని పోలీసులు తెలిపారు.

## బాధిత మహిళకు పోలీసులు న్యాయం చేయాలి

గుంటూరు విద్య,మే 6,ప్రభాతవార్త : ఎస్టీ మహిళపై అకారణంగా దాడిచేసి,గాయపరిచిన నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని,బాధిత మహిళకు న్యాయం చేయాలని స్వర్ణాంధ్ర ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఏసుబాబు మాదిగ విజయవాడ పోలీస్ కమీషర్‌ను పత్రికా ముఖంగా కోరారు.ఈ సందర్భంగా ఆమె చికిత్స పొందుతున్న ఆస్పత్రికి వెళ్ళి ఏసుబాబు మాదిగ ఆమెను పరామర్శించి ఆమెకు ధైర్యాన్ని ఇచ్చారు.పోలీసులు బాధిత ఎస్టీ ఎరుకుల మహిళకు న్యాయ చేయాలని ఏసుబాబు మాదిగ విజ్ఞప్తి చేశారు.ఎఫ్ఐఆర్ పరంగా కృష్ణాజిల్లా ఇబ్రహీంపట్నం కొండపల్లి గ్రామానికి చెందిన ఎస్టీ ఎరుకుల కులస్తురాలైన మొగిలి విజయలక్ష్మీ స్థానికంగా కిరాణా కొట్టు నడువుతూ జీవనం సాగిస్తుంది.స్థానికంగా ఉండే శ్రీనివాసరావు అనే వ్యక్తి కిరాణాకొట్టులో సరుకులు కొనుగోలు చేసిన దాని నిమిత్తం రూ.30వేలు విజయలక్ష్మీకి బాకీ పడ్డాడు.బాకీ గురించి విజయలక్ష్మీ పలుమార్లు శ్రీనివాసరావును అడిగింది.అయితే శ్రీనివాసరావు లక్ష్యపెట్టలేదు,దీనితో ఆమె శ్రీనివాసరావు ఇంటికి వెళ్ళి అప్పు గురించి ప్రశ్నించడంతో ఆయన విజయలక్ష్మీని కులంపేరుతో దూషించడమే కాకుండా,మారణాయుధంతో దాడిచేసి ఆమెను గాయపరిచాడు.గాయం పాలైన బాధితురాలు విజయలక్ష్మీ విజయవాడ సత్యనారాయణ పురంలోని రైల్వే హాస్పటల్‌కు వెళ్ళి చికిత్స పొందింది.హాస్పటల్ అవుట్ పోస్టు పోలీసులు ఆమె వాంగ్మూలాన్ని నమోదుచేశారు.బాధితురాలు విజయలక్ష్మీ ఫిర్యాదు మేరకు ఎస్సీ ఎస్టీ కేసును శ్రీనివాసరావుపై నమోదు చేశారు.ఈ సందర్భంగా స్వర్ణాంధ్ర ఎమ్మార్పిఎస్ వ్యవ స్థాపక అధ్యక్షుడు ఏసు బాబు మాదిగ ఆమెను హాస్పటల్‌లో పరామర్శించి మనోధైర్యాన్ని అందించారు. జరి గిన దాడి గురించి పూర్వపరాలు తెలుసు కున్నారు.న్యాయం జరిగే వరకు స్వర్ణాంధ్ర ఎమ్మార్పిఎస్ నీ వెంటే ఉంటుందని ఆమెకు భరోసా ఇచ్చారు.ఈ కేసులో విజయలక్ష్మీకి తగిన న్యాయం జరగాలని, విజయవాడ పోలీసు కమీషనర్‌కు పత్రికా ముఖంగా ఏసుబాబు మాదిగ విజ్ఞప్తి చేశారు.

# పిజిఆర్ఎస్ ద్వారా నేరుగా సిఎం కార్యాలయంలో ఫిర్యాదు చేసుకునే అవకాశం : బాపట్ల జిల్లా కలెక్టరు

**బాపట్ల,మే06,ప్రభాతవార్త:** పిజిఆర్ఎస్ ద్వారా నేరుగా ముఖ్యమంత్రి కార్యాలయంలో ఫిర్యాదు చేసుకునే అవకాశాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి అన్నారు. మంగళవారం స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం సమర్థంగా పనిచేస్తుందని జిల్లా కలెక్టర్ తెలిపారు.ప్రజల సమస్యలన్నీ పరిష్కరించడానికి ప్రతి సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. సమాజంలో నిరాదరణకు గురయ్యే గిరిజన మరియు దివ్యాంగుల కొరకు ప్రతి నెలలో నాలుగో శుక్రవారం ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. జిల్లా స్థాయిలో జరిగే గ్రీవెన్స్ లో ప్రజలు నేరుగా కలెక్టర్ ని కలిసి ఫిర్యాదులు చేయవచ్చన్నారు. వినతి పత్రాల ద్వారా వారి సమస్యలు కలెక్టర్ దృష్టికి తీసుకురావచ్చన్నారు. మండల స్థాయిలో తహసిల్దార్లు, ఎంపీడీవోలకు ఫిర్యాదులు చేయవచ్చన్నారు. ప్రజలు తమ సమస్యలపై నేరుగా ముఖ్యమంత్రి కార్యాలయంలో ఫిర్యాదు చేయడానికి కాల్ సెంటర్ నెంబర్ 1100ను ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈ నెంబర్ కి కాల్ చేసి వారి సమస్యలను పరిష్కరించుకోవచ్చని ఆయన అన్నారు.ప్రజలు చేసే ప్రతి ఫిర్యాదును తక్షణమే రిజిస్ట్రేషన్ చేసి, రసీదు అందజేస్తారనన్నారు. ఫిర్యాదు దారుడి సమస్య పరిష్కారం అవ్వగానే మీ సమస్య పరిష్కారం అయ్యిందంటూ తెలుగులోనే ఫిర్యాదుదారుడికి ధ్రువీకరణ పత్రాలు అందజేయటం జరుగుతుందన్నారు.మనమిత్ర పేరుతో వాట్సాప్ గవర్నెన్స్ ను ప్రజల చేతిలో ప్రభుత్వ సేవలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా వాట్సాప్ గవర్నెన్స్ ను ఏర్పాటు చేసిందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలన్నారు.వాట్సప్ గవర్నెన్స్ ద్వారా సుమారు 200 ప్రభుత్వ సేవలను ప్రజలకు అందిస్తున్నామని ఆయన తెలిపారు.ప్రజలు తమ మొబైల్ నెంబర్ నుండి వాట్సాప్ నెంబర్ 91 9552300009 కు హాయ్ అని పంపి సేవలను పొందవచ్చని ఆయన వివరించారు.



# సిఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

**నరసరావుపేట, మే 6 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను తెలుగుదేశం పార్టీ యువ నాయకులు డాక్టర్ చదలవాడ ఆదిత్య మంగళవారం లబ్దిదారులకు అందజేశారు.స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో చెక్కుల పంపిణీ అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో 11 కుటుంబాలకు చెక్కులు అందజేయడం జరిగిందన్నారు. వారికి రూ.8,90,000 వేలను పంపిణీ చేశామన్నారు. వైద్యపరంగా ఆపదలో ఉన్నవారికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ సహాయాన్ని అందించి వారి జీవితాల్లో వెలుగులు నింపారని తెలిపారు. ఆపదలో ఉన్నవారికి ఈ కార్యక్రమం ప్రాణాలను నిలుపుతుందన్నారు. ఎవరూ వైద్యం అందక ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ బహత్తర కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారని, ప్రభుత్వానికి ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ విజయవంతంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు యువ నాయకులు డాక్టర్ చదలవాడ ఆదిత్య తెలిపారు. బాధితుల తరపున ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు డాక్టర్ చదలవాడ ఆదిత్య కృతజ్ఞతలు తెలిపారు.



# మహిళల భద్రత కోసం శక్తి యాప్

**బాపట్ల,మే06,ప్రభాతవార్త:** మహిళల భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన శక్తి యాప్ ఆవశ్యకత, వినియోగం, దానిలో నిక్షిప్తం చేయబడిన పలు అంశాలపై మహిళలకు అవగాహన కల్పించాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి అన్నారు. జిల్లాలోని శక్తి బృందాలు శనివారం మహిళలకు విస్తృతంగా అవగాహన కల్పించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బాపట్ల, చీరాల, రేపల్లె శక్తి బృందాలు జిల్లాలోని కోచింగ్ సెంటర్స్, ఫ్యాక్టరీలు, మాల్స్, బస్టాండ్లు, రైల్వే స్టేషన్ లు, ఇతర కార్యాలయాలు, జన సమూహం ఉండే ఇతర ప్రదేశాలతోపాటు జిల్లాలోని పలు ముఖ్యమైన ప్రాంతాలను సందర్శించారు. మహిళలకు శక్తి యాప్ ను ఏ విధంగా వారి మొబైల్ ఫోన్లో డౌన్లోడ్ చేసుకోవాలి, వినియోగించు విధానం, యాప్ లో పొందుపరచబడి ఉన్న విస్తృతమైన సమాచారం గురించి వివరించారు. అంతేకాకుండా గుడ్ టచ్ బ్యాడ్ టచ్ , బాల్య వివాహాల నిషేధ చట్టం, సైబర్ నేరాలు, ఫోక్సో చట్టం, వివిధ హెల్ప్ లైన్ నెంబర్లు వాటిని వినియోగించుకునే విధానాలను తదితర విషయాల గురించి అవగాహన కల్పించారు.



# నాటుసారాయి దుష్ప్రభావాలపై గ్రామస్తులకు అవగాహన

**ఈపూరు,మే6,ప్రభాతవార్త:** ఈపూరు ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని బొల్లాపల్లి మండలంలో నాటుసారాయి నిర్మూలనలో భాగంగా అధికారులు మంగళవారం తనిఖీలు నిర్వహించారు. గుట్లపల్లి గ్రామంలో పర్యటించి గ్రామస్తులతో మాట్లాడారు. ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ డి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ చట్టవ్యతిరేకమైన నాటు సారా తయారీకి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఏప్రిల్ నెలలో 8 అక్రమ మద్యం కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. నవోదయం 2లో భాగంగా గ్రామ, మండల కమిటీలు ఏర్పాటు చేసిన నాటు సారాయికి వ్యతిరేకంగా అవగాహన సదస్సులు నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు.



# మృతుల కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి పరామర్శ

**నరసరావుపేట, మే 6 ప్రభాతవార్త :** నియోజకవర్గంలో మంగళవారం మృతిచెందిన వారి కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పరామర్శించారు. ప్రకాష్‌నగర్‌లో తిప్పిరెడ్డి పార్వతీ కనుమూయడంతో వారి భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తిప్పిరెడ్డి మల్లారెడ్డితో పాటు కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసి ధైర్యం చెప్పారు. అదే విధంగా రొంపిచర్ల మండలంలోని ఆరేపల్లి ముప్పాళ్ల గ్రామానికి చెందిన ఇర్ల సుబ్బులమ్మ కనుమూయడంతో సమాచారం తెలుసుకొని వారి భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె మృతిపట్ల విచారం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కూరగంటి శ్రీనివాసరెడ్డి, పచ్చవ రవీంద్రబాబు, వైకాపా నాయకులు ఉన్నారు.



# నాటు సారాయి విక్రయిస్తూ పట్టుబడిన నలుగురు వ్యక్తులు అరెస్టు

**బాపట్ల,మే6,ప్రభాతవార్త:** నాటు సారాయి విక్రయించిన తయారు చేసిన చట్టరిత్యా కఠిన చర్యలు తీసుకుంటామని వెదుళ్ళపల్లి ఎస్సై భాగ్య



రాజ్ హెచ్చరించారు.మంగళవారం అక్రమంగా తయారు చేస్తున్న నాటు సారాయి స్థావరాలపై వెదుళ్ళపల్లి పోలీసులు దాడులు నిర్వహించి నలుగురు వ్యక్తులను అరెస్ట్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాపట్ల మండలం స్టువర్టుపురం గ్రామానికి చెందిన కావటి శశిధర్ అలియాస్ జిమ్మీ,తమ్మిశెట్టి అనూష్ కుమార్ అలియాస్ తిలక్, ఇట్టా సాయి చందు, దేవర నరసింహారావు అలియాస్ చింటూ అను నలుగురు వ్యక్తులు వ్యసనాలకు బానిసలు అయ్యి, ఈజీ మనీ కోసం రాత్రి సమయంలో కుందేరు వాగు ఒడ్డున నాటు సారాయి తయారుచేసి, దానిని విక్రయించాలనే ఉద్దేశంతో అర్ధరాత్రి 12:30 గంటల సమయంలో స్టువర్టుపురం గ్రామం, ఆరో గ్యాంగ్ నందు గల కావటి శశిధర్ ఇంటివద్ద నిలబడి ఉండగా వెదుళ్ళపల్లి ఎస్సై భాగ్యరాజ్ ఆ నలుగురు వ్యక్తులను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచామని తెలిపారు.ఎవరైనా నాటుసారాయి తయారు చేయడం, విక్రయించడం వంటి చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సహకరించాలి

**నిజాంపట్నం, మే 6, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన నిజాంపట్నంలోని గ్రామదేవత శ్రీ మొగదారమ్మతల్లి శిడిమాను ఉత్సవాలలో



ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు నిర్వహిస్తున్నామని, ఉత్సవాల కమిటీ సహకరించాలని రేపల్లె డిఎస్‌పి ఎ శ్రీనివాసరావు కోరారు. మంగళవారం ఆలయ ఆవరణలో ఉత్సవ నిర్వహణ కమిటీతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాటాడారు. తిరుణాల సందర్భంగా, ఊరేగింపులో ఎవరూ గజ్జెలు, కర్రలు వంటి ఆయుధాలు తీసుకురాకూడదన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపర చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఉత్సవాలను పరిశీలించటానికి ఎప్పటికప్పుడు డ్రోన్ కెమెరాలు ఉపయోగిస్తామన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చూడాలన్నారు. తిరుణాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. సమావేశంలో రేపల్లె రూరల్ సిఐ సురేష్‌బాబు, ఎస్ఐ కందుల తిరుపతిరావు, దేవస్థాన కమిటీ ఛైర్మన్ కన్నా శ్రీనివాసరావు, బోటు యూనియన్ ప్రెసిడెంట్ మోపిదేవి శ్రీనివాసరావు, మొగదారమ్మ తల్లి ఆలయ కమిటీ పెద్దలు, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌ఎస్‌పి కాలనీ నివాసితుల ఆందోళన

**నరసరావుపేట టౌన్, మే 6 ప్రభాతవార్త :** ఎన్ఎస్‌పి కాలనీ నివాసితులు మంగళవారం ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు.



కార్యక్రమానికి సిపిఐ, సిపిఎం, మైనార్టీ, బిసి సంఘాల నాయకులు కాసా రాంబాబు, మస్తాన్‌వలి, గోదా జాన్‌పాల్, గోరుగడ్డ అంబేద్కర్, నేలటూరి మురళీ, గోదా రమేష్, బాదుగున్నల శ్రీనివాసరావు, కె.కృష్ణ, వైదన వెంకట్, ఏడుకొండలు, శిఖినం సాంబయ్య, బ్రహ్మయ్య మద్దతు తెలిపారు. కాలనీవాసులకు ప్రభుత్వం నివాస స్థలాలు మంజూరు చేయాలన్నారు. వారికి ప్రత్యామ్నాయం చూపేవారకు క్వార్టర్స్‌లో ఉండేందుకు అవకాశం కల్పించాలన్నారు. 62 కుటుంబాలను వేధించవద్దన్నారు. గత రాత్రి టూటౌన్ పోలీసులు చేసిన దౌర్జన్యాన్ని ఖండించారు. ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా క్వార్టర్స్ ఎలా ఖాళీ చేస్తారని వారు ప్రశ్నించారు. గతంలోనూ తమకు ప్రజా ప్రతినిధులు, అధికారులు హామీ ఇచ్చారని ఈ సందర్భంగా నివాసితులు గుర్తు చేశారు.

# మనమిత్ర స్టాండీస్ సద్వినియోగం చేసుకోవాలి

**నిజాంపట్నం, మే 6, ప్రభాతవార్త:** వాట్సాప్ గవర్నెన్స్ ప్రజల చేతిలో ప్రభుత్వ సేవలు మనమిత్ర స్టాండీస్ అని ఎంపిడిఓ నాగలక్ష్మి అన్నారు. మంగళవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో మనమిత్ర స్టాండీస్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు కావాల్సిన సేవలను మొబైల్ ఫోన్లద్వారా పొందవచ్చన్నారు. వాట్సాప్ గవర్నెన్స్‌ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో పంచాయితీకార్యదర్శులు స్వామి, బెల్లంకొండ సుబ్బారావు, జూనియర్ అసిస్టెంట్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# ప్రపంచ అస్తమా దినోత్సవం సందర్భంగా అవగాహన


**యడ్లపాడు, మే 6, ప్రభాతవార్త :** ప్రపంచ అస్తమా దినోత్సవం సందర్భంగా స్దానిక ప్రాధమిక వైద్యశాలలో సిబ్బందికి అవగాహన కార్యక్రమాన్ని నరేంద్ర సువర్ణకుమారి ఫౌండేషన్ తరుపున నిర్వాహకురాలు సువర్ణకుమారి మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అమె వివరిస్తూ మే నెల మొదటి మంగళవారం ఈ కార్యక్రమం జరుపు కుంటారని, అస్తమా దినోత్సవం యొక్క 2025 ముఖ్య ఉద్దేశం అస్తమా ప్రాముఖ్యం మరియు నివారణ అన్నారు. దీనిపై స్దానిక సంస్దలు మరింతగా అవగాహన కలుగజేయాలని అకాక్షించారు. అస్తమాపై అవగాహన నిర్వహించారు. కార్యక్రమంలో ప్రాధమిక వైద్యశాల సిబ్బంది, పౌండేషన్ ఉపాధ్యక్షుడు వై ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.



# లక్ష్యసాధనలో అలుపెరుగని పోరాటం చేయండి

## జడ్పీ చైర్మన్ క్రిస్టినా విద్యార్థులకు పిలుపు

**గుంటూరు కార్పొరేషన్,మే6,ప్రభాతవార్త:** జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థినిలు పదో తరగతి లో మంచి మార్కులు సాధించడం అభినందనీయమని ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ చైర్మన్ కత్తెరహెని క్రిస్టినా పేర్కొన్నారు. కొల్లిపర మండలం మున్నంగి జిల్లా పరిషత్ హై స్కూల్ కు చెందిన ముగ్గురు విద్యార్థినిలు ఇటీవల విడుదలైన పదో తరగతి ఫలితాల్లో మంచి మార్కులు సాధించిన సందర్భంగా మంగళవారం జిల్లా పరిషత్తు క్యాంపు కార్యాలయంలో జెడ్పీ చైర్మన్ క్రిస్టినా ను కలిశారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ హై స్కూల్ లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన చొక్కా జీవన్ 587, నలుకుర్తి సుచరిత 583, మున్నంగి మహిమ 580 లను, చైర్మన్ శాలువాలతో సత్కరించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. మంచి ఫలితాలు సాధించిన విద్యార్థినిలు భవిష్యత్తులో తాము ఎన్నుకున్న లక్ష్యాన్ని సాధించాలని కోరారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సహకారంతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని చైర్మన్ ఆకాంక్షించారు. అదేవిధంగా విద్యార్థినులకు చదువు చెప్పిన ఉపాధ్యాయులను విద్యార్థినిల తల్లిదండ్రులను చైర్మన్ అభినందించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ హై స్కూల్ హెచ్ ఎం, పి. అప్పారావు ,ఉపాధ్యాయులు పి. సాంబశివరావు వి. నాగవరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# చిలువూరులో మద్యం దుకాణాన్ని తొలగించాలంటూ మహిళల నిరసన

## -మంగళగిరి లోని ఎక్సైజ్ శాఖ కమిషనర్ విశాంత్ కుమార్‌కు వినతి పత్రం అందజేత

**మంగళగిరి, మే 6, ప్రభాతవార్త :** మంగళగిరి నియోజకవర్గం దుగ్గిరాల మండల పరిధి చిలువూరు గ్రామంలో ఇటీవల ఏర్పాటు చేసిన మద్యం దుకాణాన్ని తొలగించాలని డిమాండ్ చేస్తూ, ఎమ్మార్పీఎస్ నాయకులు, ఆంధ్రప్రదేశ్ ఎమ్మార్పీఎస్ స్టేట్ సెల్ కన్వీనర్ హైకోర్టు న్యాయవాది, చిలువూరు నాగరాజు మాదిగ ఆధ్వర్యంలో మహిళలు నిరసన తెలిపారు. మంగళవారం మంగళగిరి ఆటోనగర్ లోని ఎక్సైజ్ శాఖ కార్యాలయానికి ప్రదర్శనగా చేరుకున్నారు. మద్యం దుకాణాన్ని తొలగించాలి అంటూ వారు నినాదాలు చేశారు. ఎక్సైజ్ శాఖ కమిషనర్ విశాంత్ కుమార్ కు వినతి పత్రాన్ని సమర్పించారు. అనంతరం నాగరాజు మహిళలు మాట్లాడుతూ, ఇప్పటికే గ్రామంలో ఒక మద్యం దుకాణం ఉందని అయినప్పటికీ అదనంగా మరో దుకాణాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించడం దారుణమని అన్నారు. నూతనంగా ఏర్పాటు చేయనున్న మద్యం షాప్ సమీపంలో పాఠశాల ఉందని, ఈ ప్రాంతంలో నిత్యం విద్యార్థులు, మహిళలు రాకపోకలు సాగిస్తుంటారని తెలిపారు. మద్యం వలన కుటుంబాలు ఛిద్రం అయ్యే పరిస్థితులు నెలకొన్నాయన్నారు. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకొని మద్యం దుకాణాన్ని తొలగించాలని కోరగ ఎక్సైజ్ శాఖ కమిషనర్ ప్రశాంత్ కుమార్ సానుకూలంగా స్పందించారని మద్యం దుకాణానికి అనుమతులు నిలిపివేస్తా మని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో చిలువూరు గ్రామానికి చెందిన మహిళలు మంచికలపూడి రాహేల్, శిఖా సుందరమ్మ, వల్లభాపురం నాగరత్నం, చిలుకూరి అవ్వమ్మ, చిలువూరు నిర్మల, గరికపూడి నాగమల్లేశ్వరి పాల్గొన్నారు.





# విద్యాహక్కు చట్టం ద్వారా ప్రైవేటు పాఠశాలలో 25శాతం సీట్లు

**యడ్లపాడు, మే 6, ప్రభాతవార్త :** విద్యాహక్కు చట్టం ద్వారా ప్రైవేట్ పాఠశాలలో 25శాతం సీట్లు పేద విద్యార్థులకు ఇస్తారని, ఈ అవకాశాన్ని తల్లిదండ్రులు ఉపయోగించుకోవాలని మండల విద్యాశాఖాధికారిణి నాగరత్నం తెలిపారు. మంగళవారం స్దానిక మండల విద్యావనరుల కేంద్రంలో జరిగిన సమావేశంలో అమె వివరించారు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలను తెలియజేసారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# సవిల్స్‌లో 146వ ర్యాంకు సాధించిన చల్లా పవన్ కళ్యాణ్‌ను సత్కరించిన మేయర్

**గుంటూరుకార్పొరేషన్, మే6 ,ప్రభాతవార్త:** జాతీయ స్థాయిలో యు.పి.యస్.సి (యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్) సివిల్స్ లో జాతీయ స్థాయిలో 146ర్యాంకు సాధించిన చల్లా పవన్ కళ్యాణ్ ను నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర తన చాంబర్ లో శాలువాతో సత్కరించి అభినందించారు. మంగళవారం ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, గుంటూరు నగరానికి చెందిన చల్లా పవన్ కళ్యాణ్ యు.పి.యస్.సి (యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్) సివిల్స్ నందు జాతీయ స్థాయిలో 146వ ర్యాంకు సాధించటం ఎంతో అభినందనీయమన్నారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఉద్యోగులు నిత్యం ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ ఉంటారని, వారు కుల,మత, పార్టీలకతీతంగా పేద ప్రజలకు న్యాయం జరిగేలా పనిచేయాలన్నారు. నేటి యువత చల్లా పవన్ కళ్యాణ్ ను ఆదర్శంగా తీసుకొని ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని వాటి సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చల్లా రమేష్, కసుకర్తి హనుమంతరావు, వంశీ తదితరులు పాల్గొన్నారు.



# తెదేపా సంస్థాగత ఎన్నికలు


**నూజెండ్ల,మే6,ప్రభాతవార్త:** తెలుగు దేశం పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు మండలంలోని ముతరాసిపాలెం పంచాయితీలోని అలిబాయపాలెం, రమణాలవారిపాలెం గ్రామాల్లో తెదేపా సంస్థాగత ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్షులుగా తరిమెల్ల పెద్ద శేషారావు, ఉపాధ్యక్షులుగా పిన్నిబోయిన నాసరయ్య, బూత్ కన్వీనర్ 283 తరిమెళ్ళ నాగేశ్వరరావు, 284 కన్వీనర్ గంగవరపు నాగేశ్వరరావు, తెలుగు యువత పొలం శ్రీనివాసరావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో డిఎల్‌డిఏ చైర్మన్ లగడపాటి వెంకట్రావు, మండల తెదేపా అధ్యక్షులు మీసాల మురళియాదవ్, సోమేపల్లి బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఈనెల 28 జరిగే సార్వత్రిక సమ్మె జయప్రదం చేయండి

## -ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు రమణ

**పెదనందిపాడు మే 6(ప్రభాతవార్త) :** ఈ నెల 20 వ తేదీ న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని గుంటూరు జిల్లా ఆశా వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షురాలు



వై.రమణ ఆశా వర్కర్స్ కు విజ్ఞప్తి చేశారు.ఆశా వర్కర్స్ డే సందర్భంగా మంగళవారం పెదనందిపాడు మండల వైద్య ఆరోగ్య కేంద్రం వద్ద.సి.ఐ.టి.యు.జండా ను రమణ ఆవిష్కరించి ప్రసంగించారు.సార్వత్రిక సమ్మె ఆవశ్యకత ను వివరిస్తూ కేంద్ర ప్రభుత్వంకార్మిక చట్టాలను రద్దుచేసి, నాలుగు లేబర్ కోడ్ లను తీసుకు వచ్చిందని, వాటిని వెంటనే రద్దు చేయాల్సిన అవసరాన్ని వివరించారు.కనీసవేతనం26 వేలనుఅమలుచేయాలన్నారు.సంక్షేమ పథకాలు ఆశాలకు కూడా వర్తింప చేయాలని డిమాండ్ చేశారు.ఆశాలకు సంబంధం లేని పనులు చేయించరాదని .కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ ని ఆశాలుగా మార్చాలన్నారు.ఒప్పంద జి.ఓ.లు విడుదల చేయాలని కోరారు.ఆశాల నియామకాలు ప్రభుత్వమే చేపట్టాలని కోరారు.పి.హెచ్.సి. మీటింగ్స్ కు టి.ఎ., డి.ఎ.లు ఇవ్వాలని కోరారు.ఆశాల కోర్కెల సాధన కోసం ఈ నెల 20 న జరిగే సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయాలని కోరారు. ఎర్రజండా విశిష్టత ను వివరిం చారు. అనంతరం మండలవైద్యాధికారి డాక్టర్ కమలాకర్‌కు ఆశా వర్కర్స్ సమ్మె నోటీసుని అందజేశారు.ఈ కార్యక్రమంలోసి.ఐ. టి.యు. మండల నాయకులు దొప్పలపూడి రమేష్ బాబు, ఆశా వర్కర్స్ నాయకురాలు సరళాదేవి, వి.రాణి, ఎం.సరిత,టి.రత్నకుమారి పాల్గొన్నారు.

# కేంద్ర సాహిత్య అవార్డు గ్రహీత పెనుగొండ లక్ష్మీనారాయణకు ఘన సన్మానం

**వినుకొండ,మే6,ప్రభాతవార్త:** ఇటీవల కేంద్ర సాహిత్య అవార్డు అందుకున్న వినుకొండ ప్రాంతానికి చెందిన పెనుగొండ లక్ష్మీనారాయణను



విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. స్థానిక జాషువా కళాప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ చీఫ్‌విప్, స్థానిక ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు, కళాకారులు, కవులు, మేధావులు, విద్యావేత్తలు, ప్రజాసంఘాల నాయకులు వేలాదిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత పెనుగొండ లక్ష్మీనారాయణ దంపతులను శాలువా,పూల మాలలు వేసి ఘనంగా సత్కరించి, సన్మానించారు. జీ.వీ మాట్లాడుతూ సాహిత్యం రంగంలో వినుకొండకు చెందిన పెనుగొండ లక్ష్మీనారాయణకు అవార్డు రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. కవులు, కళాకారులకు పుట్టినిల్లు వినుకొండ ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి కళాకారులకు అండగా ఉంటామని చెప్పారు. అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ పెనుగొండ లక్ష్మీనారాయణ సాహిత్య సేవలను అభినందించారు.

# బంజారా ప్రజలు ఎదురుకుంటున్న సమస్యలు పరిష్కరిస్తా

## -సుగాలి కాలనీలో పర్యటించిన ఎమ్మెల్యే గళ్ళ మాధవి

**గుంటూరుకార్పొరేషన్, మే6 ,ప్రభాతవార్త:** గుంటూరు పశ్చిమ నియోజకవర్గం 43వ డివిజన్ సుగాలి కాలనీలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి, కార్పొరేటర్ కొమ్మినేని కోటేశ్వరరావుతో కలిసి మంగళవారం విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా బంజారా ప్రజలను అడిగి సమస్యలు తెలుసుకున్నారు. దీర్ఘకాలికంగా వారు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకుని వచ్చారు. అనంతరం ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ....ప్రధానంగా సుగాలి కాలనీ ప్రజలు తమకు బి ఫామ్ పట్టాలు కావాలని, అదేవిధంగా కమ్యూనిటీ హాల్ కావాలని కోరుతున్నారన్నారు. ఇళ్ల పట్టాలు విషయం అధికారులతో చర్చించగా అవి దేవాదాయ శాఖకు చెందిన భూములుగా ఉన్నాయని చెప్పారు. గతంలో ఈ భూములు రికార్డులోకి రానప్పుడు కొంతమంది పట్టాలు పొందారన్నారు. గతంలో కొంతమంది ఎన్నికల ముందు వారికి పట్టాలు ఇప్పిస్తామని వారిని మభ్య పెట్టటం జరిగిందని, వారందరికీ న్యాయం చేయటానికి దేవాదాయ శాఖ మంత్రి దృష్టికి తీసుకొని వెళ్ళి ఈ సమస్యను పరిష్కరించటానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. అదే విధంగా ఈప్రాంతంలో వాగు ఆక్రమణలకు గురైందని గుర్తించడం జరిగింది. ఈ ప్రాంతంలో ప్రవహించే కాలువను ఆక్రమించేయటం వలన ఈ ప్రాంతంలో తీవ్రంగా వరదలు వచ్చాయని ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి ఈ కాలువ మీద ఆక్రమణలు తొలగించి విస్తరణ చేపట్టడానికి అవసరమయిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సాయి, శివ నారాయణ,మూల్పూరి పేరయ్య, తల్లాం శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# భూసార పరీక్షలు తప్పనిసరి

**నూజెండ్ల,మే6,ప్రభాతవార్త:** మండలంలోని ఐనవోలు, చింతలచెరువు రైతు సేవా కేంద్రాల పరిధిలో చేపడుతున్న మట్టి నమూనా సేకరణ కార్యక్రమాన్ని ఏవో సుగుణాబేగం మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా సిఫార్సు చేసిన మోతాదులోనే రసాయనిక ఎరువులు వాడాలని రైతులకు సూచించారు. మట్టి నమూనా పరీక్ష ఫలితాల అనంతరం రైతులకు సాయిల్ హెల్త్ కార్డులను అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు వై. గోపి, మణికంఠ, రైతులు పాల్గొన్నారు.



# 10నుండి వర్సిటీ కళాశాలలకు సెలవులు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,మే 6,ప్రభాతవార్త :** ఏఎన్‌యులోని 6కళాశాలలకు ఈనెల 10వ తేది నుండి జూన్ 18వ తేది వరకు వేసవి సెలవులు ప్రకటించారు.ఈ సెలవులను ప్రకటిస్తూ ఇన్‌చార్జి రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం ఉత్తర్వులు జారీ చేశారు.వర్సిటీ ప్రాంగణంలో ఉన్న అన్ని కళాశాలలకు ఈ తేదీలు ఖరారు చేసినట్లు పేర్కొన్నారు.

## విద్యార్థికి ఎమ్మెల్యే కన్నా అభినందన

**సత్తెనపల్లి, మే 6 ప్రభాతవార్త :** సత్తెనపల్లి కేంద్రీయ విద్యాలయంలో 8వ తరగతి చదువుతున్న పత్తిపాటి అంకిత్‌పాల్ ను ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ మంగళవారం అభినందించారు. అంకిత్‌పాల్ 18 దేశాలకు చెందిన 1046 మందితో స్వరాలు ఆలపించారని తెలిపారు. ఈ ప్రతిభతో గిన్నిస్‌బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం సాధించడం విశేషమన్నారు. శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## రైతుల పంటలను కొనుగోలు చేయాలి : రైతు సంఘం

**నరసరావుపేట టౌన్, మే 6 ప్రభాతవార్త :** రైతులు పండించిన పంటలను ఈ క్రాప్‌తో సంబంధం లేకుండా కొనుగోలు చేయాలని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏపూరి గోపాలరావు ప్రభుత్వాన్ని మంగళవారం డిమాండ్ చేశారు. ఈ మేరకు జాయింట్ కలెక్టర్ సూరజ్‌గనోర్‌కు వినతిపత్రం అందజేశారు. పల్నాడు జిల్లాలో వేలాది హెక్టార్లలో రైతులు కంది పంటను సాగు చేశారని తెలిపారు. ప్రభుత్వం ఈ క్రాప్ పేరుతో పంట కొనుగోలు చేయడం లేదన్నారు. రైతులు పండించిన పంటలను ఎటువంటి నిబంధనలు లేకుండా కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చి రైతులను నిలువున మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటివరకు పది వేల మెట్రిక్ టన్నులు మాత్రమే ప్రభుత్వం కొనుగోలు చేసిందన్నారు. లక్ష మెట్రిక్ టన్నుల దిగుబడి వచ్చిందన్నారు. రైతులను ఆదుకునే బాధ్యత ప్రభుత్వానికి ఉందని గోపాలరావు అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న కేకే ఫుడ్ కోర్ట్ యాజమాన్యం

**సత్తెనపల్లి, మే 6 ప్రభాతవార్త :** పట్టణంలో గల కేకే ఫుడ్ కోర్ట్‌లో ఫుడ్ సేఫ్టీ అధికారులు, సివిల్ సప్లయ్ అధికారులు మంగళవారం తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో టీ పొడి, ఫ్రిజ్‌లో నిల్వ ఉంచిన పిండి పదార్థాలు, టెస్టింగ్ సాల్ట్, ప్రభుత్వం సరఫరా చేస్తున్న పంచదార, పీడీఎస్ రైస్, డొమెస్టిక్ సిలెండర్లు తనిఖీల్లో దొరకగా, ఆహార పదార్థాలను ల్యాబ్‌కు పంపించి, వారికి నోటీసులు పంపించడం జరిగిందని తెలిపారు.



## కార్మికులకు న్యాయ అవగాహన సదస్సు

**సత్తెనపల్లి, మే 6 ప్రభాతవార్త :** ఇండస్ట్రియల్ కార్మికులకు న్యాయ అవగాహన సదస్సును విజయకుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు మే 1వతేదీ నుండి 7వ తేదీ వరకు కార్మిక వారోత్సవాల్లో భాగంగా పట్టణంలోని ఇండస్ట్రియల్ ఎస్టేట్ పార్కులో కార్మిక వారోత్సవాలు జరిగాయి. పారా లీగల్ వాలంటీర్ షేక్.భాజావలి మాట్లాడుతూ పనికి తగిన వేతనం ఇవ్వాలన్నారు. పని ప్రదేశాలలో భద్రత కల్పించాలన్నారు. కార్మిక చట్టాలపై అవగాహన కల్పించారు. ప్రమాదం జరిగినప్పుడు ఇన్సూరెన్స్ ఏ విధంగా వస్తుందో తెలియజేశారు. కార్యక్రమంలో కార్మికశాఖ అధికారి శ్రీనివాసరెడ్డి, శరత్‌చంద్రకుమార్, మంగళవారం నిర్వహించారు. న్యాయమూర్తి సిబ్బంది పాల్గొన్నారు.



## మండలంలో మట్టి నమూనాల సేకరణ

**రాజుపాలెం, మే 6 ప్రభాతవార్త :** మండలంలోని గణపవరం, కోటనెమలిపురి గ్రామాలలో మట్టి నమూనాల సేకరణ జిల్లా వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవిలో లోతైన దుక్కులను దున్నుకోవాలన్నారు. రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించుకోవాలన్నారు. సూక్ష్మ పోషకాల లోపాలను గుర్తించాలన్నారు. 50 శాతం సబ్సిడీతో సూక్ష్మ పోషకాలను పొందవచ్చన్నారు. వ్యవసాయశాఖ ద్వారా 50 శాతం సబ్సిడీతో రైతులకు విత్తనాలను అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో క్రోసూరు ఏడీఏ హనుమంతరావు, వ్యవసాయ అధికారి వెంకటనరసయ్య, జయలక్ష్మి, సునీల, వెంకయ్య పాల్గొన్నారు.

## మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం

**రాజుపాలెం, మే 6 ప్రభాతవార్త :** మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఎంపిపి తెలుకుట్ల రాజేశ్వరి మాట్లాడుతూ ప్రజా సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులకు సర్వసభ్య సమావేశానికి సంబంధించి ఖచ్చితంగా సమాచారం అందించాలని ఈ సందర్భంగా సూచించారు. ప్రజల సమ్యలను పరిష్కరించే విధంగా కృషి చేయాలన్నారు. ముఖ్యంగా వేసవికాలంలో మండలంలో ఎక్కడా మంచినీటి సమస్య రాకుండా చూసుకోవాలని ఈ సందర్భంగా ఆదేశాలిచ్చారు. చెరువులను ఆయా గ్రామాలలో నింపుకోవాలన్నారు. నీటి సమస్యలకు సంబంధించి ఏమైనా ఇబ్బందులు ఉంటే వాటిని వెంటనే పరిష్కరించే విధంగా చూడాలని ఎంపిపి తెలుకుట్ల రాజేశ్వరి సూచించారు. సమావేశంలో ఎంపిడిఓ జి.వి.సత్యనారాయణ, ఈవోపిఆర్‌డి పగడాల ముక్కంటి, ఏఈ మురళీమనోహర్, ఎంఈవో మల్లికార్జున, ఏఓ వెంకటనరసయ్య తదితరులు పాల్గొన్నారు.



## కిశోరి వికాసం పై అవగాహన

**అమరావతి, మే 6 ప్రభాతవార్త :** కిశోరి వికాసం పై అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఋతుస్రావం, పరిశుభ్రత, ఆరోగ్యకరమైన వాతావరణంపై బాలికలకు అవగాహన కల్పించారు. ఏ విధంగా ఉండాలో బాలికలకు వీడియో ద్వారా తెలియజేశారు. ఐసిడిఎస్ సూపర్‌వైజర్ షేక్.మున్నీ మాట్లాడుతూ కిశోరి హక్కులు, వ్యక్తిగత భద్రత గురించి తెలియజేశారు. అలాగే వారిలో ఉన్న నైపుణ్యాలు, బాలికా విద్య ప్రాముఖ్యత, లింగ వివక్షత తదితర అంశాలను వివరించారు. కార్యక్రమంలో విజయశ్రీ, భవాని, శివానీ, శాంతకుమారి, లక్ష్మీకుమారి, రోజా, బాలికలు పాల్గొన్నారు.



## భక్తిశ్రద్ధలతో సీతాజయంతి ఉత్సవాలు

**పొన్నూరు, మే 6,ప్రభాతవార్త:** పట్టణంలోని తెలగపాలెం కోదండ రామాలయంలో మంగళవారం సీతా జయంతి ఉత్సవాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి వివిధ రకాల అభిషేకాలు, విశేషార్చనలు నిర్వహించారు. ఆలయం అర్చకస్వామి చిలకపాటి లక్ష్మణ్ రామాచార్యులు, దేవరాజస్వామి ఆచార్యులు ఆధ్వర్యంలో పూజాధికార్యక్రమాలు జరిగాయి. మహిళా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని సామూహిక మంగళహారతి కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. భక్తులకు తీర్థప్రసాద వినియోగం జరిగింది.



## ప్రపంచ తెలుగు సాహితీ సంబరాలకు కవి మండేకు ఆహ్వానం

**పొన్నూరు, మే 6,ప్రభాతవార్త:** ప్రముఖ ప్రఖ్యాత ఐఎస్ఓ గుర్తింపు పొందిన సాహిత్య సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ శ్రీ కళావేదిక ఆధ్వర్యంలో ఏలూరులో జరిగే ప్రపంచ తెలుగు సాహితీ సంబరాలకు కవి మండే సుబ్రహ్మణ్యంకు ఆహ్వానం అందింది. ఈ నెల 10,11తేదీలలో ఏలూరు పట్టణంలో మహాలక్ష్మి గోపయ్య కళ్యాణ మండపంలో ఈ సంబరాలు జరుగుతాయి. ఈ సందర్భంగా మండే సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ప్రపంచ తెలుగు సాహితీ సంబరాలకు తనకు ఆహ్వానం అందడం వల్ల తెలుగు బాషా గొప్పతనాన్ని చాటే అవకాశం మరొకసారి తనకు దక్కిందని, దీన్ని అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు.



## నేడు అవగాహనలో అల్లూరి సీతారామ రాజు వర్ధంతి

**గుంటూరు కల్చరల్,మే 6,ప్రభాతవార్త :** అవగాహన సంస్థ ఆధ్వర్యంలో విప్లవవీరుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతి కార్యక్రమం మే 7వ తేది బుధవారం ఉదయం 9.30గంటలకు నాజ్‌సెంటర్ వద్దగల అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద జరగనుంది.1923సంవత్సరం మే 7వ తేదిన విప్లవజ్యోతి అల్లూరి సీతారామరాజుని ఒక బ్రిటిష్ అధికారి మేజర్ గుడాల్ చెట్టుకి కట్టివేసి రివాల వ్గర్‌తో కాల్చి చంపాడు.తన 27వ ఏటనే అస్తమించిన విప్లవోద్యమసూరీడు అల్లూరి సీతారామరాజు ను తెలుగువారు ఎప్పటికీ మర్చిపోలేరని ఆ విప్లవజ్యోతి సీతారామ రాజుని స్మరించుకొని నివాళులర్పించటానికి అవగాహన సంస్థ మే 7వ తేది ఉదయం 9.30గంటలకు కార్యక్రమం ఏర్పాటు చేసింది. కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు ముఖ్యఅతిధిగా పాల్గొంటారని అల్లూరి సీతారామరాజుని అభిమానిస్తున్న వారందరూ కార్యక్రమానికి హాజరు కావలసిందిగా అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.

## ఏఎన్యూ బిటెక్ పరీక్షా ఫలితాలు విడుదల

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,మే 6,ప్రభాతవార్త :** ఏఎన్‌యు పరిధిలో బిటెక్ కోర్సు 2/4మొదటి సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు పరీక్షల నియంత్రణ అధికారి ఆలపాటి శివప్రసాద రావు మంగళవారం తెలిపారు.ఈ పరీక్షలకు 934మంది హాజరు కాగా 745 మంది ఉత్తీర్ణత సాదించినట్లు పేర్కొన్నారు. 79.76శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు ఆయన తెలిపారు. ఫలితాలను యూనివర్సిటీ వెబ్‌సైట్‌లో పొందుపరిచామని వెల్లడించారు.

# పేదల కాలనీల రూపురేఖలు మారుస్తాం

**గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్**
- -కబాడీ గూడెంలో పర్యటించిన ఎమ్మెల్యే
- -సమస్యలపై స్థానికుల నుంచి వివరాల సేకరణ
- -శానిటేషన్, మంచినీటి సరఫరా, విద్యుత్ స్తంభాల నిర్వహణ సక్రమంగా ఉండాలని అధికారులకు ఆదేశం

**గుంటూరుతూర్పు,మే6,ప్రభాతవార్త:** పేద, బడుగు, బలహీన వర్గాలు నివసించే ప్రాంతాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అన్నారు. మంగళవారం స్థానిక సుద్దపల్లి డొంక 5వ లైన్ ఎక్స్ టెన్షన్ కబాడీగూడెంలో ఎమ్మెల్యే పర్యటించారు. ఆయా ప్రాంతాల్లోని ప్రతి వీధిని పరిశీలించి స్థానికులతో మాట్లాడారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా శానిటేషన్, మంచినీటి సరఫరా, విద్యుత్ స్తంభాలు వంటి సమస్యలపై అధికారులు ఎమ్మెల్యేకు విన్నవించారు. ఈ సందర్భంగా ప్రతి వీధిలోకి వెళ్లిన ఎమ్మెల్యే కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ స్తంభాలు ఒరిగి ఉండడం, వైర్లు అస్తవ్యస్తంగా ఏర్పాటు చేయడం గమనించి సంబంధిత అధికారులను సన్నితంగా మందలించారు. ఈ ప్రాంతాలలో గత ఐదు సంవత్సరాలుగా తట్ట మట్టి కూడా వేయలేదని, తాము అధికారంలోకి వచ్చిన తర్వాత సీసీరోడ్లు నిర్మించామని తెలిపారు. ఇంకా అవసరమైన ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ 50 ఏళ్ల చరిత్ర కలిగిన కబాడీగూడెం రూపు రేఖలు మార్చేందుకు పని చేస్తున్నామని తెలిపారు ఈ ప్రాంత ప్రజలు చిన్నచిన్న పనులు చేసుకొని జీవనం కొనసాగిస్తుంటారని, వీరికి కనీస మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యతగా తమపై ఉందని పేర్కొన్నారు. ఈ క్రమంలో వారి వద్దకే వచ్చి స్వయంగా సమస్యలను ఆలకిస్తున్నానని, ప్రతి సమస్యకు పరిష్కారం చూపిస్తానని వెల్లడించారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు వహీద్, కార్పొరేటర్ శంకూరి శ్రీను, సూర్య శ్రీను, అచ్చిరెడ్డి, బాజీ, కలాం తదితరులు పాల్గొన్నారు.



## కోర్టు భవనాలను పరిశీలించిన జిల్లా జడ్జి

**పొన్నూరు, మే 6,ప్రభాతవార్త:** స్వర్ణపురి పట్టణంలోన న్యాయస్థానాల భవనాలను మంగళవారం సాయంత్రం జిల్లా జడ్జి బి.సాయి కళ్యాణ్ చక్రవర్తి పరిశీలించారు. శిథిలావస్థకు చేరిన భవనాల స్థానంలో నూతన భవనాలు నిర్మించేందుకు న్యాయశాఖ శ్రీకారం చుట్టింది. పట్టణంలోని కోర్టు భవనాలను శిధిలావస్థకు చేరడంతో వీటి స్థానంలో నూతన భవనాల నిర్మాణం చేపట్టేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించారు. కోర్టు భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు అయినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ బాజిసాహెబ్, మాజీ అధ్యక్షుడు పొందుగల జయరాజు, మునిసిపల్ స్టాండింగ్ కౌన్సిల్ న్యాయవాది తూమాటి రమేష్, ఎజిపి నాగిశెట్టి శ్రీనివాస్, న్యాయవాదులు, న్యాయవాది గుమాస్తాలు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.



## నేడు ఆదరణ క్యాంపు


పొన్నూరు, మే 6,ప్రభాతవార్త: పురపాలక సంఘ పరిధిలోని వికలాంగులు, వయోవృద్ధులకు ఆర్టిఫిషియల్ మ్యాన్యుఫ్యాక్చరింగ్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో ఉచితంగా ఉపకరణాలు, సహాయ పరికరాలు పంపిణీ చేసేందుకు ఈ నెల 7వ తేదీన క్యాంపు నిర్వహించనున్నట్లు మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు తెలిపారు. నిడుబ్రోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉదయం 10గంటల నుంచి సాయంత్రం4గంటల వరకు జరిగే క్యాంపును అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దారిద్ర్య రేఖ పరిమితి లోబడిన ఆదాయం కలవారు, తెల్లరేషన్‌కార్డు, 40శాతం వికలాంగత్వం కలిగిన వికలాంగులు, వారి అవసరాలను బట్టి సహాయక ఉపకరణములు వినియోగం తప్పనిసరైనవారు, అర్హతను బట్టి ఒక వ్యక్తికి ఒకటి కంటే ఎక్కువ ఉపకరణములకు గుర్తించబడును, బ్యాటరీ ఆపరేటెడ్ ట్రై సైకిల్ 80శాతం శారీరక వికలాంగత్వం కలిగిన దివ్యాంగులు మాత్రమే అర్హులని చెప్పారు. సదరం వైద్య దృవీకరణ పత్రం, రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు, రెండు ఫోటోలు, వారి యొక్క ఫోన్ నెం.తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. 60సంవత్సరాలు పైబడినవారు, దారిద్ర్య రేఖ పరిమితి లోబడిని ఆదాయం కలవారు అర్హులని చెప్పారు. వీరు రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు, రెండు ఫోటోలు, ఫోన్ నెంబర్ తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు.



## సావిత్రిబాయిపూలే జీవిత చరిత్ర అందరూ చదవాలి

**-మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్**

**పొన్నూరు, మే 6,ప్రభాతవార్త:** సమాజంలోని ప్రతి ఒక్కరూ సావిత్రిబాయిపూలే జీవిత చరిత్రను చదవాలని, ఆమెను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాల్సిన అవసరం ఎంతైనా ఉందని మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్ అన్నారు. పట్టణంలోని లుంబినీవనం, అంబేద్కర్ రీసెర్చ్ సెంటర్‌లో మంగళవారం సావిత్రిబాయి పూలే, మనదేశం మన రాజ్యాంగం గ్రంథాలను డొక్కా మాణిక్యవరప్రసాద్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డొక్కా మాణిక్యవరప్రసాద్ మాట్లాడుతూ అభినవ అంబేద్కర్, వందపుస్తకాల రచయిత, దళిత ఉద్యమ నిర్మాత డాక్టర్ కత్తి పద్మారావు సావిత్రిబాయిపూలే అనే 700పేజీలతో ఎంతో పరిశోధన చేసి వ్రాశారన్నారు. ఈ పుస్తకాన్ని ప్రతి ఒక్కరూ చదవాల్సిన అవసరాన్ని ఆయన గుర్తు చేశారు. భారతదేశంలోనే సావిత్రిబాయి పూలే మీద వచ్చిన అతిపెద్ద పుస్తకం అని చెప్పారు. బహుజన మేధావి కొరివి వినయ్ కుమార్ మాట్లాడుతూ మనదేశం మన రాజ్యాంగం పుస్తకం గురించి విశ్లేషణ చేస్తూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రూపొందించిన భారత రాజ్యాంగాన్ని దళిత ఉద్యమనేత 1989ఎస్సీ, ఎస్టీ ప్రివెన్షన్ ఆఫ్ అట్రాసిటి యాక్టు తెచ్చిన అనుభవంతో సమాజిక, సాంస్కృతిక అధ్యయనం నుండి కొన్ని వందల పుస్తకాలు చదివి రాశారని విశ్లేషించారు. కతి పద్మారావుతో తాను కూడా చుండూరు పోరాటంలో తోడుగా నిలబడ్డాన న్నారు. చుండూరు పోరాటం, ఉద్యమాల గురించి గుర్తు చేసుకొన్నారు. డాక్టర్ కత్తి పద్మారావు మాట్లాడుతూ నేటి యువత పరిశోధనలు చేసుకొనేందుకు వీలుగా అంబేద్కర్ రీసెర్చ్ సెంటర్, గ్రంథాయాలన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. భావితరాలకు మరింత విజ్ఞానాన్ని అందించాలన్నదే తమ ముందున్న లక్ష్యమన్నారు. అనంతరం డాక్టర్ కత్తి పద్మారావు, మాతా రమాబాయి అవార్డు గ్రహీత కత్తి స్వర్ణకుమారిను సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.



## నేడు వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి జయంతి సందర్భంగా ఘనంగా అమ్మవారి నగరోత్సవం : ధర్మసంఘం అధ్యక్షుడు పసుమర్తి వెంకట సూర్యప్రకాశరావు

**చిలకలూరిపేట,మే6,ప్రభాతవార్త:** శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి జయంతి సందర్భంగా పట్టణంలో ఘనంగా నగరోత్సవం నిర్వహిస్తున్నట్లు ధర్మసంఘం అధ్యక్షుడు పసుమర్తి వెంకట సూర్యప్రకాశరావు తెలిపారు. బుధవారం అధ్యక్షుడి ఇంటివద్దనుంచి అమ్మవారి వెండి సామానులు ఆలయమునకు చేర్చడం జరుగుతుందని, తదుపరి బచ్చు ఓంకారదేవి ఆధ్వర్యంలో 102మంది మహిళలు ఓంకార తీర్థం నుండి తేబడిన పవిత్ర జలంతో ఆమ్మవారి ఉత్సవమూర్తికి అభిషేకం చేస్తారని తెలిపారు. అనంతరం శ్రీ వాసవీ వీరంగ సేవా సమాజం ఆధ్వర్యంలో వీరంగ ప్రదర్శన జరుగుతుందని, మిధునకుల గోత్రికులచే అమ్మవారికి చీర,రవిక సమర్పిస్తారని తెలిపారు. సాయంత్రం 6 గంటలనుండి ప్రత్యేకంగా అలంకరించబడిన వాహనంపై పూల అలంకరణతో,విద్యుత్ అలంకరణలతో, బాణాసంచా, మేళతాళాలతో వైభవంగా అమ్మవారి నగరోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నట్లు పసుమర్తి సూర్యం తెలిపారు. కావున పట్టణంలోని, పరసర ప్రాంతాలలోని అర్యవైశ్య సోదరులు, మహిళా మణులు, అమ్మవారి భక్తులు విరివిగా పాల్గొని నగరోత్సవం జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## పట్టణంలో నేడు విద్యుత్ సరఫరా నిలిపివేసే ప్రాంతాలు

చిలకలూరిపేట,మే6,ప్రభాతవార్త: పట్టణంలో విద్యుత్ లైన్లు మరమ్మత్తులు మరియు ట్రీ కటింగ్ కారణంగా టౌన్2 పరిధిలోని పురుషోత్తమపట్నం, శాంతినగర్, ఆది ఆంధ్రా కాలనీ, సుగాలీకాలనీ, తంగ్రిడి సన్నిధి ప్రాంతములలో ఉదయం 8గంటలనుండి మద్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని విద్యుత్‌శాఖ డిఈఈఆ ఆర్ అశోక్ కుమార్ తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు సహకరించవలసినదిగా ఆయన కోరారు.

## క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌కు విశేష స్పందన

**గుంటూరు విద్య,మే 6,ప్రభాతవార్త :** స్థానిక అమరావతిరోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాల్లో అలెంబిక్ ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్ నిర్వహించిన వర్చువల్ క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్ 2025ఇంటర్వ్యూలకు తమ కళాశాల నుంచి 50మంది విద్యార్థులు హాజరైనట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం తెలియజేశారు.అలెంబిక్ ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్ హెచ్‌ఆర్, మేనేజర్స్ ఫహీం షేక్,శ్రీధర్ లు విద్యార్థులకు మెడికల్ రిప్రజంటేటివ్ ఉద్యోగాల కొరకు ఆన్‌లైన్ ద్వారా ఇంటర్వ్యూ నిర్వహించారు.కార్యక్రమంలో కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు,కార్యదర్శి డాక్టర్ ఎస్.మధుసూధనరావు,వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ పి.సీతారామయ్య,డాక్టర్ ఎ.ప్రత్యూష,ప్లేస్‌మెంట్ సెల్ కో-ఆర్డినేటర్ డాక్టర్ డి.బ్రహ్మ శ్రీనివాసరావు,సభ్యులు పాల్గొన్నారు.



## జర్నలిస్టులకు పూర్తిస్థాయిలో వైద్య సేవలు : డాక్టర్ పి. విజయ

**గుంటూరు విద్య,మే 6,ప్రభాతవార్త :** జర్నలిస్టులకు ఏలాంటి ఆరోగ్య సమస్యలు ఎదురైనా లలితా హాస్పటల్ తరుపున పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందిస్తామని ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ పి.విజయ తెలిపారు.ఈ మేరకు ఇండియన్ స్ట్రోక్ అసోసియేషన్ అధ్యక్షురాలిగా ఎన్నికైన సందర్భంగా ఏపియుడబ్ల్యూజె జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సత్కార కార్యక్రమం జరిగింది.యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఐ.వి. సుబ్బారావు,జిల్లా అధ్యక్షుడు ఎస్.ఎన్.మీరా, కార్యదర్శి కె.రాంబాబు తదితరులు డాక్టర్ విజయను ఘనంగా సత్కరించి అభినందించారు.ఈ సందర్భంగా విజయ మాట్లాడుతూ జర్నలిస్టులు సోషల్ రిఫార్మ్స్ అని చెప్పారు.జర్నలిజం వృత్తి ఎంతో రిస్క్‌తో కూడినదన్నారు.ప్రజలు, వ్యవస్థలకు సంధానకర్తగా జర్నలిస్టు పనిచేస్తారని తెలిపారు.వారి జీవన పరిస్థితులను అర్థం చేసుకొని తమవంతు బాధ్యతగా లలిత హాస్పటల్ తరుపున ప్రత్యేక హెల్త్ కార్డులు అందజేస్తామని ప్రకటించారు.జర్నలిస్టులకు ఎలాంటి అనారోగ్య సమస్యలు ఎదురైనా పూర్తిగా అండగా వుంటామని హామీ ఇచ్చారు.అదేవిధంగా బేసిక్ హెల్త్ స్క్రీనింగ్ పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తామని,ఈ అవకాశాన్ని జర్నలిస్టులు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ విజయ సూచించారు.కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర అధ్యక్షులు ఏచూరి శివ,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పుల్లగూర భక్తవత్సలరావు, శ్రీనివాస రావు,సుపర్ణ,చలపతిరావు,పల్నాడు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నాగరాజు,జగన్మోహనరెడ్డి, విద్యాధర మురళీ,మార్కండేయులు, కిరణ్,ఫణీంద్ర కుమార్, ఏపియూడబ్ల్యూజే ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు మిత్రులు తదితరులు పాల్గొన్నారు.




## ఉద్యోగులపై ఆరోపణలు సరికాదు : తెదేపా

**నరసరావుపేట, మే 6 ప్రభాతవార్త :** ప్రభుత్వ ఉద్యోగులపై ఆరోపణలు సరికాదని తెలుగుయువత అధ్యక్షులు కుమ్మెత కోటిరెడ్డి, యువత ప్రధాన కార్యదర్శి గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, భార్గవ్‌సాయిలు మంగళవారం అన్నారు. ప్రతిపక్ష నాయకులు వారు అధికారంలో ఉన్న సమయంలో జరిగిన పనులను గుర్తు చేసుకోవాలన్నారు. ఎటువంటి అభివృద్ధి వైకాపా హయాంలో జరగలేద న్నారు. గతంలో వారి హయాంలో పని చేసిన అధికారులను ఇప్పుడు ఎలా తప్పుబడతారని ప్రశ్నించారు. ప్రశాంతంగా ఉన్న గ్రామాలలో అల్లర్లు సృష్టించవద్దని, అభివృద్ధికి ఆటంకాలు కలిగించవద్దని తెలుగుయువత నాయకులు కుమ్మెత కోటిరెడ్డి, గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, భార్గవ్‌సాయిలు సూచించారు.



## యల్లమంద గ్రామంలో మట్టి నమూనాల సేకరణ

**నరసరావుపేట టౌన్, మే 6 ప్రభాతవార్త :** మండలంలోని యల్లమంద గ్రామంలో మంగళవారం వ్యవసాయశాఖ అధికారులు పర్యటించారు. డిడిఏ ఎం.శివకుమారి, ఏడిఏ మస్తానమ్మ, ఏవో నరేంద్ర బాబు, ఏఈవో బ్రహ్మయ్య, విఏఏ సాయినాథ్ ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. మట్టి పరీక్షల వలన నేలలో నత్రజని, భాస్వరం, పొటాష్, సూక్ష్మపోషకాల లభ్యత గురించి తెలుసుకోవచ్చన్నారు. ఖర్చులు తగ్గించుకునేందుకు, మంచి దిగుబడులు సాధించేందుకు మట్టి నమూనాల పరీక్షలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. మండలంలో 25 రైతు సేవా కేంద్రాలకు 1400 మట్టి నమూనాలు లక్ష్యంగా ఇవ్వడం జరిగిందని అధికారులు తెలియజేశారు.



## ఘనంగా ఈశ్వరమ్మ వర్ధంతి వేడుకలు

**పెదనందిపాడు మే 6 (ప్రభాతవార్త):** పెదనందిపాడు శ్రీ సత్య సాయి భజన మండలి సమాజం కన్వీనర్ బి ఎస్ ఆర్ ఆంజనేయులు. వికాస్ టీచర్స్ బి ధనలక్ష్మి. బి పద్మ ల ఆధ్వర్యంలో మంగళవారం భగవాన్ శ్రీ సత్య సాయి బాబా తల్లి ఈశ్వరమ్మ వర్ధంతి సందర్భంగా . పెదనందిపాడు సాయి మందిర్లో బాల వికాస్ విద్యార్థులకు ఆధ్యాత్మిక ఆటల పోటీలు నిర్వహించారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. తొలుత ఈశ్వరమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సాయి మందిర్ ప్రధాన అర్చకులు గౌతం పాండే.కాకరపర్తి లక్ష్మీ పొత్తూరి సీతామహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## పట్టణంలో దొంగతనాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఆర్బన్ సిఐ పి రమేష్‌బాబు

**చిలకలూరిపేట,మే6,ప్రభాతవార్త:** పట్టణంలో దొంగతనాలపై ప్రజలు తగు జాగ్రత్తలు వహించాలని ఆర్బన్ సిఐ పి రమేష్‌బాబు ప్రజలకు సూచించారు. ముఖ్యంగా వేసవిలో దొంగతనాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉందని, వివిధ కారణాల వల్ల ఇళ్లు వదలి ప్రయాణాలు చేసే వారు ముందు జాగ్రత్తలు పాటించాలని ఆయన కోరారు. అపార్ట్‌మెంట్స్‌లో సిసి కెమేరాలు తప్పనిసరిగా ఉండాలని, వాచ్‌మెన్‌లు కూడా అప్రమత్తంగా ఉండాలని లేకుంటే దొంగతనాలు జరిగే అవకాశాలు ఉంటాయన్నారు. ఆరుబయట నిద్రించే వారు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా బంగారం,నగదు తదితర విలువైన వస్తువులను బ్యాంక్ లాకర్‌లో భద్రపరుచుకోవాలని ఆయన సూచించారు. ఇంటికి తాళం వేసి తాళం వేసినది కనపడకుండా కర్టెన్స్ వేసి ఉంచాలని సూచించారు.



## పట్టణ ఎస్ఐగా విధులు స్వీకరించిన పి హజరత్తయ్య

**చిలకలూరిపేటటౌన్,మే6,ప్రభాతవార్త:** అర్బన్ పోలీస్ స్టేషన్ ఎస్ఐగా పి హజరత్తయ్య సోమవారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. హజరత్తయ్య పల్నాడు పోలీస్ కార్యాలయంలో డిసిఆర్‌బి విభాగం నుంచి బదిలీపై చిలకలూరిపేట అర్బన్ పోలీస్ స్టేషన్‌కు ఎస్ఐగా వచ్చారు. కాగా పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఇప్పటికే ఇద్దరు ఎస్ఐలు చెన్నకేశవులు, ఎస్‌కె రహంతుల్లాలు విధులు నిర్వహిస్తున్నారు. మూడవ ఎస్ఐగా హజరత్తయ్య భాద్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు, నేరాలు, చోరీలు జరగకుండా రాత్రి వేళల్లో గస్తీ పెంచుతామని అన్నారు.




## మద్యం మత్తులో తాటిచెట్టు ఎక్కి తీవ్ర గాయాలపాలైన యువకుడు

**చిలకలూరిపేట,మే6,ప్రభాతవార్త:** పట్టణానికి చెందిన షేక్ బాజీ అనే యువకుడు మంగళవారం పట్టణంలోని ఓగేరు వాగు అవతల ఉన్న పొలాలలో మద్యం సేవించాడు. మద్యం మత్తులో తాటిచెట్టు ఎక్కి అకస్మాత్తుగాకిందకు పడిపోయాడు. విషయం గమనించిన స్థానికులు అంబులెన్స్‌కు ఫోన్‌చేయగా అంబులెన్స్ సమయానికి చేరుకొని తీవ్రగాయాలపాలైన యువకుడి పరిస్థితి విషయంగా ఉండటంతో మెరుగైన చికిత్సకోసం గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు తెలియవలసి ఉన్నది.

# 'మందాడి' నుంచి సుహాస్ ఫస్ట్ లుక్

ప్రముఖ నిర్మాణ సంస్థ ఆర్ఎస్ ఇన్ఫోటైన్మెంట్ అధినేత ఎల్రెడ్ కుమార్ తన 16వ ప్రాజెక్ట్‌గా "మందాడి" అనే స్పోర్ట్స్ యాక్షన్ డ్రామాను ప్రకటించింది. "సెల్ఫీ" సినిమాతో తన ప్రతిభను నిరూపించుకున్న దర్శకుడు మతిమారన్ పుగళేంది ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. అన్ని భాషల్లోను ఆకట్టుకునేలా చిత్రాన్ని మలుస్తున్నారు. ఇటీవల టైటిల్ మరియు సూరి ఫస్ట్ లుక్‌ను విడుదల చేసిన నిర్మాతలు, తాజాగా సుహాస్ ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు. లుంగీ ధరించి, నెరిసిన జుట్టుతో, జెర్సీ వేసుకుని "సునామీ రైడర్స్" బృందంతో సముద్రతీరంలో నిలిచిన సుహాస్ రూపం అభిమానులను ఆకట్టుకుంటోంది. మరో పోస్టర్‌లో సూరి, సుహాస్ ఇద్దరూ స్వయంగా పడవలు నడుపుతూ ఒకరికి ఒకరు వ్యతిరేకంగా కనిపించడం సినిమాలో వారి మధ్య జరిగే గట్టి పోరును సూచిస్తోంది. సుహాస్ ఈ చిత్రంలో బలమైన ప్రతినాయకుడిగా కనిపించనున్నాడు. ఈ చిత్రంలో సత్యరాజ్, రవీంద్ర విజయ్, అచ్యుత్ కుమార్ వంటి అద్భుత నటులు కూడా కీలక పాత్రల్లో కనిపించనున్నారు. క్రీడా నేపథ్యాన్ని ఆధారంగా చేసుకుని, బలమైన భావోద్వేగాలు, సంకర్షణలతో కూడిన ఈ సినిమా జీవన పోరాటం, వ్యక్తిత్వం, ఆత్మవిశ్వాసాన్ని ప్రతిబింబిస్తుంది. కథను బలంగా ముందుకు నడిపించడంలో టాప్‌టియర్ సాంకేతిక బృందం కీలకపాత్ర పోషిస్తోంది: సంగీతం జి.వి. ప్రకాష్ కుమార్ సమకూరుస్తుండగా, సినిమాటోగ్రఫర్‌గా ఎస్.ఆర్. కతిర్ ఐ.ఎస్.సి. పని చేస్తున్నారు. ఈ సినిమాకు ప్రొడక్షన్ డిజైనర్ డి.ఆర్.కె. కిరణ్, ఎడిటర్ ప్రదీప్ ఇ.రాఘవ్. యాక్షన్ కొరియోగ్రఫీని లెజెండరీ పీటర్ హెయిన్, సౌండ్ డిజైన్‌ను ప్రతాప్ అందిస్తున్నారు. తారాగణం: సూరి, సుహాస్, మహిమ నంబియార్, సత్యరాజ్, రవీంద్ర విజయ్, అచ్యుత్ కుమార్ తదితరులు. దర్శకత్వం: మతిమారన్ పుగళేంది.




ప్రధాన పాత్రలో నటుడు సూరి కనిపించనున్న ఈ చిత్రంలో తెలుగులో మంచి గుర్తింపు పొందిన సుహాస్ తన తమిళ అరంగేట్రం చేస్తున్నారు. కథానాయికగా మహిమా నంబియార్ నటిస్తు

# 'షష్టి పూర్తి' విడుదలకు రెడీ

ఏనాడూ ప్రెస్‌మీట్స్‌లో కనపడని సుప్రసిద్ధ కళా దర్శకుడు పద్మశ్రీ తోట తరణి ఈ సినిమా టీజర్ రిలీజ్ వేడుకలో పాల్గొని మాట్లాడటం. ఇలాంటి ఎన్నో విశేషాలతో షష్టి పూర్తి చిత్రం టాక్ ఆఫ్ ది టాలీవుడ్‌గా నిలిచింది. రూపేష్, ఆకాంక్ష సింగ్ హీరో హీరోయిన్లుగా నటించిన ఈ చిత్రం ద్వారా పవన్ ప్రభ దర్శకునిగా పరిచయ మవుతున్నారు. మా ఆయి ప్రొడక్షన్స్ పతాకంపై రూపేష్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రాన్ని ఈ నెల 30న విడుదల చేయనున్నారు. ఈ సందర్భంగా దర్శకనిర్మాతలు పవన్ ప్రభ, రూపేష్ మాట్లాడుతూ, ఈసినిమాకి ఎందరో హేమాహేమీలు పని చేశారు. అభినయంలో ఆరితేరిన రాజేంద్ర ప్రసాద్, అర్చన ఈ సినిమాకు మెయిన్ అస్సెట్. ఇక ఇళయ రాజా స్వరాల వల్ల మా చిత్రానికి ప్రేక్షకుల్లో గొప్ప అటెన్షన్ వచ్చింది. ఇప్పటికే విడుదల చేసిన రెండు పాటలు టాప్ లిస్ట్‌లో ఉన్నాయి. మళ్లీ వ్నిటేజ్ ఇళయరాజాను వింటున్నామని అందరూ ప్రశంసిస్తున్నా రు. ఏదో ఏ జన్మలోదో ..పాటకు ప్రముఖ సంగీత దర్శకుడు కీరవాణి సాహిత్యం అందించడం మా అదృష్టం. రెహమాన్ రచించిన ఇరు కనులు కనులు కలిసి మురిసె పాటను ఎస్పి చరణ్, విభావరి ఆలపించారు. ఎక్కడ విన్నా ఈ పాటలే వినిపిస్తున్నాయి. ఈ పాటల కారణంగా ప్రేక్షకుల్లోనే కాకుండా, బిజినెస్ సర్కిల్స్‌లో కూడా మా సినిమాపై స్పెషల్ అటెన్షన్‌వచ్చింది. అలాగే ఇటీవల రిలీజ్ చేసిన టీజర్‌కి కూడా సూపర్ రెస్పాన్స్ వచ్చింది. అవుట్ పుట్ కూడా అద్భుతంగా వచ్చింది. కచ్చితంగా ఈ సమ్మర్‌కి మంచి ఫీల్ గుడ్ మూవీతో వీడ్కోలు చెప్పవచ్చు. మిగిలిన 3 పాటలను, ట్రైలర్‌ను త్వరలోనే విడుదల చేస్తాం అని తెలిపారు. రాజేంద్ర ప్రసాద్, అర్చన, రూపేష్, ఆకాంక్షా సింగ్, కాంతార ఫేమ్ అచ్యుత్ కుమార్, సంజయ్ స్వరూప్, తెనాలి శకుంతల, ఆనంద చక్రపాణి, రాజ్ తిరందాసు, మురళీధర్ గౌడ్, చలాకి చంటి, బలగం సంజయ్, అనుపమ.



ప్రణీత నయా లుక్



# 9న 'సిఎం పెళ్లాం'

ప్రముఖ నటుడు అజయ్, ఇంద్రజ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం సిఎం పెళ్లాం. రమణారెడ్డి దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమాను బీఆర్‌కే నిర్మించారు. ఈ సినిమా మే 9న విడుదల కానుంది. ఈ సినిమా ప్రెస్‌మీట్‌ను నేడు చిత్ర యూనిట్ హైదరాబాద్‌లో నిర్వహించింది. ఈ సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ, ఎమ్మెల్యే.. సీఎం అవుతాడు. ఎలక్షన్లు రాగానే ఎమ్మెల్యేగా కంటెస్ట్ చేసే వ్యక్తే కాకుండా ఆయన సతీమణి ఓట్లు అడగడం తెలిసిందే. కానీ గెలిచాక ఎంతమంది తమ ఇంటికి వచ్చిన ఓటర్లను కలుస్తున్నారు? సినిమా ద్వారా ఈ ప్రశ్నను నేను అడుగుతున్నా. కనీసం ఈ సినిమా తర్వాత అయినా అది ప్రారంభమవుతుందని నేను ఆశిస్తున్నా. ఎమ్మెల్యే కాస్త బిజీగా ఉండి బయట తిరుగుతున్న సమయంలో ఇంటికి పెద్ద సంఖ్యలో తమ సమస్యల పరిష్కారానికి వచ్చిన వ్యక్తులను ఎమ్మెల్యే పెళ్లాం ఒక రెండు లేదంటే మూడు గంటల పాటు కలిస్తే చాలా మార్పులొస్తాయని నమ్మాను. ఏదో చేయాల్సిన అవసరం లేదు కానీ కలిస్తే చాలు మార్పొస్తుందని ఈ సినిమాలో చూపించా. ఇక




యంగ్‌స్టర్స్ గురించి కూడా ఈ సినిమాలో చూపించాను. గత ప్రెస్‌మీట్‌లో నేను పాటలో హైడ్రాబాడ్ సిట్టీ అన్నానని కాంట్రవర్సీ చేశారు. నేను అన్నది హైదరాబాద్ బ్యాడ్ అని కాదు. సీఎం రేవంత్ రెడ్డి హైడ్రా అనేది బయట పెట్టారు. అది సక్సెస్ అయితే వర్షాలొచ్చినప్పుడు సిటీ మునిగిపోకుండా ఉంటుంది. మొన్న వైరస్ టైంలో మాస్క్ చూశాం. ఇప్పుడు రాజకీయ వ్యవస్థలో వైరస్ వ్యాధి కన్నా మించింది బుతు. మీడియా ముందుకు వచ్చి రాజకీయ నాయకులు బుతులు మాట్లాడకూడదన్న పాయింట్‌ను ఈ సినిమా ద్వారా బయటపెడుతున్నా. గవర్నమెంట్ జీవోలను ఆపిన హైకోర్టు. ఈ క్రమంలోనే హైకోర్టుకు, గవర్నర్‌కు ఒక వినతి పత్రం అందించబోతున్నా. రాజకీయ నాయకులు మీడియా ముందుకు వచ్చి బూతులు మాట్లాడితే రాజకీయాల్లో పోటీ ఐదేళ్ల పాటు పోటీ చేయకుండా నిషేధం విధించాలనే రూల్ తీసుకురావాలని కోరబోతున్నా. అలాగే పదవిలో ఉన్నవారు బూతులు మాట్లాడితే.. పవర్ కోల్పోతారన్న రూల్ రావాలి. కాబట్టి ఇది రొటీన్ సినిమా కాదు. ఎంటర్‌టైన్‌మెంట్ యాంగిల్‌లో ఒక మెసేజ్ ఇవ్వబోతున్నా అన్నారు. అజయ్ మాట్లాడుతూ, రమణారెడ్డి యూఎస్ వెళ్లి 25 ఏళ్లవుతుంది. ఇంతకాలం తర్వాత ఒక బౌండ్ స్క్రిప్ట్‌తో నా దగ్గరకు వచ్చారు. ఈ మధ్య కాలంలో బౌండ్ స్క్రిప్ట్స్ పెద్దగా రావడం లేదు. నేను కన్విన్స్ అయింది ఏంటంటే.. ప్రి వర్క్ కానీ.. పోస్ట్ వర్క్ కానీ మొత్తం బౌండ్ స్క్రిప్ట్‌తో వచ్చారు. సినిమా చేయవచ్చనడానికి ఫస్ట్ గ్రీన్ ఫ్లాగ్ నాకు. కంటెంట్ ఉమన్ ఎంపవర్‌మెంట్ మీద ఉంది. పొలిటికల్‌గా ఏమేం మార్పులు చేస్తే బాగుంటుందనే దానిపై ఆయన సినిమా చేస్తున్నారు. కాబట్టి అదంతా నచ్చి సినిమా చేశారు. ఇక ప్రొడ్యూసర్ రామకృష్ణ ఎంత అవసరమో అంత స్పెండ్ చేశారు.

# ఓటీటీకి 'అనగనగా'

సుమంత్ కుమార్ లీడ్ రోల్‌లో సన్నీ సంజయ్ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం అనగనగా. కాజల్ చౌదరి కథానాయిక. రాకేశ్ రెడ్డి గడ్డం, రుద్రా మదిరెడ్డి నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ మంచి బజ్ క్రియేట్ చేసింది. తాజాగా మేకర్స్ ఈ సినిమా స్ట్రీమింగ్ డేట్‌ని అనౌన్స్ చేశారు. మే 15 నుంచి ఈ సినిమా ఈటీవీ విన్‌లో స్ట్రీమింగ్ కానుంది. డైరెక్టర్ సన్నీ సంజయ్ అందరికీ కనెక్ట్ అయ్యే కథని హార్ట్ టచ్చింగ్‌గా ప్రజెంట్ చేశారని ప్రమోషనల్ కంటెంట్ హామీ ఇచ్చింది. ఈ థాట్ ప్రొవొకింగ్ అండ్ హార్ట్ వార్మింగ్ మూవీ ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందించనుంది. నటీనటులు: సుమంత్ కుమార్, కాజల్ చౌదరి,



మాస్టర్ విహార్ష్, అవసరాల శ్రీనివాస్, అను హసన్, రాకేష్ రాచకొండ, కౌముది నేమాని

టెక్నికల్ టీం:
రచన, దర్శకత్వం సన్నీ సంజయ్
నిర్మాతలు: రాకేశ్ రెడ్డి గడ్డం, రుద్రా మదిరెడ్డి
కో డైరెక్టర్ గురు కిరణ్
సహ రచయిత దీప్తి
సినిమాటోగ్రాఫర్ పవన్ పప్పుల
సంగీతం చందు రవి
కాస్ట్యూమ్ డిజైనర్ ప్రియాంక వీరబోయిన
ప్రొడక్షన్ డిజైనర్ ఎల్లోల్ డిజైన్ స్టూడియో
అరవింద్ మ్యూల్
చంద్రిక గొర్రెపాటి
సౌండ్ డిజైనర్ అశ్విన్ ఆర్
గ్రాఫిక్ డిజైనర్ రామ్ చరణ్, ఎడిటర్ వెంకటేష్ చుందూరు
పీఆర్వో: వంశీ శేఖర్.

# 'కాంత' నుంచి స్పెషల్ పోస్టర్ రిలీజ్


దుల్కర్ సల్మాన్ మోస్ట్ ఎవైటెడ్ పీరియాడికల్ మూవీ కాంత అద్భుతమైన స్టార్ కాస్ట్, ఇంట్రస్టింగ్ ప్రమోషనల్ కంటెంట్‌తో సంచలనం సృష్టిస్తూనే ఉంది. లీడ్ పెయిర్ దుల్కర్ సల్మాన్, భాగ్యశ్రీ బోర్సేల స్టన్నింగ్ ఫస్ట్ లుక్స్ మంచి బజ్ క్రియేట్ చేశాయి. హీరోయిన్ భాగ్యశ్రీ బర్త్ డే సందర్భంగా మేకర్స్ స్పెషల్ పోస్టర్ని రిలీజ్ చేశారు. భాగ్యశ్రీని క్లాసిక్ లుక్‌లో ప్రజెంట్ చేసిన ఈ పోస్టర్ అదిరిపోయింది. ప్రస్తు తం సోషల్ మీడియాలో వైరల్ అవు తుంది. ఈ సినిమా షూటింగ్ పూర్త యింది. పోస్ట్‌ప్రొడక్షన్ పనులు శర వేగంగా జరుగుతున్నాయి. త్వరలోనే మేకర్స్ ప్రమోషన్స్ని కిక్ స్టార్ట్ చేస్తారు. కాంత గొప్ప కథ, నటీనటులు, టెక్నికల్ టీంతో మస్ట్ వాచ్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందించబోతోంది. సినిమా విడుదల తేదీని త్వరలో అనౌన్స్ చేయనున్నారు. తారాగణం: దుల్కర్ సల్మాన్, సముద్రఖని, భాగ్యశ్రీ బోర్సే

సాంకేతిక సిబ్బంది:
దర్శకత్వం: సెల్వమణి సెల్వరాజ్
బ్యానర్లు: స్పిరిట్ మీడియా ప్రైవేట్ లిమిటెడ్, వేఫేరర్ ఫిల్మ్స్ ప్రైవేట్ లిమిటెడ్, నిర్మాతలు: రానా దగ్గుబాటి, దుల్కర్ సల్మాన్, ప్రశాంత్ పొట్లూరి, జోమ్ వర్గీస్
ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: సాయికృష్ణ గద్వాల్, సుజయ్ జేమ్స్
లైన్ ప్రొడ్యూసర్: శ్రవణ్ పాలపర్తి
దీవీశి డాని శాంచెజ్ లోపెజ్
ఆర్ట్ డైరెక్టర్: రామలింగం
రచయిత: తమిళ్ ప్రభ
సంగీతం: ఝను చంతర్
ఎడిటర్: లెవెల్లిన్ ఆంథోనీ గోన్సాల్వేస్
కాస్ట్యూమ్ డిజైనింగ్: పూజిత తాడికొండ, అర్చనరావు, హర్మాన్ కౌర్
పీఆర్వో: వంశీ శేఖర్.



# హర్షాలీ మల్హోత్రాకు దేశ వ్యాప్త గుర్తింపు..

సోషల్ మీడియాను బాగా ఫాలో అయ్యేవారు అయితే ఇట్టే గుర్తుపట్టవచ్చు. మిగతా వారు అయితే అంత త్వరగా గుర్తుపట్టలేరు. ఈ అమ్మాయి మొన్నటివరకు ఒక చైల్డ్ ఆర్టిస్ట్. అలాగనీ పెద్దగా సినిమాలు చేయలేదు. నటించింది కేవలం ఒకే ఒక్క సినిమాలోనే. కానీ దేశ వ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకుంది. తన అమాయకమైన నటన, క్యూట్ నెస్, ఎక్స్ ప్రెషన్స్‌తో సినిమా ఆడియెన్స్‌కు బాగా చేరువైంది. కొన్ని సన్నివేశాల్లో అయితే ఏం మాట్లాడకుండానే తన హావభావాలతో అందరితో కన్నీళ్లు పెట్టించింది. సినిమా కూడా బ్లాక్ బస్టర్ హిట్ అయ్యింది. బాక్సాఫీస్ వద్ద వందల కోట్ల వసూళ్లు రాబట్టింది. అయితే ఈ సినిమా హిట్ అయిన తర్వాత కూడా ఈ క్యూటీ మరే మూవీలోనూ నటించలేదు. చదువుకు ప్రాధాన్యమిచ్చి ఇండస్ట్రీకి దూరంగా ఉండిపోయింది. సినిమాలకు దూరంగా ఉన్నఈ ముద్దుగుమ్మ ఇటీవల సోషల్ మీడియాలో బాగా యాక్టివ్‌గా ఉంటోంది. ఎప్పటికప్పుడు తన బ్యూటిఫుల్ అండ్ గ్లామరస్ ఫొటోలు షేర్ చేస్తోంది. వీటికి నెటిజన్ల నుంచి కూడా మంచి రెస్పాన్స్ వస్తుంటుంది. అలా తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన ఫొటోలను చూసిన నెటిజన్లు అవాక్కవుతున్నారు. అప్పుడు సినిమాలో కనిపించిన ఆ చిన్నపాపేనా? ఈ అందాల ముద్దుగుమ్మా అంటూ క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. మరి ఈ బ్యూటీ ఎవరో మీరైనా గుర్తు పట్టారా? తను మరెవరో కాదు సల్మాన్ ఖాన్ భజరంగీ భాయ్ జాన్ సినిమాలో నటించిన హర్షాలీ మల్హోత్రా.. అదేనండి మున్నీ. భజరంగీ భాయ్ జాన్ సినిమాకు ముందు కొన్ని సీరియల్స్‌లో నటించింది హర్షాలీ. 2014లో కుబూల్ హై, లౌట్ ఆవో తృషా తదితర ధారావాహికల్లో చైల్డ్ ఆర్టిస్టుగా నటించింది. ఇక ఏడేళ్ల ప్రాయంలో భజ్రంగీ భాయ్‌జాన్ మూవీలో యాక్ట్ చేసింది. ఆ సినిమాలో అమాయకంగా ఉన్న మున్నీ ఇప్పుడు టీనేజ్‌లో తన అందంతో కుర్రకారును కట్టిపడేస్తోంది. సోషల్ మీడియాలో ఫుల్ యాక్టివ్‌గా ఉండే హర్షాలి మల్హోత్రాకు ఇన్ స్టాగ్రామ్‌లో సుమారు 3.7 మిలియన్ల మంది ఫాలోవర్లు ఉన్నారు. ప్రస్తుతం చదువుకుంటోన్న ఈ ముద్దుగుమ్మ త్వరలోనే సినిమాల్లోకి వచ్చే అవకాశముందని తెలుస్తోంది.



# ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'సింగిల్'

కింగ్ ఆఫ్ ఎంటర్టైన్మెంట్ శ్రీ విష్ణు ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ గీతా ఆర్ట్స్ బ్యానర్‌లో హోల్సమ్ ఎంటర్‌టైనర్ సింగిల్‌తో అలరించబోతున్నారు. ఈ చిత్రంలో కేతిక శర్మ, ఇవానా కథానాయికలుగా నటించారు, వెన్నెల కిషోర్ కీలక పాత్ర పోషించారు. ఈ చిత్రానికి కార్తీక్ రాజు దర్శకత్వం వహించారు. గీతా ఆర్ట్స్ మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో కళ్యా ఫిల్మ్స్‌తో కలిసి చిత్రాన్ని విద్యా కొప్పినీడి, భాను ప్రతాప, రియాజ్ చౌదరి నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్ ట్రైలర్ పాటలు సినిమాపై హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి. సింగిల్ మే 9న థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ కేతిక శర్మ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**ఈ ప్రాజెక్టులోకి ఎలా వచ్చారు? గీతా ఆర్ట్స్‌లో వర్క్ చేయడం ఎలా అనిపించింది?**

గీతా ఆర్ట్స్ సంస్థలో వర్క్ చేయాలని ఎప్పటినుంచో నా కోరిక. అల్లు అరవింద్ ఒక సినిమాని ప్రజెంట్ చేస్తుంటారంటే కచ్చితంగా ఆ సినిమాలో అద్భుతమైనటువంటి కంటెంట్ ఉంటుంది. ఈ సినిమా గురించి నాకు కాల్ వచ్చినప్పుడు ఫైనల్‌గా గీత ఆర్ట్స్‌లో వర్క్ చేస్తున్నాననే ఆనందం కలిగింది. కథ విన్నప్పుడు చాలా ఎంజాయ్ చేశాను.



**ఈ సినిమాలో మీ క్యారెక్టర్ ఎలా ఉండబోతుంది?**

ఈ సినిమాలో పూర్వా అనే క్యారెక్టర్‌లో కనిపిస్తాను. తను వెరీ ఇండిపెండెంట్, ప్రాక్టికల్ గర్ల్.

**శ్రీ విష్ణుతో వర్క్ చేయడం ఎలా అనిపించింది?**


శ్రీ విష్ణు వండర్ఫుల్ పర్సన్ చాలా సింపుల్, చాలా హంబుల్‌గా ఉంటారు. యాక్టింగ్‌లో కూడా చాలా సపోర్ట్ చేశారు. శ్రీ విష్ణు కామెడీ టైమింగ్ చాలా యూనిక్‌గా ఉంటుంది. ఆయన స్పాట్లో డైలాగ్స్ ఇంప్రవైజ్ చేసేస్తుంటారు. ఆయన పర్ఫార్మెన్స్ చాలా స్పాంటేనియస్‌గా ఉంటుంది. ఆయనతో వర్క్ చేయడం రియల్లీ గ్రేట్ ఎక్స్పీరియన్స్.

**ఇవానాతో వర్క్ చేయడం ఎలా అనిపించింది?**

ఇవానా వెరీ బ్యూటిఫుల్ అండ్ గర్ల్. ఆన్ స్క్రీన్‌లో మామధ్య ఒకటి రెండు సీన్స్ ఉన్నాయి. అయితే ఆఫ్‌స్క్రీన్‌లో మేము చాలా మంచి ఫ్రెండ్స్ అయ్యాం.

# 20 కోట్లు డిమాండ్ చేస్తోన్న హీరోయిన్

ప్రస్తుతం పాన్ ఇండియా లెవల్లో దక్షణాది హీరోయిన్స్ హవా కొనసాగుతుంది. తెలుగు, తమిళం, కన్నడ, హిందీలో వరుస సినిమాలతో బ్లాక్ బస్టర్ హిట్స్ అందుకున్న స్టార్స్.. ఇప్పుడు హిందీ సినీరంగంలోకి అడుగుపెడుతున్నారు. తాజాగా ఓ హీరోయిన్ మాత్రం వరుసగా పది ఫ్లాప్స్ అందుకున్నప్పటికీ భారీగా రెమ్యునరేషన్ డిమాండ్ చేస్తుంది. భారతీయ సినీరంగంలోని టాప్ హీరోయిన్లలో ఆమె ఒకరు. ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించింది. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం భాషలలో ఎంతో స్టార్ హీరోలతో స్క్రీన్ షేర్ చేసుకుని తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకుంది. కానీ ఆమె సినిమాల కంటే ఎక్కువగా వివాదాలతోనే ఫేమస్ అయ్యింది. కొన్నాళ్లుగా ఈ అమ్మడు జోరు తగ్గింది. కానీ రెమ్యునరేషన్ మాత్రం తగ్గేదేలే అంటో దట. దాదాపు ఆమె నటించిన పది సినిమాలు డిజాస్టర్స్ అయ్యాయి. అయినప్పటికీ రెమ్యునరేషన్ మాత్రం ఎక్కువే డిమాండ్ చేస్తుందట. ఇంతకీ ఆమె ఎవరో తెలుసా..? ప్రస్తుతం ఒక్కో సినిమాకు రూ.20 కోట్ల పారితోషికం తీసుకోవాలనుకుంటుందట ఈ అమ్మడు. ఆమె మరెవరో కాదు.. హీరోయిన్ నయనతార. సౌత్ ఇండస్ట్రీలో లేడీ సూపర్ స్టార్‌గా క్రేజ్ సంపాదించుకుంది. ఇప్పుడు నయన్ వయసు 40 సంవత్సరాలు. అయినప్పటికీ కుర్రహీరోయిన్లకు గట్టిపోటీనిస్తుంది. దశాబ్దాలుగా సినీరంగంలో కొనసాగుతున్న నయన్.. ఇప్పుడు ఒక్కో సినిమాకు రూ.20 కోట్లు డిమాండ్ చేస్తుందని టాక్. ఇరవై ఏళ్లకు పైగా తెలుగు, తమిళం, కన్నడ సినిమాల్లో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకున్న నయనతార.. అటు లేడీ ఓరియెంటెడ్ చిత్రాలతోనూ సత్తా చాటుతుంది. ఇటీవలే జవాన్ సినిమాతో బాలీవుడ్ ఇండస్ట్రీలోకి విజయవంతంగా అడుగుపెట్టింది. దీంతో ఆమె క్రేజ్ పాన్ ఇండియాకు చేరింది.



7-5Pg5exJ.qxd:7-5Pg5exJ.qxd 01/01/01 8:41 AM Page 1



# 22 మంది న్యాయమూర్తుల ఆస్తులు ఇవీ..

## సిజెఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా బ్యాంక్ ఖాతాలో రూ. 55.75 లక్షల ఎఫ్‌డిలు, పిపిఎఫ్ ఖాతాలో రూ. 1.06 కోట్లు, మూడు ఫ్లాట్లు



**న్యూఢిల్లీ, మే 6:** న్యాయ వ్యవస్థలో పారదర్శకతను పెంపొందించే లక్ష్యంతో తమ ఆస్తులను బహిర్గతం చేయడానికి సుప్రీంకోర్టుకు చెందిన 30 మంది సిట్టింగ్ న్యాయమూర్తులు అంగీకరించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో జడ్జిలు తమ ఆస్తుల వివరాలను తాజాగా స్వచ్ఛందంగా ప్రకటించారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా సహా 22 మంది న్యాయమూర్తులు తమ ఆస్తుల వివరాలను కోర్టు అధికారి వెబ్‌సైట్‌లో పొందుపరిచారు. సిజెఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా తన బ్యాంకు ఖాతాలో రూ. 55.75 లక్షల ఫిక్స్‌డ్ డిపాజిట్లు ఉన్నట్లు వెల్లడించారు. పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ (పిపిఎఫ్) ఖాతాలో రూ. 1.06 కోట్లు ఉన్నట్లు తెలిపారు. అలాగే, సౌత్ ఢిల్లీలో ఒక త్రీబెడ్‌రూమ్ డిడిఎ ఫ్లాట్ ఉన్నట్లు తెలిపారు. దాన్ని ఆయన తన సోదరుడితో కలిసి కొనుగోలు చేసినట్లు చెప్పారు. తర్వాత 2,000లో దాన్ని ఫ్రీహోల్డ్‌గా మార్చారు. ఇక కామన్వెల్త్ గేమ్స్ విలేజ్‌లో రెండు పార్కింగ్ స్థలాలతో కూడిన ఫోర్‌బెడ్ రూమ్ ఫ్లాట్ ఉంది. ఈ ఫ్లాట్‌ను 2004లో తన తండ్రి నుంచి వారసత్వంగా పొందిన ఇంటి అమ్మకం ద్వారా వచ్చిన ఆదాయంతో 2019లో కొనుగోలు చేసినట్లు వివరించారు. వీటితోపాటు గురుగ్రామ్‌లోని సెక్టార్ 49లోని సిస్పాల్ విహార్‌లో కుమార్తెతో కలిసి కొనుగోలు చేసిన మరో ఫోర్‌బెడ్‌రూమ్ ఫ్లాట్ ఉంది. ఇందులో జస్టిస్ సంజీవ్ ఖన్నా వాటా 56 శాతం కాగా.. మిగిలింది 44 శాతం ఆయన కుమార్తెది. ఇక త్వరలో సిజెఐగా బాధ్యతలు చేపట్టనున్న జస్టిస్ బీఆర్ గవాయ్ సైతం తన ఆస్తుల వివరాలను బహిర్గతం చేశారు. తన బ్యాంకు ఖాతాలో రూ. 19.63 లక్షలు, పిపిఎఫ్ ఖాతాలో రూ. 6.59 లక్షలు ఉన్నాయని తెలిపారు. మహారాష్ట్రలోని అమరావతి, నాగ్‌పూర్‌లలోవారసత్వంగా వచ్చిన వ్యవసాయ భూములు, ముంబై, ఢిల్లీలో నివాస అపార్ట్‌మెంట్లు ఉన్నట్లు వెల్లడించారు. వీరితో పాటు పలువురు న్యాయమూర్తులు తమ ఆస్తుల వివరాలను వెల్లడించారు. ఢిల్లీ హైకోర్టు జడ్జీ జస్టిస్ యశ్వంత్ వర్మ అధికారిక నివాసంలో ఇటీవలే భారీ స్థాయిలో నోట్ల కట్టలు బయటపడిన అంశం వివాదాస్పదమైన విషయం తెలిసిందే. ఈ ఘటన తర్వాత సుప్రీం న్యాయమూర్తులు కీలక నిర్ణయం తీసుకున్నారు. తమ వ్యక్తిగత ఆస్తుల వివరాలను వెల్లడించేందుకు నిర్ణయించారు. పారదర్శకతతో పాటు ప్రజల్లో న్యాయ వ్యవస్థపట్ల విశ్వాసాన్ని నింపేందుకు ఈ చర్యకు పూనుకున్నారు. డిక్లరేషన్ ద్వారా ఆస్తులు వివరాలను వెల్లడించేందుకు న్యాయమూర్తులు ఏకగ్రీవంగా అంగీకరించారు.

ఏప్రిల్ ఒకటో తేదీన జరిగిన ఫుల్ కోర్టు మీటింగ్‌లో ఈ నిర్ణయం తీసుకున్నారు. భారత ప్రధాన న్యాయమూర్తికి తమ ఆస్తులు వివరాలను వెల్లడించేందుకు జడ్జీలు నిర్ణయించారు. తమ ఆస్తులను సుప్రీంకోర్టు అధికారిక వెబ్ సైట్‌లో ప్రచురించేందుకు ప్రధాన న్యాయమూర్తితోసహా న్యాయమూర్తులందరూ ఆమోదం తెలిపారు. తమ ఆస్తులను బహిర్గతం చేయడానికి సుప్రీంకోర్టుకు చెందిన 30మంది సిట్టింగ్ న్యాయమూర్తులు అంగీకరించారు. ప్రస్తుతం 22 మంది జడ్జిలు తమ ఆస్తుల వివరాలను వెబ్‌సైట్‌లో పొందుపరిచారు. కాగా, గత సంప్రదాయాలకు పూర్తి భిన్నంగా సుప్రీంకోర్టు న్యాయమూర్తులు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇది భవిష్యత్తు న్యాయమూర్తులకు కూడా వర్తిస్తుంది. ఇక ప్రతి సంవత్సరం సుప్రీంకోర్టు న్యాయమూర్తులు తమ ఆస్తుల వివరాలను వెల్లడించాల్సి ఉంటుంది.

గతంలో న్యాయమూర్తులు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి(సీజేఐ)కి తమ ఆస్తుల వివరాలు అందచేసేవారు. అది కూడా తప్పనిసరి కాదు. న్యాయమూర్తులు స్వచ్ఛం దంగా తమ ఆస్తులను బహిర్గతం చేసేవారు. కాగా, తాజా నిర్ణయానికి సంబంధించిన తీర్మానం ఇంకా కోర్టు వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ కాలేదు. ఇటీవల ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ నివాసంలో మంటలు చెలరేగి కాలిపోయిన కరెన్సీ కట్టలు కనిపించటం తీవ్ర కలకలం రేపింది.

# అమెరికా నుంచి వెళ్తే 1000 డాలర్లు ఇస్తాం



## అక్రమ వలసదారులకు ట్రంప్ సర్కార్ కొత్త ఆఫర్

**వాషింగ్టన్, మే 6:** ఎలాంటి పత్రాలు లేకుండా అమెరికాలో ఉంటున్న వలసదారులకు ట్రంప్ సర్కార్ బంపర్ ఆఫర్ ప్రకటించింది. స్వచ్ఛందంగా యూఎస్ నుంచి వెళ్లాలని అనుకునే వలసదారులకు 1000 డాలర్లు ఇస్తామని పేర్కొంది. ప్రయాణ ఖర్చులు కూడా చెల్లిస్తామని హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ విభాగం ప్రకటించింది. స్వచ్ఛందంగా అమెరికా నుంచి వెళ్లాలని అనుకునే వారి ప్రయాణ ఖర్చులు కూడా తామే భరిస్తామని తెలిపింది. ఎవరైతే స్వచ్ఛందంగా వెళ్లాలని అనుకుంటారో, వారు సిబిపి హోమ్ యాప్ ద్వారా అధికారులకు ఆ విషయం తెలపాలని సూచించింది. ఇలా స్వచ్ఛందంగా వెళ్లేవారిని ఇమ్మిగ్రేషన్ అధికారులు నిర్బంధించడం, బహిష్కరించడం లాంటివి చేయరని పేర్కొంది.

మీరు అమెరికాలో చట్టవిరు ద్ధంగా ఉంటే, స్వచ్ఛందంగా తిరిగి మీ స్వదేశానికి వెళ్లడం మంచిది. అప్పుడే మీరు అరెస్ట్ నుంచి తప్పించుకోగలుగుతారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ వాళ్లు ఇప్పుడు సిబిపి హోమ్ యాప్ ద్వారా అక్రమ వలసదారు లకు ఆర్థిక సాయం చేస్తోంది. ముఖ్యంగా వలసదారులు తమ స్వదేశానికి వెళ్లడానికి స్టైఫండ్ అందిస్తుందని డిహెచ్‌ఎస్ సెక్రటరీ క్రిస్టి నోయెమ్ ప్రకటించారు. డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్ష ఎన్నికల సమయంలోనే అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపుతానని చెప్పారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ దేశ చరిత్రలోనే అతిపెద్ద బహిష్కరణ ఆపరేషన్ ప్రారంభించారు. అయితే ఈ ప్రక్రియ చాలా క్లిష్టమైనది, అత్యంత ఖరీదైనది కూడా.

అందుకే రిపబ్లికన్ ప్రభుత్వం ఇమ్మిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ కోసం నిధులు పెంచాలని కాంగ్రెస్‌ను కోరు తోంది. 2025 జనవరి నుంచి ఇప్పటి వరకు మొత్తం 388 మంది భారతీయ పౌరులను అమెరికా బహిష్కరించింది. వారిలో 333 మందిని ఫిబ్రవరిలో మూడు వేర్వేరు విమా నాల్లో అమెరికా నుంచి భారత్‌కు పంపించింది. మిగిలిన 55 మంది భారతీయ పౌరులను వాణిజ్య విమానాల్లో పనామా ద్వారా పంపించారు అని భారత విదేశాంగ శాఖ సహాయమంత్రి కీర్తివర్ధన్ సింగ్ లోక్‌సభకు లిఖితపూర్వకంగా తెలియజేశారు.

# చిన్మయ కృష్ణదాస్ మళ్లీ అరెస్టు

## బంగ్లాలో వెల్లువెత్తిన హిందూ మైనార్టీల నిరసనలు

**ఢాకా, మే 6:** బంగ్లాదేశ్‌లో ఇస్కాన్ ప్రబోధకుడు చిన్మోయ్ కృష్ణదాస్‌ను మరోసారి అక్కడి పోలీసులు అరెస్టు చేశారు. మైనారిటీలను రక్షించాలని ఆందోళనలు చేపట్టి దేశ ద్రోహం కేసులో అరెస్టయిన చిన్మోయ్ కృష్ణదాస్‌కు ఇటీవలే బెయిల్ లభించింది. ఈ నేపథ్యంలో ఆయన్ను మళ్లీ పోలీసులు మరో కేసులో అరెస్ట్ చేసినట్లు సమాచారం. గతేడాది నవంబర్ 7న కోర్టు ప్రాంగణంలో న్యాయవాది సైఫుల్ ఇస్లాం అలీఫ్‌పై నిరసనకారులు దాడిచేసి, హత్య చేసిన కేసులో ఈ చర్యలు తీసుకున్నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలోనే చిన్మోయ్ కృష్ణదాస్‌కు బెయిల్ మంజూరు చేయాలన్న హైకోర్టు ఉత్తర్వుపై అక్కడి సుప్రీం కోర్టు స్టే విధించినట్లు సమాచారం. కృష్ణదాస్‌పై నమోదైన కేసులపై వర్చువల్ విచారణ తర్వాత సోమవారం ఆయనను అరెస్ట్ చేయడానికి సుప్రీంకోర్టు అనుమతించింది. మిగిలిన కేసులపై మంగళవారం విచారణ జరగనుంది. బంగ్లాదేశ్‌లో ఇస్కాన్ ప్రచారకర్తగా పనిచేస్తున్న చిన్మయ్ కృష్ణదాస్ గతేడాది నవంబరులో చిట్టగాంగ్‌లో జరిగిన ఓ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ క్రమంలో బంగ్లాదేశ్ జెండాను ఉద్దేశించి పలు వివాదాస్పద వ్యాఖ్యలు చేసినట్లు అభియోగాలు వచ్చాయి. దీంతో నవంబరు 25న ఢాకా విమానాశ్రయంలో ఆయనను పోలీసులు అరెస్టు చేశారు.

అనంతరం జైలుకు తరలించారు. ఆయన తరఫున వాదనలు వినిపించేందుకు ఓ న్యాయవాది ప్రయత్నించగా, ఆయనపై ఆందోళనకారులు దాడి చేశారు. మరో సీనియర్ న్యాయవాది కేసును టేకప్ చేయగా, ఆయనపైనా కూడా బెదిరింపులకు పాల్పడ్డారు. దీంతో చిన్మయ్ కేసును వాదించేందుకు ఎవరూ ముందుకురాలేదు. చివరకు చిన్మయ్ భాగస్వామిగా ఉన్న సమ్మిళిత సనాతన జాగరణ్ జోతే అనే సంస్థ 11 మందితో లాయర్ల బృందాన్ని ఏర్పాటుచేసింది. ఈ క్రమంలోనే ఆయనకు ఊరట లభించింది. ఇటీవల కృష్ణదాస్‌కు బంగ్లాదేశ్ హైకోర్టు బెయిల్ మంజూరు చేయగా, తాజాగా మరోకేసులో అరెస్ట్ చేయడం జరిగింది. కాగా, షేక్ హసీనా ప్రభుత్వం కూలిపోయిన దగ్గరి నుంచి భారత్‌బంగ్లా మధ్య సంబంధాలు ఒడుదొడుకులు ఎదుర్కొంటున్నాయి. ఈ చిన్మయ్ కృష్ణదాస్ అరెస్టు కూడా అందుకు ఓ కారణమైంది.

# యుఎన్ కౌన్సిల్‌లో పాక్‌పై ప్రశ్నల వర్షం



**న్యూయార్క్, మే 6:** పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత్ పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలపై ఐక్యరాజ్యసమితి భద్రతామండలిలో అంతర్గత చర్చ జరిగింది. అయితే ఇందులో పాక్‌కు సభ్యదేశాలు కఠిన ప్రశ్నలు సంధించినట్లు తెలిసింది. పహల్గాం ఉగ్రదాడిని దృష్టి మళ్లించేందుకు పాకిస్థాన్ కశ్మీర్ అంశాన్ని ప్రస్తావించగా భారత్ గట్టిగా బదులిచ్చింది. సభ్యదేశాలు కూడా పహల్గాం ఉగ్ర దాడిని ముక్తకంఠంతో ఖండించాయి. ఉగ్రదాడికి బాధ్యత ఎవరు వహిస్తారని సభ్య దేశాలు పాక్‌ను ప్రశ్నించినట్లు తెలిసింది. అలాగే ఉద్రిక్తతలు పెరిగేలా పాకిస్థాన్ వరుసగా క్షిపణి పరీక్షలు నిర్వహించడంపైనా నిలదీసినట్లు సమాచారం. ఐరాస సెక్యూరిటీ కౌన్సిల్‌లోని 15 సభ్య దేశాల్లో పాకిస్థాన్ ఒకటి. ఆ దేశం అభ్యర్థన పైనే ఈ సమావేశం జరిగింది. తన సభ్యత్వాన్ని అడ్డంపెట్టుకొని భారత్ వ్యతిరేక తీర్మానం చేయాలని తొలుత భావించింది. కానీ, ఈ ప్రయత్నాలు బెడిసికొట్టి దానికే ఎదురు క్లాస్ తీసుకొన్నాయి. దాదాపు గంటన్నర జరిగిన ఈసమావేశం ఎలాంటి నిర్ణయం, తీర్మానాలు లేకుండానే ముగిసింది. ఐక్యరాజ్యసమితి కూడా ఎలాంటి ప్రకటన చేయలేదు. ఇరుదేశాలు చర్చల ద్వారా శాంతియుత పరి ష్కారం తీసుకురావాలని భద్రతా మండలి సభ్య దేశాలు పిలుపునిచ్చాయని ఐరాస ప్రతినిధి మహమ్మది ఖిలారీ వెల్లడించారు. బహిరంగంగా అణు బెదిరింపులకు దిగుతున్న పాకిస్థాన్‌పైచాలా సభ్యదేశాలు ఆందోళన వ్యక్తం చేశాయి. ఇటీవల పాకిస్థాన్ క్షిపణి పరీక్షలు నిర్వహించడాన్ని కూడా ప్రశ్నించాయి. అది ఉద్రిక్తతలు పెంచి ప్రాంతీయ అస్థిరతకు దారి తీస్తుందని ఆందోళన వ్యక్తం చేశాయి. అదే సమయంలో భారత్ కుట్రపన్ని పహల్గాం తనకు తానే దాడి చేసుకొని ఫాల్స్‌ఫ్లాగ్ ఆపరేషన్ పాక్‌పై నిందలు మోపుతోందన్న వాదనలను కూడా సభ్యదేశాలు తోసిపుచ్చాయి. ఉగ్రదాడికి పాల్పడిన వారు జవాబుదారీగా ఉండాలంటూ తేల్చి చెప్పాయి.

పహల్గాం దాడిలో లష్కరే తోయిబా పాత్రను కూడా ఐరాస భద్రత మండలి సభ్య దేశాలు ప్రశ్నించాయి. అంతేకాకుండా ఉగ్రవాదులు మతం ఆధారంగా అమాయ ప్రజలను చంపడంపై ఆందోళన వ్యక్తం చేశాయి. అయితే పాకిస్థాన్ ఈ అంశాన్ని అంతర్జాతీయం చేద్దామనుకొంది. అయినా ఏ దేశమూ దానితో చేయి కలపలేదు. దీంతో ఏ తీర్మానం లేకుండానే సమావేశం ముగిసింది. చివరికి చైనా కూడా భేటీ అనంతరం ప్రెస్ స్టేట్‌మెంట్‌లో పాలుపంచుకోలేదు. భారత్‌తో ద్వైపాక్షిక చర్చల ద్వారానే సమస్యలను పరిష్కరించుకోవాలని పాక్‌కు చాలా దేశాలు సలహా ఇచ్చాయి. పాక్ తరఫున ఐరాస శాశ్వత ప్రతినిధి అసీమ్ ఇఫ్తికార్ అహ్మద్ హాజరయ్యారు. భద్రతా మండలి సభ్య దేశాల నుంచి కఠిన ప్రశ్నలు ఎదుర్కొన్న పాకిస్థాన్ ప్రతినిధి ఇఫ్తికార్ మాత్రం మేకపోతు గాంభీర్యం ప్రదర్శించారు. సమావేశంలో తమ లక్ష్యాలు నెరవేరాయని చెప్పారు.


# గుజరాత్ భారీ వర్షాలకు 14 మంది మృతి

## 16 మందికి గాయాలు, మరో తుపాను ఉందని హెచ్చరిక

**అహ్మదాబాద్, మే 6:** ఉరుములు మెరుపులతో కూడిన అకాలవర్షాలు గుజరాత్‌ను అతలాకుతలం చేసాయి. ఇప్పటివరకూ 14 మంది చనిపోగా 16 మంది గాయాలపాలయ్యారు. 26 పశువులు కూడా చనిపోయినట్లు తేలింది. ఏడు ఇళ్లు ధ్వంసం అయ్యాయని అధికారులు వెల్లడించారు. ఐఎండి మరింతగా సంక్షోభం ఉంటుందని, ఉరుములు మెరుపులు పిడుగులతో కూడిన వర్షాలు తప్పవని హెచ్చరించింది. గంటకు 60 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని, మరికొన్ని రోజులపాటు ఇదే వాతావరణం ఉంటుందని చెప్పారు. గడచిన 24 గంటల్లో మరింత తీవ్రస్థాయిలో విజృంభించింది. మొత్తం 253 తాలూకాల్లో 168 తాలూకాలు ఈ అకాలవర్షాలకు దెబ్బతిన్నాయి. ఖేడా, గాంధీ నగర్, మెహసానా, వదోదర జిల్లాల్లో 25 నుంచి 40 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. దుమ్ము తుపానుకొన్ని చోట్ల ఇసుక దుమారం మరికొన్నిచోట్ల ఎక్కువగా పిడుగులతో కూడిన వర్షాలు కురిసాయి. మౌలికవసరులు భారీగా దెబ్బతిన్నట్లు తేలింది. భారీహోర్డింగ్‌లు కూలిపోయాయి. ఇళ్లు దెబ్బతిన్నాయి. దహోద్‌లోని లింఖేడాలో మరింతగా నష్టంజరిగింది. చెట్లుకూలి మీదపడటంతో నలుగురుచనిపోయారు. హోర్డింగ్‌లు పడటం వల్ల వాటికింద ఇద్దరు నలిగిపోయి మృతిచెందారు. మరో ముగ్గురు పిడుగుపాటుకు చనిపోయారు. మరో ఇద్దరు విద్యుదాఘాతంవల్ల చనిపోయినట్లు తేలింది. తమ ఇళ్లల్లో కొంత భాగం దెబ్బతినడం వల్ల ముగ్గురు చనిపోయారు. ఖేడా, వదోదర, అహ్మదాబాద్, దహోద్, ఆరవల్లి, ఆనంద్‌జిల్లాల్లోనే ఈ మరణాలు చోటుచేసుకున్నాయి. ఒక్క ఖేడా జిల్లాలోనే నలుగురుచనిపోయారు. ప్రతిపక్షనాయకుడు అమిత్ చావ్‌డా బిజెపి ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. ప్రకృతి వైపరీత్యాల్లో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని తేలింది. మృతుల కుటుంబాలకు 10 లక్షలచొప్పున పరిహారం ఇవ్వాలని డిమాండ్‌చేసారు. దెబ్బతిన్న పంటలకు పరిహారం ఇవ్వడంతోపాటు వారికి బీమా కల్పించాలని అత్యవసర హెల్ప్‌లైన్ నంబర్లు తెరవాలని డిమాండ్‌చేసారు. మరింతగా తుపాను వచ్చే ప్రమాదం ఉన్నందున రాష్ట్రంలోని రైతులకు తీవ్రనష్టం కలుగుతుందని రైతు నాయకుడు సాగర్ రాబారి హెచ్చరించారు.

# నిఘా హెచ్చరికలున్నా పహల్గాంకు అదనపు బలగాలు ఎందుకు పంపలేదు?

## ప్రధాని మోడీపై ఎఐసిసి చీఫ్ మల్లిఖార్జున్ ఖర్గే విమర్శలు



**రాంచి, మే 6:** పహల్గాం ఉగ్రదాడిపై మూడు రోజుల ముందే కేంద్రానికి ఇంటిలిజెన్స్ రిపోర్ట్ అందిందని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే ఆరోపించారు. ఉగ్రదాడి జరుగుతుందని ఇంటిలిజెన్స్ వర్గాలు హెచ్చరికల వల్లే ప్రధాని మోదీ తన పర్యటనను రద్దు చేసుకున్నారని విమర్శించారు. ఇంటిలిజెన్స్ వర్గాలు ముందే హెచ్చరించినా పహల్గాంలో అదనపు బలగాలను ఎందుకుమోహరించలేదని కేంద్రాన్ని ప్రశ్నించారు. ఝార్ఖండ్ రాజధాని రాంచీలో జరిగిన సంవిధాన్ బచావో ర్యాలీలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలుచేశారు. పహల్గాం ఉగ్రదాడికి మూడు రోజుల ముందే ప్రధాని మోదీకి ఇంటిలిజెన్స్ రిపోర్ట్ అందిందని నాకు తెలిసింది. ఈ రిపోర్ట్ వల్లే ఆయన కశ్మీర్ పర్యటనను రద్దు చేసుకున్నారు. మీరు అక్కడికి వెళ్లడం మంచిది కాదని ఇంటిలిజెన్స్ ముందే హెచ్చరిస్తే అక్కడ ఉన్న పర్యాటకులు, పౌరులు జాగ్రత్తల కోసం ఎందుకు సరైన చర్యలు తీసుకోలేదు. ఒకవేళ మీకు ముందు సమాచారం ఉంటే అదనపు బలగాను అక్కడికి ఎందుకు పంపించలేదు. ఏ నిర్ణయం తీసుకున్నా కాంగ్రెస్‌పార్టీ మద్దతు పార్టీలకన్నా దేశమే ముఖ్యమన్నఖర్గే, పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా ఎలాంటి నిర్ణయం తీసుకున్నా కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇస్తుందని చెప్పారు. ఇందిరా గాంధీ, మహత్మా గాంధీ దేశం కోసం ప్రాణాలు అర్పించారని, సోనియా గాంధీ దేశం కోసం ఎంతో చేశారని గుర్తు చేశారు. సోనియా గాంధీ రెండు సార్లు ప్రధానమంత్రి పదవిని వదులుకున్నారని అన్నారు.

ప్రభుత్వ రంగ సంస్థలను మూసివేయడమే మోడీ ప్రభుత్వ పాలసీ అని ఆరోపించారు. ఎస్‌సీ, ఎస్టీ, ఓబీసీ సామాజిక వర్గాల నుంచి ఉద్యోగాలను లాగేసుకుంటుందని విమర్శించారు. రిజర్వేషన్లపై ఉన్న 50శాతం కోటాను తొలగించేందుకు రాజ్యాంగ సవరణ చేయాలని డిమాండ్ చేశారు. గిరిజన నాయకులను బెదిరించే చర్యలను మోడీ పాల్పడకూడదని తెలిపారు. తాము పేద ప్రజలు, గిరిజనుల అభివృద్ధి కోసం పోరాడుతున్నామని అన్నారు.

# బయటిశక్తులే ముర్షిదాబాద్ అల్లర్లకు మూలం

## ప్రలోభాలకు లొంగవద్దన్న మమతా బెనర్జీ

**ముర్షిదాబాద్(బెంగాల్), మే 6:** అల్లర్లు, ఉద్రిక్తతలు, హింస చెలరేగిన ముర్షిదాబాద్‌ప్రాంతాల్లో ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పర్యటించారు. బయటినుంచి వచ్చిన శక్తులే ఈ అల్లర్లను రెచ్చగొట్టారని ఆరోపించారు. ఎవరైతే ఈ అల్లర్లకు కుట్రలు పన్నారో వారందరినీ చట్టంముందుకు తెస్తామని మమతా హెచ్చరించారు. రాష్ట్రప్రజలు చీలికలకు పోకుండా సమైక్యంగా నిలవాలని ఆమె పిలుపునిచ్చారు. బిజెపి మత ఛాందసవాదంలో ఎవ్వరూ పడిపోవద్దని ఆమె పిలుపునిచ్చారు. ఆందోళనకారులు, కుట్రదారులు బెంగాల్‌కు చెందినవారు కాదని, వారంతా బయటినుంచి వచ్చారని, బిజెపిమాటవిని మీకుమీరే వేరుగా చీలిపోవద్దని ఆమె విజ్ఞప్తిచేసారు. బయటివ్యక్తుల మాటలు వినవద్దని ఆమె ముర్షిదాబాద్ పర్యటనలో పిలుపునిచ్చారు. బాబ్రి మసీదు కూల్చివేత సమయంలో కూడా ముర్షిదాబాద్‌లో ఎలాంటి అల్లర్లు జరగలేదన్నారు. వక్ఫ్‌సవరణ చట్టానికి వ్యతిరేకంగా ఎవ్వరూ హింసాత్మక నిరసనలకు పోవద్దని ఆమె సూచించారు. బెంగాల్‌లో ఈ చట్టాన్ని అమలుచేసే ప్రశ్నేలేదన్నారు. రెండు రోజులపాటు అల్లర్లు జరిగిన ముర్షిదాబాద్ ప్రాంతాల్లో ఆమె పర్యటించారు. తాను శాంతిని కోరుకుంటానని, పశ్చిమబెంగాల్ మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని అందుకు తాము నిరంతరం కట్టుబడిపనిచేస్తామన్నారు. ప్రజల్లో మతవిద్వేషాలను ఎందుకు భారీగా చొప్పిస్తున్నారని ఆమె బిజెపి నాయకులను విమర్శించారు. దేశరక్షణకోసం కాకుండా మతపరమైన ఉద్రిక్తతలను కేంద్రం కూడా ప్రోత్సహిస్తోందని ఆమె మండిపడ్డారు.

ముందు మన సరిహద్దులను పరి రక్షించాలని మన మాతృభూమి పరిరక్షణకు ఎంతకైనా తెగించాల్సిందేనని ఆమె అన్నారు. పహల్గాం దాడుల్లో చనిపోయినవారి కుటుంబాలను ఆదుకోవాలని ఎలాంటి మురికిరాజకీయాలకు తావీయకుండా ఈదాడికి ప్రతీకారం తీర్చుకోవాల్సిందేనని ఆమె అన్నారు. అలాగే ముర్షిదాబాద్ నిరసనకారులపై బిఎస్‌ఎఫ్ కాల్పులుజరపడాన్ని కూడా ఆమె తీవ్రంగా వ్యతిరేకించారు.

# 'మిసైల్ వార్'లో ఎవరి బలం ఎంత?

## భారత్‌తో పోలిస్తే దాయాది దేశం క్షిపణులు దిగదుడుపేనంటున్న నిపుణులు




**హైదరాబాద్, మే 6, ప్రభాతవార్త:** పహల్గాం ఉగ్రదాడి తరువాత భారత్, పాకిస్తాన్‌ల మధ్య ఉద్రిక్తత పరిస్థితులు రోజురోజుకు పెరిగి పోతుండడం తెలిసిందే. ఈ క్రమంలో భారత్ సైన్యాన్ని సర్వసన్నద్ధం చేస్తుండగా పాక్ ఒక అడుగు ముందుకేసి ఏకంగా క్షిపణులను ప్రయోగిస్తూ కవ్వింపులకు దిగుతోంది. ఈ నేపథ్యంలో మిస్సైల్ వార్‌లో భారత్, పాక్‌లలో ఏ దేశం సామర్థ్యం ఎంత అనే దానిపై పరిశీలించిన అంతర్జాతీయ రక్షణ రంగ నిపుణులు భారత్‌తో పోలిస్తే దాయాది దేశం క్షిపణులు దిగదుడుపేనని తేల్చేశారు. పాకిస్తాన్ మూడు రోజుల క్రితం అబ్దాలీ అనే బాలిస్టిక్ క్షిపణిని ప్రయోగించింది. సాయుధ దళాల యుద్ధ సన్నద్ధతను పరిశీలించే నిమిత్తం ఈ పరీక్ష నిర్వహించినట్లు పాక్ చెప్పుకుంది. భారత్‌ను ఈ క్షిపణి ద్వారా టార్గెట్ చేయగలమని పాక్ సైన్యాధికారులు తెలిపారు. పాక్ పరిశీలించిన అబ్దాలీ క్షిపణిని హత్ఫ్ 2 అని కూడా పిలుస్తారు. దీనిని పాక్ స్పేస్ రీసర్చ్ కమిషన్ తయారు చేసింది. భూమిపై నుంచి ప్రయోగించే ఈ బాలిస్టిక్ క్షిపణి 450 కిలోమీటర్ల దూరంలోని ఉపరితల లక్ష్యాలను చేధిస్తుంది. ఇందులో అత్యాధునిత నావిగేషన్ వ్యవస్థ వున్నప్పటికీ అణువార్ హెడ్‌లను మోయగలిగే సామర్థ్యం దీనికి లేదు. దీంతో పాటు పాక్ వద్ద గల బాబర్ క్షిపణి 700 కిలోమీటర్లు, ఘజ్నవీ 300 కిలోమీటర్లు, షాహీన్ 2750 కిలోమీటర్ల దురం వరకు లక్ష్యాలను చేధించగలవు. అయితే ఈ క్షిపణులు భారత నావిగేషన్, రాడార్ వ్యవస్థలను దాటుకుని భారత్‌లోకి రావడం అంత సులభం కాదని నిపుణులు అంటున్నారు. ఇక భారత్ వరకు వస్తే బ్రహ్మోస్, అగ్ని 5, ప్రళయ్, పృథ్వీ 2 క్షిపణులు పాక్‌లోని అన్ని నగరాలను నిమిషాల వ్యవధిలో తాకగలిగే సామర్థ్యం కలిగి వున్నాయి. ఇందులో అగ్ని 5 క్షిపణి ఎనిమిది వేల కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను ఐదు నుంచి పది నిమిషాల వ్యవధిలోనే చేధించగలదు. ఈ క్షిపణి టన్ను బరువు కలిగిన వార్ హెడ్‌లను మోసుకెళ్ల కలదు. భారత్ వద్ద వున్న అత్యంత శక్తివంతమైన ధీర్ఘశ్రేణి క్షిపణిగా దీనికి పేరుంది. ఇక సబ్‌మెరైన్ నుంచి ప్రయోగించకలిగే కే 4 ఎస్‌ఎల్‌బీఎం 3500 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను కూడా సులభంగా చేధించగలదు. ఈ క్షిపణితో అణుబాంబులను కూడా ప్రయోగించ వచ్చు. పాక్‌లో రక్షణ వ్యవస్థలు ఎక్కువగా వున్న రావల్పిండి, ఇస్లామాబాద్ నగరాలను ఈ క్షిపణి ఐదు నిమిషాల వ్యవధిలో ధ్వంసం చేయగలదు. దీని తరువా త సూపర్ సానిక్ క్రూయిజ్ క్షిపణి బ్రహ్మోస్ ధ్వనికి మూడు రెట్లు సమానమైన వేగంతో ప్రయాణించి శత్రుదేశ లక్ష్యాలను కచ్చితత్వంతో నాశనం చేయగలదు. దీంతో పాటు వెయ్యి కిలోమీటర్ల పరిధిలోని లక్ష్యాలను చేధించగల నిర్భయ్ శత్రుదేశాల రక్షణ వ్యవస్థల నుంచి తప్పించుకుని, ఆ దేశ రాడార్ వ్యవస్థల కళ్లుగప్పి లక్ష్యాలను తుత్తినీయలు చేయగలదు. ఇక ఉపరితల లక్ష్యాలను చేధించడల ప్రళయ్ పరిధి 150 కిలోమీటర్లు. ఇది శత్రు దేశ లక్ష్యాలను కచ్చితత్వంతో కూల్చగలదు. ఇక వైమానిక శక్తిలో భారత్ ముందు పాక్ దిగదుడుపే. భారత వైమానిక దళంలో విమానాల సంఖ్య 2229 వీటిలో యుద్ధ విమానాలు 513. ఇక పాక్ వద్ద వున్న యుద్ధ విమానాల సంఖ్య 328. భారత్ వద్ద రఫేల్, సుఖోయ్, మిగ్ విమానాలు వుంటే పాక్ వద్ద జె 17, ఎఫ్ 16 రకం యుద్ధ విమానాలు వున్నాయి.

# జర్మనీ ఛాన్సలర్‌పదవికి ఫ్రెడ్రిక్ మెర్జ్ విఫల యత్నం

## ఆరు ఓట్ల తేడాతో ఓటమి



**బెర్లిన్, మే 6:** రెండోప్రపంచ యుద్ధం తర్వాత జర్మనీలో జరిగిన ఓటింగ్‌లో కన్సర్వేటివ్‌నాయకుడు ఫ్రెడ్రిక్ మెర్జ్ పదో ఛాన్సలర్‌గా ఎన్నికయ్యేందుకు విఫల యత్నంచేసారు. కేవలం ఆరుఓట్ల తేడాతో మంగళవారం ఆయన ఓటమి చవిచూసారు. వాస్తవానికి ఆయన అత్యంత సునాయాసంగా గెలుస్తారన్న అంచనాలున్నాయి. దేశం మొత్తం కూడా ఇదే అంచనాతో ఉన్నారు. ఛాన్సలర్ పదవికి పోటీలో ఉన్న వ్యక్తి ఇప్పటివరకూ చరిత్రలో మొదటి బ్యాలట్‌లో ఎప్పుడూ ఓటమి చెందలేదు. రెండోప్రపంచ యుద్ధకాలంనుంచి కూడా అదే జరుగుతోంది. ఈ ఓటమితో స్టాక్ మార్కెట్లకు కూడా విఘాతం కలిగింది. జర్మనీ డాక్స్ 1.8శాతం క్షీణించింది. మెర్జ్‌కు 630 ఓట్లలో 316 ఓట్లు రావాల్సి ఉంది. అయితే ఆయన కేవలం 310 ఓట్లు మాత్రమే రాబట్టుకోగలిగారు. తన సంకీర్ణం పరిధిలో ఉన్న 328 ఓట్లను కూడా ఆయన రాబట్టుకోలేకపోయారు. ఓటింగ్‌మొత్తం రహస్య బ్యాలెట్ పద్ధతిలోజరిగింది. మెర్జ్ శిబిరం నుంచి ఎంతమంది ఎంపిలు ఫిరాయించారన్నది కూడా స్పష్టత రావడంలేదు. మెర్జ్ సంకీర్ణ కూటమి తన వామపక్ష నరకిస్టియన్ డెమొక్రటిక్ యూనియన్, బవేరియన్ సిస్టర్‌పార్టీ క్రిస్టియన్ సోషల్ యూనియన్‌ల ఆధ్వర్యంలోనే నడుస్తోంది. వీరితోపాటు సోషల్ డెమొక్రాట్లుకూడా కలిసారు. ప్రస్తుతం పదవినుంచి దిగిపోతున్న ఓలాఫ్ షోల్జ్‌పార్టీ సోషల్ డెమొక్రాట్లు కూడా ఈ సంకీర్ణ కూటమికి మద్దతునిచ్చారు. ఆరుఓట్లతో ఓటమితో ఇపుడు కూటమిలోని అన్ని పార్టీలు కూడా భేటీ అయి భవిష్యత్తుకార్యాచరణపై చర్చలు జరుపుతున్నారు.

మరోపక్క యూరోపియన్ యూనియన్ 27 దేశాల కూటమికి అధినేతగా కూడా మెర్జ్ కృషిచేస్తున్నారు. షోల్జ్ ప్రభుత్వం ఇందుకోసం విఫలయత్నం చేసింది. కొత్తప్రభుత్వం ఏర్పాటయ్యేంతవరకూ ఇపుడు షోల్జ్ కేర్‌టేకర్ ప్రభుత్వ పెద్దగా కొనసాగుతారు. ప్రపంచం మొత్తం సంక్షోభంలోకి పోతోందని, యూరోపియన్ కూటమికి పటిష్టమైన శక్తివంతమైన జర్మనీ అవసరం ఉందని మెర్జ్ ఈసందర్భంగా వెల్లడించారు.


# తెలుగు రాష్ట్రాల రైల్వే జోన్‌లో మాక్ డ్రిల్

**గుంతకల్లు రైల్వే,మే 6,ప్రభాతవార్త** పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం భారత్-పాక్‌ల మధ్య ఏర్పడిన ఉద్రిక్తతలు నేపథ్యంలో కేంద్ర హోం మంత్రిత్వ శాఖ జారీ చేసిన కీలక ఆదేశాల మేరకు తెలుగు రాష్ట్రాల రైల్వే జోన్‌లో చేపట్టిన మాక్ డ్రిల్ కార్యక్రమాన్ని నేడు నిర్వహించనున్నట్లు రైల్వే తెలిపింది. యుద్ధ పూర్వ సంసిద్ధత చొరవలో భాగంగా పౌర రక్షణ కార్యక్రమం కింద చేపట్టిన యుద్ధ పూర్వ సన్నద్ధత చొరవలో భాగంగా తెలుగురాష్ట్రాల్లోని దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలోని కాచిగూడ(హైదరాబాద్ డివిజన్), రాయచూర్(గుంతకల్లు డివిజన్), ఔరంగబాద్(నాందేడ్ డివిజన్) గుర్తించబడిన రైల్వే స్టేషన్ల వద్ద పౌరరక్షణ (సివిల్ డిఫెన్స్) కార్యక్రమంలో ద్వారా నేడు(2025 మే 7న బుధవారం) సమగ్ర పౌర రక్షణ మాక్‌డ్రిల్ నిర్వహించనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే తెలిపింది. ఈ డ్రిల్‌ను జోనల్ రైల్వే సివిల్ డిఫశ్రీన్స్ కంట్రోలర్ ఉదయనాథ్ కోట్లా గారి పర్యవేక్షణలో పౌర రక్షణ వాలంటీర్లు, బోధకులు సంబంధిత సిబ్బంది బృందంతో కలిసి నిర్వహించనున్నారు. వారు అత్యవసర సంసిద్ధత అంతర్-ఏజెన్సీ సమన్వయాన్ని అంచనా వేయడానికి శత్రుదాడి దృశ్యాన్ని అనుకరించాలి. ఈవ్యాయామంలో కీలకమైన అంశాలు : వైమానిక దాడుల హెచ్చరిక సైరన్‌లను సక్రియం చేయడం, ప్రమాద బ్లాక్ అవుట్ చర్యల అమలు, తరలింపు ప్రణాళిక రిహార్సల్స్, అగ్నిమాపక, ప్రాథమిక లైఫ్ సపోర్ట్(బి.ఎల్.ఎస్) రెస్క్యూ ఆపరేషన్లతో సహా పౌర రక్షణ సేవల సంసిద్ధత పరీక్ష మొదలైనవి. సంబంధిత అన్ని విభాగాలు పాల్గొంటాయి. వాటి సంబంధిత ప్రదేశాలలో మాక్‌డ్రిల్ సజావుగా జరిగేలా చూసుకోవాలి. అదనంగా సివిల్ డిఫెన్స్ మార్గదర్శకాలకు అనుగుణంగా, డ్రిల్ సమయంలో రైల్వే స్టేషన్లలో బ్లాక్ అవుట్ చర్యలు అమలు చేయబడతాయి. వీటిలో అనవసరమైన లైటింగ్‌ను ఆపివేయడం, కిటికీలను కప్పడం వంటివి ఉంటాయి. యుద్ధ సమయంలో అత్యవసర పరిస్థితి ఏర్పడినప్పుడు రైల్వే సిబ్బంది మౌలిక సదుపాయాల యొక్క మొత్తం అత్యవసర ప్రతిస్పందన చట్రాన్ని సంసిద్ధతను బలోపేతం చేయడం ఈ వ్యాయామం యొక్క ప్రధాన ఉద్దేశ్యమని సంబంధిత ఉన్నతాదికారులు తెలిపారు.

# శ్రీవారిమెట్టుమార్గంలో దివ్యదర్శనం టోకెన్లుజారీ

### - టిటిడి ఇఒశ్యామలరావు, అదనపు ఇఒ వెంకయ్యచౌదరి

**తిరుమల,మే 6ప్రభాతవార్తప్రతినిధి:** దేశం నలుప్రాంతాల నుండి ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనానికి తిరుమలకు వచ్చే భక్తుల్లో కాలినడకన శ్రీవారిమెట్టుమార్గంలో చేరుకునే వారికి టోకెన్లు జారీకౌంటర్లను పెంచేందుకు చర్యలు తీసుకుంటామని టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి తెలిపారు. శ్రీవారిమెట్టుమార్గంలో భక్తులకు అవసరమైన సౌకర్యాలు మెరుగ్గా కల్పించేందుకు భక్తుల నుండి అభిప్రాయాలు, సూచనలు తీసుకుంటామని చెప్పారు. తిరుపతి నుండి చంద్రగిరి నుండి శ్రీవారిమెట్టుకు చేరుకునే భక్తులు ఆటోడ్రైవర్లు, ట్యాక్సీడ్రైవర్ల నుండి దోపిడీకి గురికాకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. భక్తులు కాలినడకన సాఫీగా టోకెన్ అందుకుని తిరుమలకు వచ్చేలా ఏర్పాట్లుచేపడతామన్నారు. మంగళవారం మధ్యాహ్నం శ్రీవారిమెట్టుమార్గాన్ని టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ వెంకయ్యచౌదరి, జెఇఒ వీరబ్రహ్మం, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, విఎస్‌ఒలు ఎస్టీవిరామ్‌కుమార్, సురేంద్ర,సిఇ సత్యనారాయణ, ఎస్‌ఇలు వెంకటేశం, మనోహర్‌తో కలసి పరిశీలించారు. శ్రీవారి దర్శనంకోసం శ్రీవారిమెట్టుమార్గంలో నడచివచ్చే భక్తులు ఉచిత టోకెన్లు పొందేందుకుఅసౌకర్యానికి గురవుతున్నారని ,దీనిపై మరిన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ఆటోడ్రైవర్లు తమ స్వప్రయోజనాలకోసం భక్తులను నమ్మించి అధిక ఛార్జీలు దోపిడీచేస్తున్నారని ఫిర్యాదు అందిందదన్నారు. భక్తులకు పరిష్కారాలను కనుగొని తిరుపతి నుండి ఉచితంగా మరిన్ని ఉచిత బస్సులు నడపడంతోబాటు అదనపు కౌంటర్లు ఏర్పాటు చేస్తామన్నారు. భక్తుల నుండి అభిప్రాయాలతోబాటు వారి సూచనలు తీసుకుని మరింత పారదర్శకంగా సేవలందించేలా చూస్తామని ఇఒ,అదనపు ఇఒ తెలిపారు. తిరుమలకు 25వేలమందికిపైగా భక్తులు కాలినడకన చేరుకుంటుంటే శ్రీవారిమెట్టుమార్గం లోనే 10వేలమంది వరకు భక్తులు వస్తున్నట్లు తెలుస్తోంది.



ఎస్పీ కార్యాలయం వద్ద విలేకరులతో మాట్లాడుతున్న వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

# తాడిపత్రికి వెళ్లనున్న మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

## వస్తే అడ్డుకుంటా: జెసి ప్రభాకర్ రెడ్డి

### జిల్లా పోలీసు అధికారుల స్పందన పై ఉత్కంఠ

**అనంతపురం, మే 6,(ప్రభాతవార్త బ్యూరో)** అనంతపురం జిల్లా తాడపత్రి పట్టణంలోని తన నివాసానికి కుటుంబ సభ్యులతో కలిసి వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఈనెల 8 వతేదిన వెళ్లేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు అనంతపురం డిఐజి, అనంతపురం ఎస్పీలకు మెయిల్స్ ద్వారా, వాట్సాప్ ద్వారా సమాచారం ఇచ్చినట్లు తెలియ వచ్చింది. తాడపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తాడపత్రి పట్టణము, తాడపత్రి నియోజకవర్గంలో వెళ్లేందుకు షరతులతో కూడిన అనుమతిని ఇటీవల రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన విషయం తెలిసిందే. ఐదు వాహనాలకు మించి వెళ్లరాదని, అంతకంటే మించి వెళితే తాడపత్రి సబ్ డివిజనల్ అధికారుల అనుమతి తీసుకోవాలని , తాడపత్రి కి వెళ్లేందుకు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని తదితర చర్యలపై రాష్ట్ర హైకోర్టు ఆదేశాలిచ్చింది. ఇరువర్గాల వాదన తర్వాత హైకోర్టు ఆదేశాలిచ్చింది. రాష్ట్ర హైకోర్టు ఆదేశాలు మేరకు సోమవారం జిల్లా ఎస్పీ జగదీష్ ని కలిసి తాడపత్రి కి వెళ్ళాలని మా ఎమ్మెల్యే పెద్దారెడ్డి భావించారు.. ఈనెల తొమ్మిదో తేదీన ఉరవకొండ ప్రాంతంలో హంద్రీనీవా కాలువ పరిశీలించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వస్తుండడంతో తగిన ఏర్పాట్లు చేసేందుకు జిల్లా కలెక్టర్ తో కలిసి జిల్లా ఎస్పీ ఉరవకొండ ప్రాంతానికి వెళ్ళినట్లు సమాచారం.అందులో భాగంగా మంగళవారం జిల్లా ఎస్పీని కలిసేందుకు మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి ఎస్పీ క్యాంప్ ఆఫీస్ కి వెళ్లారు. అయితే జిల్లా ఎస్పీ కార్యాలయం కే జిల్లా ఎస్పీ వస్తారని అధికారులు సమాచారం ఇవ్వడంతో వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి, ఇతర వైసీపీ నాయకులతో కలిసి మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి మంగళవారం జిల్లా ఎస్పీ కార్యాలయం కు వెళ్లారు.. అయితే అక్కడ కొద్దిసేపు వెయిట్ చేసినా జిల్లా ఎస్పీ కార్యాలయం కు రాకపోవడంతో జిల్లా అడిషనల్ ఎస్పీ నీ మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి, వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరాముడు కలిసి పరిస్థితిని వివరించి, రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వులు అందజేసి వచ్చినట్లు సమాచారం..

కాగా జిల్లా ఎస్పీ కార్యాలయం బయట వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి, తాడపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి విలేకరులతో మాట్లాడారు. వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ తాడిపత్రికి వెళ్లేందుకు వీలుగా హైకోర్టు ఉత్తర్వులు అందజేసేందుకు తాము జిల్లా ఎస్పీ కార్యాలయానికి వచ్చినట్లు చెప్పారు.

# రాష్ట్ర వ్యాప్తంగా ఇ - శ్రమ్ పోర్టల్‌లో కార్మికుల నమోదు ప్రక్రియ వేగవంతం

### అమరావతిలో ఫ్యాక్టరీస్ డిపార్ట్మెంట్ వెబ్ సైట్, లేబర్ డిపార్ట్‌మెంట్ వెబ్ సైట్ ను ప్రారంభించిన కార్మిక మంత్రిమంత్రి సుభాష్

**విజయవాడ,మే6,ప్రభాతవార్తప్రతినిధి:** మ్యాన్ పవర్ ఏజెన్సీలు అవకతవకలను ఇక ఎట్టి పరిస్థితులలో ఉపేక్షించేది లేదని ఏపీ కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. అమరావతిలో కార్మిక అండ్ ఫ్యాక్టరీల శాఖల అధికారులతో సమావేశమైన మంత్రి మ్యాన్ పవర్ ఏజెన్సీల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏజెన్సీల కింద పనిచేస్తున్న సిబ్బందికి కనీసం వేతనాలు కూడా చెల్లించకుండా ఇబ్బందులు పెట్టడం ఏమిటని ప్రశ్నించారు. కొంతమంది కాంట్రాక్టర్లు మ్యాన్ పవర్ కింద పని చేస్తున్న కార్మికులకు పీఎఫ్ లు కూడా కట్టడం లేదని మంత్రి ఆరోపించారు. ఫ్యాక్టరీస్ డిపార్ట్మెంట్లో ప్రమాదాలను నివారించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని దీనిలో భాగంగానే థర్డ్ పార్టీ ఆడిట్లో ఏజెన్సీలకు అనుభవం ఉండి, అర్హతలు ఉండి కంప్యూటర్ ద్వారా కేటాయింపులు చేసి చెప్పే విధంగా ప్రతి ఏజెన్సీ ఉండాలని అధికారులను ఆదేశించారు. ముందుగా లేబర్ డిపార్ట్మెంట్ వెబ్ సైట్ తో పాటు ఫ్యాక్టరీస్ డిపార్ట్‌మెంట్ వెబ్ సైట్ ను మంత్రి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 86 లక్షల మంది కార్మికులు వివిధ రంగాలలో పనిచేస్తున్నారని వారి అభివృద్ధికి కూటమి కట్టుబడి ఉందని చెప్పారు. కష్టజీవులుగా చెప్పబడే కార్మికులను గత ప్రభుత్వం తీవ్రంగా మోసం చేయడంతో పని లేక రోడ్డున పడిన పరిస్థితులు కూడా ఉన్నాయని మంత్రి అన్నారు. ముఖ్యంగా గత సీఎం జగన్మోహన్ రెడ్డి అన్ని రంగాల్లో కార్మికులను అణచివేతకు గురిచేశారని చెప్పారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇప్పుడిప్పుడే కార్మికుల జీవనస్థితిగతులు మెరుగుపడుతున్నాయని చెప్పారు.

ప్రధానంగా భవన నిర్మాణ కార్మికులు ఉచిత ఇసుకతో ప్రతిరోజు ఉపాధి పొందుతూ రెట్టింపు ఆనందంతో ఉన్నారనిచెప్పారు. ఇక అధికారులు ప్రభుత్వం కార్మికుల కోసం అందజేస్తున్న ప్రతి పథకాలపై కార్మికులకు అవగాహన పెంచాలన్నారు. చంద్రన్న బీమాలో ప్రతి కార్మికుడు నమోదయ్యేలా చూడాలన్నారు.

# మసీదులతో సంబంధాలు తెగుతున్నాయి! మహిళా విద్యతోనే వికాసం సాధ్యం: ముఫ్తి అహమదుల్లా నిసార్



మసీదులో మాట్లాడుతున్న హైదరాబాదుకు చెందిన ముఫ్తి అహమదుల్లా నిసార్

**శ్రీకాళహస్తి,మే 6 ప్రభాతవార్త** నేడు ముస్లిం సమాజం ఎదుర్కొంటున్న సవాళ్ళకు సమాధానం ముస్లింలకు మసీదులతో సంబంధాలు తెగుతున్నాయి.అ ందుకే నేడు పలు సవాళ్ళను ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని హైదరాబాదుకు చెందిన ముస్లిం మత గురువు ముఫ్తి అహమదుల్లా నిసార్ అన్నారు. మంగళవారం ఉదయం నుంచి ఆయన మస్‌జిదే ఖుబా, మహిళల మదరసా నిస్వాన్, జామియా మస్‌జిద్‌లో ఎడతెరపిలేని సమావేశాలు నిర్వహించారు. శ్రీకాళహస్తిలోని జమియతే ఉలమ జిల్లా అధ్యక్షులు ముఫ్తినయిం సాహెబ్ పర్యవేక్షణలో కార్యక్రమాలను ఏర్పాటు చేసారు. రోజు రోజుకు కనుమరుగౌతున్న ఆధ్యాత్మిక చింతనపై యువకులను,మహిళలను చైతన్య పరచుటకు కార్యక్రమాలను ఏర్పాటు చేసారు.

పాలక కమిటిలు చొరవ తీసుకోవాలి:

మస్‌జిదే ఖుబాలో పట్టణంలోని 16 మసీదులకు సంబంధించిన ప్రముఖులు,ముఖ్యులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారికి పలు సూచనలు చేసారు. ముఖ్యంగా ఏ ప్రాంతంలోని మసీదుల వారు ఆ ప్రాంతంలో జమాత్ కార్యక్రమాలను పకడ్బందిగా నిర్వహించాలన్నారు. ఆధ్యాత్మిక చింతన కు సంబంధించి ప్రతి రోజూ యువకులకు చైతన్య పరచే కార్యక్రమాలను ఏర్పాటు చేయాలన్నారు.ఇందుకు ఆయా మసీదుల కమిటీలు చొరవ చూపాలన్నారు.ఆయా ప్రాంతాల్లోని సామాజిక విద్యను అందిస్తున్న మదరసాలకు తమ పిల్లలను కనీసం రోజులో ఒక గంట అయినా వెళ్ళి సంప్రదాయ విద్యను అభ్యసించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఇంటింటికి వెళ్ళి తల్లిదండ్రులను చైతన్యపరచి అరబ్బి చదువుకునేందుకు శ్రద్ద కల్పించాలన్నారు. వేసవి సెలవుల్లో అయినా తమ పిల్లలకు సంప్రదాయ విద్యను నేర్పించుటకు చర్యలు తీసుకోవాలని సూచించారు. సంప్రదాయ విద్యను పిల్లలు నేర్చుకుంటే వారు తప్పక నమాజు మీద శ్రద్ధ కల్గి ఉంటారన్నారు.దాంతో మసీదులు కళ కళ లాడుతాయని వివరించారు.

మహిళా విద్యతోనే సంసారాలు సుఖవంతం:

నేడు మసీదులు వెల వెల బోవటానికి కారణం మహిళకు సంప్రదాయ విద్య లేకపోవటమే అని ముఫ్తి అహమదుల్లా నిసార్ మహిళల మదరసా నిస్వాన్‌లో పిలుపు నిచ్చారు. పట్టణంలోని 16 మసీదుల పరిధిలోని మహిళా విద్యార్థులు, పలువురు మహిళలు ఇక్కడ విద్యను అభ్యసిస్తున్నారు. వారినుద్దేశించి ముఫ్తి మాట్లాడుతూ మన సమాజంలో మహిళలు నిరక్షరాస్యులైనందువల్ల కుటుంబంలో ప్రేమ, అప్యాయతలు, న మోకారం కొరవడ్డాయన్నారు. మన ప్రవక్తలు కుటుంబంలో ఎంతో సఖ్యతగా ఉండేవారని కానీ నేడు సంపాదన ముసుగులో మహిళలు కుటుంబ బాధ్యతలను నిర్వహించటంలో దూరమౌతున్నారన్నారు. ఏకుటుంబంలో అయితే మహిళలు సంప్రదాయాలు, విద్యపై చైతన్యం కల్గి ఉంటారో ఆ కుటుంబం ప్రశాంత వాతావరణంలో సాగుతుందన్నారు. శ్రీకాళహస్తిలోని జామియా మస్‌జిద్‌లో వందలాది మంది పాల్గొన్న సమావేశంలో ముఫ్తీ అహమదుల్లా నిసార్ మాట్లాడుతూ నేడు మనం ఎటు వెళుతున్నామో ఒక సారి అవగాహన కల్పించుకోండి. మసీదు పక్కనే ఇళ్ళు కాని మసీదులు వెల వెల బోతున్నాయి.

# ఘాట్‌రోడ్డు మూసివేత - కనకదుర్గానగర్ మీదుగా ఇంద్రకీలాద్రికి భక్తులు

**ఇంద్రకీలాద్రి, మే 6, ప్రభాతవార్త** దుర్గమ్మ ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనుల నిమిత్తం ఈనెల 6 నుండి 8 వరకు ఘాట్‌రోడ్డు మూసివేస్తున్నట్లు ఇఒ కె రామచంద్రమోహన్ ప్రకటించిన నేపథ్యంలో మంగళవారం తొలిరోజు సీతమ్మవారి పాదాలు, పున్నమిఘాట్ వద్ద నుండి ప్రత్యేకంగా దేవస్థానం వారు ఏర్పాటు చేసిన వాహనాల్లో భక్తులను కనకదుర్గానగర్ మీదుగా దుర్గమ్మవారి ఆలయానికి చేర్చారు. ఘాట్‌రోడ్డుపై కొండచరియలకు మెష్ వేస్తున్న సందర్భంగా భక్తులు కనకదుర్గానగర్ నుండి దుర్గమ్మవారి ఆలయానికి చేరుకోవాలన్నారు. భక్తులు దేవస్థానంవారు ఏర్పాటు చేసిన ఉచిత బస్సుల ద్వారా ఆలయానికి చేరుకున్నారు. అలాగే విశాఖ, చెన్నై నుండి వాహనాల ద్వారా వచ్చేవారు తమ వాహనాలను సీతమ్మవారి పాదాల వద్ద పార్కింగ్ చేసుకుని అక్కడినుండి ఉచిత బస్సులో ఆలయానికి చేరుకున్నారు. హైదరబాద్ మార్గం నుండి వచ్చేవారు పున్నమి ఘాట్ వద్ద తమ వాహనాలు పార్కింగ్ చేసుకుని అక్కడినుండి దేవస్థానం వారి ఉచిత బస్సుల్లో ఆలయానికి చేరుకున్నారు.



విహెచ్‌పి భారతదేశాధ్యక్షుడు అలోక్ కుమార్‌కు దుర్గమ్మవారి చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

**దుర్గమ్మవారి సేవలో విహెచ్‌పి దేశాధినేత:** దుర్గమ్మవారిని విహెచ్‌పి భారత అధ్యక్షులు అలోక్ కుమార్ దర్శించుకున్నారు. ఆయనకు దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించిన తదుపరి వేదపండితులు ఆశీర్వచనాలందించారు.

# రైలు భద్రతపై రాజీపడే ప్రసక్తే లేదు

### జీఎం అరుణ్ కుమార్ జైన్

**గుంతకల్లు రైల్వే,మే 6,ప్రభాతవార్త** రైల్వే భద్రతా నిబంధనలను తూచ తప్పకుండ పాటించే విషయంలో ఎలాంటి రాజీ పడే ప్రసక్తే లేదని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ ఉద్ఘాటించారు. తెలుగు రాష్ట్రాల రైల్వే జోనల్ ప్రధాన కార్యాలయమైన రైల్ నిలయంలో మంగళవారం రైల్వే భద్రతా సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన అదనపు జీఎం నీరజ్ అగర్వాల్, జీఎం కార్యదర్శి మల్లాది శ్రీనివాస్ ఆయా కీలక విభాగాలకు చెందిన సంబంధిత ప్రిన్సిపల్ ఉన్నతాధికారులతో కలిసి భద్రతాపై సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని లెవెల్ క్రాసింగ్ గేట్ల వద్ద ప్రామాణిక భద్రతా విధానాలను ఖచ్చితంగా పాటించాలని, రైలు కార్యకలాపాలలో భద్రతను నిర్ధారించాలని కోరారు. సికింద్రాబాద్,హైదరాబాద్,విజయవాడ,గుంతకల్లు, గుంటూరు, నాందేడ్ డీఆర్‌ఎంలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొనా న్నరు. రైలు కార్యకలాపాల భద్రతను నొక్కి చెబుతూ, రైలు కార్యకలాపాలలో సమన్వయాన్ని కచ్చితంగా పాటించాలని రైళ్లను నడుపుతున్నప్పుడు అన్ని భద్రతా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రైళ్లు రోడ్డు ప్రయాణికుల భద్రతను నిర్ధారించడానికి జోన్‌వ్యాప్తంగా లెవెల్ క్రాసింగ్ గేట్ల వద్ద ప్రామాణిక భద్రతా ప్రోటోకాల్‌లను కచ్చితంగా పాటించాలని ఆయన సిబ్బంది/అధికారులను ఆదేశించారు.

# మున్నేరు ఆయకట్టుకు నిధులు మంజూరు చేయాలి

### - మంత్రి రామానాయుడుకు ఎమ్మెల్యే రాజగోపాల్ వినతి

**జగ్గయ్యపేట, మే 6, ప్రభాతవార్త :** మునేరు పాత ఆనకట్ట, మునేరు కాల్వలు, కాచవరం కాల్వ మరమ్మతులకు నిధులు మంజూరు చేయకుంటే మొత్తం 22,146 ఎకరాల ఆయకట్టు ఎడారిలా మారిపోయే ప్రమాదం ఉందని, ప్రభుత్వం ద్వారా నిధులు విడుదలకు, పనుల నిర్వహణకు అనుమతులివ్వాలని శాసన సభ్యులు శ్రీరాం రాజగోపాల్ విజ్ఞప్తిచేశారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట అసెంబ్లీ పరిధిలోని వత్సవాయి మండలం పోలంపల్లి గ్రామంలోగల మునేరు ప్రాజెక్టుకు, జగ్గయ్యపేట మండల పరిధిలోని కాచవరం కాల్వల నిర్వహణ, మరమ్మతులకు నిధులు మంజూరు చెయ్యాలని టిడిపి జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ ఏపి జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకు మంగళవారం వినతి పత్రం సమర్పించారు.

మంత్రి రామానాయుడు పుట్టిన రోజు సందర్భంగా తొలుత శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే రాజగోపాల్ తదనంతరం గత 2024 సెప్టెంబర్ వరదల కారణంగా దెబ్బతిన్న మునేరు పాత ఆనకట్ట మరమ్మతులు, కాచవరం కాల్వ మరమ్మతులు నిమిత్తం నిధులు మంజూరు చెయ్యాలని మంత్రితోపాటు ప్రభుత్వ కార్యదర్శిని కోరారు. 1894-1898లో నిర్మాణమైన మునేరు ఆనకట్ట ద్వారా 50 కిలోమీటర్ల పొడవునా వత్సవాయి, పెనుగంచిప్రోలు, నందిగామ మండలాల్లోని 24 గ్రామాల్లో 16,427 ఎకరాలు సాగు అవుతుందన్నారు. గత ఏడాది సంభవించిన వరదల కారణంగా కాల్వలకు పలుచోట్ల గండ్లు పడ్డాయని యుద్ధప్రాతిపదికన కొంతమేర గండ్లు పూడ్చి సవరించటం జరిగిందనా న్నరు.

# తిరుమల సమాచారం

## గజవాహనంపై పరిణయమండపానికి..

### - కన్నులపండువగా పద్మావతి పరిణయోత్సవం

**తిరుమల,మే 6ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలలోని నారాయణగిరిఉద్యానవనాల్లో ప్రత్యేకంగా నిర్మించిన శ్రీనివాసుని పరిణయమండపంలో పద్మావతిపరిణయోత్సవాలు కన్నులపండువగా మొదలయ్యాయి. మూడురోజులు జరిగే ఈ ఉత్సవాల్లో తొలిరోజు మంగళవారం సాయంత్రం శ్రీదేవిభూదేవిలతో కలసి మలయప్పస్వామి గజవాహనంపై,తిరుచ్చిలపై వేర్వేరుగా ఆలయంనుండి ఉద్యానవనాలకు మంగళవాయిద్యాల నడుమ వేంచేశారు. వరుణదేవుడు కరుణించగా చిరుజల్లులు పడుతుండగా చల్లటి ఆహ్లాదకరవాతావరణంలో పరిణయోత్సవాలు ఆరంభమయ్యాయి. వైకుంఠం నుండి భూలోకానికి శ్రీమహావిష్ణువు శ్రీనివాసుడుగా వేంచేసిన తొలిరోజుల్లో నారాయణవనంలోని పద్మావతిదేవిని వివాహమాడిన ఘట్టాన్ని తలపిస్తూ తిరుమలలో మూడురోజులు పద్మావతిపరిణయోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ. కల్యాణవేదిక వద్ద ఆలయ అర్చకులు, అధికారులు ప్రత్యేకంగా ఫల,పుష్పాలతో తీర్చిదిద్దిన కల్యాణమండపం వేదికపై స్వామిఅమ్మవార్లను కొలువుదీర్చారు. ఆగమోక్తంగా కల్యాణఘట్టాన్ని జరిపించారు. కొలువు,ఎదుర్కోలు, పూలబంతులాట ,నూతన వస్త్రాలు ధరింపజేశారు. భక్తులు కన్నులపండువగా వీక్షించి ముగ్ధులయ్యారు. అన్నమాచార్యకళాకారులు ఆలపించిన సంకీర్తనలు భక్తులను ఆకట్టుకున్నాయి.అక్కడ నుండి మంగళవాయిద్యాల నడుమ స్వామిఅమ్మవార్లు తిరిగి ఆలయానికి చేరుకోవడంతో పరిణయోత్సవాలు తొలిరోజు ముగిశాయి. పరిణయోత్సవ మండపాన్ని వివిధ రుచుల ఫలాలు, సువాసనలు వెదజల్లే రంగురంగుల పుష్పాలతో అలంకరించి,శోభాయమానంగా తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి దంపతులు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ రామకృష్ణ, పారుపత్తేదార్ హిమత్‌గిరి, విఎస్‌ఒలు ఎస్టీవిరామ్‌కుమార్, సురేంద్ర, ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, అర్చకులు పాల్గొన్నారు.

## ఎస్పీడిసిఎల్ డైరెక్టర్లుగా అయూబ్‌ఖాన్, గురవయ్య

### - వినియోగదారులకు మెరుగైన సేవలందిస్తాం

**తిరుపతి,మే 6ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ దక్షిణప్రాంత విద్యుత్ పంపిణీసంస్థ (ఎస్‌పిడిసిఎల్)డైరెక్టర్లుగా పి.అయూబ్‌ఖాన్, కె.గురవయ్యలు నియమాకమయ్యారు. ఈ మేరకు మంగళవారం రాష్ట్ర ఇంధనశాఖ ఉత్తర్వులు జారీచేసింది. ఏపిఎస్‌పిడిసిఎల్ చీఫ్ జనరల్ మేనేజర్ హోదాలో ఈ ఏడాది ఏప్రిల్ 30న అయూబ్‌ఖాన్ పదవీవిరమణ పొందారు. ఈయన్ను తాజాగా డైరెక్టర్ ప్రాజెక్ట్సుకు, గత ఏడాది మేనెలలో పదవీవిరమణ పొందిన కె.గురవయ్యను డైరెక్టర్ టెక్నికల్‌గా నియమిస్తూ ప్రభుత్వంఉత్తర్వులు జారీచేసింది. నేడు వారివురూ బాధ్యతలు చేపట్టనున్నారు

## తిరుపతిలో బుగ్గమఠం భూములు కబ్జానే!

### - నిర్ధారించిన ప్రభుత్వ రెవెన్యూ సర్వేఅధికారులు

**తిరుపతి,మే 6ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి ఎంఆర్‌పల్లి సమీపంలోని బుగ్గమఠంభూములు ఆక్రమణకు గురయ్యాయని రాష్ట్రప్రభుత్వ సర్వే అధికారులు నిర్ధారించారు. ఆక్రమణల్లోని భూములు 14.49 ఎకరాల్లో 3.88 ఎకరాలు మాజీమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆక్రమణల్లో ఉన్నట్లు తేల్చారు. దీనిపై గతంలోనే విజిలెన్స్ అధికారులు ప్రభుత్వానికి నివేదిక ఇచ్చారు.తిరుపతిలోని బుగ్గమఠంలో ఆరు సర్వేనంబర్లలో తమ మఠానికి చెందిన 14.49 ఎకరాలు భూమి ఉందని, వాటికి హద్దులు తెలపాలంటూ తిరుపతి అర్బన్ తాశీల్దార్‌కు బుగ్గమఠం ఇఒ వెంకటేశ్వర్లు వినతిపత్రం ఇచ్చారు.దీనిపై నాలుగురోజుల క్రిందట సర్వే అధికారులు ఆ స్థలంలో సర్వేపూర్తిచేశారు. దీంతో బుగ్గమఠం ఆక్రమణకు గురైందని తేల్చారు. మరీ రానున్న రోజుల్లో మాజీమంత్రిపై చర్యలకు ఉపక్రమిస్తారా అనేది చూడాల్సిందే.

# ఇక చేనేతకు స్వర్ణయుగం

### రాష్ట్ర జౌళిశాఖ మంత్రి ఎస్.సవిత

**కర్నూలు, మే 06, ప్రభాతవార్త :** మన ప్రభుత్వంలో చేనేతలకు స్వర్ణయుగం వచ్చిందని రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. మే ఒకటవ తేదీన నెల్లూరు జిల్లాలో 175 నియోజకవర్గాలకు ఒకటి చొప్పున 175 ఎం ఎస్ ఎం ఈ పార్కులకు వర్చువల్ గా భూమి పూజ నిర్వహించిన సందర్భంగా... మంగళవారం ఎమ్మిగనూరు మండలం బనవాసి లో ఎంఎస్‌ఎంఈ పార్కు నిర్మాణానికి రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్‌ఎండి ఫరూక్, రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్, రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి సవిత, ఎమ్మిగనూరు ఎమ్మెల్యే జయనాగేశ్వర రెడ్డి, చేనేత జౌళి శాఖ కమిషనర్ రేఖా రాణి, జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా భూమి పూజ నిర్వహించారు.. మంత్రి సవిత మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేనేతల సంక్షేమానికి కట్టుబడి ఉన్నారన్నారు. గత ప్రభుత్వం చేనేతలకు ఎటువంటి మేలు చేకూర్చలేదన్నారు... మంగళగిరిలో చేనేతలు పడుతున్న ఇబ్బందులు దగ్గరుండి చూసినందువల్ల తాను చేనేత జౌళి శాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత తనని పిలిచి చేనేతలను బాగా చూసుకోవాలని చెప్పారన్నారు.. మన ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన మాట ప్రకారం పవర్ లూమ్ కి 500 యూనిట్లు, హ్యాండ్లూమ్ కి 200 యూనిట్లు ఉచిత కరెంట్ అమలు పరుస్తున్నామన్నారు... అంతే కాకుండా క్లస్టర్లు ఏర్పాటు చేస్తున్నామని, ప్రతి నెల ఒక్కొక్క చోట ఎగ్జిబిషన్ లను ఏర్పాటు చేసి వారికి సౌకర్యంగా అన్ని సదుపాయాలు కూడా ఏర్పాటు చేసి వారికి కావాల్సిన ఏర్పాట్లు కూడా చేస్తున్నామన్నారు....ముఖ్యమంత్రి చేసిన కృషి వల్ల రాష్ట్రానికి చాలా క్లస్టర్లు మంజూరు చేసి రూ.348 కోట్లు కేటాయించారన్నారు..చేనేతలకు లేటెస్ట్ డిజైన్ల శిక్షణ ఇచ్చేందుకు గాను స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ లను ఏర్పాటు చేయబోతున్నామని, ఎమ్మిగనూరు లో కూడా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.. రాష్ట్ర పరిశ్రమలు వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ ఎమ్మిగనూరు ఎమ్మెల్యే చేసిన కృషి వల్ల టెక్స్టైల్ పార్కు సాధ్యమయిందన్నారు. ఎంఎస్‌ఎంఈ పార్కు లో మొదటి దశలో 22 ఎకరాల్లో మూడు నెలల్లో మౌలిక సదుపాయాలు పూర్తి చేస్తామన్నారు.. మిగిలిన 50 ఎకరాలలో టెక్స్టైల్ రిలేటెడ్ యూనిట్లు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు... పారిశ్రామిక వాడకు ఎఫ్లుయెంట్ ట్రీట్మెంట్ ప్లాంట్ ను కూడా ఇస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఎమ్మిగనూరు బ్రాండ్ వస్త్రాలకు మా సహకారం ఉంటుందని తెలిపారు. రిలయన్స్ కంపెనీ వారు కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్లు ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నారని మంత్రి తెలిపారు.

# నెల్లూరులో కొనసాగుతున్న హత్యల పరంపర

**నెల్లూరు క్రైమ్, మే 6, ప్రభాతవార్త:** నెల్లూరు నగరంలో గత నెల రోజులుగా హత్యల పరంపర కొనసాగుతూనే ఉంది. పోలీసు అధికారులు ఎన్ని రకాల చర్యలు తీసుకుంటున్నప్పటికీ శాంతి భద్రతలు మాత్రం అదుపులో ఉండడం లేదు. స్థానిక వేదయపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో అయ్యప్ప గుడి కూడలి సమీపంలో మంగళవారం మరో హత్య ఉదంతం వెలుగులోకి వచ్చింది. పోలీసు తెలిపిన సమాచారం మేరకు. ఉదయగిరి మండలం సర్వరాబాదుకు చెందిన గొల్లపల్లి చిన్నయ్య అలియాస్ వికాస్ (40) గత కొంతకాలంగా అయ్యప్ప గుడి కూడలి సమీపంలోని తన స్నేహితుని ఇంట్లో అద్దెకు ఉంటూ నగరంలో రియల్ ఎస్టేట్, ఫైనాన్స్ వ్యాపారం చేస్తున్నాడు. అతనితో పాటు వెంకటేశ్వర్లు మరో వ్యక్తి అదే ఇంట్లో ఉంటున్నాడు. సోమవారం రాత్రి బయట టిఫిన్ చేసి వచ్చిన ఇద్దరు ఇంటికి వచ్చి నిద్రకు ఉపక్రమించారు. చిన్నయ్య హాలులో నిద్రపోగా, వెంకటేశ్వర్లు గదిలో నిద్రపోయాడు. ఉదయం నిద్ర లేచి గదిలోంచి బయటికి వచ్చిన వెంకటేశ్వర్లు హాలులో విగతజీవిగా పడి ఉన్న చిన్నయ్యను గమనించి చుట్టుపక్కల వారికి, పోలీసులకు సమాచారం ఇచ్చాడు. సమాచారం తెలుసుకున్న నగర డి.ఎస్.పి సింధు ప్రియా, వేదయపాలెం ఇన్చార్జి సీఐ రోశయ్య సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. డాగ్స్ స్క్వాడ్, క్లూస్ టీం సభ్యులు సంఘటన జరిగిన ప్రదేశంలో ఆధారాలను సేకరించారు. చిన్నయ్య మృతి వార్త తెలుసుకున్న బంధుమిత్రులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. చిన్నయ్యకు నగరంలో కానీ, తన సొంత గ్రామంలో గానీ ఎవరితోనైనా విభేదాలు ఉన్నాయమోననే క్రమంలో పోలీసులు అనుమానిస్తున్నారు. మృతుడి సోదరుడు రాజా ఫిర్యాదు మేరకు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి వేదాయపాలెం పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

7-5P□g7exHMNWJQE.qxd:7-5P□g7exHMNWJQE.qxd 01/01/01 9:29 AM Page 1





మంగళవారం ప్రజావాణిలో దరఖాస్తుదారుల సమస్యలు వింటున్న డా.చిన్నారెడ్డి

# ప్రజావాణిలో 252 దరఖాస్తులు

**హైదరాబాద్(బేగంపేట), మే 6,ప్రభాతవార్త:** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణీ కార్యక్రమంలో మొత్తం 252దరఖాస్తులు అందాయి. వీటిలో పంచాయితీరాజ్,గ్రామీణాభివృద్ధిశాఖకు సంబంధించి 56,విద్యుత్‌శాఖకుసంబంధించి 32,రెవెన్యూ శాఖకు సంబంధించి 50,ప్రవాసీ ప్రజావాణీకి 01, ఇందిరమ్మ ఇండ్లకోసం 44 దరఖాస్తులు వచ్చాయి.

ఇతర శాఖలకు సంబంధించి 69 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు.సీఎం ప్రజావాణీ ఇంచార్జి, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డా.జి.చిన్నారెడ్డి,స్టేట్ నోడల్ అధికారి దివ్యదేవరాజన్‌లు దరఖాస్తులు స్వీకరించి ప్రజల సమస్యలు విని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పలు సమస్యలను పరిష్కరించారు.

# ఉపాధి హామీ సిబ్బంది వేతనాలు విడుదల

**హైదరాబాద్, మే 6, ప్రభాతవార్త :** తెలంగాణ లోని ఉపాధి హామీ సిబ్బందికి ప్రభుత్వం శుభవార్త తెలిపింది. ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న సిబ్బందికి నాలుగు నెలల బకాయి వేతనాలు విడుదల చేసింది. రాష్ట్రంలో ఈ పథకంలో పని చేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఏపీవోలు మొత్తం 3,200 మందికి చెందిన రూ.62 కోట్ల వేతన బకాయిలు మంగళవారం విడుదల అయ్యాయి. అయితే తాము ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, తక్షణమే తమ జీతాలు విడుదల చేయాలని గత కొద్ది రోజులుగా వీరంతా నిరసనకు దిగారు. దీనిపై స్పందించిన సర్కార్ నేడు ఆ పెండింగ్ బకాయిలను విడుదల చేసింది.



మంగళవారం విద్యార్థుల సమస్యలను చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు దృష్టికి తీసుకెళ్లుతున్న ఎంపి ఆర్.కృష్ణయ్య

# హాస్టళ్ళు మూసివేస్తున్నా మెస్ బిల్లు చెల్లించరా!

## చీఫ్ సెక్రటరీతో బిసి నాయకుల చర్చలు

**హైదరాబాద్, మే 6, ప్రభాతవార్త:** 'ఏడు నెలలుగా బీసీ కాలేజీ హాస్టల్లో మెసి బిల్లులు బకాయిలు చెల్లించడం లేదు. దీనితో హాస్టళ్లు మూసివేస్తామని అధికారులు నోటీసులు ఇచ్చారు. అయినా ప్రభుత్వం ఇంకా బడ్జెట్ ఇవ్వలేదు. రాష్ట్రంలోని 12 యూనివర్సిటీల పరిధిలో 500 డిగ్రీ కాలేజీలలో చదివేల మంది విద్యార్థుల పరీక్షలు బహిష్కరిస్తుంటే ఫీజుల బకాయిలు చెల్లించకుండా విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతున్నారని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు,రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య నాయకత్వంలో మంగళవారం సచివాలయంలో చీఫ్ సెక్రెటరీ రామకృష్ణారావుతో చర్చలు జరిపారు. నాలుగు శాఖలలో కలిపి 4వేల కోట్ల బకాయిలు పేరుకు పోయాయి. గత మూడేళ్లుగా కాలేజీ కోర్సులు చదివే విద్యార్థుల 4వేల కోట్ల ఫీజు బకాయిలు చెల్లించడం లేదు. దీనితో విద్యార్థులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. మరోవైపు ప్రైవేటు కళాశాల యాజమాన్యాలు డిగ్రీ పరీక్షలు నిర్వహించకుండా నిరసనలు తెలుపుతున్నప్పటికీ ప్రభుత్వం మొద్దు నిద్ర నటిస్తున్నదని దుయ్యబట్టారు. ఇంత జరుగుతుంటే తమకేమీ పట్టనట్లు సిఎం, మంత్రులు వ్యవహరించడం సిగ్గుచేటు' అని అన్నారు.అందకు స్పందించిన చీఫ్ సెక్రటరీ బిసి హాస్టల్ మెస్ బిల్లులు రెండు రోజుల్లో క్లియర్ చేస్తామని, ఆ తర్వాత దశలవారీగా ఫీజులు చెల్లిస్తామని హామీ ఇచ్చారు.ఈ చర్చల్లో బిసి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అనంతుల రామూర్తిగౌడ్, బిసి సంఘాల నాయకులు గోరేగే మల్లేశ్‌యాదవ్, నీల వెంకటేష్,జిల్లాపల్లి అంజి, సి.రాజేందర్, పగిళ్ళ సతీష్,మోదీ రాందేవ్ యాదవ్, ఎస్.రవికుమార్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# సిఎస్‌కు మంత్రి సురేఖ అభినందనలు

## రాష్ట్ర పురోగతికి మీ అపార అనుభవం అవసరమని వ్యాఖ్య

**హైదరాబాద్, మే 6 ప్రభాతవార్త:**తెలంగాణ నూతన సిఎస్‌గా బాధ్యతలు స్వీకరించిన సీనియర్ ఐఎఎస్ రామకృష్ణరావుని రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ అభినందనలు తెలిపారు. ఆయన సిఎస్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా మంత్రి సురేఖను సచివాలయంలో ఆమె ఛాంబర్‌లో ప్రత్యేకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువా కప్పి ఆయన్ను సన్మానించారు. అనంతరం మంత్రి సురేఖ మాట్లాడుతూ రాష్ట్ర పరిపాలన విభాగంలో, తెలంగాణ ఆర్థిక కార్యకలాపాల్లో సిఎస్ రామకృష్ణరావుకి ఉన్న అపార అనుభవం ప్రస్తుతం రాష్ట్ర పురోగతి ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అటువంటి సీనియర్ ఐఎఎస్ నేతృత్వంలో పరిపాలన సంబంధిత అంశాల్లో రాష్ట్రంలోని అన్ని విభాగాలు ముందుకు వెళ్తాయన్న ధీమాను మంత్రి వ్యక్తం చేశారు. త్వరలో తమ ఎండోమెంటు డిపార్టుమెంటు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కాళేశ్వరం సరస్వతినది పుష్కరాలు సమర్థవంతంగా నిర్వహించేందుకు రామకృష్ణరావు కృషి చేయాలని మంత్రి సురేఖ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖకి రామకృష్ణరావు ధన్యవాదాలు తెలిపారు.

# నేటితో ముగియనున్న ఎప్‌సెట్ కీపై అభ్యంతరాలు

## 12న ఫలితాల విడుదలకి సన్నాహాలు

**హైదరాబాద్, మే6, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కాలేజీల్లో ఇంజనీరింగ్‌తోపాటు ఫార్మసీ, అగ్రికల్చర్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వ హించిన ఎప్(ఈఏపి) సెట్-2025 పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. ఏప్రిల్ 29, 30 తేదీల్లో అగ్రికల్చర్, ఫార్మస పరీక్షలు జరగగా మే 2 నుంచి 4 వరకు ఇంజనీరింగ్ పరీక్షలు జరిగాయి. అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలకు సంబంధించిన ప్రాథమిక కీని ఈ నెల 4న మధ్యాహ్నం అందుబాటులోకి తీసుకురాగా ఇంజనీరింగ్ ప్రాథమిక కీని 4న సాయంత్రం 5 గంటల తరువాత నుంచి అందుబాటులో ఉంచారు. అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలకి సంబంధించిన ప్రాథమిక కీపై అభ్యంతరాలు మంగళవారంతో ముగిశాయి. నేటి(బుధవారం)తో ఇంజనీరింగ్ పరీక్షలకి సంబంధించిన ప్రాథమిక కీపై అభ్యంతరాలను స్వీకరించడానికి తుది గడువు. ఇంజనీరింగ్ ప్రాథమిక కీపై అభ్యంతరాలు పూర్తయిన తరువాత ఎప్ సెట్-2025 తుది ఫలితాలను విడుదల చేయనున్నారు. ఎప్ సెట్ ఫలితాలను ఈ నెల 12న విడుదల చేసేందుకు ఎప్ సెట్ అధికారులు కసరత్తు చేస్తున్నారు.

ఈఏపీ సెట్-2025కి 3,06,796 మంది దరఖాస్తు చేసుకోగా అందులో ఇంజనీరింగ్‌కి 2,20,049 దరఖాస్తులు వచ్చాయి. పరీక్షల నిర్వహణ కోసం 124 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలకు 89వేల మంది దరఖాస్తు చేసుకు న్నారు. వారి కోసం 112 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షలను రెండు సెషన్‌లలో ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు తిరిగి మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించారు.

# కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చాల్సిందే

## బిజెఎల్పీ నాయకుడు ఏలేటి మహేశ్వర్ రెడ్డి

**హైదరాబాద్, మే 6 ప్రభాతవార్త:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రం దివాళా తీసిందని పదేపదే చెప్పడం వెనుక అసలైన ఉద్దేశ్యం ఏమిటని బిజెఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ప్రశ్నించారు. మంగళవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర దివాళా తీసిందని చెప్పడం చూస్తుంటే ఇది ఓ పకడ్బందీ స్కెచ్‌లా కనిపిస్తుందన్నారు. ఒకవైపు ప్రజలను ప్రిపేర్ చేస్తున్నట్టు, మరోవైపు ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగుల మీదకు ప్రజలను ఉసిగొల్పుతున్నట్లుగా పకడ్బందీ ప్లాన్ చేసినట్లు కనబడుతుందన్నారు. ఇచ్చిన హామీలను తప్పించుకునే కుతంత్రంగా, ఒకవైపు ఉద్యోగులను భయపెడుతూ, బ్లాక్ మెయిల్ చేస్తూ మరోవైపు ప్రజలలో ఆర్థిక సంక్షోభ భయం రేకెత్తించి సంక్షేమాన్ని తుంగలో తొక్కేందుకు ప్రయత్నిస్తుందన్నారు. పిసిసి నాయకులుగా ఉన్నప్పుడు రేవంత్‌రెడ్డితో పాటు ఆ పార్టీ నాయకులు ఉత్తమ్, భట్టి విక్రమార్కలు రాష్ట్రంలో రూ.5.29 లక్షల కోట్ల అప్పులున్నాయని చెప్పారు. ఇప్పుడు మాత్రం అప్పు తక్కువగా చూపడం అనుమానాస్పదంగా ఉందన్నారు. రాష్ట్రానికి, రాష్ట్ర ప్రజానీకానికి భరోసా కల్పించాల్సిన ముఖ్యమంత్రి రాష్ట్రంలో అప్పులు పుట్టడం లేదని, అప్పుకోసం వెళ్తే దొంగలను చూసినట్లు చూస్తున్నారంటూ ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నాడన్నారు. ప్రజల పక్షాన బిజెపి పోరాటం చేస్తుందన్నారు.

# తొలి ఒడి అమ్మ ఒడి..మలిఒడి అంగన్వాడీ బడి

## చిన్నపిల్లల భవిష్యత్తు అంగన్వాడీ టీచర్లపై ఆధారపడి ఉంది

### ఎడ్యుకేషన్ వాలంటరీ కార్యక్రమంలో టెక్ ఎఫ్ఎంసి ఇంటర్నేషనల్ ఆయిల్ అండ్ మైనింగ్ కంపెనీ సేవలు అభినందనీయం: మంత్రి సీతక్క

**మనోహరాబాద్,మే 6,ప్రభాతవార్త:** చిన్నపిల్లలకు క్రమశిక్షణ నైతిక విలువలతో కూడిన విద్యా బోధన అంగన్వాడి సెంటర్స్ తోనే సాధ్యపడుతుందని పంచా యతీరాజ్ గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క), తెలిపారు. మనోరాబాద్ మండలం శుభం ఫంక్షన్ హాల్ లో అంగన్వాడి ప్రీ ప్రైమరీ గ్రాడ్యుయేషన్ సభలో మంత్రి సీతక్క , జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు తమ సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. అంతకు ముందు అంగన్వాడీ టీచర్లు ఏర్పాటు చేసిన స్టాలు, చార్టర్లను పరిశీలించారు. అనంతరం టెక్నిప్ ఎఫ్ఎంసీ ఇండియా సంస్థ స్పాన్సర్ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికేట్లను, మెమోంటోలను మంత్రి అందించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్స్ ఫ్రీ ప్రైమరీ స్కూల్స్ గా మార్చుకొని అంగన్వాడీలను మరింత ప్రోత్సహించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన ఐసిడిఎస్ డిపార్ట్మెంట్ అందరికీ స్పాన్సర్షిప్‌తో ముందుకు వచ్చిన టెక్ ఎఫ్ఎంసి (ఆయిల్ అండ్ మైనింగ్ కంపెనీ) అభినందనలు తెలిపారు. పిల్లల సృజనాత్మకత, వెలికి తీసి వారి ప్రతిభా పాట వాళ్లకు పదును బెట్టి తయారుచేసిన ఎగ్జిబిషన్ చూపరులను ఆకట్టుకుంది మంత్రి సీతక్క తెలిపారు. ఇప్పటికే అంగన్వాడీ కేంద్రాలలో 57 రకాల ఆట వస్తువులను, గర్భిణీ స్త్రీల కోసం బెంచీలు,అవసరమైన పోషకాహారాన్ని అంది స్తున్నామన్నారు. అంతే కాకుండా చిన్నారులకు అవసరమైన పోషకాహారం కోసం సైంటిస్ట్ల చేత బాలంమృతం తయారు చేయిస్తున్నాం అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్స్ లలో పోషకాహారం గుణాత్మక విద్య , ఫ్రీ ప్రైమరీ యాక్టివిటీ సమర్థవంతంగా అమలు అవ్వాలని అంగన్వాడి సెంటర్స్ లలో మంచి టీచింగ్ చిన్న పిల్లలకు టేబుల్స్ లెర్నింగ్ నెంబర్స్ ఆల్ఫాబెట్స్ ఇవన్నీ విజయవంతంగా అమలవుతున్నాయని చెప్పారు. అంగన్వాడీ టీచర్స్‌కు ఒక మంచి కార్యక్రమాన్ని వారికి ఇస్తున్నామని టెన్త్ పాస్ అయిన పిల్లలను ఇంటర్మీడియట్లో జాయిన్ చేసే విధంగా చర్యలు తీసుకునేటట్లు చూడాలన్నారు .పోషకాహార రహిత అంగన్వాడి సెంటర్లగా రూపుదిద్దుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. ఇంత మంచి కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేస్తున్నందున అంగన్వాడీ టీచర్స్‌కు ఎఫ్ఎంసీ టెక్ వాలంటీర్ సంస్థకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తూప్రాన్ ఆర్డీవో జై చంద్రారెడ్డి, ఇన్చార్జి అదనపు కలెక్టర్ భుజంగరావు ,మాజీ ఎమ్మెల్యే నర్సా రెడ్డి, గ్రంధాలయ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి, డిడబ్ల్యుఓ హైమావతి, ఎలక్షన్ రెడ్డి జెడి విశా లాక్షి, సంబంధిత ఐసిడిఎస్ సిడిపివోలు,అంగన్వాడి టీచర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



మంగళవారం జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సీతక్క

# తెలంగాణకు కేంద్రం ఏం చేసిందో శ్వేతపత్రం విడుదల చేయాలి

## ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్

**హైదరాబాద్, మే 6 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం ఏం చేసిందో శ్వేతపత్రం విడుదల చేయాలని కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ అన్నారు. మంగళవారం గాంధీ భవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి కేంద్రం ఏం చేసిందో రాష్ట్ర బిజెపి నాయకులు చెప్పాలని డిమాండ్ చేశారు. తేదీ, సమయం చెప్తే బిజెపికి ఆఫీసుకి వస్తానని అన్నారు. మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్ హాఫ్ బిజెపి, హాఫ్ బిఆర్ఎస్ అంటూ ఎద్దేవా చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని సిఎం నిజాయితీగా వివరించారన్నారు. హరీష్, కెటిఆర్, ఈటల, బండిసంజయ్ బుద్ధితో మాట్లాడాలన్నారు. కెసిఆర్ చేసిన అప్పుకి కాంగ్రెస్ ప్రభుత్వం కడుతున్న వడ్డీనెలకి 7వేల కోట్లు అన్నారు. రెడ్డి ముఖ్యమంత్రి బిసి కులగణన చేసారన్నారు. రేవంత్‌కి మంచి పేరు వస్తుందన్న సమయంలో సన్నాసులు బయటకి వస్తున్నారన్నారు. రైతు భరోసాపై బండి సంజయ్ దారుణంగా మాట్లాడుతున్నాడని, ఏపిలోని కేంద్ర మంత్రులను చూస్తే సంతోషం అవుతుందన్నారు. బకాసురుడు బయటకి వచ్చి బస్సులు వద్దని కోట్లాడుతున్నట్లు చెప్తున్నాడు అన్నారు. రాష్ట్రాన్ని దోచుకున్న దొంగలు బిఆర్ఎస్ నాయకులని, ఉద్యమం చేస్తున్నట్లు నటించి పార్టీని నిర్మించుకున్నారని అన్నారు. ఉద్యోగసంఘాల నాయకుల మాటలు ఉద్యోగులు వినకండి, కెసిఆర్‌కి కాలు విరిగినా గుణం మారలేదన్నారు. లక్షల కోట్ల అప్పులు చేసిన కెసిఆర్‌ని ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు. రేవంత్‌ను తట్టుకొనే దమ్ము ధైర్యం ఎవరికి లేదన్నారు.

# వదలని వర్షాలు

## నీటిపాలైన ధాన్యం

## పలు జిల్లాల్లో పంట నష్టం

**హైదరాబాద్, మే 6, ప్రభాతవార్త:** రైతన్నలను అకాల వర్షాలు వదలడం లేదు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో మరోసారి కురిసిన వర్షాలు, ఈదురు గాలలకు అపార నష్టాన్ని కలిగించాయి. రాష్ట్రంలోని ఉమ్మడి కరీంనగర్, వరంగల్, నిజామాబాద్ జిల్లాల్లో సోమవారం రాత్రి, మంగళవారం ఈదురుగాలులతో కూడిన వాన కండగండ్లే మిగిల్చింది. కరీంనగర్ జిల్లా గంగాధర మండలంలోని అన్ని గ్రామాలతోపాటు రామడుగు మండలం వెలిచాల, వెదిర, దేశరాజ్‌పల్లి, షానగర్, పందికుంటపల్లి, కిష్టాపూర్, వన్నారం, కొక్కెరకుంట గ్రామాల్లో గంటపాటు వర్షం కురిసింది. కొనుగోలు కేంద్రాల్లో విక్రయానికి తెచ్చి ఆరబోసిన ధాన్యం తడిసి పోయింది. తేమ శాతంతో సంబంధం లేకుండా తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతులు కోరారు. మానకొండూర్ మండలంలో ఆదివారం రాత్రి వీచిన ఈదురు గాలులకు జగ్గయ్యపల్లి, లక్ష్మీ మ్పూర్, ఈదులగట్టెపల్లి, రంగపేట, వెల్ది, వేగురుపల్లి గ్రామాల్లోని మామిడికాయలు నేలరాలడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. నిజామాబాద్ నగరంతోపాటు డిచ్‌పల్లి,మాక్లూర్, కోటగిరి, భీమ్‌గల్, రుద్రూర్, ఆలూరు, చందూరు, ఆర్మూర్ తదితర మండలాల్లోని మార్కెట్ యార్డుల్లో వడ్లు, మక్కలు తడిసిపోయాయి. భీమ్‌గల్‌ఆర్మూర్ మధ్య రహదారిలో పదుల సంఖ్యలో చెట్లు నేలకూల డంతో రాకపోకలు నిలిచిపోయాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పలు చోట్ల వర్షం కురిసింది. జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని కొను గోలు కేంద్రాల్లో ఆరబోసిన ధాన్యం తడిసిపోగా, రైతులు కన్నీటి పర్యాంతమయ్యారు. అప్పారావుపేటలో ధాన్యం రాశులపై కవర్లు లేచి పోగా, కొంత ధాన్యం కొట్టుకుపోయింది. కాగా సిద్దిపేట జిల్లాలో రెండు రోజుల క్రితం కురిసిన అకాల వర్షంతో 9,368ఎకరాల్లో వివిధ పంటలకు నష్టం వాటిల్లినట్లు సోమవారం వ్యవసాయ, ఉద్యాన వన శాఖ అధికారులు ప్రాథమిక నివేదికను సిద్ధం చేశారు.జిల్లాలోని 15 మండలాల పరిధిలోని 89గ్రామాల్లో 3869 మంది రైతులకు సంబంధించి వరి,మామిడి,కూరగాయలు, నిమ్మ,మొక్కజొన్న పంటలకు నష్టం వాటిల్లింది.

# కాల్పులు విరమించి కేంద్రం, మావోయిస్టు పార్టీ చర్చలకు రావాలి

**హైదరాబాద్ (సైఫాబాద్), మే 6 ప్రభాతవార్త:** మావోయిస్టు పార్టీ, కేంద్ర ప్రభుత్వం కాల్పుల విరమణ పాటించి శాంతి చర్చలకు రావాలని శాంతి చర్చల కమిటి విజ్ఞప్తి చేసింది. మావోయిస్టు పార్టీ చర్చలకు సిద్ధమని, అనువైన వాతావరణం ఏర్పాటు చేయాలని, పార్టీ కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్ ఈ మేరకు పత్రికా ముఖంగా ప్రకటన చేశారని, అనంతరం మరో మూడు సార్లు చర్చలకు సిద్ధమని ప్రకటించినా కేంద్రం మొండిగా వ్యవహరించిందని కమిటీ పేర్కొంది. కర్రెగుట్ట ఆపరేషన్‌ను వేలాదిగా బలగాలతో కొనసాగించడం ప్రజాస్వామ్య విధానం కాదని శాంతి చర్చల కమిటి తెలిపింది. ఈ మేరకు మంగళవారం సాయంత్రం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో శాంతి చర్చల కమిటీ అధ్యక్షుడు జస్టిస్ బి .చంద్రకుమార్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు కందిమల్ల ప్రతాప్‌రెడ్డి, ప్రొఫెసర్ పి.ఎల్.విశ్వేశ్వరరెడ్డి, సి.హెచ్.బాలకిషన్‌రావు, అత్రం భుజంగరావు, పాత్రికేయులు ప్రొఫెసర్ అన్వ ర్‌ఖాన్, సోమ రామమూర్తి, అజయ్, హరిప్రిత్, న్యాయవాదులు వెంకన్న, బండి దుర్గా ప్రసాద్ హాజరై పలు తీర్మానాలు ఆమోదించారు. శాంతి చర్చల కమిటీ దేశంలో అనేక ప్రాంత్రాలలో ప్రజలు, వివిధ ప్రజాసంఘాలు, పార్టీలు, సామాజిక సామూహాలు స్పందించి శాంతి చర్యలకు ముందుకు రావాలని ఉద్యమిస్తామని, కేంద్ర ప్రభుత్వం, మావోయిస్టు పార్టీ ఏలాంటి షరుతులు లేకుండా చర్చలకు రావాలని కమిటీ తీర్మానించింది. అనంతరం కమిటీ అధ్యక్షుడు నూతన కమిటీని ప్రకటించారు.



సమావేశంలో పాల్గొన్న శాంతి చర్చల కమిటీ ప్రతినిధులు

# మిస్ వరల్డ్ పోటీలకు ముస్తాబైన గచ్చిబౌలి

## ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి జూపల్లి

**సైబరాబాద్ ప్రతినిధి, మే 6 ప్రభాతవార్త:** నగరంలో మొట్టమొదటిసారిగా జరుగుతున్న మిస్‌వరల్డ్ అందాల పోటీలకు గచ్చిబౌలి ఇండోర్ స్టేడియం ముస్తాబైంది. ప్రపంచవ్యాప్తంగా ఎంతో పేరుగాంచిన ఈ పోటీలను రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఏర్పాట్లను ముమ్మరం చేసింది. ఇందులో భాగంగానే మంగళవారం సాయంత్రం రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు గచ్చిబౌలిని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఆయాశాఖల అధికారులతో కలిసి ఏర్పాట్లను సమీక్షించిన మంత్రి పలు సూచనలు చేశారు. మిస్‌వరల్డ్ పోటీల ప్రారంభోత్సవం సందర్భంగా శ్రీమణిద్వీప ఆర్ట్స్ అకాడమీ విద్యార్థునులు ప్రదర్శించే పేరిణి స్వాగత నృత్యాన్ని అప్పటికే ఇండోర్ స్టేడియంలో అభ్యసి స్తుండగా వారిని ప్రశంసించారు.

**తెలంగాణ సంస్కృతికి అద్దంపట్టాలి:మంత్రి:** మిస్‌వరల్డ్ పోటీలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్నదని, ముఖ్యంగా వంద దేశాలకు పైగా ఈపోటీల్లో పాల్గొంటున్న నేపథ్యంలో తెలుగుదనం ఉట్టిపడేలా పరిసరాలను తీర్చిదిద్దాలని నిర్వాహకులకు సూచించారు. షోబోట్ ఈవెంట్స్ వారు ఏర్పాటుచేస్తున్న స్వాగత తోరణాలపై మంత్రి తీవ్ర అసహనం వ్యక్తంచేశారు. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు సంబంధం లేకుండా ఇష్టానుసారంగా అలంకరణలు చెయ్యొద్దని సూచించారు. పోటీలకు సమయం దగ్గరపడ్డా ఇంకా అనుకున్న స్థాయిలో పనులు పూర్తికావడంలేదని భాషా సాంస్కతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణపై అసహనం వ్యక్తం చేశారు. భరతనాట్యం,కథక్,పేరిణి నృత్యాలు, సన్నాయి మేళం,భజంత్రీలు,తెలంగాణకళలు,హ్యాండీక్రాఫ్ట్స్ వంటిసాంప్రదాయాలకుపెద్దపీట వెయ్యాలన్నారు.

**శంషాబాద్‌లోనూ ఘనంగా ఏర్పాట్లు**

మిస్‌వరల్డ్ పోటీల సందర్భంగా గచ్చిబౌలితోపాటు శంషాబాద్ కూడా సర్వాంగసుందర ంగా ముస్తాబవుతోందని మంత్రి తెలిపారు. నగరంలో నిర్వహిస్తున్న అందాల పోటీల కారణంగా ప్రపంచం చూపు మన హైదరాబాద్‌పైనే ఉందని, అందుకు తగ్గట్లుగా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. మన సంస్కృతి సాంప్రదాయలు ఉట్టిపడేలా స్వాగత తోరణాలు, అలంకరణలు, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈనెల పదవ తేదీవరకు అన్ని ఏర్పాట్లు పూర్తవుతాయని ఆయన పేర్కొన్నారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని శాఖలను సమన్వయం చేస్తూ మిస్‌వరల్డ్ పోటీలను ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు.



గచ్చిబౌలి స్టేడియంలో ఏర్పాట్లను సమీక్షిస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

# యువ వికాసానికి సిబిల్ స్కోర్: లబ్దిదారులకు ఇదే ప్రధాన అర్హత

**హైదరాబాద్, మే 6, ప్రభాతవార్త:** రాజీవ్ యువ వికాసం స్కీమ్‌లో సిబిల్ స్కోర్ కీలకం కానుంది. పథకం ద్వారా ప్రభుత్వ సహాయంతో లోన్ పొందాలనుకునే యువతకు క్రెడిట్ స్కోర్‌ను ప్రధాన అర్హతగా నిర్ణయించనున్నారు. దరఖాస్తుదారుల సిబిల్ స్కోర్ తక్కువగా ఉన్నా, గతంలో రుణాలు తీసుకుని చెల్లించకపోతే వారి దరఖాస్తులను బ్యాంకులు తిరస్కరించే అవకాశం ఉందని సంక్షేమ శాఖల అధికారులు చెబుతున్నారు. లోన్ అప్లికేషన్‌కు ముందు సిబిల్ స్కోర్‌ను తప్పనిసరిగా బ్యాంకులు పరిశీలించాలని నిర్ణయించుకున్నట్లు తెలిసింది, సిబిల్ స్కోరును గుర్తించేందుకు అవసరమైన ఫీజును కూడా లబ్దిదారుల నుండి వసూలు చేయనున్నాయి. ప్రతి అప్లికేషన్‌కి రూ.100 నుంచి రూ.200 వరకు వసూలు చేసే యోచనలో కొన్ని బ్యాంకులు ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే కొన్ని బ్యాంకులు ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాయి. కాగా సిబిల్ స్కోర్ వసూలుపై ప్రభుత్వం స్పందించింది. తక్కువ ఆదాయ వర్గాల అభ్యర్థులపై భారం పడకుండా చూడాలనే ఉద్దేశంతో బ్యాంకులు వసూలు చేసే ఫీజును మాత్రమే మినహాయించాలన్న ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తోంది. సిబిల్ స్కోరు గుర్తించేందుకు అవసరమైన ఫీజు విషయమై ఎస్సీ సంక్షేమ శాఖ అధికారులు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు నివేదించనున్నారు. ఈ విషయంపై స్టేట్ లెవల్ బ్యాంకర్స్ కమిటీ సమావేశంలో ఈ అంశంపై చర్చ జరిగే అవకాశం ఉంది. ఇక రాష్ట్రవ్యాప్తంగా ఈ పథకం కోసం భారీగా దరఖాస్తులువచ్చాయి. మొత్తం 16,25,441 దరఖాస్తులలో అత్యధికంగా బీసీల నుంచి 5,35,666,ఎస్సీల నుంచి 2,95,908, ఎస్టీల నుంచి 1,39,112, ఈబీసీల నుంచి 23,269, మైనారిటీల నుంచి 1,07,681, క్రిస్టియన్ మైనారిటీల నుంచి 2,689 దరఖాస్తులు వచ్చాయి. ప్రస్తుతం మండల స్థాయిలో దాదాపు 70 శాతం దరఖాస్తుల పరిశీలన పూర్తయినట్టు అధికారులు తెలిపారు. జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా లబ్దిదా రులకు రుణాల మంజూరు చేపట్టేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. మొదటివిడతలో సుమారు 5 లక్షల మందికి అందించేలా చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది.

# కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ పాకిస్థాన్‌కి అనుకూలమే

## బిజెపి ఎంపి రఘునందర్‌రావు

**హైదరాబాద్, మే 6 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు పాకిస్తాన్‌కి అనుకూలంగానే మాట్లాడుతుందని బిజెపి ఎంపి రఘునందన్‌రావు అన్నారు. మంగళవారం ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. ప్రజల ప్రాణాలను పణంగా పెట్టే సంస్కృతి కాంగ్రెస్‌ది మాత్రమే అన్నారు. ఉగ్రదాడి మోడీకి ముందే తెలుసు అని మల్లికార్జున ఖర్గే దౌర్భాగ్యపు మాటలు మాట్లాడారన్నారు. దాడి జరిగిన విషయం తెలిసిన వెంటనే మోడీ సౌదీ అరేబియా పర్యటనను విరమించుకుని తిరిగి వచ్చేసారన్నారు. అఖిలపక్ష సమావేశంలో ప్రభుత్వానికి మద్దతుంటారు బయటకు వచ్చి మోడీనీ తప్పని మాట్లాడుతారని అన్నారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చేతగాని ప్రభుత్వం అన్నారు. బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు రేవంత్‌రెడ్డి మాట్లాడిన మాటలు ఒకసారి గుర్తు చేసుకోవాలన్నారు. అధికారంలోకి వచ్చాక రేవంత్ రెడ్డి 1,50,000 కోట్లు అప్పు చేశారని, కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచి దేశ రక్షణ విషయంలో రాజీపడే మాటలు మాట్లాడుతుందని మండిపడ్డారు. కాగా కేంద్ర రక్షణ శాఖ సహాయ మంత్రి సంజయ్ సేథ్‌ను ఎంపి రఘునందన్‌రావు మర్యాదపూర్వకంగా కలిసారు. తెలంగాణలో వెంటనే సైనిక పాఠశాలలు ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో సైనిక పాఠశాలలు ప్రారంభం అయ్యే వరకు ఆంధ్రప్రదేశ్‌లో సైనిక్ స్కూల్స్‌లో 67 శాతం లోకల్ కోటా ఉంచాలని విజ్ఞప్తి చేశారు.

# కట్టడాలను తప్పనిసరిగా ఇంజినీర్లు పర్యవేక్షించాలి

## ఎస్కి డైరెక్టర్ డాక్టర్ రామేశ్వర్‌రావు

**హైదరాబాద్, మే 6 ప్రభాతవార్త:** సిమెంట్, స్టీల్‌తో నిర్మించే గృహ నిర్మాణాలు, అపార్ట్‌మెంట్‌లు కనీసం 30 నుండి 40 సంవత్సరాల వరకు ఉండే విధంగా డిజైన్ చేస్తారని, ఇక ఎయిర్ పోర్టులు, సాగునీటి ప్రాజెక్టులు ఓడ రేవులు, రైల్వే నిర్మాణాలు పెద్ద పెద్ద వంతెనలు వందేండ్లకు పైగా వుండే విధంగా డిజైన్ చేస్తారని, మధ్యలో వీటి నిర్వహణ కోసం మాత్రమే కొంత ఖర్చు చేస్తే అవి శాశ్వతంగా వుంటాయని ఎస్కి డైరెక్టర్ డాక్టర్ జి. రామేశ్వర్ రావు అన్నారు. ఎఫెక్ట్స్ ఆఫ్ కరోజన్ ఆన్‌టిఎంటి బార్స్ అండ్ బిల్డింగ్ స్ట్రక్చర్స్ విషయమై గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ అఫ్ ఇండియాలో మంగళవారం జరిగిన సెమినార్‌లో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఎస్కి సివిల్ అండ్ ట్రాన్స్ పోర్టేషన్ విభాగం ఏర్పాటు ఈ సెమినార్‌లో నగరంలోని వివిధ కన్‌స్ట్రక్షన్స్ కంపనీలలో పనిచేస్తున్న సుమారు 54 మంది ఇంజనీర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవిశ్రీ ఇస్పాత్ లిమిటెడ్ చీఫ్ రాజీవ్ బిష్త్ మాట్లాడుతూ సిమెంట్‌తో నిర్మించే ప్రతి కట్టడం కూడా నమ్మకంగా దృఢంగా ఉంటేగానీ ఎక్కువకాలం పనిచేస్తుంటుందని, ఆయా నిర్మాణాల్లో వాడుతుండే మెటీరియల్‌ని ఇంజనీర్లు స్వయంగా పరిశీలించాలని, లేదంటే జరిగే నష్టానికి వారే బాధ్యులవుతారన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ అఫ్ ఇండియా డైరెక్టర్ డాక్టర్ జి. రామేశ్వర్ రావు మాట్లాడుతూ దేశంలోని అన్ని ప్రాంతాల్లో పనిచేస్తున్న ఇంజనీర్లకు ఎప్పటికపుడు అప్‌డేషన్ శిక్షణ కార్యక్రమాలను తమ శిక్షణ సంస్థ ద్వారా అంది స్తున్నామన్నారు.

ఈ సందర్భంగా ఎస్కి ఆవిర్భావం నుండి ప్రస్తుతం పనిచేస్తున్న వివిధ డివిజన్లకు సంబంధించి ప్రెసెంటేషన్ ఇచ్చారు. ఈ సమావేశంలో ప్రొఫెసర్ కె.గణేష్ బాబు, డాక్టర్ వెంకట్ దిలీప్, సిటి విభాగం హెడ్ డాక్టర్ ఆర్. వెంకట్ రెడ్డి, సి.హెచ్. తిలక్, సునీతలు పాల్గొన్నారు.

7-5pg10.qxd:7-5pg10.qxd 01/01/01 8:38 AM Page 1



# గ్రాండ్‌ప్రి రేస్ విజేతగా పియాస్ట్రి

## వరల్డ్ ఛాంపియన్ వెర్‌స్టాపెన్ ఎదురీత



**న్యూఢిల్లీ:** ఫార్ములా వన్-2025 సీజనులో భాగంగా జరిగిన ఆరో రేసు మయామి గ్రాండ్‌ప్రిలో మెక్‌లారెన్ జట్టు డ్రైవర్ ఆస్కార్ పియాస్ట్రి విజేతగా నిలిచాడు. గత నాలుగేళ్ల ఫార్ములావన్ ప్రపంచ ఛాంపియన్‌షిప్ టైటిల్ సాధించిన రెడ్‌బుల్ జట్టు డ్రైవర్ మాక్స్ వెర్‌స్టాపెన్‌కు ఈ సీజన్‌లో తీవ్రమైన పోటీ ఎదురవుతోంది. క్వాలిఫయింగ్ సెషన్‌లో అదరగొట్టిన వెర్‌స్టాపెన్‌ను ప్రధాన రేసులో మాత్రం మెక్‌లారెన్ డ్రైవర్లు ఉక్కిరిబిక్కిరి చేస్తున్నారు. ఇక ఫ్లోరిడాలో జరిగిన ఆరో రేసులో నిర్ణీత 57 ల్యాప్‌ల రేసును పియాస్ట్రి అందరికంటే వేగంగా, అందరికంటే ముందుగా 1 గంట 28 నిముషాల 51.587 సెకన్ల వ్యవధిలో పూర్తి చేసి ఈ సీజన్‌లో నాలుగో గెలుపును, వరుసగా మూడో విజయాన్ని అందుకున్నాడు. అలాగే మెక్‌లారెన్‌కే చెందిన లాండో నోరిస్ రెండో స్థానాన్ని దక్కించుకున్నాడు. గత ఏడాది ఈ రేసులో విజేతగా నిలిచిన నోరిస్ ఈసారి 1 గంట 28 నిముషాల 56.217 సెకన్లలో రేసును పూర్తి చేశాడు. మెర్సిడెస్ డ్రైవర్ జార్జి రసెల్ మూడో స్థానాన్ని పొందగా, పోల్ పొజిషన్ తో రేసును ఆరంభించిన ప్రపంచ ఛాంపియన్ వెర్‌స్టాపెన్ నాలుగో స్థానంతో సరిపెట్టుకున్నాడు. నలుగురు డ్రైవర్లు వీసా క్యాష్ రేసింగ్ బుల్స్‌కు చెందిన లియామ్ లాసన్, స్టేక్ టీమ్ కిక్ సాబెర్‌కు చెందిన గాబ్రియెల్ బోర్టొలెటో, మనీగ్రామ్ హాస్‌కు చెందిన ఒలివెర్ బియర్మన్, అల్పైన్ టీమ్‌కు చెందిన జాక్ దూహాన్‌లు రేసు మధ్యలోనే నిష్క్రమించారు. లాసన్ 36వ ల్యాప్‌లో, బోర్టొలెటో 30వ ల్యాప్‌లో, బియర్మన్ 27వ ల్యాప్‌లో, దూహాన్ తొలి ల్యాప్‌లో వైదొలగారు.

# బిలియర్డ్స్ క్లాసిక్ విజేత పంకజ్




**న్యూఢిల్లీ:** భారత దిగ్గజ క్యూయిస్టు పంకజ్ అద్వానీ ఖాతాలో మరో టైటిల్ చేరింది. సీసీఐ బిలియర్డ్స్ క్లాసిక్ టోర్నీలో పంకజ్ వరుసగా మూడోసారి విజేతగా నిలిచాడు. ఏస్ క్యూయిస్ట్ పంకజ్ అద్వానీ తన మూడవ సిసిఐ బిలియర్డ్స్ క్లాసిక్ టైటిల్‌ను గెలుచుకున్నాడు, ఇక్కడ జరిగిన ఫైనల్‌లో ధ్రువ్ సిత్వాలాను 5-2 తేడాతో ఓడించాడు. ముంబైలో ఆలస్యంగా ఇక్కడ జరిగిన ఫైనల్‌లో మొదటి మూడు ఫ్రేమ్‌లలో అద్వానీ తన అత్యుత్తమ ప్రదర్శనకు దూరంగా ఉన్నాడు, కానీ తన ప్రత్యర్థి సిత్వాలా అందించిన అవకాశాన్ని అతను సద్వినియోగం చేసుకున్నాడు, తుది పోరులో ఆదిలో తడబడ్డ అద్వానీ ఆ తర్వాత పుంజుకుని పోటీలోకి వచ్చాడు. అతను 94 పరుగుల బలమైన బ్రేక్‌లో ఉన్నప్పుడు తడబడ్డాడు. అద్వానీ నాలుగో ఫ్రేమ్‌ను గెలిచి 2-2తో సమం చేశాడు. తన లయను కనుగొని ఆటను తన ఆధీనంలోకి తీసుకున్నాడు. నాల్గవ ఫ్రేమ్‌ను కైవసం చేసుకుని మ్యాచ్‌ను సమం చేయడానికి అద్వానీ 145 పాయింట్ల సందర్భనతో సద్వినియోగం చేసుకున్నాడు. తరువాతి మూడు ఫ్రేమ్‌లను గెలిచి విజయాన్ని నమోదు చేశాడు. దీంతో 2.5 లక్షల రూపాయల మేర ప్రైజ్ మనీని అద్వానీ గెలుచుకున్నాడు. ఇక సిత్వాలా రన్నరప్‌గా 1.5 లక్షల రూపాయలను గెలుచుకున్నాడు. 2023 మరియు 2024లో విజయాలతో సహా వరుసగా మూడవ సంవత్సరం పోటీని గెలుచుకున్న తర్వాత అద్వానీ మాట్లాడుతూ, "ఈ విజయం నాకు ప్రత్యేకమైనది" అని అన్నారు.

### ఇంగ్లండ్, ఐర్లాండ్‌తో సిరీస్‌కు..

# వెస్టిండీస్ జట్టు ఖరారు

**న్యూఢిల్లీ:** ఐర్లాండ్, ఇంగ్లాండ్‌తో జరిగే వన్డే సిరీస్‌లకు వెస్టిండీస్ క్రికెట్ బోర్డు తమ జట్టును ఖరారు చేసింది. ఈ మేరకు మంగళవారం తమ జట్టును ప్రకటించింది. దక్షిణాఫ్రికాలో జరగబోయే 2027 వన్డే ప్రపంచ కప్‌ను దృష్టిలో ఉంచుకుని విండీస్ క్రికెట్ బోర్డు పటిష్టమైన జట్టును సిద్ధం చేసింది. ఈ స్క్వాడ్ లో భాగంగా ఎక్కువగా యువకులకే అవకాశం కల్పించింది. షాయ్ హోప్ కెప్టెన్‌గా కొనసాగుతాడు. 18 ఏళ్ల జ్యువెల్ ఆండ్రూ తిరిగి విండీస్ జట్టులో స్థాన సంపాదించాడు. వన్డే అరంగేట్రంలోనే సెంచరీ చేసిన అమీర్ జాంగూ కూడా జట్టులోకి వచ్చాడు. ఈ స్క్వాడ్ లో ఆశ్చర్యకరంగా విండీస్ స్టార్ బ్యాటర్ షిమ్రాన్ హెట్మైర్ పేరు లేదు. బ్రాండన్ కింగ్, ఎవిన్ లూయిస్ ఓపెనర్లుగా రావడం ఖాయంగా మారింది.



కీసీ కార్టీ మూడో స్థానంలో ఆడే అవకాశం ఉంది. హోప్, రోస్టన్ చేజ్, జస్టిన్ గ్రీవ్స్, షెర్ఫేన్ రూథర్‌ఫోర్డ్, రొమారియో షెపర్డ్ మిడిల్, లోయర్ ఆర్డర్ లో బ్యాటింగ్ భారాన్ని మోయనున్నారు. అల్జారి జోసెఫ్ పేస్ అటాక్కు నాయకత్వం వహిస్తారు. షమర్ జోసెఫ్, మాథ్యూ ఫోర్డ్ ఫాస్ట్ బౌలర్లుగా ఎంపికయ్యారు. గుడాకేష్ మోటీ విండీస్ స్క్వాడ్ లో ఏకైక ఫ్రంట్లైన్ స్పిన్నర్‌గా ఉన్నాడు. ఇక ఐర్లాండ్ పర్యటన ఈ నెల 21న ప్రారంభమవుతుంది. 23, 25 తేదీల్లో వరుసగా రెండు, మూడు వన్డేలు జరగనున్నాయి. 29 నుండి జూన్ 2 వరకు ఇంగ్లాండ్‌లో మూడు మ్యాచ్‌లు జరుగుతాయి. వన్డేలు ముగిసిన తర్వాత ఇంగ్లాండ్‌తో వెస్టిండీస్ ఐదు టీ20 మ్యాచ్‌లు ఆడనుంది. ప్రస్తుతం ఐపీఎల్ ఆడుతున్న రూథర్‌ఫోర్డ్, షెపర్డ్ త్వరలోనే విండీస్ జట్టులో చేరనున్నారు. కెప్టెన్ హోప్, జోసెఫ్ పాకిస్థాన్ సూపర్ లీగ్ ఆడుతున్నారు. ఈ లీగ్ మే 18 నాటికి పూర్తవుతుంది. కాగా వెస్టిండీస్ వన్డే జట్టులో షాయ్ హోప్ (కెప్టెన్), జ్యువెల్ ఆండ్రూ, కీసీ కార్టీ, రోస్టన్ చేజ్, మాథ్యూ ఫోర్డ్, జస్టిన్ గ్రీవ్స్, అమీర్ జాంగూ, అల్జారి జోసెఫ్, షమర్ జోసెఫ్, బ్రాండన్ కింగ్, ఎవిన్ లూయిస్, గుడకేష్ మోటీ, షెర్ఫేన్ రూథర్‌ఫోర్డ్, జేడెన్ సీల్స్, రొమారియో షెపర్డ్ ఉన్నారు.



### ప్లేఆఫ్‌కు నో ఎంట్రీ

### ఏడు జట్ల మధ్యనే ప్లేఆఫ్ రేస్ నుండి 3 టీమ్‌లు ఔట్

# ఐపిఎల్‌లో అదిరే ట్విస్ట్

న్యూఢిల్లీ: ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2025, సీజన్ 18లో ఇప్పటి వరకూ 55 మ్యాచ్‌లు పూర్తయినప్పటికీ, ఏ జట్టు ప్లేఆఫ్‌లోకి ప్రవేశించలేక పోవడం గమనార్హం. మూడు జట్లు ప్లే ఆఫ్ రేసు నుంచి నిష్క్రమించగా, ప్లేఆఫ్ రేసు 7 జట్ల మధ్య కొనసాగుతోంది. అందువల్ల, ఈ వారం జరిగే మ్యాచ్ ప్లేఆఫ్స్‌లో ఆడబోయే జట్ల విషయంలో అనూహ్య పరిణామాలు చోటు చేసుకోనున్నాయి. ఈ 18వ సీజన్‌లో అద్భుతంగా రాణించిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ప్రస్తుతం 11 మ్యాచ్‌ల్లో 8 విజయాలతో పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉంది. మొత్తం 16 పాయింట్లు సాధించినప్పటికీ, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు మాత్రం అధికారికంగా ప్లేఆఫ్‌లోకి ప్రవేశించలేదు. దీనికి ప్రధాన కారణం మరో 7 జట్లు ప్లేఆఫ్ రేసులో ఉండటమే. ముఖ్యంగా, 4 జట్లు బెంగుళూరును అధిగమించి ప్లేఆఫ్స్‌కు చేరుకునే ఛాన్స్ ఉంది. అందుకే, రాబోయే మూడు మ్యాచ్‌లు ఆర్‌సీబీకి కీలకం కానున్నాయి. ముంబై ఇండియన్స్ తమ తదుపరి మూడు మ్యాచ్‌ల్లో గుజరాత్ టైటాన్స్, ఢిల్లీ క్యాపిటల్స్‌ను ఓడిస్తే, ఆ జట్టు మొత్తం 20 పాయింట్లతో ప్లేఆఫ్‌కు చేరుకుంటుంది. పంజాబ్ కింగ్స్ తమ తదుపరి 3 మ్యాచ్‌ల్లో ముంబై ఇండియన్స్, రాజస్థాన్ రాయల్స్‌ను ఓడిస్తే 19 పాయింట్లతో ప్లేఆఫ్‌లో తమ స్థానాన్ని పదిలం చేసుకుంటుంది. అదేవిధంగా, గుజరాత్ టైటాన్స్‌కు సంబంధించి లక్నో సూపర్ జెయింట్స్, చెన్నై సూపర్ కింగ్స్‌ను ఓడించినట్లయితే మొత్తం 18 పాయింట్లతో ప్లేఆఫ్‌కు అర్హత సాధిస్తుంది. ఇక కోల్‌కతా నైట్ రైడర్స్ తమ తదుపరి మూడు మ్యాచ్‌ల్లో గెలిస్తే, అంటే, చెన్నై సూపర్ కింగ్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరులను ఓడించినట్లయితే, ఆ జట్టు మొత్తం 17 పాయింట్లతో ప్లేఆఫ్‌కు అర్హత సాధిస్తారు. ఇదిలా ఉండగా, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు లక్నో సూపర్ జెయింట్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్, కోల్‌కతా నైట్ రైడర్స్ చేతిలో ఓడిపోతే 16 పాయింట్లతో కొనసాగుతుంది. ఇదే జరిగితే, ఐపీఎల్ ప్లేఆఫ్ రేసు నుంచి నిష్క్రమిస్తుంది. పంజాబ్ కింగ్స్, ముంబై ఇండియన్స్, గుజరాత్ టైటాన్స్, కోల్‌కతా నైట్ రైడర్స్ తదుపరి దశకు చేరుకుంటాయి. అందుకే, తదుపరి మ్యాచ్‌లు ఆర్సీబీ జట్టుకు కీలకం.



### వరల్డ్ టెస్ట్ ఛాంపియన్..


# ఫైనల్‌కు కౌంట్ డౌన్

## ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా మధ్య బిగ్‌ఫైట్

**న్యూఢిల్లీ:** వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2023-25 ఫైనల్‌కు కౌంట్ డౌన్ ప్రారంభమైంది. ఇంగ్లండ్‌లోని లార్డ్స్ వేదికగా జూన్ 11 నుండి 15 వరకూ జరుగనున్న తుది పోరులో దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా జట్లు అమీతుమీ తేల్చుకోనున్నాయి. ఈ ఫైనల్ మ్యాచ్‌లో ఎలాగైనా గెలిచి రెండో సారి టైటిల్‌ను సొంతం చేసుకోవాలని ఆస్ట్రేలియా భావిస్తుంటే, దక్షిణాఫ్రికా సైతం తొలిసారి ట్రోఫీని ముద్దాడాలని పట్టుదలతో ఉంది. ఈ క్రమంలో దక్షిణాఫ్రికా క్రికెట్ బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ఫైనల్‌కు ముందు జింబాబ్వేతో దక్షిణాఫ్రికా నాలుగు రోజుల టెస్టు ఆడేందుకు సన్నద్ధమవుతోంది. ఈ నెలాఖరి వారంతో ఈ మ్యాచ్ జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అదేవిధంగా వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ సన్నహాకాల్లో భాగంగా ప్రొటీస్ జట్టు జూన్ 3న కూడా తలపడనుంది. ప్రస్తుతం దక్షిణాఫ్రికా ప్లేయర్లు భారత్‌లో జరుగుతున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో బిజీగా ఉన్నారు. ఈ ఐపీఎల్‌లో గ్రూప్ స్టేజి ముగిసిన తర్వాత కొంత మంది సఫారీ ఆటగాళ్లు నేరుగా ఇంగ్లండ్ పయనం కానున్నారు. మిగిలిన ప్లేయర్లు ఈ నెల 25న ఐపీఎల్ ముగిసిన తర్వాత దక్షిణాఫ్రికా జట్టులో చేరనున్నారు. కాగా దక్షిణాఫ్రికా జుట్టు స్టార్ పేసర్ కగిసో రబాడ ప్రపంచ డోపింగ్ వ్యతిరేక సంస్థ (వాడా) తాత్కాలికంగా విధించిన నిషేధాన్ని ఎత్తివేసింది. అతడు తిరిగి మళ్లీ మైదానంలో అడుగడుపెట్టనున్నాడు. తొలుత వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ మ్యాచ్‌లకు రబాడ దూరం కానున్నట్లు ప్రచారం జరిగింది. తాజాగా నిషేధం ఎత్తి వేయడంతో దక్షిణాఫ్రికా క్రికెట్ బోర్డు ఊపిరిపీల్చుకుంది.

# ప్రపంచంలో 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్

**న్యూఢిల్లీ, మే 6:** ప్రపంచ ఆర్థిక శక్తిగా భారత్ వేగంగా ఎదుగుతోంది. అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) విడుదల చేసిన తాజా ప్రపంచ ఆర్థిక నివేదిక ఏప్రిల్ 2025 ప్రకారం, భారత్ ఈ ఏడాది (2025) జపాన్‌ను వెనక్కి నెట్టి ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించనుంది. ఈ కీలక పరిణామం భారత ఆర్థిక ప్రస్థానంలో మరో మైలురాయిగా నిలవనుంది. ఐఎంఎఫ్ నివేదిక ప్రకారం, 2025 ఆర్థిక సంవత్సరానికి భారత నామమాత్ర జీడీపీ 4,187.017 బిలియన్ డాలర్లకు (సుమారు రూ. 348 లక్షల కోట్లు) చేరుతుందని అంచనా. ఇదే కాలంలో జపాన్ జీడీపీ 4,186.431 బిలియన్ డాలర్లుగా (సుమారు రూ. 347.9 లక్షల కోట్లు) ఉండొచ్చని పేర్కొంది. ఈ స్వల్ప తేడాతో భారత్, జపాన్‌ను అధిగ మించి నాలుగో స్థానానికి ఎగబాకనుంది. ప్రస్తుతం (2024 వరకు) భారత్ ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా కొనసాగుతున్న సంగతి తెలిసిందే. భారత్ ప్రస్థానం ఇక్కడితో ఆగదని, రానున్న సంవత్సరాల్లో జర్మనీని కూడా అధిగమించి ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక శక్తిగా అవతరిస్తుందని ఐఎంఎఫ్ అంచనా వేసింది. 2028 నాటికి భారత జీడీపీ 5,584.476 బిలియన్ డాలర్లకు చేరుతుందని, అదే సమయంలో జర్మనీ జీడీపీ 5,251.928 బిలియన్ డాలర్లుగా ఉంటుందని లెక్కగట్టింది. అంతకు ముందే, అంటే 2027 నాటికి, భారత ఆర్థిక వ్యవస్థ 5 ట్రిలియన్ డాలర్ల (సుమారు 5,069.47 బిలియన్ డాలర్లు) మార్కును దాటుతుందని నివేదిక స్పష్టం చేసింది. ఇక ప్రపంచంలో అగ్రగామి ఆర్థిక వ్యవస్థల విషయానికొస్తే, 2025లో కూడా అమెరికా (30.5 ట్రిలియన్ డాలర్లు), చైనాలే (19.2 ట్రిలియన్ డాలర్లు) తొలి రెండు స్థానాల్లో కొనసాగు తాయని ఐఎంఎఫ్ పేర్కొంది. ఈ దశాబ్దం చివరివరకు ఈస్థానాల్లో పెద్దగా మార్పులు ఉండకపోవచ్చని అంచనా.



# నిరాశపర్చిన ఏథర్ ఎనర్జీ..

**ముంబై, మే 6:** దలాల్ స్ట్రీట్‌లో మంగళవారం కొత్త కంపెనీ లిస్టయ్యింది. ప్రముఖ ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన తయారీ సంస్థ ఏథర్ ఎనర్జీ మార్కెట్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. అయితే ఇష్యూ ధరతో పోలిస్తే కేవలం రెండు శాతం ప్రీమియంతో సంస్థ షేర్లు లిస్ట్ అయ్యాయి. ఏథర్ ఎనర్జీ షేర్ ఇష్యూ ధర రూ.321 కాగా, నిఫ్టీలో రూ.328, బీఎస్ఈలో రూ.326తో నమోదైంది. మదుపర్ల నుంచి ఆశించిన స్థాయిలో స్పందన రాక పోవడంతో లిస్టింగ్‌లో అదరగొట్టలేక పోయింది. అనంతరం ట్రేడింగ్ ప్రారంభించిన కాసేపటికే నష్టాల్లోకి జారు కుంది. ఒక దశలో 5శాతానికి పైగా నష్టాల్లో ట్రేడ్ అయ్యాయి. ఏథర్ ఎనర్జీ సంస్థ ఈ పబ్లిక్ ఇష్యూలో తాజా షేర్ల జారీ ద్వారా రూ.2,626 కోట్లు సమీకరించు కోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఆ నిధులను మహారాష్ట్ర లోని ద్విచక్ర వాహన ఫ్యాక్టరీ ఏర్పాటుతో పాటు రుణాన్ని తగ్గించు కునేందుకు కంపెనీ వినియోగిం చుకోనుంది. కొంత మొత్తాన్ని రీసెర్చ్ అండ్ డెవలప్ మెంట్ సామర్థ్యాలు పెంచుకోవడానికి వినియోగించ బోతోంది. ఐపీఓకు సంబంధించి ఏప్రిల్ 28 నుంచి 30 వరకు సబ్‌స్క్రిప్షన్ అందుబాటులో ఉంది. ఈ పబ్లిక్ ఆఫర్‌లో భాగంగా 75 శాతం షేర్లను క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ బయ్యర్లకు కంపెనీ కేటాయించింది. 15 శాతం నాన్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లకు, 10 శాతం షేర్లను రిటైల్‌ఇన్వెస్టర్లకు రిజర్వ్ చేసింది. విద్యుత్ వాహన విభాగంలో ఐపీఓకు వచ్చిన రెండో సంస్థగా ఏథర్ ఎనర్జీ నిలిచింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మెయిన్ బోర్డు నుంచి పబ్లిక్ ఆఫర్‌కు వచ్చిన తొలి ఐపీఓ ఇదే. బెంగళూరు కేంద్రంగా 2013లో ఈ సంస్థ




# జొమాటో నుంచి 19వేల రెస్టారెట్లు తొలగింపు!

**ముంబై, మే 6:** ప్రముఖ ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్ జొమాటో పలు రెస్టారెంట్లకు షాకిచ్చింది. వినియోగదారుల ఫిర్యాదు ఆధారంగా ఆహార నాణ్యత, పరిశుభ్రత ప్రమాణాలు పాటించని రెస్టారెంట్లు, ఇతర బ్రాండ్‌లను కాపీ చేసి కస్టమర్లను తప్పుదారి పట్టించిన దాదాపు 19వేల రెస్టారెంట్లను యాప్ నుంచి తొలగించింది. ఈ విషయాన్ని స్వయంగా సంస్థ సిఇఒ దీపిందర్ గోయల్ తెలిపారు. ఈ యేడాది జొమాటో ఫుడ్ డెలివరీ విభాగంలో ఊహించిన దాని కంటే చాలా తక్కువ వృద్ధి నమోదు చేసింది. గతేడాది నవంబర్‌లో కంపెనీ వార్షిక వృద్ధి 20 శాతంగా ఉండాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నారు. కానీ వాస్తవానికి జొమాటో వృద్ధి చాలా తక్కువగా ఉందని గోయల్ పేర్కొన్నారు. వినియోగ దారులు ముఖ్యంగా రెస్టారెంట్లకు వెళ్లడం, అక్కడ నుంచి ఆహారాన్ని తెప్పించుకోవడం బాగా తగ్గించారని చెప్పారు. అలాగే ఫుడ్ డెలివరీ విభాగంలో పోటీ పెరుగుతుందని, డెలివరీ సిబ్బందికి కూడా డిమాండ్ బాగా పెరుగడంతో జొమాటో తాత్కాలి కంగా డెలివరీ పార్టనర్స్ కొరతను ఎదుర్కొంటోందన్నారు. కాగా తాజాగా జొమాటో క్విక్ డెలివరీ సేవలను మళ్లీ నిలిపేసింది. ఫలితంగా ప్రారంభించిన నాలుగు నెలలకే క్విక్ డెలివరీ సేవలు క్లోజ్ అయ్యాయి. 2022లో జొమాటో ఇన్‌స్టంట్ పేరుతో 10 నిమిషాల డెలివరీ సర్వీస్‌ను ప్రారంభించి, యేడాదిలోనే నిలిపివేసింది. తాజాగా మరోసారి క్విక్ సేవను కూడా ఆపేయడం వెనుక నిర్వహణలో ఏర్పడిన సవాళ్లు, పోటీ సంస్థల ఒత్తిడి వంటి అంశాలే ప్రధాన కారణాలుగా పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

# రెండ్రోజుల లాభాలకు బ్రేక్

**ముంబై, మే 6:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. మాక్‌డ్రిల్స్ నిర్వహించా లంటూ కేంద్రం ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో భారత్ పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు తలెత్తొచ్చన్న అంచనాలతో ఇన్వెస్టర్లు అప్రమత్తత పాటించారు. దీనికి తోడు తమ దేశంలో ఔషధాల ఉత్పత్తికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఉత్తర్వులు జారీ చేయడంతో ఆ ప్రభావం మన ఫార్మా స్టాక్స్‌పై పడింది. వడ్డీ రేట్లపై బుధవారం అమెరికా ఫెడరల్ రిజర్వ్ నుంచి నిర్ణయం వెలువడనుండడంతో ఇన్వెస్టర్లు ఆచితూచి వ్యవహరిస్తున్నారని విశ్లేషకులు పేర్కొంటున్నారు. ఈ క్రమంలో రెండ్రోజుల వరుస లాభాలకు బ్రేక్ పడింది. నిఫ్టీ 24,400 దిగువకు చేరింది. సెన్సెక్స్ ఉదయం 80,907.24 పాయింట్ల వద్ద స్వల్ప లాభాల్లో ప్రారంభమైంది. కాసేపటికే నష్టాల్లోకి జారుకుంది. ఇంట్రాడేలో 80,481.03 పాయింట్ల వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరికి 155.77 పాయింట్ల నష్టంతో 80,641.07 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 81.55 పాయింట్ల నష్టంతో 24,379.60 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 84.43గా ఉంది. ఎటర్నల్, టాటా మోటార్స్, ఎస్‌బీఐ, అదానీ పోర్ట్స్, ఎన్టీపీసీ షేర్లు నష్టాల్లో ముగిశాయి. భారతీ ఎయిర్‌టెల్, టాటా స్టీల్, మహీంద్రా మహీంద్రా, హిందుస్థాన్ యూనిలీవర్, నెస్లే ఇండియా షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 61.88 డాలర్ల వద్ద కొనసాగగా, బంగారం ఔన్సు మళ్లీ 3,400 డాలర్లకు చేరువవుతోంది. ప్రస్తుతం 3,391 డాలర్ల వద్ద ట్రేడయింది.



# వాణిజ్యం

# మేడ్ ఇన్ ఇండియా కార్లు అమ్మకాల్లో రికార్డ్

**ముంబై, మే 6:** భారతదేశ కార్ల మార్కెట్ ప్రపంచ వ్యాప్తంగా అతిపెద్ద వాటిలో ఒకటి. దేశంలో తమ వాహనాలను తయారు చేసి విక్రయించడానికి అనేక అగ్రబ్రాండ్‌లను ఆకర్షిస్తోంది. భారతదేశంలో ఉత్పత్తి చేసిన ఆరు కార్ మోడళ్లు ఇప్పుడు దేశీయంగా అమ్ముడవుతున్న దానికంటే ఎక్కువ సంఖ్యలో ఎగుమతి అవుతున్నాయి. ఈ మోడళ్లలో హోండా సిటీ, ఎలివేట్, నిస్సాన్‌సన్నీ, మాగ్నైట్,హ్యుందాయ్ వెర్నా, జీప్ మెరిడియన్ ఉన్నాయి. మొదట భార తీయ వినియోగదారుల కోసం రూపొందించబడిన ఈ వాహనాలు ఇప్పుడు అంతర్జాతీయ మార్కెట్లలో మంచి ఆదరణ పొందుతున్నాయి. 2025ఆర్థిక సంవ త్సరానికి సొసైటీ ఆఫ్ ఇండియన్ ఆటో మొబైల్ తయారీదారులు (ఎస్ఐఎఎం) ఇచ్చిన డేటా ప్రకారం.. ఎగుమతుల వైపు ఈ మార్పు తరచుగా దేశీయ డిమాండ్ లేకపోవ డం, ప్రపంచ మార్కెట్లకు అనుగుణంగా కార్ల తయారీదారుల సామర్థ్యం కారణంగా ఉంటుంది. దీనికి ప్రధాన ఉదాహరణ హోండా ఎలివేట్. ఇది భారతదేశంలో అభివృద్ధి చెందుతున్న మార్కెట్ నుండి అధిక అంచనాలతో సెప్టెంబర్ 2023లో ప్రారంభించింది. ఉత్పత్తి ప్రారంభంలో పెరుగుదల ఉన్నప్పటికీ, దేశీయ అమ్మకాలు తగ్గాయి. దీనితో హోండా జపాన్ వంటి అంతర్జాతీయ మార్కెట్లను లక్ష్యంగా చేసుకుంది. 2025లో హోండా భారతదేశంలో 22,321 యూనిట్ల ఎలివేట్‌ను విక్రయించింది. కానీ 45,167 యూనిట్లను ఎగుమతి చేసింది. గత సంవత్సరం స్థానిక అమ్మకాలు 33,642 యూనిట్లు, ఎగుమతి చేయబడిన 10,273 యూనిట్లతో పోలిస్తే 2025లో ఎలివేట్ ఉత్పత్తి 54% పెరిగి 67,488 యూనిట్లకు చేరుకుంది. ఉత్పత్తి స్థాయిలు, సరఫరాదారు నిబద్ధతలను నిర్వహించడానికి ఎగుమతులు కీలకంగా మారాయి. హ్యుందాయ్ వెర్నా విషయంలో కూడా ఇలాంటి పరిస్థితిని ఎదుర్కొంది.




2023 పునఃప్రారంభం భారతదేశంలో ఎస్‌యూవీల కారణంగా నష్టపోతున్న సెడాన్‌లపై ఆసక్తిని తిరిగి రేకెత్తించడం లక్ష్యంగా పెట్టుకుంది. అయితే దేశీయ డిమాండ్ అంచనాలను అందుకోలేకపోయింది. దీనితో హ్యుందాయ్ దాని స్థాపించబడిన ఎగుమతి నెట్‌వర్క్‌ను ఉపయోగించుకుంది. వెర్నామధ్యప్రాచ్యం,ఆఫ్రికా, లాటిన్ అమెరికా వంటి మార్కెట్లలో గణనీయమైన విజయాన్ని సాధించింది.

# ఉద్యోగులకు టిసిఎస్ 100% వేరియబుల్ పే

**న్యూఢిల్లీ, మే 6:** ప్రముఖ ఐటీ సేవల సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్) జనవరి మార్చి త్రైమాసికానికి వేరియబుల్ పే అలవెన్స్‌ను చెల్లించింది. మొత్తం ఉద్యోగుల్లో 70 శాతం మందికి నూరు శాతం చెల్లింపులు చేసినట్లు టీసీఎస్ తెలిపింది. తమ తమ వ్యాపార విభాగాల పనితీరు ఆధారంగా మిగిలిన ఉద్యోగులకు వేరియబుల్ పే చెల్లింపులు చేసినట్లు పేర్కొంది. ప్రతి త్రైమాసిక ఫలితాల సందర్భంగా 6.07 లక్షల మంది ఉద్యోగులకు వార్షిక వేతన పెంపును వాయిదా వేసినట్లు ప్రకటించింది. సుంకాల కారణంగా నెలకొన్న అనిశ్చితిని ఇందుకు కారణంగా చూపింది. సాధారణంగా ఏప్రిల్ నెలలో వేతన పెంపు ఉంటుంది. ఈసారి ఎప్పుడు చెల్లించేదీ మాత్రం టీసీఎస్ వెల్లడించలేదు. త్రైమాసికంలోనూ టీసీఎస్ ఇదే విధానాన్ని అవలంబిస్తోందని ఓ ప్రకటనలో తెలిపింది. మరోవైపు ఇటీవల మార్చి నెల త్రైమాసిక ఫలితాలను ప్రకటించిన టీసీఎస్, రూ.12,224 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. మార్జిన్లు తగ్గడంతో నికర లాభం 1.7 శాతం మేర క్షీణించింది. ఆదాయం మాత్రం గతేడాదితో పోలిస్తే 5.3 శాతం వృద్ధితో రూ.64,479 కోట్లుగా నమోదైంది. అయితే,




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14